# అంతరంగం

**టి. దేవేందర్ గౌడ్**

**దేవేంద్ర ఫౌండేషన్**
8-25/1, శ్రీనగర్ గ్రామం,
తుక్కుగూడ, మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా - 501359

# అంతరంగం

**ప్రథమ ముద్రణ:**
మార్చి 2023

**ప్రతులు: 1000**
వెల: రూ. 30

**ప్రచురణ:**
**దేవేంద్ర ఫౌండేషన్**
8-25/1, శ్రీనగర్ గ్రామం,
తుక్కుగూడ, మహేశ్వరం మండలం,
రంగారెడ్డి జిల్లా - 501359

**డిజైనింగ్ మరియు డిటిపి:**
ఇస్మాయిల్ బేగ్

**కవర్‌పేజీ డిజైనింగ్**
శ్రీనివాస్

**ముద్రణ:**
కళాజ్యోతి ప్రింటర్స్
చిక్కడపల్లి, హైదరాబాద్

# "అంకితం"

**"సమాజ చైతన్యానికి కృషి**
**చేసిన మహానుభావులకు**
**ఈ పుస్తకం అంకితం"**

# అంశాలు


- ముందుమాట ........................................................................ 7
- స్థానిక సంస్థల విధులు, హక్కుల పునరుద్ధరణకు ఉద్యమాలు .................. 19
- స్థానిక ప్రభుత్వాలు – అధికార వికేంద్రీకరణ .................................... 20
- స్థానిక ప్రభుత్వాలు – సహకార రంగం .......................................... 25
- విద్యారంగంలో చేసిన మార్పులు, సంస్కరణలు ................................. 26
- రెవెన్యూశాఖలో చేపట్టిన సంస్కరణలు ............................................ 29
- పరిపాలనా సంస్కరణలు ......................................................... 33
- పటిష్టమైన చట్టాలు – భూవిధానం ............................................... 34
- హోంశాఖలో చేపట్టిన సంస్కరణలు ............................................. 35
- పోలీసు వ్యవస్థ – బాధ్యతలు, సవాళ్లు ............................................ 45
- ప్రజా శ్రేయస్సే పరమావధి కావాలి .............................................. 48
- ఔటర్ రింగ్ రోడ్, మెట్రోలకు ప్రతిపాదన – కార్యాచరణ ...................... 50
- నేషనల్ గేమ్స్; ఇండో–ఆఫ్రికన్ గేమ్స్ నిర్వహణలో కీలక పాత్ర ................ 52
- తెలంగాణ ప్రాంత ప్రాజెక్టుల కొరకు పాదయాత్ర ................................ 54
  (గోదావరి జలసాధన యాత్ర)
- రాజకీయ కార్యాచరణను తీర్చిదిద్దిన జల సాధన పాదయాత్ర ..................... 55
- అవగాహన పెంచిన చైనా పర్యటన ................................................. 62
- ఫెడరల్ వ్యవస్థ – కేంద్ర, రాష్ట్ర సంబంధాలు .................................... 63
- కార్యనిర్వాహక వ్యవస్థ ............................................................. 74
- రాజ్యాంగం సరైనదిశలో అమలు జరగాలి ........................................ 75
- రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ వ్యవస్థలు ................................... 81
- స్వేచ్ఛగా పనిచేసే ఎన్నికల కమిషన్ ............................................... 82

- శాసన వ్యవస్థ – చట్టసభలు ...................................................... 84
- వైద్య రంగం ........................................................................... 87
- వ్యవసాయ రంగం .................................................................... 88
- రిజర్వేషన్లు ........................................................................... 89
- మతం .................................................................................... 90
- మద్యాన్ని ఆదాయ వనరుగా పరిగణించరాదు ................................. 91
- పాలక వర్గాలుగా కొన్ని కులాలు మారరాదు .................................... 92
- ఎన్నికలు – పతనం అవుతున్న ప్రజాస్వామ్య విలువలు ......................... 94
- మహిళలు – సాధికారత ............................................................ 96
- యువత – వర్తమానం – భవిష్యత్ ................................................ 98
- ప్రసార సాధనాలు – బాధ్యత ...................................................... 100
- ఎన్.టి. రామారావు గారితో నా అనుబంధం .................................... 101
- పిన్న వయసులో తెలుగుదేశం పొలిట్‌బ్యూరోలో సభ్యునిగా చోటు ............. 104
- సమస్యల పరిష్కార కర్త (ట్రబుల్ షూటర్) గా .................................. 107
- ప్రస్థుత పరిస్థితి ....................................................................... 108
- వెనుకబడిన వర్గాల సాధికారత సంస్థ (బిసిసిఇ) ఏర్పాటు – లక్ష్యాలు ....... 112
- రాజ్యసభ సభ్యునిగా ............................................................... 123
- స్ఫూర్తిదాయక ప్రస్థానం ........................................................... 125
- ప్రముఖులకు రాసిన లేఖలు ...................................................... 129
- ముగింపు ............................................................................... 145
- జీవన సూత్రాలు ..................................................................... 149

# ముందుమాట

## ప్రజాస్వామ్య వ్యవస్థే మెరుగైనది

ప్రకృతిలోని సకల చరాచరాలలో **'మనిషి'** కూడా ఒకడు. ఏ ప్రాణికి లేనన్ని తెలివితేటలు, ఆలోచనలు మానవజాతికి ఉన్నాయి. ఫలితంగానే మనిషి అనేక దశలు దాటుకొంటూ సంఘజీవిగా ఆవిర్భవించగలిగాడు. మానవుల పరిణామక్రమాన్ని పరిశీలిస్తే తొలుత తన ఆహార సముపార్జనకు వేటను వృత్తిగా, ప్రవృత్తిగా చేసుకొన్నాడు. ఆ తర్వాత చాలా ఏళ్లకు వ్యవసాయంతో స్థిరత్వాన్ని, స్థిర నివాసాన్ని ఏర్పరచుకోగలిగాడు. ఆ తర్వాత రాజ్యాన్ని స్థాపించుకొన్నాడు. ఇతర ప్రాంతాల మనుషులు తమ ప్రాంతాన్ని దురాక్రమణ చేయకుండా నిరోధించడానికి పలు బలమైన వ్యవస్థల్ని స్థాపించాడు. క్రమంగా ప్రపంచవ్యాప్తంగా నాగరికత విస్తరించింది. సంపద పెరిగింది. అయితే అధికారం మాత్రం కొందరి హస్తగతం అయింది. ఆ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో రాచరిక వ్యవస్థలు ఏర్పడి ప్రజల్ని పాలించాయి. కొన్నిచోట్ల నియంతృత్వ వ్యవస్థలు, మరికొన్ని చోట్ల కమ్యూనిస్టు వ్యవస్థలు, సోషలిస్ట్ వ్యవస్థలు.. ఇలా పాలనా వ్యవస్థలు నిరంతరంగా పరివర్తన చెందాయి. ఆయా సమాజాలలోని రాజకీయ, సామాజిక స్థితిగతులకు అనుగుణంగా పలు రకాల పాలనా వ్యవస్థలు రూపుదిద్దుకొన్నాయి.

క్రీస్తుకుపూర్వమే గ్రీకుతత్వ వేత్తలయిన ప్లేటో, అరిస్టాటిల్, సోక్రటీస్ వంటివారు మనిషి స్వేచ్ఛగా ఆలోచించగలిగే, స్వేచ్ఛగా మసలే పాలనావ్యవస్థ ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. మానవాళి సౌభాగ్యం కోసం పాటుపడే ప్రజాస్వామ్య వ్యవస్థలో మానవత, అహింస, హక్కుల పరిరక్షణ వంటి ఆదర్శప్రాయమైన విలువలు ఉంటాయని వారు పేర్కొన్నారు. రాచరిక, సామ్రాజ్యవాద, నియంతృత్వ పాలనల శకం ముగిసిన తర్వాత ప్రపంచంలోని మెజార్టీ దేశాలన్నీ ప్రజాస్వామ్య పాలననే ఎంచుకొన్నాయి. అనేక వందల సంవత్సరాల తర్వాత పలు దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థలు రూపుదిద్దుకొన్నాయి.

భారత్ లాంటి సువిశాల దేశంలో వైవిధ్యభరితమైన నైసర్గిక స్థితిగతులతో వివిధ మతాల వారు, భాషలు మాట్లాడేవారు, ఆచార వ్యవహారాలు పాటించే వారున్నచోట ప్రజాస్వామ్య వ్యవస్థయే సరియైనదని భావించడం జరిగింది. అయితే, ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా లోపరహితం, ఆదర్శప్రాయమైనదిగా చెప్పలేము. కానీ, వ్యవస్థలోని లోపాలను సవరించుకోవడానికి, మెరుగుపర్చుకోవడానికి, ఏకపక్షంగాకాక మెజారిటీ అభిప్రాయాలతో నిర్ణయాలు తీసుకోవడానికి ఈ వ్యవస్థలోనే సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ఒక విలాసవంతమైన (లగ్జరీ) వ్యవస్థ అని కొందరు అభివర్ణిస్తుంటారు. కారణం ఏమిటంటే.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏదైనా ఒక జఠిల సమస్యను పరిష్కరించడానికి అనుసరించే విధానాలు, అందుకు పట్టే సమయం చాలా ఎక్కువ. ఇతర వ్యవస్థలలో తక్షణ పరిష్కారాలు లభించినా అవి తాత్కాలిక ప్రయోజనాలు అందిస్తాయేతప్ప ప్రజాబాహుళ్యానికి దీర్ఘకాలంలో మంచి చేయవు. అదే ప్రజాస్వామ్య వ్యవస్థలోనైతే ఏదైనా ఒక ఆమోదయోగ్యమైన నిర్ణయం చేయడానికి సుదీర్ఘ ప్రక్రియ అవసం అవుతుంది. అయినప్పటికీ, ప్రజల విశాల ప్రయోజనాలు నెరవేరుతాయి. దానివల్ల సమాజంలో ఎటువంటి సంఘర్షణలు తలెత్తవు. అయితే, పాలకులు సమర్థులు కానట్లయితే, పాలనలో ప్రజాభిప్రాయం వ్యక్తీకరణ కానట్లయితే ప్రజాసామ్యం అపహాస్యానికి గురై, ఆధునిక రాజరికాలు ఏర్పడే ప్రమాదం ఉందని 'ప్లేటో' ఏనాడో హెచ్చరించారు.

ప్రస్తుతం భారతదేశంలోనే కాదు.. పలు దేశాలలో ప్రజాస్వామిక వ్యవస్థలు తీవ్ర సంక్షోభానికి గురవుతున్నాయి. ప్రజాస్వామ్య దేశాలలో ప్రజల మధ్య ఆర్థిక అంతరాలు, అసమానతలు, ఆధిపత్య ధోరణులు ప్రబలుతున్నాయి. ఫలితంగా ప్రజాస్వామ్యం ఉనికే ప్రశ్నార్థకమవుతోంది. ప్రజలు సాధికారులు కాగల అవకాశం ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థలోనే సాధ్యం కనుక అధికారాలన్నీ ఒకేచోట పోగుపడకుండా, పాలనా వ్యవస్థలలో ప్రజలందర్నీ భాగస్వామ్యం చేసి వికేంద్రీకరణ ద్వారా ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. అన్ని స్థాయిలలో వికేంద్రీకరణ అనివార్యం. ఇవి రెండూ విజయవంతంగా అమలు జరిగినచోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా, చైతన్యవంతంగా ఉండాలి. పాలనావ్యవస్థల్లో గల లోపాలను ఎత్తిచూపి వాటిని సరిచేసేందుకు ఒత్తిడి తేవాలి. తమకున్న హక్కులను వినియోగించుకోవాలి. బాధ్యతలను నిర్వర్తించాలి. అటువంటి కృషి, చొరవ ప్రజల నుండి వ్యక్తమైనప్పుడు ప్రజాస్వామ్యం మరింతగా బలోపేతం అవుతుంది.

**ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. అన్ని స్థాయిలలో వికేంద్రీకరణ అనివార్యం. ఇవి రెండూ విజయవంతంగా అమలు జరిగినచోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న అనేక లోపాల్ని, లొసుగుల్ని, వైరుధ్యాల్ని నేను నా చిన్నతనంలోనే గమనించాను. రాజకీయాల్లో ప్రవేశించి ప్రజాప్రతినిధినయ్యాక అవన్నీ నాకు ప్రత్యక్ష అనుభవంలోకి వచ్చాయి.

1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఎన్నికలొచ్చాయి. భారత రాజ్యాంగం స్థానిక సంస్థల ఏర్పాటును పూర్తిగా రాష్ట్రాలపై వదిలివేయడంతో నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నిక విధానం అమలు చేశారు. రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా ఎన్టీఆర్ నన్ను పోటీకి నిలబెట్టారు. ఇప్పుడంటే రంగారెడ్డిని రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్‌గా 3 జిల్లాలుగా విభజించారు. అప్పుడు రాష్ట్రంలోనే రంగారెడ్డి అతిపెద్ద జిల్లా. జడ్పీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరగడం అదే ప్రథమం. ఆ ఎన్నికలలో నేను నా ప్రత్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొందాను. ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొనేందుకు నిజాయితీగా ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని నిశ్చయించుకొన్నాను. తొలుత సమస్యల్ని గుర్తించడానికి రేయింబవళ్లు జిల్లాలోని ప్రతి గ్రామంలో పర్యటించి వివిధ వర్గాల ప్రజలను కలుసుకొన్నాను. ఎక్కడికి వెళ్లినా పేదరికంతో, అవిద్యతో బాధపడుతున్న ప్రజలు కన్పించారు నాకు. చిన్నచిన్న సమస్యల్ని సైతం పరిష్కరించుకోలేక అవస్థలు పడుతున్న వారు తారసపడ్డారు. దాంతో మార్పు అన్నది ఉపరితలం నుంచికాక క్షేత్రస్థాయి నుంచి మొదలు పెట్టాలని గ్రహించగలిగాను.

**నాకు. చిన్నచిన్న సమస్యల్ని సైతం పరిష్కరించుకోలేక అవస్థలు పడుతున్న వారు తారసపడ్డారు. దాంతో మార్పు అన్నది ఉపరితలం నుంచికాక క్షేత్రస్థాయి నుంచి మొదలు పెట్టాలని నాకు తెలిసింది.**

నిజానికి, అప్పటికే నా చిన్నతనంలో జరిగిన ఓ సంఘటన నన్ను వెంటాడుతూ ఉండేది. స్కూల్లో చదివేరోజుల్లో సెలవులకు నేను మా అమ్మమ్మ ఇంటికి వెళ్లేవాణ్ణి. మా అమ్మమ్మకు మా మామ ఒక్కడే కుమారుడు. ఆర్థికంగా వారు కొంత స్థితిపరులే. స్థానికంగా మా మామకు మంచి పలుకుబడి ఉంది. ప్రతిరోజూ తన సొంత జీపులో హైదరాబాద్ నగరానికి వెళ్లేవాడు. ఊర్లో సమస్యలు ఉంటే వారి పరిష్కారం కోసం కలెక్టర్ ఆఫీసుకు వెళ్లి అధికారులతో మాట్లాడేవాడు. ఆ క్రమంలో ఓ రోజు నేను మా మామతోపాటు జీపులో సిటీకి బయల్దేరాను. ఖైరతాబాద్‌లో ఓ పురాతన భవనంలో ఉంది హైదరాబాద్ కలెక్టరేట్. ఆఫీసు వద్ద జీపు ఆపి చిన్నవాడినైనందున నన్ను తనతో తీసుకువెళ్లకుండా తను కార్యాలయంలోకి వెళ్లాడు. ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని చూడటం నాకు అదే మొదటిసారి. విశాలమైన ఆవరణలోని చెట్లకింద వివిధ పనుల పరిష్కారం కోసం వచ్చిన వాళ్లు కూర్చొని ఉన్నారు. వారిలో దైన్యస్థితిలో ఉన్న ఓ పెద్ద మనిషి కన్పించాడు నాకు. నేను జీపు దిగి కుతూహలంతో అతన్ని సమీపించి **"ఎవరు మీరు?**

**మీ సమస్య ఏమిటి?"** అని ప్రశ్నించాను. నా పలకరింపు ఆ వృద్ధుడిలో కొంత శక్తినిచ్చినట్లైందికాబోలు తన గోడును చిన్నవాడినైనా నాతో వెళ్లబోసుకొన్నాడు.

అతనిది వికారాబాద్ సమీపంలో ఉన్న ఓ గ్రామం. ఊళ్లో భూసమస్యతో చానాళ్లుగా సతమతమవుతున్నాడు. ఆ ఊళ్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ ఊరి పెద్ద మనిషికి నివేదించాలి. వాటిని తనే పరిష్కరిస్తానని వారికి చెబుతాడు. కలెక్టరేట్‌కెళ్లి పని చేసుకొస్తానని ప్రతిసారి అతని దగ్గర డబ్బుతీసుకొంటున్నాడు గానీ.. సమస్య పరిష్కారం కావడం లేదు. విసిగిపోయిన ఆ వృద్ధుడు తన పనినితానే పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో అష్టకష్టాలు పడి తన గ్రామం నుంచి హైదరాబాద్‌కొచ్చి ఒంటరిగా కలెక్టరేట్‌కు వచ్చాడు. కలెక్టర్ గారిని కలవాలని అతను ప్రయత్నించబోతే కార్యాలయంలోకి కలెక్టర్ గారు దగ్గరుండే బిళ్లబంట్రోతు అడ్డుకొని.. **'ఈరోజు సాధ్యం కాదు. రేపు రా పో'** అని వెనక్కు పంపించేశాడని, అందుకే చేసేదేమీ లేక చెట్టుకింద కూర్చొన్నానని చెప్పాడు. నాకు అతని అశక్తత చూసి ఆశ్చర్యం, బాధ ఒకేసారి కలిగాయి. **'తెల్లారి రమ్మంటే ఇక్కడున్నావెందుకు? ఊరికిపోయి రావొచ్చు కదా?'** అని అడిగాను. 'మళ్లీ ఊరికిపోయి రావడం కష్టం బిడ్డా.. ఈ రాత్రికి ఇక్కడే పడుకొని తెల్లారి పని చూసుకొనిపోతా' అని చెప్పాడు. **'మరి రాత్రికి ఏం తింటావు'?** అని అడిగాను ఆత్రుత ఆపుకోలేక. అతను మౌనంగా తన వద్దనున్న ఓ మూట విప్పి చూపించాడు. అందులో ఒక జొన్నరొట్టె, కొంతకారం కనిపించాయి. **'ఇవి తిని ఈ రాత్రికి ఇక్కడే ఉంటా'** అని అతను చెప్పినపుడు నా గుండె పిండేసినట్లయింది. లోకంపోకడ అప్పుడప్పుడే నాకు అర్థం అవుతున్నట్లనిపించింది. నిజానికి అటువంటి చేదు అనుభవం ఆ వృద్ధుడు ఒక్కడిదే కాదు. మానవత్వంలేని ఉద్యోగుల కారణంగా అశక్తులైన అటువంటి వృద్ధులెందరో బాధ పడుతున్నారని నాకు అర్థం అయింది. ప్రజాస్వామ్యం అనేది మేడిపండు లాంటిదని కూడా అర్థం అయింది. నేను స్కూల్ చదువు ముగించుకొని కాలేజీకి వెళ్లాక ఒకవైపు పాఠ్యపుస్తకాలతోపాటు సమాజాన్ని అధ్యయనం చేయడానికి నాకు ఇటువంటి సంఘటనలనేకం దోహదపడ్డాయి. సమాజాన్ని సాధ్యమైనమేర ప్రజాస్వామీకరించాలన్న స్పృహ నాకు అప్పుడు కలిగింది. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకు వెళ్లాల్సిన ప్రభుత్వ యంత్రాంగం.. అందుకు భిన్నంగా ప్రజలను తన చుట్టూతిప్పుకొంటూ వారిని భరించలేని కడగండ్లకు గురిచేయడం నన్ను అప్పుడే కలవరపాటుకు గురి చేసింది.

**ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రజల వద్దకు వెళ్లాల్సిన ప్రభుత్వ యంత్రాంగం.. ప్రజలను తన చుట్టూతిప్పుకొంటూ వారిని కడగండ్లకు గురిచేయడం నన్ను కలవరపాటుకు గురి చేసింది.**

రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా ఎన్నికయ్యాక గ్రామాల పర్యటనలతోనే నా రాజకీయ

కార్యాచరణ మొదలైంది. జిల్లా ప్రజలందరితో ఎన్నుకోబడినందున ఏ గ్రామానికి వెళ్లినా వారందరూ నాకు ఆప్తులుగా తోచేవారు. వారి సమస్యల్ని పరిష్కరించడం నా ప్రాథమిక కర్తవ్యంగా భావించేవాణ్ణి. అంత పెద్ద జిల్లా అయిన రంగారెడ్డి జిల్లాలో కేవలం 65 ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉండేవి. జిల్లాలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా, అధ్వాన్నంగా ఉండేది. కొన్ని పాఠశాలలలో తగినంత సంఖ్యలో ఉపాధ్యాయులు ఉండేవారు కారు. ఉన్న కొద్దిమంది సమయపాలన పాటించేవారు కాదు. అందుకు వారు చెప్పే కారణాలు కొన్ని నాకు సహేతుకంగానే కన్పించేవి.

ముందుగా జిల్లాలోని విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని నిశ్చయించుకొన్నాను. సమస్యల మూలాల్లోకి వెళ్లినపుడు పలు చిత్రమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. మండలాల హెడ్‌క్వార్టర్స్‌లో నివాసం ఉండే టీచర్లు ఆయా గ్రామాలలో ఉన్న పాఠశాలలకు సకాలంలో వెళ్లాలంటే వారికి ఆర్టీసీ సదుపాయం లేదు. వారికి ఆర్థికపరంగా రావాల్సిన బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం జరిగేది. దాంతో వారు ఇబ్బందులు పడేవారు. ఇక టీచర్ల బదిలీల ప్రక్రియ అవినీతిమయంగా తయారై ఉంది. నేను ముందుగా టీచర్ల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాను. ఆనాడు చాలా గ్రామాలకు రోడ్డురవాణా సంస్థ బస్సులు నడిపేదికాదు. నేను ఆర్టీసీ అధికారులతో మాట్లాడితే, బస్సులు తిరిగేందుకు రోడ్లు అనువుగా లేవని వారు సమాధానం చెప్పేవారు. రికార్డులు చూస్తే కొత్త రోడ్లు వేసినట్లు కాగితాలపై ఉండేది. అంటే.. రోడ్లు వేయకనే వేసినట్లు చూపి ప్రజాధనాన్ని కొందరు కొల్లగొడుతున్న వాస్తవం బహిర్గతమైంది. దాంతో, స్వయంగా నేనే చొరవ తీసుకొని రోడ్లు మంజూరు చేయించాను. అంతేకాదు.. మంజూరైన రోడ్లు వేస్తున్నదీ లేనిదీ నేనే స్వయంగా వెళ్లి పర్యవేక్షించేవాణ్ణి. రోడ్లు బాగుపడ్డాక బస్సులు నడవడం మొదలైంది. టీచర్లు సకాలంలో పాఠశాలలకు వెళ్లేవారు. టీచర్ల బదిలీలను పారదర్శకతతో అవినీతికి తావులేకుండా చేయగలిగాను. ఫలితంగా ఉపాధ్యాయులలో, ఉపాధ్యాయ సంఘాలలో నాకు గౌరవం పెరిగింది. నేను తరచుగా వారితో సమావేశాలు నిర్వహించేవాణ్ణి.

**టీచర్ల బదిలీలను పారదర్శకతతో అవినీతికి తావులేకుండా చేయగలిగాను. ఫలితంగా ఉపాధ్యాయులలో, ఉపాధ్యాయ సంఘాలలో నాకు గౌరవం పెరిగింది.**

ఆనాడు జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు తీవ్రమైన ఫ్లోరైడ్ సమస్యతోను, నీటి ఎద్దడితోను బాధపడేవారు. సంబంధిత అధికారులతో, మంత్రులతో స్వయంగా మాట్లాడి ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేవాణ్ణి. కొన్ని సందర్భాలలో స్థానిక ప్రజలు నాకు సంబంధంలేని అంశాలను కూడా నా దృష్టికి తెచ్చేవారు. అవి నా పరిధిలోనివి కావని చెప్పి

వారిని ఏనాడూ నిరాశపర్చలేదు. జిల్లాలో రైల్వేలకు సంబంధించిన సమస్యలను కూడా రైల్వే అధికారులతో మాట్లాడి.. వారిని ఒప్పించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశాను. ప్రజాసమస్యలను పరిష్కరించడంలోనే ఎనలేని సంతోషాన్ని, తృప్తిని పొందగలిగాను. రంగారెడ్డి జిల్లా చైర్‌పర్సన్‌గా నేను చూపుతున్న చొరవ, సమస్యల పరిష్కారానికి వినూత్నరీతిలో చేస్తున్న కృషి కారణంగా రాజకీయ వర్గాలలో నా పేరు ఎక్కువగా చర్చకు వస్తుండేది.

ఆ క్రమంలోనే రాజేంద్రనగర్ మండలంలో ఉన్న ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థ – జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (NIRD) వారు తాము దేశంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, అధికారులకు నిరంతరంగా నిర్వహించే శిక్షణ కార్యక్రమాలలో ఉపన్యాసకుని (రిసోర్స్ పర్సన్)గా పాల్గొనాల్సిందిగా నన్ను ఆహ్వానించారు. దేశంలోని స్థానిక సంస్థల బలోపేతానికి నిర్దేశించిన ఆ శిక్షణ కార్యక్రమాలకు తప్పనిసరిగా పాల్గొనేవాణ్ణి. ఆ శిక్షణ కార్యక్రమాలకు జడ్పీ చైర్మన్లు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు బ్యాచ్‌లవారీగా వచ్చేవారు. నేను ఎటువంటి మొహమాటాలకు పోకుండా, జంకులేకుండా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను నిష్కర్షగా చెప్పేవాణ్ణి. నా అనుభవంలో అటువంటి సమస్యలు ఎదురయినపుడు ఏవిధంగా పరిష్కరించగలిగానో తెలియజెప్పేవాణ్ణి. ఉపన్యాసం ముగిశాక చాలామంది నన్ను కలిసేవారు. తమకు ఉపయోగపడే అంశాలను ప్రస్తావించానని అభినందించేవారు. NIRD తోపాటు రాష్ట్రస్థాయిలోని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ (SIRD) వారుకూడా తమ శిక్షణ కార్యక్రమాలకు ఉపన్యాసకుడిగా రమ్మని ఆహ్వానించేవారు.

**జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (NIRD) దేశంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, అధికారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాలలో ఉపన్యాసకునిగా పాల్గొనాల్సిందిగా నన్ను ఆహ్వానించారు.**

1989లో రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రావడం రావడంతోనే వారు స్థానిక సంస్థల అధికారాలకు కోత పెట్టారు. రాజ్యాగవిరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వల్ల ప్రజలకు జరిగే నష్టాన్ని నిరోధించడానికి.. ఒకవైపు న్యాయపోరాటం చేయాలని, మరోవైపు ప్రజల్ని చైతన్యపర్చాలని రాష్ట్రంలోని జడ్పీ చైర్మన్లు అందరం కలిసి నిర్ణయించాం. కలిసికట్టుగా ఉద్యమించడానికి, మాకున్న రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించుకోవడానికి జడ్పీ చైర్మన్లందరం ఒక వేదికగా ఏర్పడినాక నన్ను కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు. రాష్ట్ర జడ్పీ చైర్మన్ల ఫోరమ్ కన్వీనర్ హెూదాలో నేను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి ఆదిలాబాద్, అనంతపురం వరకు పర్యటించాను. ప్రజల మద్దతుతో పోరాటాలు, ఉద్యమాలు చేశాం. ఫలితంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. స్థానిక సంస్థల అధికారాలు పునరుద్ధరించబడ్డాయి. అప్పట్లో

అదొక రాజకీయ సంచలనం. మేము చేసిన ఆ ఉద్యమం తెలుగుదేశం పార్టీకి కూడా రాజకీయంగా ఉపకరించింది.

రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్ని నిర్వీర్యం చేయాలని చూసినప్పటికి, దేశ ప్రధానిగా ఉన్న సమయంలో రాజీవ్‌గాంధీ స్థానిక సంస్థల అస్తవ్యస్త వ్యవస్థను క్రమబద్ధీకరించి బలోపేతం చేయాలని సంకల్పించారు. 73, 74 రాజ్యాంగ సవరణలు తెచ్చి స్థానిక సంస్థలకు క్రమంతప్పకుండా ప్రతి ఐదేళ్లకు ఎన్నికల్ని నిర్వహించడం; వాటికి నిధులు, అధికారాలు బదలాయించడం వంటి మార్పులు తేవడానికి చట్టం చేయాలని నిశ్చయించారు. అందుకోసం ఓ ముసాయిదా బిల్లు రూపకల్పనకు ఓ కమిటీని ఏర్పాటు చేశారు. సదరు కమిటీ హైదరాబాద్‌కు వచ్చి తమకు సలహాలు, సూచనలు అందించడానికి పిలిచిన వ్యక్తులలో నేను, ప్రముఖ గాంధేయవాది శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఉన్నాం. నేను నా అభిప్రాయాల్ని, సూచనల్ని కమిటీకి విస్పష్టంగా చెప్పాను. సుదీర్ఘ కసరత్తు జరిపి బిల్లు తుది ముసాయిదా రూపొందించారు. ఆ బిల్లు తుదిరూపు రావడానికి దోహదం చేసిన వ్యక్తుల పేర్లను కమిటీ ఉదహరించింది. అందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నా పేరు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారి పేరు ఉండటం ఇప్పటికీ నాకెంతో సంతృప్తి కలిగిస్తుంది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా నా అనుభవం దేశానికి పనికొచ్చిందని భావిస్తుంటాను.

**ప్రజాస్వామ్యంలో ఐదేళ్లకొకసారి ఓటు వేయడంతోనే ప్రజల బాధ్యత తీరిపోదు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి.**

పరిపాలనారంగంలో రాష్ట్ర, దేశవ్యాప్త అనుభవాలను పరిగణనలోకి తీసుకొన్నా, కొన్ని దేశాల అనుభవాలను పరిశీలించినా పరిపాలనా వికేంద్రీకరణ జరిగితేనే తప్ప ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదని తెలుస్తుంది. ప్రజాస్వామ్యంలో ఐదేళ్లకొకసారి ఓటు వేయడంతోనే ప్రజల బాధ్యత తీరిపోదు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి.

## ప్రజలు అందరికీ నివాస స్థలం

భారత జాతీయోద్యమంలో అతిముఖ్యమైనది భూదానోద్యమం. దేశంలో భూమిలేని రైతాంగానికి, నిరుపేదలకు భూమి అందించాలన్న ఉన్నత ఆశయంతో అది మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం లభించినాక భూసంస్కరణల కోసం ప్రభుత్వాలు కొంతమేర కృషి చేశాయి. భారత రాజ్యాంగంలోని 21 అధికరణలో ప్రతి ఒక్కరికీ నివాసం (రైట్ టు షెల్టర్) ఒక ప్రాథమిక హక్కుగా కల్పించబడింది. అయితే ప్రజలకున్న ఈ రాజ్యాంగ హక్కును నెరవేర్చడానికి ఏ ప్రభుత్వమూ చిత్తశుద్ధితో కృషి చేయలేదు. ఫలితంగా సొంతానికి గజం స్థలం కూడా లేని నిరుపేదలు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు.

పట్టణీకరణతోపాటు జనాభా పెరిగిన కారణంగా భూమి స్వరూప స్వభావాలే మారిపోయాయి. సంపద కొద్దిమంది వద్ద కేంద్రీకృతం కావడంతో పెద్దఎత్తున కొందరు భూమిని కొనిపెట్టుకొంటున్నారు. అర్హులైన ప్రజలకు ఇంటి జాగాలు అందించాల్సిన ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో ప్రభుత్వ భూముల్ని వేలం వేసి వచ్చిన ఆదాయాన్ని ఖజానాకు జమ చేసుకొంటున్నాయి. భూముల విలువ కృత్రిమంగా పెరిగిపోవడంతో.. సామాన్యుల సొంతింటి కల కల్లగానే మిగిలిపోతోంది. ఆరోగ్యకరమైన వాతావరణంలో పిల్లలు పెరగాలంటే, ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలి. సొంత గృహం ఉంటే, జీవన ప్రమాణాలు కూడా పెరుగుతాయి. అభివృద్ధి చెందిన అనేక దేశాలలో పౌరలందరికీ అతి తక్కువ ధరలో నాణ్యమైన గృహాలు నిర్మించి ఇచ్చే బాధ్యతను ప్రభుత్వాలే స్వీకరించాయి. మన దేశంలో ప్రతియేటా లక్షలాది గృహాలు నిర్మించి పేదలకు ఇస్తున్నామని ప్రభుత్వాలు చెప్పుకొంటున్నప్పటికీ, సొంత ఇల్లుకానీ, ఇంటి జాగా కానీ లేని కుటుంబాల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అల్పాదాయ వర్గాలకు చెందిన ప్రతి కుటుంబానికి సొంత గృహం కట్టించి ఇవ్వడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటిగా ఉండాలి.

## నాణ్యమైన విద్య, వైద్యం

పేదరికాన్ని సమర్థవంతంగా రూపుమాపే సాధనం 'విద్య' ఒక్కటి. అందుకే విద్య మనిషి జీవితంలో అత్యంత కీలకం. ప్రజావసరాలకు అనుగుణమైన, దేశ ప్రయోజనాలకు అనుగుణమైన విద్యనందించడంలో మనం బాగా వెనుకబడ్డాం. కొద్దిమంది డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్ట్‌లను అందించడం విద్యావ్యవస్థ యొక్క సామర్థ్యానికి గీటురాయి కాదు. చదువుకొనే ప్రతి ఒక్కరికీ, ఆ చదువు ఉపాధి చూపించగలగడమే విద్యావ్యవస్థకు కొలమానం కావాలి. విద్య వల్ల ప్రతిభ మెరుగవ్వాలి. మనోవికాసం కలగాలి. నైపుణ్యాలు పెరగాలి. స్వయంశక్తితో బ్రతకడం, ఉపాధి పొందడం విద్య ద్వారా సాధ్యపడాలి.

**పారిశ్రామికీకరణతో చేతివృత్తుల వారికి గడ్డుకాలం ఎదురయింది. యంత్రాలను సమకూర్చుకోలేక, వేరే ప్రత్యామ్నాయ మార్గాలు లేక చేతివృత్తులవారు ఆర్థికంగా చితికిపోయారు.**

పారిశ్రామిక విప్లవానికి ముందు భారతదేశంలో కొనసాగిన అనేక సంప్రదాయ చేతివృత్తులు యావత్ ప్రపంచాన్ని అబ్బురపర్చేవిగా ఉండేవి. చేతివృత్తులపై ఆధారపడిన వారికి మెరుగైన జీవనం లభించేది. కానీ, ఎప్పుడైతే పారిశ్రామికీకరణతో యంత్రాల ఉపయోగం ఎక్కువయిందో అప్పటి నుంచి దేశంలోని చేతివృత్తుల వారికి గడ్డుకాలం ఎదురయింది. యంత్రాలను కొనుగోలు చేసే శక్తి లేక, వాటిని సమకూర్చుకోలేక, వేరే ప్రత్యామ్నాయ మార్గాలు లేక చేతివృత్తులవారు ఆర్థికంగా చితికిపోయారు. అద్భుతమైన వారి పనితనం

ఎందుకూ పనికి రాకుండా పోయింది. ముందుచూపు లేని ప్రభుత్వాలు.. చేతివృత్తుల వారిని వారిమానాన వారిని వదిలివేశాయి. చెప్పులతయారీ, వడ్రంగి వస్తువులు, తోళ్ల వస్తువులు మొదలైన రంగాలలో భారత పనివాళ్ల నైపుణ్యంముందు ప్రపంచంలో మరెవరూ సాటిరారు. అటువంటి వృత్తిదారులను ప్రోత్సహించి వారు తయారు చేసే వస్తువులను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు కల్పించగలగాలి. అంతేకాదు.. భారతీయ మహిళలు తయారుచేసే పిండివంటలు, పచ్చళ్లు వంటి వాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఎంతో గిరాకీ ఉంది. అటువంటి నైపుణ్యాలు కలిగిన వారిని ప్రోత్సహించాలి. ఇటీవలి కాలంలో 'పాకశాస్త్రం' పట్ల లక్షలాది మంది యువత మక్కువ చూపుతున్నారు. ఆతిధ్యరంగంలో వారికి పుష్కలమైన అవకాశాలు లభిస్తున్నాయి. చెప్పుకోవడానికి ఇటువంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టే చేతివృత్తులకు తగిన ప్రోత్సాహం అందించడం, ఆధునిక పనిముట్లు, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తే గ్రామీణ ప్రాంత యువతీయువకుల ఆర్థిక స్థితిగతులు మెరుగవుతాయి. అలాగే, వ్యవసాయరంగ విద్యను పునర్వ్యస్థీకరించాలి. క్షేత్రస్థాయిలో అనుభవం గడించి దానిని వ్యవసాయరంగ సాగుపద్ధతుల్ని మెరుగుపర్చడానికి, వ్యవసాయ అనుబంధ వృత్తులను చేపట్టడానికి అనువుగా వ్యవసాయ విద్యను తీర్చిదిద్దాలి. వ్యవసాయ పాలిటెక్నిక్‌లను స్థాపించగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదక పెంపుదల కొరకు వ్యవసాయరంగంలో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. విద్య అంటే కేవలం.. కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదివి పట్టాలు పుచ్చుకొన్నదే **'విద్య'** అనే దురభిప్రాయం తొలగిపోవాలి. ఎవరికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే.. దానిని తమ జీవనభృతికి ఉపయోగించుకొనేందుకు గల అవకాశాలను ప్రభుత్వమే ప్రోత్సహించాలి.

**పట్టాలు పుచ్చుకొన్నదే 'విద్య' అనే దురభిప్రాయం తొలగిపోవాలి. ఎవరికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే.. అటువంటి అవకాశాలను వారికి ప్రభుత్వమే కల్పించాలి.**

ప్రధానంగా మన యూనివర్సిటీలను ఆధునీకరించాలి. నిరంతర పరిశోధన జరిగే కేంద్రాలుగా యూనివర్సిటీలు రూపొందాలి. దేశంలోని అన్ని యూనివర్సిటీలను అనుసంధానం చేసి.. పరిశోధనల ఫలితాలు అందరికీ తెలిసేలా, అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తితో పనిచేసేవిధంగా ప్రోత్సహించాలి. అందరికీ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి.

మన దేశంలో వైద్య విద్య సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉంది. అనేక దేశాలలో వైద్య విద్యను అభ్యసించడానికి మన దేశ యువత చిన్నచిన్న దేశాలకు వెళ్లడం మన దేశంలో వైద్యవిద్య దుస్థితికి అద్దం పడుతుంది. వైద్యవిద్య ప్రమాణాల్ని మెరుగుపర్చడానికి

నాణ్యతతో కూడిన వివిధ రకాల వైద్య కోర్సులను ప్రవేశ పెట్టాలి. కరోనా సమయంలో పారామెడికల్ సిబ్బందికి ఏర్పడిన కొరతను దృష్టి పెట్టుకొని.. పారామెడికల్ విద్యను అందించే సంస్థలను దేశంలోని అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి.

## మహిళల శక్తి సామర్థ్యాలను మెరుగుపర్చి సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి

జనాభాలో మహిళల సంఖ్య సగభాగం. భారతదేశంలోనే కాదు.. అనేక దేశాలలో మహిళలపై తరతరాలుగా సాగిన ఆంక్షలు, నియంత్రణ, కట్టుబాట్లు, లింగవివక్ష, దోపిడీ, హింస మొదలైన కారణాల వల్ల వారి శక్తి సామర్థ్యాలు పూర్తిస్థాయిలో సమాజం ఉపయోగించుకోలేక పోయింది. అభివృద్ధి చెందామని చాటుకొనే దేశాలలో సైతం మహిళల స్థితిగతులు ఏమంత మెరుగ్గా లేవు. ఇప్పటికీ వారిని సామాజికంగా, సాంస్కృతికంగా అణచివేస్తున్నారు. రాజకీయపరంగా ప్రోత్సహించడం లేదు. వారి సంపాదనను మాత్రం దోచుకొంటున్నారనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు.

మహిళల ఆలోచనా దృక్పథంలో మార్పు రావాలంటే ముందుగా వారికి విద్యనందించాలి. ప్రాథమిక విద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు ఆడపిల్లల చదువును పూర్తిగా ప్రభుత్వాలే భరించాలి. ఆడపిల్లలు తమ న్యూనతాభావం వదిలించుకొని తాము మగవారికి ఎందులోనూ తీసిపోమన్న ఆత్మవిశ్వాసం పెంచుకొని ముందుకు సాగాలి. ఆర్థిక స్వావలంభన సాధించేందుకు కృషి చేయాలి. మహిళలు తమ హక్కుల్ని సంపూర్ణంగా వినియోగించుకొనేందుకు ప్రభుత్వాలు అండదండలు అందించాలి. వివిధ అంశాలపై వారికి శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక పాఠ్యాంశాలు అందించాలి. 'ఒకే పనికి ఒకే వేతనం' అనే సూత్రం ప్రాతిపదికన మగవారితో సమానంగా మహిళలకు అసంఘటిత రంగంతో సహా అన్ని రంగాలలో వేతనాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. మహిళాశక్తిని సమాజాభివృద్ధిలో వినియోగించుకోగలిగితే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయి.

**ఆడపిల్లలు తమ న్యూనతాభావం వదిలించుకొని తాము మగవారికి ఎందులోనూ తీసిపోమన్న ఆత్మవిశ్వాసం పెంచుకొని ముందుకు సాగాలి.**

## అవినీతిని తగ్గించాలి

అవినీతి అన్నది ప్రజలపై వేసే పరోక్ష పన్ను లాంటిది అని అన్నారు గాంధీజీ. సమాజానికి చెందవలసిన వనరులను కొల్లగొట్టే క్రమంలో అవినీతి అన్నది అన్నిచోట్ల తిష్టవేసి స్థిరపడి పోయింది. ఫలితంగా ప్రభుత్వం వద్ద తగిన ఆదాయం లేక ప్రజలకు అందవలసిన

సేవలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. అవినీతి కారణంగా ప్రజలు ఎన్నో విధాలుగా నష్టపోతున్నారు. ప్రభుత్వానికి జమ కావాల్సిన డబ్బు పక్కదారి పడుతోంది. వనరులు చాలక ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. ప్రజలపై ఎడాపెడా పన్నులు వేస్తున్నారు. అది మళ్లీ సామాన్యులపై భారంగా మారుతోంది. దేశం వెనుకబడిపోవడానికి కారణం నిస్సందేహంగా దేశంలో తాండవిస్తున్న అవినీతే. ఆర్థిక సంస్కరణలు మొదలై ప్రైవేటు పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా పెరిగినాక, దాంతోపాటు అవినీతి కూడా పెరిగింది. బ్యాంకుల కుంభకోణాలు పెరిగాయి. స్టాక్‌మార్కెట్ అక్రమాలు జరగడం సర్వసాధారణం అయింది. టెండర్లలో గోల్‌మాల్ జరగడం పరిపాటిగా మారింది. క్లుప్తంగా చెప్పాలంటే, గతంలో కంటే భిన్నంగా అవినీతి సర్వవ్యాపితమైంది. ఈ నేపథ్యంలో అన్ని రంగాలలో పారదర్శకత పెరగాలి. ప్రజలకు అన్ని విషయాలపై సమాచారం అందాలి. ఎక్కడికక్కడ 'చెక్స్' ఉండాలి. అధికారం మొత్తం కొందరు వ్యక్తుల చేతుల్లో లేకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వం అమలుచేసే అన్ని కార్యక్రమాలలో ప్రజలను భాగస్వాముల్ని చేయాలి. అవినీతి కేసులను సత్వరం పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి. అన్ని సేవలను అందించడానికి ఎక్కడికక్కడ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పారదర్శకత తెచ్చినట్లయితే అవినీతి చాలావరకు తగ్గుతుంది.

**చిట్టచివరి వ్యక్తికి సైతం న్యాయం అందేలా న్యాయ వ్యవస్థను పునర్వ్యస్థీకరించాలి. చట్టాలను సరళీకరించాలి. ప్రజల భాషలో వాటిని అందించాలి.**

## న్యాయ వ్యవస్థ

మన దేశంలో సామాన్యులకు నమ్మకం ఉన్న వ్యవస్థ – న్యాయ వ్యవస్థ. ఇది మరింత బలోపేతం కావాలి. చిట్టచివరి వ్యక్తికి సైతం న్యాయం అందేలా న్యాయ వ్యవస్థను పునర్వ్యస్థీకరించాలి. చట్టాలను సరళీకరించాలి. ప్రజల భాషలో వాటిని అందించాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. న్యాయ స్థానాలు పనిచేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచాలి. న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడానికి జడ్జీల నియామకం మొదలుకొని న్యాయస్థానాల పరిపాలనా విధానంలో తేవాల్సిన సమగ్ర మార్పులపై పలు సూచనలు చేసిన 'లా కమిషన్' సిఫార్సులను అమలు చేయాలి. అభివృద్ధి చెందిన దేశాలలో న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండటం వల్లనే అవి అభివృద్ధి చెందాయన్న వాస్తవాన్ని గ్రహించి ఇక్కడ కూడా న్యాయ వ్యవస్థను పటిష్టపర్చే చర్యల్ని చేపట్టాలి.

♦ ♦



ప్రజలకు మరింత చేరువగామం

తొమ్మిదినామినేషన్లు

ఆదివారం, 1988 మార్చి 9

ద్విముఖ్యుల మధ్య పోటీ

జడ్.పి.పి.

పల్లెల్లో సైకిల్

జడ్.పి.పి 'దేశం' కైవసం

| | |
|---|---|
| మొత్తం మండలాలు | 33 |
| ... | 32 |
| తెలుగుదేశం | 26 |
| కాంగ్రెస్ (ఐ) | 6 |

# దేవేందర్‌కు విజయాభిషేకం

[ఆంధ్రప్రభ ప్రతినిధి]
హైదరాబాద్, మార్చి 8 :

...మెజారిటీతో రంగారెడ్డి జిల్లా ... పదవిని కైవసం ... 32 మండల ...

మండలంలో ఈ మెజారిటీ 9065 వోట్లు. కాంగ్రెస్(ఐ) విజయాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఉదాహరణకు వికారాబాద్‌లో కాంగ్రెస్ [ఐ] మెజారిటీ 97 వోట్లు మాత్రమే. ఘట్‌కేసర్‌లో 928, కుత్బుల్లాపూర్‌లో 974, బషీరాబాద్‌లో 1863, మార్పల్లిలో 1977 వోట్లు. తెలుగుదేశం పార్టీ గెలుచుకొన్న మండలాలు : ఇబ్రహీంపట్నం, మహేశ్వరం,

కందుకూరు, హయాయత్‌నగర్, సరూర్‌నగర్, మేడ్చల్, షామీర్‌పేట, కీసర, రాజేంద్రనగర్, షంషాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ళ, మొయినాబాద్, నవాబ్‌పేట్, గండీడ్, కుల్కచెర్ల, దోమ, పరిగి, ధరూర్, పూడూరు, నవాబ్‌పేట, మొయినాబాద్, బంటారం, పెద్దేముల్, యాలాల్, తాండూరు. కాంగ్రెస్[ఐ] యాచారం

కుత్బుల్లాపూర్, వికారాబాద్, బషీరాబాద్ మండల...

దేవేంద్రగౌడ్ నామినేషన్ దాఖలు

## మండలాధీశులు

[ఆంధ్రప్రభ ప్రతినిధి]
హైదరాబాద్, మార్చి 8 :

...త ఆదివారంనాడు రంగారెడ్డి జిల్లా 32 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులుగా ఈ క్రింది వారు ఎన్నికయ్యారు. వీరిలో ... మంది తెలుగుదేశం పార్టీకి చెందినవారు, ఆరుగురు కాంగ్రెస్ [ఐ] పార్టీకి చెందినవారు.

ఇబ్రహీంపట్నం : ...
సత్యనారాయణ[తె.దే.], యాచారం: బొమ్మిడి కృష్ణారెడ్డి [కాం], మహేశ్వరం: ... వెంకటరామిరెడ్డి [తె.దే.], ...

మల్లారెడ్డి [తె.దే.], ...

...ప్రజాపరిషత్ ఎన్నికలో కాంగ్రెస్ [ఐ] తప్ప బి.జె.పి ... ప్రేమరాజ్‌యాదవ్‌తో సహా ... మంది అభ్యర్థులందరూ ...

పెద్దేముల్: శ్రీ ... హైకోర్టు స్టే వల్ల పెద్దేముల్ మండలాల ఎన్నికలు జరుగలేదు.

## మునిసిపల్ ఫలితాలపై ముఖ్యమంత్రి అసంతృప్తి

[ఆంధ్రప్రభ ప్రతినిధి]
హైదరాబాద్, మార్చి ...

రంగారెడ్డి జిల్లాలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ మొత్తం 11 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎదురైన పరాజయాల వల్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తన ఆందోళనను, అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆదివారం జరిగిన రంగారెడ్డి జిల్లా...

## స్థానిక సంస్థల విధులు, హక్కుల పునరుద్ధరణకు ఉద్యమాలు

నేను జడ్పీ చైర్మన్ అయిన ఏడాది కాలానికే రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడి జరిగింది. 1989లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. అప్పటికి 23 జిల్లాలకు జడ్పీ చైర్మన్లుగా తెలుగుదేశం పార్టీకి చెందినవారే

ఉండడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం జడ్పీ చైర్మన్లకున్న అధికారాలలో కోతపెట్టి.. జిల్లాల సిఇవోలుగా ఐఏఎస్ అధికారులను నియమించి మొత్తం అధికార పెత్తనం వారికప్పగించింది. ఆ సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న పలు అప్రజాస్వామిక నిర్ణయాలను న్యాయస్థానంలో సంఘటితంగా సవాలు చేయాలని నిర్ణయించుకొన్నాం. 23 జిల్లాల చైర్మన్లు అందరం ఒక కమిటీగా ఏర్పాటయ్యాం. దానికి నన్ను కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్‌గా అప్పటికే అనుభవం గలిగిన శ్రీ చేకూరి కాశయ్యగారు; పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్‌గా శ్రీ నారాయణ స్వామి గారు ఉన్నప్పటికీ యువకుడినైన నాకు కన్వీనర్‌గా

ఉండే అవకాశం ఇచ్చారు. వారందరి సలహాలు, సూచనలతో జడ్పీ చైర్మన్ల కమిటీ కన్వీనర్‌గా నేను స్థానిక ప్రభుత్వాల హక్కుల పునరుద్ధరణకు ప్రజా ఉద్యమాలు చేశాను. జిల్లాలవారీగా సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవాలు వివరించాం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మేము నిర్వహించిన ఉద్యమానికి అన్ని వర్గాల నుంచి మద్దతు లభించింది. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన స్థానిక ప్రభుత్వాల విధులు, బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించడం రాజ్యాంగ విరుద్ధం అనే కారణాలతో రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానమైన హైకోర్టులో కేసు వేశాము. హైకోర్టు తీర్పు మాకు అనుకూలంగా వచ్చింది. రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి.. స్థానిక ప్రభుత్వాలకు అంతకుముందున్న హక్కుల్ని పునరుద్ధరించింది.

◆ ◆

# స్థానిక ప్రభుత్వాలు - అధికార వికేంద్రీకరణ

భిన్నత్వంలో ఏకత్వానికి చక్కటి ఉదాహరణ భారతదేశం. ఇక్కడ ఉన్నన్ని తెగలు, భాషలు, మతాలు, కులాలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు మరెక్కడా లేవు. విభిన్నమైన అభిరుచులు, అలవాట్లు కలిగి ఆర్థిక సామాజిక తారతమ్యాలు ఉన్నప్పటికీ ప్రజలు శాంతిసహనం, సుహృద్భావాలతో జాతీయ సమగ్రత, సమైక్యతలతో కలిసిమెలిసి జీవనం సాగించడం భారతదేశం యొక్క ప్రత్యేకత.

**అధికార వికేంద్రీకరణ జరిగినపుడు స్థానికంగా ఉన్నత నాయకత్వం వెలికివస్తుంది. వివిధ నేపథ్యాలు కలిగిన వ్యక్తులు నాయకులుగా ఎదుగుతారు.**

ఇంత వైవిధ్యభరితమైన భారతదేశంలో జాతీయ, ప్రాంతీయ, స్థానిక రాజకీయ పార్టీలతో బహుళ రాజకీయ వ్యవస్థ వ్రేళ్లూనుకొంది. అందువల్ల మన దేశ పరిపాలనకు ప్రజాస్వామ్య విధానమే సరియైనదని, అనువైనదని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఎందుకంటే, ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ప్రజల అవసరాలకు కాలానుగుణమైన విధానాలను అనుసరించడం, మెరుగుపర్చుకోవడం సాధ్యపడుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ఫలప్రదం కావాలన్నా, పరిపుష్టం కావాలన్నా పరిపాలనలో అధికార వికేంద్రీకరణ సంపూర్ణంగా జరగాలి. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం అన్ని దశల్లో ఉండాలి. నిర్ణయాధికారాలన్నీ ప్రజల చేతుల్లోనే ఉండాలి. ప్రజలు స్వేచ్ఛగా తమ హక్కుల్ని, జవాబుదారీతనంతో బాధ్యతల్ని నిర్వర్తించే అనువైన పరిస్థితులు ఉంటే సంక్షేమం, అభివృద్ధి సజావుగా సాగుతాయి. అధికార వికేంద్రీకరణ జరిగినపుడు స్థానికంగా ఉన్నత నాయకత్వం వెలికివస్తుంది. వివిధ నేపథ్యాలు కలిగిన వ్యక్తులు నాయకులుగా ఎదుగుతారు. వారి అనుభవం, కార్యదక్షణ సమాజ పునర్‌నిర్మాణానికి ఉపయోగపడతాయి.

ప్రజల అవసరాలను గుర్తించడం, వాటి పరిష్కారానికి చర్యలను చేపట్టడం, ప్రజలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యులను చేయడం తదితర పనులన్నీ స్థానిక ప్రభుత్వాలే చేస్తాయి. ప్రజల అవసరాలను గ్రహించి వాటి పరిష్కారానికి చొరవచూపే వ్యక్తులు చట్టసభలకు ఎన్నికయితే వారి అనుభవం సమాజాభివృద్ధికి ఎంతో దోహద పడుతుంది.

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా నేను ఎంపికైన తొలినాళ్లల్లో ప్రజలతో మమేకమైనపుడు నాకు వారి ఇబ్బందులపై సమగ్ర అవగాహన ఏర్పడింది. ఆ అనుభవం నాకు తదనంతర కాలంలో ఎంతో ఉపకరించింది.

1988లో ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ ఎన్.టి రామారావు జిల్లా పరిషత్‌ల చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ప్రజలు ఎన్నుకొనే విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పుడు జరిగిన ప్రత్యక్ష ఎన్నికలో నేను రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా గెలిచాను. విస్తీర్ణంరీత్యా రాష్ట్రంలో రంగారెడ్డి రెండో అతిపెద్ద జిల్లా. కర్నాటక రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంగా ఉంది. పేరుకు హైదరాబాద్ నగరానికి శివారు ప్రాంతమైనప్పటికీ.. రంగారెడ్డి జిల్లా అనేక సమస్యలతో సతమతమవుతూ అప్పటికి అన్ని రంగాలలో వెనుకబడే ఉంది.

**తగిన ప్రణాళిక లేకుండా టీచర్లను నియమించడం వల్ల ప్రతిభ గలిగిన విద్యార్థులు సైతం కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులు కాలేకపోయేవారు. విద్యార్థుల ఇబ్బందులు రకరకాలుగా ఉండేవి.**

జిల్లా ప్రజలందరూ ఓట్లేసి గెలిపించినందున, జడ్పీ చైర్మన్‌గా ఎన్నికయిన నేను ప్రతి వ్యక్తికి జవాబుదారీగా ఉండాలన్న బాధ్యతతో నిర్విరామంగా పని చేశాను. జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతానికి వెళ్లాను. అక్కడి స్థానిక ప్రజలను కలుసుకొని ముచ్చటించడం, వారితో సమావేశాలు నిర్వహించడం, వారు చెప్పే సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాళ్లం.

ఆనాడు రంగారెడ్డి జిల్లాలో ఉన్నవి మొత్తం 65 ప్రభుత్వ పాఠశాలలే. కారణాలు ఏవైనా అంతకుముందున్న ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. ఆ నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉండేదంటే.. పాఠశాలల్లో అన్ని సబ్జెక్టులను బోధించడానికి వేర్వేరుగా సబ్జెక్టు టీచర్లు లేని దుస్థితి. లెక్కలు చెప్పే టీచర్ ఇంగ్లీషు కూడా చెప్పేవారు. సైన్స్ టీచర్లు సైన్స్‌తోపాటు గణితం చెప్పాల్సి ఉండేది. తగిన ప్రణాళిక లేకుండా టీచర్లను నియమించడం వల్ల ప్రతిభ గలిగిన విద్యార్థులు సైతం కొన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులు కాలేకపోయేవారు. విద్యార్థుల ఇబ్బందులు రకరకాలుగా ఉండేవి. టీచర్లకూ వారి సమస్యలు వారికుండేవి.

ప్రభుత్వం వేరు మనం వేరు అనే భావన సామాన్య ప్రజల్లో బలంగా నాటుకుపోయి



హైదరాబాదులో ఆదివారం జరిగిన తెలుగు దేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశంలో ఎన్.టి.రామారావు, ఎన్.చంద్రబాబునాయుడు, పి.అశోక్‌గజపతిరాజు, యర్రా, లాల్‌జాన్ బాషా, యతిరాజారావు, కె.ప్రభాకరరావు, పి.శివారెడ్డి, టి.దేవేందర్‌గౌడ్, ఎస్.రామచంద్రారెడ్డి

## తాజా నియామక...
## మూడు జిల్లాలకు పెద్దపీ...

# 11 మందితో పొలిట్ బ్యూరో
## 'దేశం' కార్యవర్గంలో మరో ఐదుగురు

హైదరాబాద్, మే 31 (న్యూస్‌టుడే): రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరించడమేగాక పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక వ్యవస్థ పొలిట్ బ్యూరోను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్.టి. రామారావు ఆదివారం పునరుద్ధరించారు. ఎక్స్ అఫీషియో సభ్యులైన ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రబాబు నాయుడు, పార్లమెంటరీ పార్టీ నాయకుడు మెంటే పద్మనాభంతోపాటు ఎనిమిది మంది సభ్యులతో ఎన్‌టిఆర్ ఈ కమిటీని ప్రకటించారు. పార్టీ అధ్యక్షుడే ఈ కమిటీకి కూడా అధ్యక్షుడిగా ఉంటారు. పశ్చిమగోదావరి పార్టీ అధ్యక్షుడు యర్రా నారాయణస్వామి, శాసనసభ్యులు ఎస్. యతిరాజారావు, పి. అశోకగజపతిరాజు, రంగారెడ్డి జిల్లా జెడ్‌పిపి. పార్టీ అధ్యక్షుడు దేవేందర్, మాజీ ఎం.పి. కల్యాల ప్రభాకరరావు, శాసనసభ్యుడు పి. శివారెడ్డి, మాజీమంత్రి పి. మహేంద్రనాథ్, ఎం.పి. లాల్‌జాన్ పాషాలు పొలిట్ బ్యూరోలో సభ్యులుగా ఉంటారని ఎన్‌టిఆర్ తెలిపారు. ప్రాతినిధ్యం లభించని జిల్లాలకు అవకాశాన్ని కల్పిస్తూ కార్యవర్గాన్ని కూడా విస్తృతపరిచినట్లు ఆయన విలేకరుల సమావేశంలో చెప్పారు. పార్టీ అధ్యక్షుడితోసహా ఇప్పుడు ఉన్న 24 మంది సభ్యులతోబాటు కార్యదర్శులుగా వ్యవహరించే మరో ఐదుగురు పేర్లను ఆయన వెల్లడించారు. కార్యదర్శులుగా పి. శ్రీనివాసరెడ్డి (నిజామాబాద్), బి. జనార్దన్ (ఆదిలాబాద్), ... అంజనేయులు (ప్రకాశం), జొన్నా... యణ (అనంతపురం), ఎ. గోవిందనాయక్ (ఆదిలాబాద్)ను కొత్తగా కార్యవర్గంలోకి తీసుకున్నామన్నారు. మరో ముగ్గురు సభ్యులతో క్రమశిక్షణ సంఘాన్ని కూడా నియమించినట్లు ఆయన చెప్పారు. శాసనసభ్యుడు బి.వి. మోహన్‌రెడ్డి, ప్రణాళికాభివృద్ధి మండలి మాజీ ఉపాధ్యక్షుడు జి. బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి పి. చంద్రశేఖర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు.


కార్యవర్గంలో నెల్లూరు జిల్లాకు ఇంకా ప్రాతినిధ్యం కల్పించలేదని, ఈ జిల్లాకు కూడా త్వరలోనే అవకాశం కల్పిస్తామన్నారు. పొలిట్ బ్యూరో మూడునెలలకొకసారి తప్పనిసరిగా సమావేశం కావాలని అవసరం అయితే ఇంకా అంతకుముందే సమావేశం కావచ్చని ఎన్‌టిఆర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

### పోలీసు శాఖకు అభినందన

మహానాడు కోసం తరలివచ్చిన అశేష ప్రజానీకానికి ఎన్‌టిఆర్ తన, పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసిన పోలీసు శాఖను కూడా ఆయన అభినందించారు. విమాన సర్వీసు రద్దుకావడంవల్లనే మహానాడు సందర్భంగా ఇక్కడ ఏర్పాటుచేసిన ...క్ ఫ్రంట్ సమావేశంలో మాజీ ప్రధాని ...ల్గొనలేకపోయారని ఆయన చెప్పా...



...ప్రజాపరిషత్ ఛైర్మన్‌గా శ్రీ టి. దేవేందర్‌గౌడ్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీ జె. సుధీర్.



...పార్టీకార్యాలయం ప్రారంభించిన సందర్భంగా బుధవా... ...రామారావు ప్రసంగిస్తున్న దృశ్యం. జడ్.పి... ...లో మ...

# 'పూర్వ వైభవం పునరుద్ధరిద్దాం'/
# రంగారెడ్డిలో చ...

...దరాబాదు, ఏప్రిల్ 11 (న్యూస్‌టుడే): ...డ్డిజిల్లాలో చక్కెర కర్మాగారాన్ని ...డుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా ...ందని విద్యామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి ... వివిధ అభివృద్ధి పనులను చేప... కోటిరూపాయలను ముఖ్యమంత్రి శ్రీ ...మారావు మంజూరు చేశారని జిల్లా ... అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీ దేవేంద్ర ...రం రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ... ప్రమాణస్వీకారం చేసిన సంద... సమావేశంలో ఆయన...

...రు. అన్యాయాలకు అ... ...కుండా పనిచేసేందుకు కృషిచేస్తానని ... పరిషత్ అధ్యక్షుడు శ్రీ దేవేంద్రగౌడ్ అన్నారు. ఎలాంటి ఒత్తిళ్ళకు లొంగక న్యాయంగా సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. అధికారులు తమతో సహకరించాలని అభ్యర్థించారు. ... సమావేశంలో మంత్రులు రాజేశంగౌ... ...డి రాజకుమార్, శాసన... యు...

...న కార్యదర్శి ...ఓ. ఇది ...ట్లు కని...

ఉండడాన్ని ఆ సందర్భంలో నేను గమనించాను. నేను ఓ సారి ఓ గ్రామంలో పర్యటిస్తున్నప్పుడు అక్కడ ఓ పాఠశాల నిర్మాణం జరుగుతోంది. ఒక బండెడు ఇసుకకు కేవలం ఒకే ఒక బస్తా సిమెంట్‌ను కలిపి అక్కడి బడి తరగతి గదికి శ్లాబ్ వేస్తున్నారు. అది చూసి నాకు ఆశ్చర్యం కలిగింది. నాణ్యతలేని ఆపైకప్పు ఊడి కిందపడితే విద్యార్థులకు ఏమవుతుందోనన్న ఆలోచన కలిగి భయం వేసింది. **"ఇలా కడితే ఎలా? మీ పిల్లలే కదా ఇక్కడ చదువుకొనేది?"** అని ఆ తాపీ వాళ్లను మందలింపుగా ప్రశ్నించాను. నా ప్రశ్నలోని ఆంతర్యం వారికర్థం కాలేదు. **"మాకేమీ తెలియదు సారు.. కాంట్రాక్టర్ చెప్పినట్లు కడుతున్నాం. మా కూలీ వరకే మేం చూసుకొంటాం"** అని వారు అమాయకంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ఆస్తులంటే.. అవి ప్రజా ఆస్థులనే అవగాహన ఆ కార్మికులకే కాదు.. కాంట్రాక్టర్లుకూ లేదు. ప్రభుత్వ ఆస్థుల కల్పన మొక్కుబడితంతుగా ఎటువంటి పర్యవేక్షణ లేకుండా సాగిపోవడం నాకు బాధ కలిగించింది. ప్రజల భాగస్వామ్యం ఉంటే ఆ పనులు మెరుగ్గా ఉండి ఉండేవని నాకు అర్థం అయింది. ఇటువంటి ఉదాహరణలు అనేకం జిల్లా మొత్తం మీద నాకు అనుభవంలోకి వచ్చాయి. క్షేత్రస్థాయిలో కలిగిన కొన్ని అనుభవాలు నేను రాష్ట్రమంత్రి అయినపుడు పనికొచ్చాయి.

**రాష్ట్రాభివృద్ధిలో కీలకం స్థానిక ప్రభుత్వాలే. ప్రజల మౌలిక అవసరాలు తీర్చే కృషి క్షేత్రస్థాయిలో స్థానిక ప్రభుత్వాల ద్వారా జరిగినపుడే అభివృద్ధి అంచెలంచెలుగా విస్తరిస్తుంది.**

రాష్ట్రాభివృద్ధిలో కీలకం స్థానిక ప్రభుత్వాలే. ప్రజల మౌలిక అవసరాలు తీర్చే కృషి క్షేత్రస్థాయిలో స్థానిక ప్రభుత్వాల ద్వారా జరిగినపుడే అభివృద్ధి అంచెలంచెలుగా విస్తరిస్తుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా.. మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ-స్వరాజ్యం ఏర్పడలేదు. కారణం - స్థానిక ప్రభుత్వాలు నామమాత్రంగా మిగిలిపోవడమే. 1994లో కేంద్రంలోని పివీ నరసింహారావు ప్రభుత్వం 72, 73 రాజ్యాంగ సవరణలు తెచ్చి స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసేందుకు కొంతమేర కృషి చేసినా.. చివరకు ఆశించిన లక్ష్యాలు నెరవేరడంలేదు.

## జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డి)

స్థానిక ప్రభుత్వాల ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటైన **'జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ'** (ఎన్ఐఆర్‌డి) రంగారెడ్డి జిల్లాలోనే ఉంది. ఈ సంస్థ - దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక సంస్థలకు చెందిన ప్రజాప్రతినిధులకు, పార్లమెంట్ సభ్యులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి పునశ్చరణ తరగతులు నిర్వహిస్తుంది. వివిధ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు జరిపే

సందర్భంలో ఎదురయ్యే సమస్యల్ని ప్రాక్టికల్‌గా ఎలా పరిష్కరించవచ్చునో ఓ జడ్పీ చైర్మన్‌గా ఉన్న నన్ను నా అనుభవాలను వారితో పంచుకోవడానికి ఓ రిసోర్స్ పర్సన్‌గా ఆ పునశ్చరణ తరగతులకు ఆహ్వానించారు. ఆ వర్క్ షాపుల్లో ఎన్నో కొత్త అంశాల్ని, ఆలోచనలను ఆవిష్కరించేందుకు నాకు అవకాశం లభించింది. నాటి కేంద్ర ప్రభుత్వం 72, 73 రాజ్యాంగ సవరణల చట్టం ముసాయిదాను రూపొందించే సందర్భంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, గాంధేయవాది శ్రీవావిలాల గోపాల కృష్ణయ్య గారిని, యువకుడిగా ఉన్న నన్ను ఆహ్వానించి మా సూచనలను స్వీకరించారు.

72, 73 రాజ్యాంగ సవరణల చట్టం రూపకల్పనలో పాలుపంచుకొన్న శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య గారితోపాటు నా పేరు కూడా ముసాయిదా ప్రతిలో పేర్కొనడం జరిగింది. అయితే, మహోన్నత లక్ష్యాలతో రూపుదిద్దుకొన్న 72, 73 రాజ్యాంగ సవరణల చట్టం సంకుచిత రాజకీయాల కారణంగా చాలావరకు కాగితాలకే పరిమితం అయింది. ప్రతి ఐదేళ్లకు తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్న నిబంధన ఒక్కటే ఈనాటికీ సక్రమంగా అమలు జరుగుతున్నది తప్ప.. స్థానిక సంస్థలకు విధులు, నిధుల బదలాయింపునకు సంబంధించిన పురోగతి ఏమాత్రం లేదు.

♦ ♦

# స్థానిక ప్రభుత్వాలు - సహకార రంగం

అభివృద్ధికి మూలం వికేంద్రీకరణ. ఎక్కడైతే స్థానిక ప్రభుత్వాలు సమర్థవంతంగా పనిచేస్తాయో 80% సమస్యలు స్థానికంగానే పరిష్కారం అవుతాయి. ప్రజల భాగస్వామ్యంతో పనిచేసే స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా అందించాల్సిన విధులు, నిధులు బదలాయించినట్లయితే మంచి ఫలితాలు అందుతాయి. గ్రామీణ ప్రాంతంలో సమర్థవంతమైన నాయకత్వం బయటకొస్తుంది. మొత్తంగా సమాజంలో అద్భుతమైన మార్పులు జరుగుతాయి.

ఒకప్పుడు సహకార రంగం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వెన్నెముకగా నిలిచింది. సహకార వ్యవస్థ ద్వారా రైతులు, ఇతర వర్గాల వారు కూడా తమ ఆర్థిక అవసరాలు తీర్చుకునేవారు. సమిష్టితత్వంతో సమస్యల్ని పరిష్కరించుకొనేవారు. ఎంతో గొప్ప చరిత్ర గలిగిన సహకార వ్యవస్థ క్రమంగా బలహీన పడింది.

క్లుప్తంగా చెప్పాలంటే.. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటైన సహకారరంగం రాజకీయాల కారణంగా ఆచరణలో ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. సహకార రంగ స్ఫూర్తికి అనుగుణంగా సహకార సంఘాలు నడవాలంటే.. వీటిల్లో ప్రభుత్వ జోక్యం తొలగిపోవాలి. స్వయం ప్రతిపత్తితో సహకారరంగం పనిచేసే పరిస్థితులను కల్పించాలి. బలమైన సహకార వ్యవస్థతో గ్రామీణ ప్రాంతాల్లో అసాధారణమైన ఫలితాలు రాబట్టవచ్చు. సహకారరంగాన్ని పటిష్టవంతం చేయడానికి.. నిపుణులు ఇచ్చిన నివేదికలను అమలు చేయాలి.

♦ ♦

# విద్యారంగంలో చేసిన మార్పులు, సంస్కరణలు

నేను రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్ అయిన తర్వాత ప్రధానంగా దృష్టి పెట్టింది విద్యారంగంపైననే. దేశంలో రాజ్యాంగాన్ని ఆమోదించుకొన్న తర్వాత 10 సంవత్సరాల వ్యవధిలో 14 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలందరికీ నిర్బంధ విద్యను అందించాలని ఆదేశిక సూత్రాలలో పొందరుపర్చుకొన్నా.. ఆ లక్ష్యాన్ని దశాబ్దాలు దాటినా సాధించలేకపోయాం. విద్యారంగంలో ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి.. నిధులు అందిస్తున్నా.. ఎక్కడ, ఎలా విఫలం అవుతున్నాం? అనే బాధ, ఆవేదన నాకు మొదట్నుంచీ ఉండేది. దాంతో, సమస్యల మూలాల్లోకి వెళితే తప్ప పరిష్కార మార్గాలు లభించవని నాకు అర్థం అయింది.

**విద్యారంగంలో తొలుత మౌలిక మార్పులు తేవడం కొరకు నేను విద్యావ్యవస్థలో కీలకమైన టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో విడివిడిగా కలిసి మాట్లాడటం ప్రారంభించాను.**

విద్యారంగంలో తొలుత మౌలిక మార్పులు తేవడం కొరకు నేను విద్యావ్యవస్థలో కీలకమైన టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో విడివిడిగా కలిసి మాట్లాడటం ప్రారంభించాను. ఆ క్రమంలో ముందుగా టీచర్లు, టీచర్ల సంఘాల వారు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని, ఇబ్బందుల్ని ఏకరువు పెట్టారు. గ్రామీణ ప్రాంతాలలో ఆనాటికి పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యాలు లేవు. టీచర్లు ఒక ఊరి నుంచి మరో ఊరికి బస్సులో వెళ్లాలంటే.. అనువైన సమయాల్లో బస్సులు నడిచేవికావు. అలాగే స్కూల్ ముగిసేవరకు విధులు నిర్వర్తించి తిరుగు ప్రయాణం కావాలంటే.. టీచర్లకు బస్సులు అందుబాటులో ఉండేవి కావు. దాంతో, చాలామంది టీచర్లు బస్సు కారణంగా ఆలస్యంగా స్కూల్‌కు రావడం; బస్సు అందుకోవడానికి ముందుగానే వెళ్లిపోవడం జరిగేది. దానివల్ల.. టీచర్లు విద్యార్థులకు పూర్తిస్థాయి పనిగంటల్లో బోధన చేసే

అవకాశం ఉండేది కాదు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో టీచర్లు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను పరిష్కరించడానికి.. నేనే స్వయంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి టీచర్ల ప్రయాణ సమస్యలను తీర్చడానికి బస్సులు వేయించగలిగాను. ఇక, టీచర్ల సర్వీస్ నిబంధనలు, బదిలీలకు సంబంధించిన సమస్యలను కూడా అధికారులతో మాట్లాడి చాలావరకు పరిష్కరించగలిగాను. ప్రతియేటా వారికి అందించే ఎల్‌టిసి, ఇతర రాయితీల విడుదల విషయంలో జాప్యం లేకుండా చేయగలిగాను. ప్రధానంగా టీచర్ల బదిలీలలో ఎటువంటి అవినీతికి, పైరవీలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాము. ఆవిధంగా ముందుగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి చిత్తశుద్ధి, పట్టుదలతో కృషి చేయడంతో.. టీచర్లలో కూడా నమ్మకం కుదిరింది. వృత్తి నిర్వహణపై వారిలో నిబద్ధత పెరిగింది.

నేను గ్రామాలలో పర్యటించినపుడు తప్పనిసరిగా అక్కడుండే పాఠశాలల్ని సందర్శించేవాణ్ణి. అక్కడ ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే.. అక్కడికక్కడే పరిష్కరించేవిధంగా ఆదేశాలు జారీ చేసేవాణ్ణి. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసే సమావేశాలలో కూడా నేను ఎక్కువగా పాల్గొనేవాణ్ణి. నా ఉపన్యాసానికి ముందు **"గురు దేవో భవ, గురుసాక్షాత్‌పరబ్రహ్మ గురవేన్నమ:"** అనే శ్లోకం చదివి గురువుల ప్రాముఖ్యత, వారికున్న విశిష్ట స్థానాన్ని తెలియజేసే విధంగా మాట్లాడినపుడు వారందరూ సంతోషపడేవారు. ఉత్తేజభరితమైన నా ప్రసంగాలు వారిని ప్రభావితం చేసేవి. నాణ్యమైన విద్యాబోధన చేసి ప్రభుత్వ బడుల ప్రతిష్ట పెంచాలన్న పట్టుదల వారిలో కన్పించేది. అనేక ఏళ్లుగా పాతుకుపోయిన కొన్ని అవాంఛనీయ పద్ధతులను తొలగించి మెరుగైన వాతావరణం కల్పించడంతోనే జిల్లాలో ప్రభుత్వ విద్యారంగం పునర్వ్యస్థీకరించబడి మెరుగైన ఫలితాలు అందించడం మొదలైంది. విద్యార్థుల తల్లిదండ్రులతో నేను సమావేశమైనపుడు వారివైపు నుంచి కూడా కొన్ని సమస్యలు తెలిసొచ్చేవి. పాఠశాలలు దగ్గరలో లేకపోవడం, టాయిలెట్ సౌకర్యాలు లేనందువల్ల ఆడపిల్లల్ని ఊరుకు దూరంగా

ఉండే బడులకు తల్లిదండ్రులు పంపడం లేదని తెలిసింది. ఆ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి జిల్లావ్యాప్తంగా పాఠశాలల సంఖ్య గణనీయంగా పెంచడానికి కృషి చేశాను. అలాగే, అన్ని పాఠశాలల్లో త్రాగునీరు, బ్లాక్‌బోర్డులు, టాయిలెట్ సౌకర్యాలు మొదలైన వాటిని మెరుగుపర్చాము. 10వ తరగతి విద్యార్థులు కూడా నేలపైనే కూర్చొంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిసి, ఆనాడు జడ్పీ చైర్మన్‌గా నాకున్న జనరల్ ఫండ్స్‌లో అత్యధిక మొత్తాన్ని స్కూల్ ఫర్నిచర్ కొనుగోలుకు వెచ్చించడం జరిగింది. ఆ ఫర్నిచర్ బహిరంగ మార్కెట్‌లోకాక, జైళ్లల్లో ఖైదీలు తయారుచేసే ఫర్నిచర్‌ను సరసమైన ధరలకు కొనుగోలు చేయించి ప్రభుత్వ ధనాన్ని ఆదా చేయించేవాణ్ణి.

నేను జడ్పీ చైర్మన్ కాగానే.. నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ ఎన్టీ రామారావు గారిని ఒప్పించి అప్పటివరకు రూ. 400ల వేతనంపై పనిచేస్తున్న స్పెషల్ టీచర్లను రెగ్యులర్

టీచర్లుగా నియమించడం జరిగింది. ఆ విధంగా విద్యావ్యవస్థలో కొన్ని సర్దుబాట్లు చేసి, సమన్వయంతో కొన్ని లోపాలను సరిచేయడం ద్వారా టీచర్ల విశ్వాసాన్ని, అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో ఆశావహ ధోరణిని పెంచగలిగాము. ఇదొక నిరంతర ప్రక్రియగా ఐదేళ్లపాటు చేయడంతో రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక, మాధ్యమిక విద్యావ్యవస్థ ఎంతో మెరుగుపడింది.

♦ ♦

# రెవెన్యూశాఖలో చేపట్టిన సంస్కరణలు

1995లో నారా చంద్రబాబునాయుడు గారి క్యాబినెట్‌లో కీలకమైన రెవెన్యూ శాఖను నిర్వహించే అవకాశం నాకు లభించింది. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే డిపార్ట్‌మెంట్‌పరంగా సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించి రెవెన్యూ చట్టాలపై దృష్టి పెట్టాను. మన దేశంలో అనాదిగా అనేక పాత కాలపు చట్టాలకు ఏవో కొద్ది మార్పులు చేర్పులు చేసుకొంటూ వాటినే కొనసాగించడం కనిపిస్తుంది. ముఖ్యంగా, రెవెన్యూ శాఖలో బ్రిటీష్ పాలన అవశేషాలుగా అనేక చట్టాలు కొనసాగుతున్నాయి. కొన్ని చట్టాలైతే 100 ఏళ్లకుపైబడి కొనసాగుతున్నాయి. సదరు చట్టాలు భూములకు సంబంధించి కొత్తకొత్త వివాదాలు సృష్టించడానికి తప్ప మరెందుకూ పనికిరావని నాకు అర్థం అయింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా, సమాజ ప్రగతికి సత్వరం దోహదం చేసే విధంగా చట్టాలను ఆధునీకరించే ప్రయత్నం తగినంతగా దశాబ్దాలపాటు జరగలేదనడం సత్యదూరం కాదు. ఉదాహరణకు మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టినాక పటిష్టవంతమైన చట్టాలను రూపొందించక పోవడంతో అందులో లొసుగుల్ని ఆధారం చేసుకొని కొందరు తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడ్డారు. తీరా ప్రజలకు నష్టం జరిగాక మేల్కోవడం అన్నది మన దేశంలో ఓ తంతుగా వస్తోంది. అటువంటి నేపథ్యంలో నేను, కొంతమంది అధికారుల సహాయంతో పలు రెవెన్యూ చట్టాలను సమగ్రంగా అధ్యయనం చేయడం జరిగింది. చట్టాలను ఆధునీకరించకుండా వాటిల్లో అవసరమైన సంస్కరణలు తేవడం

**చట్టాలను ఆధునీకరించకుండా వాటిల్లో అవసరమైన సంస్కరణలు తేవడం సాధ్యం కాదని తెలిసింది. వాటిని వీలయింతమేర సరళీకరించి ప్రజలకు మేలు చేసేందుకు ఉపక్రమించడం జరిగింది.**


నగరంలో ఆటోల బంద్ విరమణ
పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు
మోహన్‌రావు అభినందన సభలో హోంమంత్రి
విప్లవాత్మక మార్పులతో ఎలక్ట్రానిక్ మీడియా : హోంమంత్రి
Training Classes for Electronic Media
హోం మంత్రి దేవేందర్‌గౌడ్

సాధ్యం కాదని తెలిసింది. చట్టాలను, ప్రభుత్వ విధానాలను వీలయింతమేర సరళీకరించి ప్రజలకు మేలు చేసేందుకు ఉపక్రమించడం జరిగింది. అందుకు ప్రారంభంలో పలు అభ్యంతరాలు, సవాళ్లు ఎదురయ్యాయి. పరిపాలనలో యధాతధస్థితిని కొనసాగించడానికి అలవాటుపడినవారు మార్పులను ఆహ్వానించరని నాకు తెలుసు. అయితే, ప్రతికూలతలను ఎదుర్కొంటూ గట్టి పట్టుదలతో, చిత్తశుద్ధితో రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేసే దిశగా ముందుకు సాగాను. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాము. వాటిద్వారా రెవెన్యూ శాఖలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు పూర్తిగా తెలిసివచ్చాయి.

చిన్నచిన్న మార్పులే ప్రజలకు గొప్ప ఊరట కలిగిస్తాయని చెప్పడానికి మంచి ఉదాహరణ 'కులధృవీకరణ పత్రం జారీ' అంశం. నేను విద్యార్థిగా ఉన్నప్పుడే కులధృవీకరణ పత్రం పొందడానికి విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందుల్ని గమనించేవాణ్ణి. పైగా స్కూల్, కాలేజీ, యూనివర్సిటీలలో చేరేప్పుడు ప్రతిచోటా కులధృవీకరణ పత్రం అడిగేవారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసేప్పుడు విధిగా తాజాగా జారీ చేయబడ్డ కులధృవీకరణ పత్రం జత చేయాల్సి ఉండేది. దీనిని దృష్టిలో పెట్టుకొని, పేద విద్యార్థుల ఇబ్బందుల్ని తొలగిస్తూ వారికి శాశ్వత కులధృవీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకొన్నాం. ఫలితంగా, లక్షలాది మంది విద్యార్థులు, యువతకు ఊరట లభించింది. ప్రభుత్వ కార్యాలయాలపై పనిభారం తగ్గింది.

నేను రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఆనాటికి అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోగలిగాను. రెవెన్యూ శాఖతోపాటు స్టాంప్స్ శాఖ కూడా నా వద్దనే ఉండటంతో అందులో **'కార్డ్'** (CARD) ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయగలిగాను. ఇక, ఎన్‌కమ్‌బరెన్స్ సర్టిఫికేట్ జారీని కూడా సులభతరం చేశాము. రెవెన్యూ శాఖలో మౌలికమైన మార్పులు తేవడంతోపాటు రెవెన్యూ ఉద్యోగుల సాధక బాధకాలను తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చేశాను. ఉద్యోగుల సహకారం ఉంటేనే మనకు ఆశించే మార్పులు వస్తాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని నాకు తెలుసుకనుక.. వారిని విశ్వాసంలోకి తీసుకోవడం జరిగింది. వారి సమస్యలను చాలావరకు పరిష్కరించగలిగాము.

**నిజాయితీగా ఉండేవారిని ప్రజలు ఆదరిస్తారు, అభిమానిస్తారు. గుండెల్లో పెట్టుకొంటారు. ఇది నా స్వానుభవం.**

నా అనుభవంలో తేలిన వాస్తవం ఏమంటే, **'యధారాజ తథాప్రజ'** అన్న సామెత మాదిరిగా.. పైనున్న వారు నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తే.. క్రిందిస్థాయిలోని వారు తప్పులు చేయరు. బాధ్యతతో, భయంతో పని చేస్తారు. పైనుండే వారికి బలహీనతలు ఉంటే క్రిందవారు దానిని అలుసుగా తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తారు. నేను మంత్రిగా

నా విధుల్ని, బాధ్యతల్ని చిత్తశుద్ధితో ఓ దైవకార్యంగా భావించి నిర్వహించాను. వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా ప్రజలకు వీలయినంత మేర మేలు జరగాలనే తపనతో పని చేశాను. ప్రజాజీవితంలో ఉండేవారిని ప్రజలు వేయికళ్లతో గమనిస్తుంటారు. నిజాయితీగా

ఉండేవారిని ప్రజలు ఆదరిస్తారు, అభిమానిస్తారు. గుండెల్లో పెట్టుకొంటారు. ఇది నా స్వానుభవం.

♦ ♦

# పరిపాలనా సంస్కరణలు

సమాజం నిరంతరంగా పరివర్తన చెందుతుంది. మార్పులకు లోనవుతూ ఉంటుంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక ఈ మార్పులు మరింత వేగంగా చోటుచేసుకొంటున్నాయి. ఈ నేపథ్యంలో కాలం చెల్లిన ఆలోచనలకు, విధానాలకు, చట్టాలకు చోటు లేకుండా పోయింది. ఎల్లలు చెరిగిపోయిన ప్రాంతాల నడుమ, దేశాల నడుమ పోటీతత్వం పెరిగింది. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా సౌకర్యాలు, సౌఖ్యాలు అందుబాటులోకి వచ్చాయి. మానవ జీవితాన్ని అన్ని కోణాలలో ప్రభావితం చేస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనారంగంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోగలిగితే ప్రజా సమస్యలు అంత సత్వరంగా పరిష్కారం అవుతాయి. ఇది నా స్వానుభవం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 1994-2004 మధ్య దాదాపు 10 ఏళ్లపాటు క్యాబినెట్ మంత్రిగా హోంశాఖతోపాటు పలు శాఖలను నిర్వహించినపుడు ఆయా శాఖలలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. నేను క్యాబినెట్ మంత్రిగా పనిచేసినపుడు.. ఫైళ్ల వారోత్సవాలు పేరిట పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడం, జాప్యం లేకుండా ఫైళ్లను సంస్కరించడం, అన్ని విభాగాలలో కంప్యూటరీకరణ చేపట్టి పారదర్శకత పెంచడం; అలాగే ప్రజలకు చేరువకావడానికి, పనిలో వేగం నాణ్యత పెరగడానికి ఎన్నో చర్యలు చేపట్టాము. సంస్కరణల ఫలితాలు చిట్టచివరి వ్యక్తికి సైతం మేలు చేయగలగాలి. రాజ్యాంగ సూత్రాలకు, విలువలకు అనుగుణంగా అందరి ఆమోదంతో పరిపాలనా సంస్కరణలు నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. వ్యక్తి స్వేచ్ఛ పెరగాలి. సమాజ సంపద అభివృద్ధి చెందాలి. పెరిగిన సంపద అన్ని వర్గాలకు చేరాలి. వివిధ వ్యవస్థల మధ్య సమన్వయం పెరిగి పరిపాలన సజావుగా సాగాలి. పరిపాలనా సంస్కరణలు అంతిమ లక్ష్యం అదే!

♦ ♦

# పటిష్టమైన చట్టాలు - భూవిధానం

ప్రభుత్వం అనుసరించే ఏ విధానానికైనా, అమలు చేసే చట్టానికైనా స్పష్టమైన ప్రజాప్రయోజనం లక్ష్యంగా ఉండాలి. ఆ క్రమంలో అమలులో ఉన్న చట్టాలను ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రజల అవసరాలకు తగినట్లుగా ఆధునీకరించుకోవడం అనివార్యం. కాలం చెల్లిన చట్టాలను సంస్కరించాలి. కొన్ని సన్‌సెట్ చట్టాలు ఉండాలి. భూమిని ఉత్పత్తి చేసే అవకాశం లేదుకనుక అందుబాటులో ఉన్న భూమిని ప్రభుత్వాలు హేతుబద్ధంగా ఉపయోగించు కోవాల్సిన అవసరం ఉంది. భూమి ఉపయోగానికి సంబంధించి కొన్ని చట్టాలను పరిశీలించినట్లయితే.. వాటిని మరింత పటిష్టవంతంగా ప్రజలకు ఉపయోగపడేదిగా రూపొందించాల్సిన అవసరం కనపడుతుంది. ముఖ్యంగా.. ల్యాండ్ యుటిలైజేష్ పాలసీని సమీక్షించి సామాన్యులకు, పేదలకు లబ్ధి చేకూరేవిధంగా మార్పులు చేయాలి. అటవీ చట్టాలను కూడా ప్రజలకు ఉపయోగపడేవిధంగా తగిన సవరణలు చేయాల్సి ఉంది. చట్టాలలోని లోపాలను, లొసుగులను ఏ ఒక్కరూ తమకు అనుకూలంగా మార్చుకొనే పరిస్థితి ఉండరాదు.

◆ ◆

# హోంశాఖలో చేపట్టిన సంస్కరణలు

1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం నిలబెట్టుకొంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి క్యాబినెట్‌లో మంత్రిగా నాకు కీలకమైన హోంశాఖ, అదనంగా సినిమాటోగ్రఫీ శాఖలు లభించాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడే బాధ్యత హోంశాఖది. మన దేశంలో అనాదిగా పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలలో విశ్వాసం, గౌరవం తక్కువ. బ్రిటీష్ కాలం నాటి ఫ్యూడల్ సంస్కృతి ఈ శాఖలో పైనుంచి క్రింది వరకు విస్తరించడం అందుకు కారణం. పైగా, పోలీసు శాఖలో పలు రకాల సమస్యలు, జాఢ్యాలు వారసత్వంగా సంక్రమించాయి. అలసత్వం, అవినీతి అన్నవి మిగతా శాఖలలో కంటే పోలీసు శాఖలో ఎక్కువ అని చెప్పడానికి సంకోచించాల్సిన పని లేదు. ముఖ్యంగా పోలీసుశాఖలో ప్రజా సంబంధాలు అంతంత మాత్రమే. పైగా.. నేరాలు అదుపు చేయాలంటే, శాంతి భద్రతలు సవ్యంగా ఉండాలంటే తాము కఠినంగా, ఒకింత క్రూరంగా, విచ్చలవిడిగా, చట్టవిరుద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుందనే దృక్పథం క్రిందిస్థాయి పోలీసు యంత్రాంగానిది. నిజానికి, పోలీసులకు కచ్చితమైన నియమావళి ఉంది. క్రమ శిక్షణ పాటించాల్సి ఉంది. కాని, ఇవి ఆశించే స్థాయిలో పోలీసు శాఖలో కనబడేవి కావు. హోంశాఖను చేపట్టిన తర్వాత నేను

**హోంశాఖను చేపట్టిన తర్వాత నేను ఆ శాఖలో పలు మెరుగైన మార్పులు తేవాలనే ఉద్దేశంతో ఆ శాఖను అధ్యయనం చేశాను. నా పరిశీలనలో అనేక ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి.**

ఆ శాఖలో పలు మెరుగైన మార్పులు తేవాలనే ఉద్దేశంతో ఆ శాఖను పూర్తి స్థాయిలో అధ్యయనం చేశాను. నా పరిశీలనలో అనేక ఆసక్తికర, బాధాకరమైన విషయాలు వెలుగు చూశాయి. ఉద్యోగాలలో చేరిన సందర్భంలో ఇచ్చే శిక్షణ తప్ప పోలీసు సిబ్బందికి ఎప్పటికప్పుడు

## ...జా సమస్యల పరిష్కారానికి కృషి



## హోంమంత్రి దేవేందర్‌గౌడ్

## ఇన్‌చార్జ్‌ల నియామకం


## రక్తనివారణ కోసమే టికెట్ల విక్రయం

# గౌడలు రాజకీయంగా ఎదగాలి : దేవేం...

(ఆంధ్రప్రభ విలేఖరి)
సైదాబాద్, డిసెంబర్...
కులస్తులు రాజకీయంగా ...
రాష్ట్ర హోంశాఖ మంత్రి టి. ...
గౌడ్ పిలుపునిచ్చారు. ప్రస్తు...
జేషన్ సమాజంలో వె...
వర్గాలు వివిధ రంగాలలో ...
పోవాలని ఆయ...

## కాంట్రాక్టు వ్యవస్థ నిర్మూలనకే వర్క్స్ కమిటీలు

### దేవేందర్ గౌడ్




## అభివృద్ధి పనులలో మహిళలకు భాగస్వామ్యం

### హోంమంత్రి దేవేందర్‌గౌడ్

## ...య రంగంలో మార్పులు అవసరం

### మంత్రి దేవేందర్‌గౌడ్

12 (స్టాఫ్ ...) రంగారెడ్డి జిల్లాలో సాగునీటి వనరు లను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని హోం మంత్రి టి.దేవేందర్‌గౌడ్ ...

## నకిలీల బెడద నివారణకు సూచనలు చేయండి

### నిపుణులకు దేవేందర్ గౌడ్ వి...



19.10.2000

ఎదురవుతున్న సవాళ్లను ధీటుగా ఎదుర్కోవడానికి అవసరమైన శిక్షణ నిరంతర ప్రాతిపదికన అందించడం లేదు. సౌకర్యాలపరంగా కూడా పోలీసులు చెప్పుకోలేని ఇబ్బందులు పడుతున్నారు.

పోలీస్ స్టేషన్‌ను యూనిట్‌గా తీసుకొని ఆ పరిధిలో ఏమేమి సమస్యలు ఉన్నాయో గుర్తించి ముందుగా వాటిని పరిష్కరించాలనుకొన్నాను. ఆ సమయంలో మెజార్టీ పోలీసు స్టేషన్లలో సిబ్బందికి మినహా కంప్లయింట్లు ఇవ్వడానికి, తమ సమస్యల్ని చెప్పుకోవడానికి వచ్చేవారు కూర్చోవడానికి స్టేషన్‌లో కనీసం బల్లలు, కుర్చీలు ఉండేవి కావు. ఫిర్యాదిదారులు ఇచ్చే కంప్లయింట్‌లు రాసుకోవడానికి అవసరమైన స్టేషనరీ కూడా అందుబాటులో ఉండేది కాదు.

ప్రజలలో పోలీసుల పట్ల వైముఖ్యం ఉండటం అన్నది అప్పటి సామాజిక పరిస్థితులలో సర్వసాధారణంగా కన్పించేది. పోలీసులు ఉపయోగించే భాష, స్టేషన్‌కు వచ్చేవారిపట్ల పోలీసులు వ్యవహరించే తీరుపై ప్రజలలో భయాందోళనలు కన్పించేవి. కొందరు పోలీసు అధికారులు నిజాయితీతో పని చేయాలని అనుకొన్నా, వారికి పరిస్థితులు అనుకూలించేవి కావు. స్టేషన్ లాకప్‌లో ఉండే ఖైదీలకు భోజనం పెట్టడానికి డబ్బులు వెతుక్కొనే దయనీయ స్థితి ఉండేది. పైకి ఇవన్నీ చిన్న సమస్యలుగానే కనపడినా.. అవి యావత్ పోలీసు స్టేషన్ సిబ్బంది పనితీరును ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. అటువంటి నేపథ్యంలోనే నేను ప్రతి పోలీసు స్టేషన్‌కు కొంత బడ్జెట్ ఎలాట్ చేయించాను. సమస్యలు చెప్పుకోవడానికి, ఫిర్యాదులు చేయడానికి వచ్చేవారిని గౌరవంగా కూర్చోబెట్టడానికి అవసరమైన కుర్చీలు, ఇతర ఫర్నిచర్ కొనుగోలు చేయించడంతోపాటు ప్రతి పోలీస్ స్టేషన్‌లో విధిగా ఒక రిసెప్షన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయించాను.

**పోలీసులు ఉపయోగించే భాషపై ప్రజలలో భయాందోళనలు కన్పించేవి. కొందరు పోలీసు అధికారులు నిజాయితీతో పని చేయాలని అనుకొన్నా, వారికి పరిస్థితులు అనుకూలించేవి కావు.**

హైదరాబాద్‌లోని కొన్ని బస్తీలలోను, ఇంకా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మైత్రీ సంఘాలు ఏర్పాటు చేయించాను. చిన్నచిన్న తగాదాలు, స్వల్ప వివాదాల్లాంటివి పోలీసు స్టేషన్‌ల వరకు రాకుండా మధ్యవర్తులుగా మైత్రీ సంఘాలు వ్యవహరించేవి. ముఖ్యంగా కుటుంబాలలో పొడచూపే స్పర్థలు, వివాదాలు జఠిలం కాకుండా వాటిని సామరస్యంగా పరిష్కరించడానికి మైత్రీ సంఘాలు చొరవ చూపేవి. ముఖ్యంగా, జంట నగరాలు, ఇతర సున్నిత ప్రాంతాలలో మత సామరస్యం కాపాడడంలో మైత్రీ సంఘాలు బాగా పనిచేశాయి.

పోలీసుల పనితీరులో పూర్తి పారదర్శకత తేవడానికి, పై అధికారులు తమ క్రింద పని చేసేవారిని ఇష్టానుసారంగా ప్రవర్తించే అవకాశం లేకుండా ప్రతి ఒక్కరూ తమ పరిధిలో పనిచేసే విధంగా అధికారుల సమన్వయంతో పర్యవేక్షణ, సమీక్ష చేస్తుండేవాణ్ణి.

పోలీసు స్టేషన్ నిర్వహణ మొదలుకొని సిబ్బంది ప్రవర్తన వరకు ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల కొన్ని రోజులలోనే పోలీస్ శాఖ పనితీరు మెరుగుపడిందన్న అభిప్రాయం సర్వత్రా కలిగింది. పోలీసులకు అవసరమైన వాహనాలు, పెట్రోలింగ్ చేసే పోలీసులకు 'రక్షక్' వాహనాలు సమకూర్చడం, పోలీసు స్టేషన్లలో కంప్యూటర్ల ఉపయోగాన్ని పెంచడం తదితర చర్యలు తీసుకోవడం జరిగింది. ఉన్నతాధికారులకు ప్రతియేటా రిట్రీట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించే విధంగా క్రిందిస్థాయి పోలీస్ సిబ్బందికి సైతం నిరంతర శిక్షణ అందించి మారుతున్న పరిస్థితులను, సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేవిధంగా పోలీసు యంత్రాంగాన్ని సమాయత్తం చేయించాను. ఆ సమయంలో పోలీసులు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం అన్ని స్థాయిలలో ఏర్పడింది.

**జైళ్లలోనే మగ్గుతున్న ఖైదీల ఇబ్బందుల్ని తొలగించానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా న్యాయమూర్తులు, ఖైదీలకు నడుమ వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయించాను**

హోంశాఖతో అనుబంధంగా ఉన్న జైళ్ల శాఖలో కూడా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. జైళ్లల్లో ఉండే ఖైదీలు ఎదుర్కొనే సమస్యలు చాలావరకు బాహ్య ప్రపంచానికి తెలియవు. అండర్ ట్రయల్స్‌గా జైళ్లల్లో ఉంటూ న్యాయ విచారణకు న్యాయ స్థానానికి వెళ్లడానికి తగిన ఎస్కార్ట్ వాహనాలు లేని కారణంగా నెలల తరబడి జైళ్లల్లోనే మగ్గుతున్న ఖైదీల ఇబ్బందుల్ని తొలగించానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా న్యాయమూర్తులు, ఖైదీలకు నడుమ వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయించాను. ఫలితంగా వందలాది మంది ఖైదీలకు ప్రయోజనం కలిగింది. పోలీస్ శాఖపై పనిభారం గణనీయంగా తగ్గింది. అదేవిధంగా, శిక్షాకాలం పూర్తి చేసుకొని బయటకు వెళ్లే ఖైదీలు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన నైపుణ్యాలను వారివారి ఆసక్తిని అనుసరించి అందించే బృహత్తర కార్యక్రమాలు ఏర్పాటు చేయించాను. జైల్లో పనిలేక ఖాళీగా ఉండే ఖైదీలు విడుదలై బయటకు వెళ్లాక తిరిగి నేరాలు బాట పట్టకుండా.. ప్రతి ఒక్కరికీ ఏదోఒక పని కల్పించడమేకాక వారిలో సత్ప్రవర్తన తేవడానికి కొన్ని రకాలైన వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను జైళ్లల్లో నిర్వహించేవాళ్లం.

హోంశాఖతోపాటు అదనపు బాధ్యతగా సినిమాటోగ్రఫీ శాఖను నేనే నిర్వహించేవాణ్ణి. అయితే, నాకు మొదట్నుంచి సినీరంగం పట్ల సహజమైన ఆసక్తిలేదు. ఆ రంగంలో ఏం జరుగుతుందో తెలుసుకొనే వాడిని కాదు. దాంతో, సినీ అవార్డుల ప్రదానం తదితర

కార్యక్రమాలకు వెళ్లినపుడు సినీరంగానికి చెందిన కొందరు ప్రముఖుల్ని సైతం నేను గుర్తుపట్టలేక ఇబ్బంది పడేవాణ్ణి. ముందుగా కాగితాలపై ప్రసంగ పాఠం తయారు చేసుకొని సభలకు తీసుకువెళ్లే అలవాటు లేని నేను, సినీ ఫంక్షన్‌లకు మాత్రం తప్పనిసరిగా వ్యక్తుల పేర్లు, కార్యక్రమం వివరాల్ని కాగితంపై రాసుకొని వెళ్లాల్సి వచ్చేది. అయితే, ఆ ఐదేళ్ల సమయంలో సినీరంగానికి సంబంధించిన పలు సమస్యల్ని, ముఖ్యంగా సినీ కార్మికులకు ఇళ్ల నిర్మాణం మొదలైన వాటిని ఎటువంటి వివాదం లేకుండా అందరికీ సంతృప్తికరంగా పరిష్కరించగలిగాను.

1999–2004 మధ్య ఐదేళ్లకాలంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా నేను నిర్వహించిన హోంశాఖ, జైళ్లు, సినిమాటోగ్రఫీతోపాటు ఆయా మంత్రిత్వ శాఖలకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘాలలో కొన్నింటికి నేను చైర్మన్‌గా, మరికొన్నింటిలో సభ్యుడిగా ఉండటం వల్ల ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను నేను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి వచ్చింది. మంత్రివర్గ ఉపసంఘాలు అధ్యయనం చేసిన తదుపరి కీలకమైన సిఫార్సులతో నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి అందించేవాళ్లం. ఆక్రమంలో.. ఆయా శాఖలను నిర్వహించిన మంత్రులతో, సంబంధిత ఉన్నతాధికారులతో విస్తృతంగా సమావేశాలు నిర్వహించి పలు అంశాలను లోతుగా పరిశీలించేవాళ్లం. మంత్రివర్గ ఉపసంఘాలు తీసుకొనే నిర్ణయాల వల్ల ప్రజలు ఏవిధంగా ప్రభావితం అవుతారు? వారికి కలిగే లాభనష్టాలేమిటి? అనే అంశాలను విశ్లేషించడమేకాక.. సంబంధిత వర్గాల ప్రతినిధులను కూడా పిలిపించుకొని వారి అభిప్రాయాలను తెలుసుకునేవాణ్ణి. అటువంటి సుదీర్ఘ కసరత్తు జరపడం వల్ల.. అనేక మంత్రిత్వశాఖలకు సంబంధించిన అంశాలపై నాకు అవగాహన, పట్టు లభించాయి. ఈ అంశాలలో సహచర మంత్రులు, అధికారులు నాకెంతగానో సహకరించారు. ప్రజల విశాల ప్రయోజనాల కోసం అందరం కలిసి టీమ్ వర్క్ చేసేవాళ్లం. నా శక్తిసామర్థ్యాలపై పరిపూర్ణ విశ్వాసంతో నన్ను పలు మంత్రివర్గ ఉపసంఘాలకు సారథ్యం వహించే అవకాశం కల్పించిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి, అప్పటి నా సహచర మంత్రులకు, ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**మంత్రివర్గ ఉపసంఘాలు అధ్యయనం చేసిన తదుపరి కీలకమైన సిఫార్సులతో నివేదికలు రూపొందించి ప్రభుత్వానికి అందించేవాళ్లం.**

1998 నాటి కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో మంచినీటి ఎద్దడి, కరవు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. తాగునీటికి జంట నగరాలలోని పలు ప్రాంతాల ప్రజలు ఎన్నో ఇక్కట్లుపడేవారు. హైదరాబాద్‌కు తాగునీరు అందించడానికి జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లు, మంజీర మినహా మరో మార్గం లేకుండే. ఆ నేపథ్యంలో

నేను వాటర్ వర్క్స్ అధికారులను, ప్రజాప్రతినిధులను నా చాంబర్‌కు ఆహ్వానించి వారితో ఓ సుదీర్ఘ సమావేశం నిర్వహించాను. కృష్ణా జలాలను హైదరాబాద్‌కు తరలించాలంటే వేలకోట్ల రూపాయలు వ్యయం అవుతుందని, అందుకు బడ్జెట్ సపోర్ట్ చేసే పరిస్థితి లేదని అధికారులు నాకు వివరించారు. అయితే, నేను వ్యయానికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే అందులో వివిధ రకాలైన ప్రతిపాదనలు, వాటికయ్యే వ్యయం అన్నీ కలగలిపి ఉన్నాయి.

నాగార్జున సాగర్ నుంచి హైదరాబాద్‌కు పైప్‌లైన్ వేసి, దానిద్వారా మంచినీటిని తేవాలన్న ప్రతిపాదన తయారు చేసి దానిని కార్యరూపంలో పెట్టించాను. సాగర్–హైదరాబాద్ ప్రధాన రోడ్డుకు ఎటువంటి ఆటంకం లేకుండా, అదేవిధంగా భూసేకరణ సమస్య రాకుండా పైప్‌లైన్ వేయాలని తీర్మానించి.. ఆ పనులను ఒకే కాంట్రాక్టర్‌కు అప్పగించకుండా, 4 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవడంతో పోటీ పెరిగి మొత్తం పనులు కేవలం రూ. 800 కోట్ల వ్యయంతోనే పూర్తయ్యాయి. పైగా ఏదాదిలోగానే న్యాణతతో కూడిన పనులు జరిగాయి. ఆ సమయంలోనే, 1999లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కావడంతో పైప్‌లైన్ పనులకు ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కలేదు. కాగా, సాగర్ – హైదరాబాద్ మధ్య పైప్‌లైన్ వేయడంతో జంట నగరాల ప్రజల దాహార్తి చాలావరకు తీరింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కృష్ణా జలాల తరలింపు 2వ దశను చేపట్టింది.

> **సాగర్-హైదరాబాద్ మధ్య పైప్‌లైన్ వేయడంతో జంట నగరాల ప్రజల దాహార్తి చాలావరకు తీరింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కృష్ణా జలాల తరలింపు 2వ దశను చేపట్టింది.**

1999 తర్వాత హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలు శరవేగంతో విస్తరించడం, అదే సమయంలో వాహనాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా.. శివారు ప్రాంతాల్లో ఉంటూ జంట నగరాలలో ఉద్యోగాలు చేసుకొనేవారు, అలాగే ఇతరత్రా పనులపై నగరానికి వచ్చేవారికి ట్రాఫిక్ కష్టాలు పెరిగిపోవడంతో.. వాటిని పరిష్కరించడానికి ఎంఎంటిఎస్ (వీమీూ) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాము. అందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులతో చర్చించడమే కాకుండా ఎంఎంటిఎస్‌కు సంబంధించిన కోచ్‌లు మద్రాస్‌లో తయారవుతున్నాయంటే, నేను అక్కడికి వెళ్లి వాటిని పరిశీలించాను. ఎంఎంటిఎస్ ఏర్పాటుకయ్యే మొత్తం వ్యయంలో 50% రైల్వేశాఖ, 50% రాష్ట్ర ప్రభుత్వం భరించేటట్లు ఒప్పందం చేసుకొని ఎంఎంటిఎస్‌కు అంకురార్పణ చేశాము. ప్రారంభంలో ఎంఎంటిఎస్‌కు ప్రజల నుంచి పెద్దగా ఆదరణ లభించలేదు. కానీ, క్రమేపీ ప్రజలు చౌకగా రవాణా లభించే ఎంఎంటిఎస్‌కు అలవాటు పడ్డారు. జంట నగరాలలో ఎంఎంటిఎస్ ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తీరాయి. నిర్ణీత సమయానికల్లా గమ్యస్థానం చేరుకొనే వెసులుబాటు ప్రజలకు ఎంఎంటిఎస్ ద్వారా కలిగింది.

ఇక, నేడు దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఉన్న హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులో రావడం వెనుక నేను పట్టుదలతో చేసిన కృషి ఎంతో ఉంది. ఆ రోజులలో హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బేగంపేట్‌లోని విమానాశ్రయం చిన్నదిగా ఉండటం వల్ల, క్రమంగా పెరుగుతున్న ప్రయాణీకుల సంఖ్య, వారి అవసరాలు తీర్చడానికి ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి. అలాగే, భద్రతాపరమైన ఇబ్బందులు కూడా తలెత్తాయి. దాంతో, ఓ కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడం అనివార్యమని భావించాము. అదేసమయంలో హైదరాబాద్‌కు పలు అంతర్జాతీయ ఐటీ సంస్థలు, ఇతర సంస్థలు రావడంతో ఇంటర్నేషనల్ ఫ్లయిట్స్ కనెక్టివిటీతో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని నిశ్చయించాము. ప్రైవేటురంగంలో మాత్రమే అంతపెద్ద ఎయిర్‌పోర్టు ఏర్పాటు సాధ్యం కాగలదు అనే ఆలోచనతో అందుకు అనుగుణంగా ఓ సర్వే కూడా చేయించాము. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా.. అంతర్జాతీయ స్థాయిలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని, అక్కడే ఓ ఎయిర్‌పోర్ట్ టౌన్‌షిప్ కూడా ఉండాలని సంకల్పించాము. అయితే, అందుకు మొత్తం 5,000 ఎకరాల భూమి అవసరం అవుతుందని అధికారులు అంచనా వేశారు. అందులో ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేటు భూములు కూడా ఉంటాయి కనుక.. వాటిని సేకరించే బాధ్యతను నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నాకు అప్పజెప్పారు.

ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూముల సేకరణలో స్థానికులను ఒప్పించి వారందరికీ పూర్తి న్యాయం జరిగేలా నేను కృషి చేశాను. అందుకోసం నేను రోజూ ఉదయాన్నే.. ఆ ప్రాంతంలోని గ్రామాలకు వెళ్లి స్థానికులతో మాట్లాడి వారిని ఒప్పించాను. నిర్వాసితులకు పరిహారం అందజేయడంతోపాటు వారికి కాలనీ కట్టిస్తామని హామీ ఇవ్వడంతో అనుకున్న సమయం కంటే తక్కువ వ్యవధిలోనే 5,000 ఎకరాలను సేకరించడం సాధ్యపడింది. ఎయిర్ పోర్ట్ నిర్మాణ బాధ్యతను జీఎంఆర్ సంస్థ స్వీకరించింది. జీఎంఆర్ సంస్థ శంషాబాద్ ఎయిర్ పోర్టును ప్రపంచస్థాయి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుగా తీర్చిదిద్దింది. ఈ ఎయిర్ పోర్టు రావడం వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి చెందడమేకాక స్థానిక ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎయిర్ పోర్ట్‌తోపాటు మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలను ఏర్పాటు చేయడంలో నేను కీలక బాధ్యత తీసుకున్నాను. దానివల్ల స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. వాతావరణ పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉండే నా మేడ్చల్ నియోజకవర్గం షామీర్‌పేట మండలంలో జీనోమ్ వ్యాలీ, బయోటెక్ పార్క్‌లను ఏర్పాటు చేయించాను. వాటికి అవసరమైన భూసేకరణ బాధ్యతను స్వయంగా నేనే తీసుకొని విజయవంతంగా ఆ పని పూర్తి చేయగలిగాను.

1990లోనే ఆనాడు తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా, గుండ్ల పోచంపల్లి గ్రామంలో

ఎన్టీ రామారావుగారు 'సామ్రాట్ అశోక' సినిమా షూటింగ్ చేస్తున్నపుడు నేను అక్కడికి వెళ్లడం జరిగింది. ఆ గ్రామంలో ఎక్కవ మంది నిరుద్యోగులు ఉన్నారు. వారిలో కొందరికి అద్భుతమైన నైపుణ్యాలున్నా వారికి తగిన పని లేదు. ఇది గమనించిన నేను 1994లో రాష్ట్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే.. గుండ్లపోచంపల్లి ప్రభుత్వ భూమిలో ఓ అపెరెల్ పార్క్‌ను ఏర్పాటు చేయించి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించగలిగాను. అపెరెల్ పార్క్‌లో నేడు పెద్ద సంఖ్యలో మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. వీటితోపాటు నైపుణ్యాలు అందించి నిరుద్యోగ యువతకు మరింత మేలు జరిగేవిధంగా ఓ నైపుణ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయించాను. దానివల్ల స్థానికులు చాలామందికి ప్రయోజనం కలుగుతోంది.

నేను రాష్ట్రమంత్రిగా ఉన్నప్పుడే విస్తీర్ణంలో మరీ పెద్దదిగా ఉన్న రంగారెడ్డి జిల్లాను పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించాను. ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాలను కూడా పరిపాలనా సౌలభ్యం కొరకు పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వానికి నివేదించినా వివిధ కారణాల వల్ల ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. అయితే, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆనాడు రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్న వికారాబాద్‌లో ఓ బిల్డింగ్ కట్టించి అందులో రూరల్ ఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయించాను.

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎయిర్ పోర్ట్‌తోపాటు మరికొన్ని సంస్థలను ఏర్పాటు చేయడంలో నేను కీలక బాధ్యత తీసుకున్నాను. దానివల్ల స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని ముషీరాబాద్‌లో ఉన్న జైలును చర్లపల్లికి తరలించడానికి నిర్ణయం తీసుకొన్నాక.. దాదాపు 30 ఎకరాల విస్తీర్ణం గలిగిన ఆ ప్రాంతంలో అన్ని హంగులతో సమీకృతంగా గాంధీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని సంకల్పించి..

ఆ భూమిని వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాము. అప్పటివరకు గాంధీ ఆసుపత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు పక్కనే ఉండేది. గాంధీ వైద్య కళాశాల బషీర్‌బాగ్‌లో ఉండేది. ముషీరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసే గాంధీ ఆసుపత్రిలో కాలేజీ, ఆసుపత్రి, హాస్టల్ అన్నీ ఉండేటట్లు ప్రణాళిక రూపొందించి పనులు కూడా మొదలు పెట్టించాము. ఆ విధంగా తెలంగాణ ప్రాంతం మొత్తానికి ప్రభుత్వపరంగా ఓ ప్రతిష్ఠాత్మక అధునాతన ఆసుపత్రిని ఏర్పాటు చేయించడంలో కీలక పాత్ర పోషించానన్న సంతృప్తి నాకు ఉంది. గాంధీ ఆసుపత్రి ఏర్పాటులో ఆనాడు వైద్య ఆరోగ్య మంత్రిగా డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి గారు, సంబంధిత ఉన్నతాధికారులు చూపిన చొరవను ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు నా హోంశాఖ

వ్యవహారాలలో జోక్యం చేసుకొనేవారు కాదు. నేను ఏం చేసినా ప్రజల మేలు, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేస్తానన్న నమ్మకం ఆయనలో సంపూర్ణంగా ఉండేది. నేను కూడా ఎన్నడూ ఏ వివాదానికి తావులేని రీతిలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకొన్నాను.

♦ ♦



పరారైన ఖైదీ ఎన్‌కౌంటర్
రాజకీయాలకతీతంగా అభివృద్ధి
టి. దేవేందర్ గౌడ్
పోలీసుల త్యాగాలు శ్లాఘనీయం
హోంమంత్రి దేవేందర్‌గౌడ్
పోలీసుల సంస్మరణ
హోంమంత్రి దేవేందర్ గౌ
పోలీసు వ్యవస్థ పటిష్టా
జైలు సూపరింటెండెంట్‌తో సహా
మంది సస్పెన్షన్
ల్లో మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తు
దేవేందర్‌గౌడ్. చిత్రంలో మంత్రులు పటేల్‌కుమార్, అయ్యన్నపాత్రుడు
ఎం.పి. ఎం.వి.వి.ఎస్.మూర్తి, గంగిరెడ్డిలను చూడవచ్చు
పోలీసులపై ఫిర్యాదుల స్వీకరణకు స్వతంత్ర సంస్థ
దేవేందర్ గౌడ్
నగర పోలీసు విభాగం పటిష్టతకు...
(మొదటి పేజీ తరువాయి) నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. నగరంలో శబ్ద కాలుష్యాన్ని తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు గైకొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలన్నీ నిబంధనలకు అనుగుణంగానే "హారన్" లను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. లోక్ సీక్రెట్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకుని దీనిపై కూడా చర్యలు తీసుకుంటున్నట్లు దేవేందర్ గౌడ్ తెలిపారు. నగరంలో బిక్షగాళ్ళ నిర్మూలనకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి వెల్లడించారు.
రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పోలీసులు
పరారైన ఖైదీ ఎన్‌కౌంట

# పోలీసు వ్యవస్థ - బాధ్యతలు, సవాళ్లు

**ప్రజల విశ్వాసాన్ని పొందేవిధంగా పోలీసులు పనిచేయాలి**

**(ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా)లో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో నాటి రాష్ట్ర హెూంశాఖామాత్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారి ప్రసంగం)**

ప్రపంచంలో నేడు అభివృద్ధి చెందుతున్న సమాజాలన్నింటిని వేధిస్తున్న, సవాళ్లు విసురుతున్న సమస్యల్లో తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధానమైనవి. మన దేశంలో ఈ సమస్యలతోపాటు ఇంకా కుల, మత ఘర్షణలు, ఫాక్షనిజం మొదలైనవి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల టెక్నాలజీని ఉపయోగించుకొని కొత్త తరహా నేరాలు అధికం అవుతున్నాయి. ఈ సవాళ్లన్నీ అభివృద్ధిని ఆటంకపర్చేవే. గణాంకాలను పరిశీలిస్తే ఎక్కడైతే హింస ఎక్కువగా జరుగుతున్నదో అక్కడ అభివృద్ధి కుంటుపడినట్లు స్పష్టం అవుతోంది.

శాంతిభద్రతలను కాపాడే క్రమంలో తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి ప్రతియేటా వందలాది పోలీసులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించే విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు అసమానవైనవి. అయితే, పోలీసులు త్యాగాలు చేస్తున్నా ఆశ్చర్యకరంగా.. పోలీసు వ్యవస్థ పట్ల మెజారిటీ ప్రజల్లో సంపూర్ణ విశ్వాసం లేదు. వారిపట్ల సానుభూతి కూడా తక్కువే. బ్రిటీష్ కాలం నుంచీ ప్రజల్లో ఈ విధమైన దురభిప్రాయం నెలకొని ఉంది. కటువుగా అనిపించినప్పటికీ ఇది చేదు వాస్తవం. పోలీసుల పట్ల సామన్య ప్రజల దృక్పథం ఎలా ఉంటుందో తెలియజెప్పడానికి నా స్వానుభవం ఒకటి చెబుతాను.

నేను యువకుడిగా ఉన్నప్పుడు ఓ రోజు స్కూటర్ మీద మా ఊరు తుక్కుగూడ నుండి

పాత నగరంలోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ మీదుగా నగరానికి వెళుతున్నప్పుడు.. అక్కడి పోలీస్ స్టేషన్ వద్ద మా ఊరుకు చెందిన అంజిరెడ్డి అనే ఓ అమాయక రైతు నిలబడి ఉండటం గమనించి స్కూటర్ స్లో చేసి అతని వద్దకు వెళ్లి **"ఏంటి కాకా ఇక్కడున్నావు?"** అని ఆరా తీశాను. అప్పటి వరకు దిగులుగా ఉన్న ఆయన నన్ను చూడగానే ధైర్యం వచ్చినట్లుగా తన ఇబ్బందిని నాతో చెప్పాడు. అతనొక సాధారణ రైతు. చదువు లేదు. వ్యవసాయ పనులు లేనప్పుడు ఓ లారీని అద్దెకు తీసుకొని తన ఊర్లో చవగ్గా దొరికే గ్రానైట్‌రాయిని కొని అందులో వేసుకొని సిటీకి తీసుకెళ్లి అమ్ముతుంటాడు. లైసెన్స్ లేకుండా లారీలో గ్రానైట్ తోలడం చట్టవిర్ధుమనే కారణంతో లారీతోసహా అంజిరెడ్డిని పోలీసులు స్టేషన్‌కు తీసుకుపోయారు. అప్పటికింకా ఎస్సై రాలేదు. అందువల్ల అతన్ని బయటే నిలబెట్టారు.

రైతు అంజిరెడ్డి తన చేతికున్న వాచీ, ఉంగరం తీసి నా చేతిలో పెట్టి **"బేటా.. ఇవి నీ దగ్గర ఉంచు. నేను లోనికి పోయివచ్చాక తీసుకొంటాను. ఇవుంటే.. పోలీసులు లాగేసుకొంటారు"** అని గాబరాగా చెప్పాడు. నేను సమాధానం చెప్పేలోపే అతను స్టేషన్‌లోకి వెళ్లి కాసేపు తర్వాత బయటకొచ్చి నా దగ్గరుంచిన వాచీ, ఉంగరం తిరిగి తీసుకొన్నాడు. ఈ ఉదాహరణ చెప్పడం ద్వారా పోలీసుల ప్రతిష్టను కించపర్చడం నా ఉద్దేశం కాదు. కానీ, వాస్తవానికి పోలీసుల పట్ల సామాన్య ప్రజలకున్న అనుమానాలు, అపోహలు ఏవిధంగా ఉన్నాయో చర్చించుకోవాల్సిన అవసరం ఉంది కనుకనే దీనిని నేను ప్రస్తావించాను.

**తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి ప్రతియేటా వందలాది పోలీసులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించే విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న త్యాగాలు అసమానమైనవి.**

పోలీసు వ్యవస్థ, పోలీసులు చట్టాలను గౌరవిస్తారని, ప్రజల ధనమాన ప్రాణాలు కాపాడడమే వారి ప్రథమ కర్తవ్యం అనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించినపుడే.. పోలీసులు ప్రజలకు చేరువ అవుతారు. నేరాల నియంత్రణలో ప్రజల నుంచి సహకారం పొందుతారు.

సామాన్య ప్రజల మేలు కోసం, సమాజంలో అభివృద్ధి సజావుగా జరగడానికి పోలీసులు నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించినపుడు వారిపట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా చట్ట ప్రకారం పనిచేసే అధికారులను ప్రజలు ఆదరిస్తారని చెప్పడానికి ఇంకా అనేక ఉదాహరణలు ఉన్నాయి. క్రిందిస్థాయి సిబ్బందిలో కాలానుగుణమైన పరివర్తన తేవాలి. వారు ఉపయోగించే భాష, ప్రవర్తన నాగరికంగా

ఉండాలి. సమాజంలో స్థిరపడిన అనేక వైరుధ్యాలు, అపసవ్య విధానాలు, సామాజిక రుగ్మతలు శాంతిభద్రతలకు విఘాతంగా పరిణమించడం వల్ల.. ఆయా సమస్యలను

పరిష్కరించడం ద్వారానే సమాజంలో **'శాంతి'**ని కాపాడటం సాధ్యం అవుతుంది. సామాజిక ఉద్రిక్తతలను పోలీసు వ్యవస్థ సరి చేయజాలదు. ఇంకా అనేక సమస్యలకు పోలీసులు పరిష్కారం చూపజాలరు. ప్రజల భాగస్వామ్యం, నిష్పక్షపాతమైన విధి నిర్వహణతోనే పోలీసులు శాంతిభద్రతలను మెరుగ్గా కాపాడగలుగుతారు.

♦ ♦

# ప్రజా శ్రేయస్సే పరమావధి కావాలి

**(హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో పోలీస్ ప్రొబేషన్ అధికారులను ఉద్దేశించి నాడు రాష్ట్ర హోంశాఖమాత్యులుగా ఉన్న శ్రీ దేవేందర్ గౌడ్ ఇచ్చిన సందేశం)**

కఠోరమైన పోలీస్ శిక్షణ వియవంతంగా పూర్తి చేసుకొని ఉద్యోగ బాధ్యతల్లో చేరబోతున్న మీ అందరికీ ముందుగా నా శుభాకాంక్షలు.

**మన భారతీయ శిక్షాస్మృతి 'ఏ ఒక్క అమాయకుడు, నిర్దోషి అన్యాయంగా శిక్షించబడరాదు' అని చెబుతుంది. దానిని మీరు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.**

మన పరిపాలనా వ్యవస్థలలో పోలీస్ వ్యవస్థ అతిజకీలకమైనది. సమాజంలో అంతర్గత శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడే గురుతర బాధ్యత పోలీస్ వ్యవస్థదే. మరెవరికీ లేనన్ని సవాళ్లు, సమస్యలు, అవరోధాలు పోలీసులకు విధినిర్వహణలో ఎదురవుతుంటాయి. ఒకవిధంగా చెప్పాలంటే మీ విధినిర్వహణ కత్తిమీద సాములాంటిదే. ఇటీవలి కాలంలో పోలీసు వ్యవస్థను ఆధునికంగా, శాస్త్రీయంగా, శక్తివంతంగా తీర్చిదిద్దుకొంటున్నాము. ప్రజలు తమ దైనందిన జీవితాల్ని స్వేచ్ఛతో, సంతోషంతో గడపాలి. అందుకు అనువైన శాంతిభద్రతలు కల్పించడం మీ బాధ్యత. మీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించండి. ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకండి. నిష్పక్షపాతంగా కేసుల్ని దర్యాప్తు చేయండి. మన భారతీయ శిక్షాస్మృతి **'ఏ ఒక్క అమాయకుడు, నిర్దోషి అన్యాయంగా శిక్షించబడరాదు'** అని చెబుతుంది. దానిని మీరు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.

ఈ దేశంలో పేద ప్రజలకు రక్షణ కల్పించాలి. వారికి న్యాయం జరగాలి. అప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుంది. అధికారుల ఎదుట సామాన్య పౌరులు చేతులు కట్టుకొని సాయం కోసం అర్థించే పరిస్థితి తొలగాలి. ఇందుకు పోలీసు వ్యవస్థ తనవంతు కృషి చేయాలి. ప్రజలకు సేవ చేసేందుకు మాత్రమే మనం ఉన్నామని, అది మన బాధ్యత అని గ్రహిస్తే పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ అవుతుంది. పోలీసుల పట్ల ప్రజల్లో భయం తొలగిపోయి గౌరవాభిమానాలు ఏర్పడతాయి. నిజానికి, పౌర సమాజంలో పోలీసుల ప్రమేయం ఎంత తక్కువగా ఉంటే.. ఆ సమాజంలో శాంతి భద్రతలు అంత మెరుగ్గా ఉన్నట్టు లెక్క. పోలీసుల జోక్యం ఎక్కువగా ఉంటే సదరు సమాజంలో ఏదో లోపం ఉన్నట్టే భావించాలి.

పోలీసు విధి నిర్వహణ చాలా క్లిష్టమైనది. ఒకవైపు రాజకీయ ఒత్తిళ్లు, లేనిపోని ఆరోపణలు, ప్రలోభాలు.. ఇలా ఎన్నో అంశాలు పోలీసు వ్యవస్థను ప్రభావితం చేస్తుంటాయి. ఈ సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగించే శక్తులపట్ల కఠినంగా మీరు వ్యవహరించాలి. చట్టపరిధికి లోబడి పనిచేసే పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ లభిస్తుంది. పోలీసు ప్రతిష్ఠ పోలీసుల వ్యక్తిగత ప్రవర్తన మీద, వారి విధినిర్వహణ మీద ఆధారపడి ఉంటుంది. మీరందరూ సమర్థవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పౌర సమాజానికి రక్షణ కవచంలా నిలబడాలని ఆశిస్తున్నాను. థాంక్యూ!

♦ ♦

## ఔటర్ రింగ్ రోడ్, మెట్రోలకు ప్రతిపాదన - కార్యాచరణ

హైదరాబాద్ ట్రాఫిక్‌కు ఎంఎంటిఎస్ ఏర్పాటుతో కొంత ఊరట లభించినప్పటికీ హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తేనే మరింత ప్రయోజనం కలుగుతుందనే ఉద్దేశంతో 2003లోనే మేము దానిని ప్రతిపాదించాము. ఔటర్ రింగ్‌రోడ్డు స్వరూపం, ఇతర అంశాలపై వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశం జరిపి దానిని రూపకల్పన చేయడమేకాక శంషాబాద్‌లో శంకుస్థాపన చేయడానికి తేదీని కూడా ఖరారు చేశాము. అయితే, అదే సమయంలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దాంతో, అధికారిక కార్యక్రమం అయిన ఔటర్ రింగ్ రోడ్డు శంకుస్థాపన వాయిదా పడింది. 2004 ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఔటర్ రింగ్ రోడ్డును వారు చేపట్టి పూర్తి చేశారు.

> **ఆనాడు హోంశాఖామంత్రిగా ఉన్న నేను సెక్రటరియేట్‌లోని నా చాంబర్‌లోనే 'మెట్రో శ్రీధరన్ గారు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఓ సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించాము**

**'మోస్ట్ హ్యాపనింగ్ సిటీ'** అని పేరు తెచ్చుకొంటున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఢిల్లీ తరహాలో మెట్రో రైలు ప్రాజెక్టు చేపట్టాలనుకొన్నాము. ఆ ప్రతిపాదనను కార్యరూపంలో పెట్టడానికి ఢిల్లీ మెట్రో రైల్‌కు చీఫ్‌గా ఉన్న శ్రీధరన్ గారిని హైదరాబాద్‌కు ఆహ్వానించాము. ఆనాడు హోంశాఖామంత్రిగా ఉన్న నేను సెక్రటరియేట్‌లోని నా చాంబర్‌లోనే 'మెట్రో శ్రీధరన్ గారు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఓ సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించాము. మెట్రో ఏర్పాటుకు నాటి కేంద్ర ప్రభుత్వం సైతం సహకరిస్తామని చెప్పింది. తర్వాత వచ్చిన ప్రభుత్వం మెట్రోను దశలవారీగా పూర్తి చేసింది.

1995 కాలంలో జంట నగరాలు, ప్రత్యేకించి హైదరాబాద్ నగరం ఒక క్రమ పద్ధతిలో ఉండేది కాదు. రోడ్డుల దురాక్రమణలతో, అక్రమ నిర్మాణాలతో, ఇరుకైన రోడ్లతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ పరిస్థితిని చక్కదిద్దాలనే సంకల్పంతో నాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ చంద్రబాబునాయుడు, క్యాబినెట్ మంత్రిగా ఉన్న నేను; టెలిఫోన్, రైల్వే, ఆర్ అండ్ బి తదితర శాఖలకు చెందిన కొంతమంది ఉన్నతాధికారులను వెంటబెట్టుకొని వారంలో ఒకరోజు ఉదయాన్నే ఓ బస్సులో బయలుదేరి నగరంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించేవాళ్లం. ఆ సమయంలో నగరంలోని ఆయా ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యల్ని గుర్తించి.. వాటిని పరిష్కరించడానికి తగిన కార్యాచరణ రూపొందించి అందులో భాగంగా రోడ్ల వైడనింగ్, ఆక్రమణల తొలగింపు, రోడ్ డివైడర్ల ఏర్పాటు, మురికివాడలలో మౌలిక సదుపాయాల కల్పన మొదలైన కార్యక్రమాల్ని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాము. ఆ తర్వాత హుస్సేన్ సాగర్ వద్ద నెక్లెస్ రోడ్డు నిర్మాణం, ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ పార్క్ నిర్మాణాలతోపాటు ఐమాక్స్ థియేటర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడం, జంట నగరాలలో కీలకమైన చోట్ల ఫయ్ఓవర్లు నిర్మించడం, కెబీఆర్ పార్క్, కృష్ణకాంత్ పార్క్ మొదలైనవి చేపట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు గణనీయంగా మెరుగయ్యాయి. ప్రజలకు ఎంతో మేలు జరిగింది.

♦ ♦

# నేషనల్ గేమ్స్; ఇండో-ఆఫ్రికన్ గేమ్స్ నిర్వహణలో కీలక పాత్ర

2002లో జాతీయ క్రీడలు (నేషనల్ గేమ్స్) నిర్వహించే అవకాశం ఆంధ్రప్రదేశ్‌కు లభించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన వివిధ క్రీడా విభాగాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనే జాతీయ క్రీడలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భావించారు. హైదరాబాద్ వేదికగా నిర్వహించే జాతీయ క్రీడలకు అవసరమైన స్టేడియంలు, ఇతర మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేయాలనే ఉద్దేశంతో, ఆ సంవత్సరమే దక్షిణకొరియా బుసాన్‌లో విజయవంతంగా జరిగిన ఆసియా క్రీడల నిర్వహణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హోంమంత్రిగా ఉన్న నాకు బాధ్యత అప్పగించారు. దాంతో నేను, క్రీడామంత్రిగా ఉన్న శ్రీరాములు, మరికొంతమంది అధికారులతో కలిసి దక్షిణకొరియా వెళ్లాము. క్రీడలను విజయవంతంగా నిర్వహించడంలో వారు అనుసరించిన విధానాల్ని తెలుసుకొన్నాము. అక్కడి నుంచి నేను జపాన్, సింగపూర్‌లకు కూడా వెళ్లాను. దక్షిణ కొరియా అనుభవాలతో హైదరాబాద్ గచ్చిబౌలిలో బ్రహ్మాండమైన స్టేడియంను, స్పోర్ట్స్ విలేజీని నిర్మించాము. క్రీడాకారులకు, క్రీడాధికారులకు ఏర్పాటు చేసిన సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నాయని అందరూ కొనియాడారు. జాతీయ క్రీడలు విజయవంతం కావడంతో, అదే స్ఫూర్తితో ఆ మరుసటి సంవత్సరం

> **దక్షిణ కొరియా అనుభవాలతో హైదరాబాద్ గచ్చిబౌలిలో బ్రహ్మాండమైన స్టేడియంను, స్పోర్ట్స్ విలేజీని నిర్మించాము. క్రీడల నిర్వహణతో హైదరాబాద్‌కు గల అంతర్జాతీయ గుర్తింపు, గౌరవం మరింత ఇనుమడించాయి.**

హైదరాబాద్ వేదికగా ఇండో–ఆఫ్రికన్ గేమ్స్ కూడా జరిగాయి. ఈ క్రీడల నిర్వహణతో హైదరాబాద్‌కు గల అంతర్జాతీయ గుర్తింపు, గౌరవం మరింత ఇనుమడించాయి. నేను విదేశీ పర్యటనలు చేసేటప్పుడు ఓ పర్యాటకుడిగా ఆ దేశ అందచందాలు చూడడానికి మాత్రమే పరిమితం కాకుండా అక్కడి రాజకీయ వ్యవస్థ, ప్రజల సామాజిక, సాంస్కృతిక స్థితిగతులు, సమాజాభివృద్ధి మొదలైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకొనేవాణ్ణి. ఆ అలవాటు నాకు పరిపాలనా రంగంలో ఎంతగానో ఉపయోగపడింది.

◆ ◆

# తెలంగాణ ప్రాంత ప్రాజెక్టుల కొరకు పాదయాత్ర

## (గోదావరి జలసాధన యాత్ర)

2004 మే మాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తొలి ఏడాది బడ్జెట్‌లోనే దాదాపు 50 శాతం నిధులు సాగునీటి రంగంపై ఖర్చు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే, మొత్తం 26 భారీ, మధ్యతరహా ప్రాజెక్టులకు రూపకల్పన చేసి కేటాయింపులు చేసిన ప్రాజెక్టులలో తెలంగాణ ప్రాంతంలో నిర్మించే ప్రాజెక్టులు లేవు. పైగా, తెలంగాణ ప్రాంతానికి వినియోగించాల్సిన జలాలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు మళ్లించడానికి సంకల్పించారు. ఆ సమయంలో నేను అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఉపనేతగా ఉన్నాను. తెలంగాణ ప్రాంత ప్రతినిధిగా ఈ ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ఎదిరించి ఈ ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతను నేను స్వీకరించాను. నిధులు, నీళ్ల దోపిడీని ఎదిరించడానికి నాటి ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడ్డాను. తెలంగాణ ప్రాంతంలో సాగునీటి రంగానికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని; గోదావరి జలాలను వినియోగంలోకి తెచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (స్టేజి-2), ఎల్లంపల్లి, దేవాదుల ఎత్తిపోతల, ప్రాణహిత-చేవెళ్ల (కాళేశ్వరం) ప్రాజెక్టులను వెంటనే చేపట్టాలనే డిమాండ్‌తో సహచర తెలంగాణ ప్రాంత పార్టీ ప్రజాప్రతినిధులు, సహచరులతో కలిసి జనవరి 28, 2006న ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల సమీపంలోని పాలవాగు నుంచి **'గోదావరి జలసాధన యాత్ర'** మొదలుపెట్టాను. 24 రోజులపాటు 8 జిల్లాల్లో 500 కిలోమీటర్ల

> **తెలంగాణ ప్రాంత ప్రతినిధిగా ఈ ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ఎదిరించి ఈ ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతను నేను స్వీకరించాను.**

పాటు పాదయాత్ర సాగించి హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ వివక్షపూరిత వైఖరిని గట్టిగా ఖండించాం.

నేను చేపట్టిన పాదయాత్ర తెలంగాణ ప్రాంత ప్రజలలో ఆలోచనల్ని రేకెత్తించింది. తెలంగాణ పట్ల నాటి పాలకులు చూపుతున్న వివక్షపై ప్రజలలో చర్చ మొదలైంది. మిగతా రాజకీయ పార్టీలు కూడా ఈ అంశాన్ని లేవనెత్తాల్సిన అనివార్యత ఏర్పడింది. దాంతో, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ప్రాణహిత-చేవెళ్ల (కాళేశ్వరం) ప్రాజెక్టును మొదలుపెట్టారు. అయితే, 2014 వరకు ఈ ప్రాజెక్టులో చెప్పుకోదగ్గ ప్రగతి కనపడలేదు. తర్వాత వచ్చిన ప్రస్థుత ప్రభుత్వం ప్రాజెక్టు డిజైన్లు మార్చింది. కాళేశ్వరం పేరుతో ప్రాజెక్టును పూర్తి చేసింది.

## రాజకీయ కార్యాచరణను తీర్చిదిద్దిన జల సాధన పాదయాత్ర

గోదావరి జలసాధన పాదయాత్ర నా ఆలోచనా దృక్పథాన్ని, నా రాజకీయ కార్యాచరణను తీర్చిదిద్దింది. తెలంగాణ ప్రాంత సమస్యల పట్ల, ఇక్కడి స్థితిగతులపై నాకు సమగ్ర అవగాహన ఉన్నప్పటికీ.. పాదయాత్రలో మారుమూల పల్లెల్ని సైతం సందర్శిస్తూ అక్కడి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొంటూ రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాలలో బస చేయడం వల్ల ప్రతిరోజూ వందలాది మంది స్థానిక ప్రజలతో మాట్లాడే అవకాశం, క్షేత్రస్థాయి వాస్తవాలను నిశితంగా పరిశీలించే వీలు కలిగింది. ఆ సమయంలో అనేక పల్లెలు మనుషుల అలికిడే లేన్నట్టు నిశ్శబ్దంగా కనిపించాయి. కారణం - చాలాచోట్ల ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయి. ప్రతి ఊళ్లో పనిచేయలేని, కదలలేని స్థితిలో ఉన్న వృద్ధులే అధికంగా కనిపించారు.

**గోదావరి జలసాధన పాదయాత్ర నా ఆలోచనా దృక్పథాన్ని, నా రాజకీయ కార్యాచరణను తీర్చిదిద్దింది. ప్రతిరోజూ స్థానిక ప్రజలతో మాట్లాడే అవకాశం, వాస్తవాలను పరిశీలించే వీలు కలిగింది.**

ఓ పల్లెలో యాత్ర కొనసాగుతున్న సందర్భంగా ఇంటిముందు ఒంటరిగా కూర్చొన్న వృద్ధురాలి వద్దకు వెళ్లి "ఏమ్మా.. ఏం చేస్తున్నావ్. నీ వాళ్లెక్కడ?" అని అడిగినపుడు ఆ తల్లి చెప్పిన సమాధానం ఇప్పటికీ నాకు జ్ఞప్తికి వస్తూ గుండెలు పిండేసినట్లవుతుంది. **"నాకు ఒక్కడే కొడుకు నాయనా.. ఎక్కడకు పోయినాడో తెల్వదు. బొగ్గు బాయి (సింగరేణి) కాడ పని చేస్తున్నడో, బొంబాయికి పోయిండో, దుబాయికి పోయిండో తెల్వదు"** అని చెప్పింది. ఉన్న ఊళ్లో బ్రతకడానికి దారిలేక ఉపాధి వెతుక్కుంటూ యువకులు తలోదిక్కుకు పోయారని నాకు అర్థమైంది. పోషించేవాళ్లు లేక వృద్ధులు సొంతూర్లోనే కలోగంజో తాగుతూ అయినవాళ్లు ఎప్పటికైనా రాకపోతారా? అన్నట్లు ఎదురు చూస్తున్నారు. ఆ వృద్ధుల దుస్థితి



వైఎస్ కుటిలయత్నాలను సాగనివ్వం: దేవేందర్‌గౌడ్

'దేశం' పాదయాత్రలు వరంగల్ ప్రవేశం

పాదయాత్రల పర్వంలో 'దేశం'

జలం.. బలం
జనం.. జనం

TDP yatra concludes with public meeting

Programme was to expose the State Government's failures, says Devender Goud

GOOD SHOW, BROTHER: Telugu Desam president N. Chandrababu Naidu hugs T. Devender Goud at the Nizam College Grounds in Hyderabad on Monday. PHOTO: P.V. SIVAKUMAR

నీటిపారుదల ప్రాజెక్టుల్లో నిలువుదోపిడీ

ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకే...

గోదావరి జలాల్ని తరలించేంత వరకు పోరాటం

పాదయాత్రతో కేడర్‌లో నూతనోత్తేజం..పార్టీకి పూర్వవైభవం

టీడీపీ నేత తూళ్ల దేవేందర్‌గౌడ్

State ignoring Opposition suggestions, says TDP

...-day Godavari Jala Sadhana padayatra comm...

'గోదావరి' సభ... మూసీ పాలు!

అవ్వా..నువ్వెందుకొచ్చినవే...

సోమవారం 20, ఫిబ్రవరి 2006

జలం కోసం...వడివడిగా

నేడు నగరానికి చేరుకోనున్న దేవేందర్‌గౌడ్ గోదావరి జలసాధనయాత్ర

నిజాం కాలేజీలో భారీ బహిరంగ సభకు నగర టీడీపీ సన్నాహాలు

గోదావరి నీళ్లను తెలంగాణకే దక్కిస్తాం

ప్రాజెక్టులపై నిపుణుల సలహాలు వినరు

వైఎస్ చెప్పిందే వేదం!

'గోదావరి' కోసమే పోరాటం

చూసి నేను చలించిపోయాను. పాదయాత్ర సిరిసిల్ల చేరుకొన్నప్పుడు అక్కడ మరో దృశ్యం కనపడింది. ఓ చోట కొంతమంది నడివయస్సు మహిళలు గుంపుగా చేరి ఉన్నారు. నేను వారి యోగక్షేమాలు తెలుసుకోవడానికి **"ఎవరమ్మా మీరందరూ?"** అని అడిగాను. వారి సమాధానం విని నేను నిర్ఘాంత పోయాను. ఉపాధి కరువై దిక్కుతోచని స్థితిలో బలవన్మరణాలకు పాల్పడిన నేతన్నల వితంతువులు వారందరూ! **'మాకు చేయడానికి ఏమీ పని లేదు అయ్యా?'** అని వారు చెబుతుంటే మనస్సు కలుక్కుమంది నాకు.

అధికారంలో ఉన్నప్పుడు కొన్ని పరిమితుల వల్ల, అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో ఉన్న తీవ్రవాదం కారణంగా అధికారులు నా పర్యటనలపై ఆంక్షలు పెట్టేవారు. అందువల్ల సామాన్యుల్ని ఎక్కువగా కలుసుకొనే అవకాశం అప్పుడు లేకపోయింది.

తెలంగాణ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల సాధన కొరకు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు మొదలైన నా పాదయాత్ర.. ఆ లక్ష్యాన్ని సాధించడంతోపాటు అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గ్రహించగలిగే అవకాశాన్ని కల్పించింది.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చెందవలసిన వనరులు దోపిడీకి గురవుతున్నాయని, ఈ ప్రాంతం అభివృద్ధి ఆశించిన విధంగా జరగడం లేదని, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తెలంగాణ యువతకు అన్యాయం జరుగుతోందంటూ తమకు జరుగుతున్న అన్యాయంపై నేను ఎక్కడికి వెళ్లినా ప్రజలు నాతో మొరపెట్టుకొన్నారు. వివిధ వర్గాల ప్రజలకు పలురకాల సమస్యలు ఉన్నప్పటికీ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఒక్కటే తమ సమస్యలను పరిష్కరించగలదన్న భావన అందరిలో ప్రస్ఫుటంగా కన్పించింది. ఆనాటి రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రాంతీయ వివక్ష అన్ని రంగాలలో బాహాటంగా, వికృతంగా వెర్రితలలు వేసిన సందర్భం అది.

> **నా పాదయాత్ర తెలంగాణ రాజకీయాల ముఖ చిత్రాన్ని మార్చగలిగింది. అదేవిధంగా.. నాకు కర్తవ్యాన్ని కూడా నిర్దేశించింది.**

నా పాదయాత్ర తెలంగాణ రాజకీయాల ముఖ చిత్రాన్ని మార్చగలిగింది. అదేవిధంగా.. నాకు కర్తవ్యాన్ని కూడా నిర్దేశించింది. ప్రజాస్వామ్యంలో కర్త, కర్మ, క్రియ ప్రజలే కనుక వారి శ్రేయస్సుకు అనుగుణంగా నా రాజకీయ కార్యాచరణ ఉండాలని అప్పుడే గట్టిగా నిర్ణయించుకొన్నా!

ఆ నేపథ్యంలోనే నేను గ్రహించిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తెలుగుదేశం నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాను. ఇక్కడి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని పార్టీ నాయకత్వాన్ని కోరాను. అయితే, అధినేత మౌనం వహించారే తప్ప సానుకూలంగా

# కనుమరుగవుతున్న చేతివృత్తులు

## పాదయాత్రలో దేవేందర్‌గౌడ్ ధ్వజం

# నక్సల్స్ ఇలాకాలో ప్రశాంతంగా 'దేశం' పాదయాత్ర



# అవినీతిని ఎండగట్టేందుకే

## యాత్రపై దేవేందర్‌గౌడ్

# 70 టిఎంసిలు తెలంగాణకు ఏమూలకు?

## - సర్కారును నిలదీసిన దేవేందర్‌గౌడ్ -

# తెలంగాణకు నీరందిస్తాం

## గోదావరి నదీ జలాలతో 'దేశం' నేతల ప్రతిజ్ఞ

## ప్రజలు అవకాశం ఇస్తే




# తెలంగాణకే గోదావరి జలాలు

## ★ టిడిపి నేత దేవేందర్‌గౌడ్ స్పష్టం



# రాజకీయ 'జల' పరీక్ష



# తెలంగాణ వాటా తేలిస్తే పాదయాత్ర నిలిపివేత

## 'దేశం' ఎమ్మెల్యేల వెల్లడి



## ప్రాణహిత-చేవెళ్లకు నిధులు కేటాయిస్తే

# పాదయాత్ర విరమిస్తాం

## 'దేశం' ఎమ్మెల్యేల ప్రకటన



# ...ణహిత సాధిస్తాం.. ...లంగాణలో పారిస్తాం

# ప్రజల కోసమే పాదయాత్ర



## దేవేందర్‌గౌడ్ భార్య వినోద

# తెలంగాణకు తూట్లు

బడ్జెట్‌లో నిధులు కేటా... నిజాయితీ నిరూపించుకోండి ... పాదయాత్రలపై ప్రభుత్వం రాద్ధాంతం

# తెలంగాణ 'మట్టి'లో టిడిపి పాదాలు

# జలయజ్ఞంలో జీవనదిలా పొంగుతున్న అవినీతి : టిడిపి

స్పందించలేదు. ఆనాడు తెలంగాణపై పార్టీలో రెండు పరస్పర భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. సంఖ్యాపరంగా మెజారిటీ శాసనసభ స్థానాలు గల ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన నాయకులు రాష్ట్రం కలిసే ఉండాలని కోరుతుండగా, సాపేక్షంగా తక్కువ స్థానాలు గల తెలంగాణ ప్రాంతానికి చెందిన నాతోపాటు మరికొందరు నేతలు రాష్ట్రం విడిపోవడమే సముచితం అనే అభిప్రాయంతో ఉన్నాం. సీట్లు, ఓట్లుతో సంబంధం లేకుండా న్యాయం, ధర్మం పక్షాన నిలవాలని నేను పార్టీ అధినాయకత్వాన్ని కోరాను. కానీ, ఫలితం లేకపోయింది. ఆ నేపథ్యంలోనే అనివార్య పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు రావాలని నిశ్చయించాను.

నిజానికి, మొదట్నుంచీ నాకు తెలుగుదేశం పార్టీలో ఎనలేని గౌరవం లభించింది. నా చిత్తశుద్ధి, అంకిత భావానికి అనుగుణంగా పార్టీకి అత్యున్నత స్థాయిలో సేవ చేసే అవకాశం కూడా లభించింది. పార్టీలో అనేక విషయాలలో నా మాట చెల్లుబాటు అయ్యేది. కానీ, తెలంగాణ అంశంలో నేను పార్టీ నాయకత్వాన్ని ఒప్పించలేకపోయాను. దాంతో, ప్రజల ఆశలు, ఆకాంక్షలే ముఖ్యం కానీ, వ్యక్తిగతంగా లాభనష్టాలు ప్రాతిపదిక కారాదన్న ప్రజాస్వామ్య మౌలిక సూత్రానికి అనుగుణంగా పార్టీకి రాజీనామా చేసి బయటికొచ్చి 'నవ తెలంగాణ' పార్టీ ఏర్పాటు చేశాను. సహచరులతో కలిసి పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు రూపొందించుకొని మళ్లీ జిల్లాల వ్యాప్తంగా పర్యటనలు సాగించాను. ఎప్పుడైతే నేను తెలుగుదేశం నుంచి బయటకొచ్చి **'తెలంగాణ వాదం'** వినిపించడం మొదలైందో అప్పుడు ఇతర రాజకీయ పార్టీలు కూడా తెలంగాణకు అనుకూల వైఖరి తీసుకోవడం మొదలైంది. చివరకు తెలుగుదేశం కూడా సానుకూల పంథా తీసుకొని తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేసింది.

> **ప్రజల ఆశలు, ఆకాంక్షలే ముఖ్యం కానీ, వ్యక్తిగతంగా లాభనష్టాలు ప్రాతిపదిక కారాదన్న ప్రజాస్వామ్య మౌలిక సూత్రానికి అనుగుణంగా పార్టీకి రాజీనామా చేశాను.**

**'నవ తెలంగాణ పార్టీ'** అధ్యక్షునిగా ఒకవైపు తెలంగాణ ప్రాంతంలో సభలు, సమావేశాలు నిర్వహిస్తూనే మరోవైపు జాతీయ స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాను. ముఖ్యంగా, కేంద్రంలో అధికార యుపిఏ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్న ఏఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీని కలిసి తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను వివరించడానికి ఆమెతో భేటీ జరిపాము. 10 నిముషాలనుకొన్న మా సమావేశం దాదాపు గంటకుపైగా సాగింది. ఆ భేటీలో నేను ప్రస్తావించిన అంశాలను శ్రీమతి గాంధీ శ్రద్ధగా వినడమే కాక ఓ పుస్తకంలో నోట్ చేసుకొన్నారు. ఆ సమయంలో ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు విదేశీ పర్యటనలో ఉండటంతో.. వారు స్వదేశానికి తిరిగి వచ్చాక తెలంగాణ అంశాన్ని ఆయనతో

చర్చిస్తానని, అదేవిధంగా తమ పార్టీ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి)లో చర్చిస్తానని నాకు హామీ ఇచ్చారు. మా సమావేశానికి జాతీయ, స్థానిక మీడియా చాలా ప్రాముఖ్యతనిచ్చాయి. మా ఇరువురి మధ్య జరిగిన భేటీ తదనంతరం శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ ప్రక్రియను ముమ్మరం చేశారన్న విశ్లేషణలు, వాఖ్యానాలు వెలువడ్డాయి. చిత్తశుద్ధితో, నిజాయితీగా నేను చేసిన ప్రయత్నాలను తెలంగాణ సమాజంలోని మేధావులు, ఆలోచనా పరులు హర్షించారు, అభినందించారు.

రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు మరికొన్ని నెలల్లో జరుగుతాయనగా, ప్రముఖ సినీనటులు శ్రీ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేశారు. ఆయన పర్యటనలకు తెలంగాణతో సహా అన్ని ప్రాంతాలలో ప్రజల నుంచి విశేష ఆదరణ లభించడం గమనించాను. ఓ సందర్భంగా ఆయనతో సమావేశం అయినపుడు "మీకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. మనం కలిసి పని చేద్దాం రండి" అని ఆయన ప్రతిపాదించారు. అందుకు నేను ఆయనకు స్పష్టంగా నా విధానాన్ని తెలియజేశాను. **'నేను తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించాను. ఆ పార్టీలో నాయకులు, కార్యకర్తలు నన్నెంతో గౌరవంగా చూశారు, ఆదరించారు. కానీ, ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరగడం కోసమే బయటకు వచ్చాను. ప్రభుత్వంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉంటామని మీరు ప్రకటన చేస్తే, మీతో కలిసి పనిచేస్తాను'** అని స్పష్టంగా తెలియజేశాను.

**తెలంగాణ ఏర్పాటుకు దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు అంగీకారం తెలిపే వాతావరణం ఏర్పడేందుకు నా రాజకీయ కార్యాచరణ దోహదం చేసింది.**

ప్రజారాజ్యం పార్టీ సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉందని ప్రకటన చేసిన దరిమిలా **'నవ తెలంగాణ'**ను ప్రజారాజ్యం పార్టీలో విలీనం చేశాను. ఎక్కువమంది లోక్‌సభ సభ్యులు గెలిస్తే.. కేంద్రంపై ఒత్తిడి తేవడం సులువవుతుందని భావించాను. ఆ సమయంలో ఒక్క మార్క్సిస్టు పార్టీ తప్ప రాష్ట్రంలోని అన్ని పార్టీలు తెలంగాణ అనుకూల విధానం తీసుకొన్నాయి. తెలంగాణ ఏర్పాటుకు దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు అంగీకారం తెలిపే వాతావరణం ఏర్పడేందుకు నా రాజకీయ కార్యాచరణ దోహదం చేసింది.

2009లో జరిగిన ఎన్నికల తర్వాత నేను తిరిగి మాతృసంస్థ తెలుగుదేశం పార్టీలో చేరాను. ఆ తర్వాత రాజ్యసభకు వెళ్లే అవకాశాన్ని 2012లో పార్టీ నాకు కల్పించింది. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు పార్లమెంట్ కీలకం కనుక నేను రాజ్యసభలో అడుగుపెట్టిన తొలి రోజునుంచే తెలంగాణ వాదం విన్పించడానికి కృషి చేశాను. ఆ సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ వెంటనే జరగాలనే డిమాండ్‌తో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి రాష్ట్రపతి భవన్ సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయిన హృదయ విదారక సంఘటన యావత్

దేశాన్ని కుదిపేసింది. 'తెలంగాణ' కొరకు ఆత్మబలిదానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో నేను ఆనాడు రాష్ట్రపతిగా ఉన్న శ్రీమతి ప్రతిభా పాటిల్ గారిని కలిసి రాజ్యాంగ పరిరక్షకురాలిగా సత్వరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు చొరవ తీసుకొని తెలంగాణలో సాగుతున్న యువత ఆత్మబలిదానాలకు అడ్డుకట్ట వేయాలని కోరాను.

మే 4, 2012 తేదిన రాజ్యసభలో తొలి ప్రసంగం చేసే అవకాశం నాకు లభించింది. ఛైర్మన్ హఠాత్తుగా నా పేరు పిలిచారు. అప్పుడు నా చేతుల్లో ముందస్తుగా తయారు చేసుకొన్న ఎటువంటి ప్రసంగ పాఠం లేదు. గణాంకాలు, ఇతరత్రా సమాచారమేదీ నా వద్ద సిద్ధంగా లేదు. అయితే, తెలంగాణకు సంబంధించిన ప్రతి చిన్న అంశం నా మస్థిష్కంలో నిక్షిప్తమై ఉంది. తెలంగాణ అంశంపై నా ప్రసంగం అరగంటకు పైగా గంగా ప్రవాహంలా సాగిపోయింది. ఎవ్వరూ నాకు అడ్డు తగలలేదు. ఛైర్మన్ స్థానంలో ఉన్న వారు **"మీకిచ్చిన సమయం అయిపోయింది. ఇక ముగించండి"** అంటూ రొటీన్‌గా చేసే హెచ్చరిక కూడా చేయలేదు. సభ యావత్తూ నిశ్శబ్దంగా నా ప్రసంగాన్ని ఆలకించింది. నేను చెప్పవలసిన అన్ని అంశాలు చెప్పి చెయిర్‌కు ధన్యవాదాలు చెప్పి ముగించాను. నా సహచరులు, సభలోని ఇతర పార్టీలకు చెందినవారు ప్రత్యేకంగా నా వద్దకు వచ్చి తెలంగాణపై అందరికీ సమగ్ర అవగాహన కల్పించేలా సాధికారికంగా మాట్లాడానని చెప్పి అభినందించి వెళ్లారు.

నాకు కేటాయించిన 10 నిముషాలకంటే మించి సుమారు 30 నిముషాలపాటు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేయడానికి సభ వాయిదా పడినపుడు ఛైర్మన్ రూమ్‌కి వెళ్లాను. ఆయన నన్ను సాదరంగా ఆహ్వానించారు. ఎక్కువ సమయం ఎలౌవ్ చేసినందుకు ధన్యవాదాలు అని చెబుతుంటే ఆయన బదులుగా "తెలంగాణ అంశం ప్రాముఖ్యతను, వాస్తవాలను మీరు చక్కగా సభలో వివరించారు. నేను కూడా శ్రద్ధగా విన్నాను. తెలంగాణ అంశం రాజకీయ నిరుద్యోగులదే అనే అభిప్రాయం నాక్కూడా ఉండేది. కానీ, మీరు దేశ ప్రజలకు తెలంగాణలో ఏం జరుగుతున్నదో చక్కగా వివరించారు" అని అభినందన పూర్వకంగా చెప్పారు.

ఆ విధంగా నేను నా తొలి రాజ్యసభ ప్రసంగాన్ని చక్కగా సద్వినియోగ పర్చుకోగలిగాను. ఆ మరుసటిరోజు రాష్ట్రానికి చెందిన పత్రికలతోపాటు జాతీయ స్థాయి ఇంగ్లీషు, హిందీ పత్రికలు కూడా నా ప్రసంగాన్ని పతాకశీర్షికలలో ప్రచురించాయి. ఆ విధంగా నేను రాజ్యసభకు వెళ్లినప్పటి నుంచి 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు ప్రతి అవకాశాన్ని, ప్రతి సందర్భాన్ని తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారం అయ్యేందుకు నిజాయితీగా కృషి చేశాను.

♦ ♦

# అవగాహన పెంచిన చైనా పర్యటన

నేను జరిపిన విదేశీ పర్యటనల్లో **'పీపుల్స్ రిపబ్లిక్ చైనా'** సందర్శన ప్రత్యేకమైనది. 2000 సంవత్సరంలో చైనా నుంచి వచ్చిన అధికారిక ఆహ్వానం మేరకు అక్కడి రాజకీయ, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ బృందానికి నేను నేతృత్వం వహించాను. అతిపెద్ద దేశమైన చైనా.. ఇంచుమించుగా మనతోపాటు ఒకేసారి స్వతంత్రం సాధించుకుంది. వారసత్వంగా అనేక సమస్యలతో ముఖ్యంగా పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలతో సతమతమైన చైనా స్వల్పకాలంలోనే ఏవిధంగా ఆర్థికంగా పురోగమించింది? ఇతర దేశాల సహాయ సహకారాలు లేకుండా.. సొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి పర్చుకొని నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు మొదలైన రంగాల్లో అనూహ్యమైన ప్రగతిని ఏవిధంగా సాకారం చేయగలిగింది? ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా ఏవిధంగా అవతరించింది? అందుకు దోహదం చేసిన అంశాలేమిటి? మొదలైన వాటిని తెలుసుకోవాలన్న ఉత్సుకత నాలో ఎంతో ఉండేది. 15 రోజులపాటు చైనాలో మేము చేసిన పర్యటనలో అనేక అబ్బురపరిచే సంఘటనలను, సన్నివేశాలను చూడటం జరిగింది. క్షణం వృధా చేయకుండా అక్కడి ప్రజలు కష్టపడుతున్న తీరు, పనిపట్ల శ్రద్ధ, ఎనలేని దేశభక్తి మొదలైన వాటిని గ్రహించగలిగాను. బీజింగ్‌తోపాటు అనేక ఇతర నగరాలను సందర్శించాము. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను చూసినపుడు కలిగిన అనుభూతి, అలాగే, స్వేచ్ఛ కోసం కాలేజీ విద్యార్థులు ఉద్యమించి ప్రాణాలర్పించిన ప్రదేశం – తియాన్‌మన్ స్క్వేర్‌ను సందర్శించినపుడు కలిగిన ఉద్వేగాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ముఖ్యంగా, ఆధునిక చైనా వైతాళికుడిగా పేర్కొనదగ్గ 'మావో' యొక్క భౌతిక కాయాన్ని భద్రపర్చిన మ్యూజియంను సందర్శించి ఆ మహానేతకు అంజలి ఘటించడం మర్చిపోలేని అనుభూతి. ఆ విధంగా చైనా పర్యటనలో నాకు అనేక అనుభవాలు కలిగాయి. వివిధ స్థాయిల నేతలతో జరిపిన చర్చలు, సమావేశాల సందర్భంగా అక్కడి వ్యవస్థల పనితీరుపై అవగాహన కలిగింది. చైనాలో జరిపిన 15 రోజుల పర్యటన నా జీవితంలో ఓ అరుదైన అనుభూతి, అనుభవంగా మిగిలిపోయింది.

♦ ♦

# ఫెడరల్ వ్యవస్థ - కేంద్ర, రాష్ట్ర సంబంధాలు

**(1997లో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన పార్టీ ప్రతినిధుల సభ మహాసభ వేదిక నుంచి పోలిట్ బ్యూరో సభ్యులుగా మరియు రాష్ట్ర రెవిన్యూ శాఖామాత్యులుగా శ్రీ టి. దేవేందర్ గౌడ్ చేసిన ప్రసంగం, సమర్పించిన డాక్యుమెంట్)**

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం భారతదేశం. విభిన్న ప్రాంతాలు, భిన్న సంస్కృతులు, వివిధ భాషలు, మతాలు, కులాలు, కలిగిన ఈ సువిశాల భారతదేశం సమగ్రాభివృద్ధికి, దేశ ప్రజల అభివృద్ధికి అనువుగా భారత రాజ్యాంగం రూపొందించబడింది. భారత జాతి సర్వసత్తాక, సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించడానికి తనకు తానుగా పవిత్రంగా ప్రకటించుకొని సమర్పించుకున్న మహోన్నత పత్రం భారత రాజ్యాంగం.

**ఫెడరల్ భావస్ఫూర్తితోనే కేంద్రం రాష్ట్రాల మధ్య శాసన నిర్మాణాధికారాలు - కార్య నిర్వహణాధికారాలు, ఆర్థిక నిర్వహణాధికారాలుగా అధికారాల విభజన జరిగింది.**

భారతదేశం రాష్ట్రాల కూటమిగా ఉంటుందని సహకార ఫెడరల్ భావస్ఫూర్తితో ప్రకటించింది రాజ్యాంగంలోని మొదటి సూత్రం. మేధావులు రాజ్యాంగ స్వభావాన్ని ఫెడరల్ లక్షణాలు కలిగిన కేంద్రంగానూ, కేంద్రీకృత లక్షణాలు కలిగిన ఫెడరల్ రాజ్యాంగానూ తీర్చిదిద్దారు. కేంద్రం, రాష్ట్రాలు వాటి పరిధిలో వేటికవి సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని కలిగి ఒకదానిని మరొకటి సహకరించుకుంటూ జాతీయ సమైక్యతతో ముందుకు సాగాలన్నదే. ఫెడరల్ భావస్ఫూర్తితోనే కేంద్రం రాష్ట్రాల మధ్య శాసన నిర్మాణాధికారాలు - కార్యనిర్వహణాధికారాలు, ఆర్థిక నిర్వహణాధికారాలుగా అధికారాల విభజన జరిగింది.

## శాసన నిర్మాణాధికారాలు :

భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో శాసన నిర్మాణాధికారాలు మూడు భాగాలుగా విభజింపబడ్డాయి. **1.** యూనియన్ జాబితా (98 అంశాలు) **2.** రాష్ట్ర జాబితా (66 అంశాలు) **3.** ఉమ్మడి జాబితా (47 అంశాలు)తో విభజన జరిగింది. యూనియన్ జాబితాలోని అంశాలపై శాసనం చేసే అధికారం భారత పార్లమెంటుకు ఉండగా, రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనం చేసే అధికారం రాష్ట్ర శాసనసభకు ఉంటుంది. ఉమ్మడి జాబితాలోని అంశాలు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు శాసనాలు చేయగలిగే అధికారాలున్నప్పటికీ చట్టాల మధ్య వైరుధ్యమున్నప్పుడు కేంద్రం చేసిన చట్టమే చెల్లుబాటవుతుంది. ఈ మూడు జాబితాల్లోని అంశాలపై శాసనం చేసే సంపూర్ణ అధికారం పార్లమెంటుకే ఉంటుంది. రాజ్యాంగం 249వ అధికరణం క్రింద జాతి ప్రయోజనాల పేరుతో రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనం చేసే అధికారం సైతం కేంద్రానికే కట్టబెట్టారు.

**సమకాలీన రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ రీత్యా కల్పించబడిన వెసులుబాటును కాలానుగుణంగా దుర్వినియోగపర్చి రాష్ట్రాల హామీలను కాలరాశారు.**

దేశ ఐక్యత, సమగ్రత దృష్ట్యా అప్పటి సమకాలీన రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ రీత్యా కల్పించబడిన వెసులుబాటును కాలానుగుణంగా దుర్వినియోగపర్చి రాష్ట్రాల హామీలను కాలరాశారు.

రాజ్యాంగంలో రాష్ట్రాలకివ్వబడిన అధికారాలను రాజ్యాంగ సవరణల ద్వారా ఎప్పటికప్పుడు కత్తిరించారు. ఇప్పటికి 47 ఏళ్ళలో 101 దఫాలు రాజ్యాంగ సవరణలు చేశారు. క్రమంగా కేంద్ర పాలకులు దశాబ్దాలుగా తమ కేంద్రీకృత విధానాలతో రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే స్థితికి తెచ్చారు.

కేంద్ర ప్రభుత్వ శాసనాల ద్వారా చేయబడిన నిర్దేశాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా అమలు చేయాల్సి రావడంతో ప్రజల మౌలిక అవసరాలకు విరుద్ధంగా వ్యవహరించాల్సి వస్తోంది. ప్రజలకు చేరువలో ఉంటూ, ప్రజా సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వాల శాసనాధికారంలో కేంద్ర ప్రభుత్వం తరచూ జోక్యం చేసుకోవడం వలన భారత రాజ్యాంగానికి ఉండవలసిన ఫెడరల్ స్వభావం పూర్తిగా దెబ్బతిని కేంద్రీకృత ఏకాధికార వ్యవస్థకు దారితీస్తున్నది.

## కార్యనిర్వహణాధికారాలు :

రాజ్యాంగంలోని 257వ అధికరణం క్రింద రాష్ట్ర కార్యనిర్వహణాధికారం కేంద్ర

ప్రభుత్వానికి ప్రతిబంధకంగా, ప్రతికూలంగా ఉండకూడదన్న కుంటిసాకుతో రాష్ట్ర ప్రభుత్వాల కార్యనిర్వహణాధికారాలలో అడుగడుగునా కేంద్రం తలదూర్చుతూ పెత్తనం చేస్తోంది. ఇది రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి, ఆత్మగౌరవానికి ప్రతిబంధకం. వ్యవసాయ ధరల సంఘం, కేంద్ర జలవిద్యుత్ సంఘం, ఎం.ఆర్.టి.పి., పారిశ్రామిక ధరల బ్యూరో తదితర సంస్థల ద్వారా అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటోంది.

కేంద్రం, రాష్ట్ర సర్వీసులతో నిమిత్తం లేకుండా ఎగ్జిక్యూటివ్ అనేది బ్రిటీష్ వలస పాలనా కాలం నాటి విధి విధానాలను వదిలి మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్లు ప్రజలకు మరింత విశ్వాసం కల్పించి, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు జవాబుదారీగా యంత్రాంగం మారాల్సిన అవసరముంది.

## వివేచనాధికారాలు :

కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా వ్యవహరించాల్సిన గవర్నర్ పదవి రాజకీయ నియామకంతో కొన్ని రాష్ట్రాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు సమాంతర ప్రభుత్వాలు నడిపిన దృష్టాంతాలెన్నో ఉన్నాయి. రాజ్యాంగంలోని 356వ అధికరణాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాస్వామికంగా ఎన్నికైన అనేక ప్రభుత్వాలను కూలదోయడం వివేచనాధికారాలను అడ్డుపెట్టుకునే జరిగింది.

**రాజ్యాంగంలోని 356వ అధికరణాన్ని అడ్డుపెట్టుకుని కేంద్రం ప్రజాస్వామికంగా ఎన్నికైన అనేక రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయడం జరిగింది.**

కేంద్ర ప్రభుత్వం గవర్నర్లకున్న వివేచనాధికారాల ముసుగులో ఆర్టికల్ 356 ని అడ్డుపెట్టుకుని ఇప్పటికి 90 దఫాలకుపైగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలు శాసనసభలో సంఖ్యాబలంతో నిమిత్తం లేకుండా విచ్ఛిన్నం చేయబడ్డాయి. 1984 ఆగస్టులో ఇదే పద్ధతిలో రద్దు చేయబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న కీ.శే. శ్రీ ఎన్.టి.రామారావు గారి పట్ల ప్రజలకున్న అభిమానం, జాతీయ ప్రతిపక్ష పార్టీల మద్దతుతో పునఃప్రతిష్టించడం తప్ప మిగతా ఉదంతాలలో ఏనాడూ జరిగిన తప్పు సరిదిద్దుకోలేదు. అందుకే ఆనాడూ ఈనాడూ ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ముక్త కంఠంతో ఆర్టికల్ 356ని రద్దు కావించాలని కోరుతున్నాయి.

## ఆర్థికాధికారాలు :

రాష్ట్ర సమగ్రాభివృద్ధిని సాధించడం రాష్ట్ర ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం. రాజ్యాంగపరంగా రాష్ట్రాలకున్న బాధ్యతలు, వాటికున్న ఆర్థిక వనరులకు ఎటువంటి పొంతన

లేదు. రాష్ట్రాలు నిర్దేశించుకున్న కార్యక్రమాల అమలుకు అనుగుణంగా అపరిమితంగా వ్యయం పెరుగుతోంది. తదనుగుణంగా సమాంతరంగా ఆదాయాలు పెరగక అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో సమతుల్యం సాధించలేక ఆదాయ వ్యయాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని పూరించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడాల్సిన స్థితికి దిగజారాయి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక స్థితిగతులు సంక్షోభ స్థితికి చేరాయి.. దీనికంతటికీ ప్రధాన కారణం కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల అస్తవ్యస్త పంపిణీ. కేంద్ర ప్రభుత్వానికి ఎగుమతి సుంకం, కస్టమ్స్, ఎక్సైజ్, కార్పోరేట్ పన్ను, సంపద పన్ను, కంపెనీ మూలధనంపై పన్నులతోబాటు బ్యాంకింగ్, కరెన్సీలపై ఆధిపత్యంతోపాటు అంతర్గత అంతర్జాతీయ ఋణాలు సమీకరించే అధికారాలు ఉన్నాయి. ఇన్ని అపరిమితమైన వనరులున్నప్పటికీ రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలకు సంక్రమించిన పరిమిత వనరులలో కొన్నింటిని స్వాహా చేయడం, రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాలను ఎగవేయడంతో పరిస్థితి మరింత దయనీయమయింది. కేంద్ర ప్రభుత్వం దాతగానూ, రాష్ట్ర ప్రభుత్వాలు బిచ్చగాళ్ళుగానూ మారాయని యూనియన్ ప్రభుత్వంచే నియమించబడిన పరిపాలనా సంస్కరణల సంఘం వ్యాఖ్యానించింది.

**నేటికీ పారిశ్రామిక విధానం రీతిలో జాతీయ వ్యవసాయ విధానం రూపొందించబడలేదు. ఈ రంగం యొక్క అభివృద్ధికి కృషి జరగలేదు**

అయినా జాతీయ ప్రాముఖ్యత కలిగిన పౌరసత్వం, అంతర్జాతీయ సంబంధాలు, దేశ రక్షణ, కరెన్సీ, బ్యాంకింగు, ఎగుమతి, దిగుమతులతోపాటు విధానాల రూపకల్పనలో నిర్మాణాత్మక పాత్రను వహించాలి కానీ రాజ్యాంగం రాష్ట్రానికి కల్పించిన అంశాల్లో సైతం కేంద్రం గుత్తాధిపత్య సంస్థగా మారాలనుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి భంగకరం.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాల పట్ల చిన్నచూపు చూస్తూ ఆర్టికల్ 282 క్రింద తన విచక్షణాధికారంతో రాష్ట్రాలకు పక్షపాత ధోరణితో నిధులు విడుదల చేసింది.

మన దేశ జనాభా సామాజిక ఆర్థిక స్థితిగతులు ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదు. నూటికి దాదాపు 80 మంది పల్లె సీమల్లో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నా ఈ రంగం యొక్క అభివృద్ధికి కృషి జరగలేదు సరికదా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చలేదు. నేటికీ పారిశ్రామిక విధానం రీతిలో జాతీయ వ్యవసాయ విధానం రూపొందించబడలేదు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు జలవనరులు, విద్యుత్తు, తదితర ప్రాధాన్యతా రంగాల్లో రాష్ట్రాల ఫెడరల్ హక్కులను కాలరాసి పక్షపాత ధోరణితో కేటాయింపులు చేయడమే కాదు

ప్రాజెక్టులు, పరిశ్రమల అనుమతికి సైతం కూడా నోచుకోలేదు.

## గ్రాంట్లు :

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వనరులన్నీ తన గుప్పిట్లో పెట్టుకుని వివిధ రాష్ట్రాలకు గ్రాంట్లు మంజూరు చేస్తున్నది. రాజ్యాంగంలోని 273, 275లో అధికరణలు చట్టబద్ధంగా రాష్ట్రాలకు ఇవ్వవలసిన గ్రాంట్లను నియమబద్ధం చేస్తాయి. 282వ అధికరణం ప్రకారం కేంద్రం తన ఇష్టానుసారం ఇచ్చే గ్రాంట్లు; ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి ఇవ్వాల్సిన నిధులు కాంగ్రెస్ పార్టీ తన స్వార్థ ప్రయోజనాలను ఆశించి వివక్షతతో గ్రాంట్లు మంజూరు చేయడంతో రాష్ట్రం మరీ నష్టపోయింది.

## ప్రణాళికా సంఘం :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం సాగించడానికి ప్రణాళికా సంఘాన్ని ఓ సాధనంగా వినియోగించుకుంటున్నది. ఇది రాజ్యాంగం ద్వారా ఏర్పడని సంస్థ. ఉమ్మడి జాబితాలోని 20వ అంశం **"ఆర్థిక మరియు సాంఘిక ప్రణాళికలు"** ఆధారంగా కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన ప్రభుత్వ విభాగం మాత్రమే. రాష్ట్రాలలో ఏ ప్రాజెక్టులు నిర్మించాలో, ఏ పథకాలు అమలు జరపాలో నిర్ణయించేది ప్రణాళికా సంఘం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వానికి నియంత్రణ లభిస్తున్నది. సేద్యపునీటి వనరులు, రహదారులు, పరిశ్రమలు, విద్య, వైద్యం, విద్యుత్ ఉత్పాదన మొదలైన కార్యక్రమాలన్నీ ప్రణాళికా సంఘం ఆమోదం పొందాల్సి ఉంటుంది.

> **ప్రణాళికలలో ఏ అంశాలను చేర్చాలో, వేటికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో కేటాయింపులు ఏ విధంగా ఉండాలో శాసించే నిర్ణయాధికారం స్థానిక ప్రజలకు, స్థానిక ప్రభుత్వాలకు వదిలి పెట్టాలి**

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినప్పుడు ఆ కార్యక్రమాలను ప్రణాళికా సంఘం అంగీకరించకపోతే అట్టి కార్యక్రమాలకు అవసరమైన వనరులను రాష్ట్ర ప్రభుత్వాలే సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధంతో ఆదాయం కోల్పోయి సైతం సబ్సిడీ బియ్యం, విద్యుత్ సబ్సిడీ, పక్కా ఇళ్ళ గృహ నిర్మాణం తదితర కార్యక్రమాల అమలుకు సొంత వనరులను సమకూర్చుకోవాల్సి వస్తుంది.

ప్రణాళికలలో ఏ అంశాలను చేర్చాలో, వేటికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో కేటాయింపులు ఏ విధంగా ఉండాలో శాసించే నిర్ణయాధికారం స్థానిక ప్రజల ఇష్టాయిష్టాలతో అవసరాల నిమిత్తం లేకుండా ఢిల్లీలో ఉన్న ప్రణాళికా సంఘం లేదా కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే

ఉంది. రాష్ట్రాల వనరులు పెంచాలేగానీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాధాన్యతలేమిటో తెలియకుండా ప్రాథమిక అవసరాలకు విరుద్ధంగా రోజ్‌గార్, ఐ.ఎ.వై. తదితర నిధులు నేరుగా గ్రామ పంచాయితీలకు ఇవ్వడం దారుణం. రాజ్యాంగంలో ఉద్దేశించినట్లు ఫెడరల్ స్ఫూర్తికి భంగకరం. స్థానిక స్వపరిపాలన రాజ్యాంగ రీత్యా రాష్ట్రాల బాధ్యత. రాష్ట్ర ప్రభుత్వాలను జవాబుదారీ చేయక నేరుగా స్థానిక సంస్థల కార్యకలాపాల్లో కేంద్రం తలదూర్చడం రాజ్యాంగ విరుద్ధం. ఈ విధానం మారాలి. ప్రణాళిక విధానం వికేంద్రీకరించబడాలి. ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి ప్రజల భాగస్వామ్యంలో ప్రణాళికలు అమలు చేయబడాలి.

## న్యాయవ్యవస్థ :

**న్యాయం సామాన్యులకు సైతం అందుబాటులో ఉండాలి. న్యాయ వ్యవస్థ వికేంద్రీకరింపబడాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయ వ్యవస్థ నిర్మితి జరగాలి.**

ఫెడరల్ రాజ్యాలలో శాసన నిర్మాణ కార్యనిర్వహణాధికారాలు స్పష్టంగా పేర్కొన్నా అధికార విభజన, శాసనాల అమలు, కార్యనిర్వాహక అధికారాలలో వివాదాలు రావచ్చుననే అభిప్రాయంతో పరిష్కారానికిగానూ రాజ్యాంగం కార్యనిర్వాహక అధికారం నుండి న్యాయ వ్యవస్థను స్వతంత్రంగా రూపొందింది. కాంగ్రెస్ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టు అధికారాలు కుదించడానికి చేసిన ప్రయత్నాలన్నీ 44వ రాజ్యాంగ సవరణ ద్వారా జనతా ప్రభుత్వం ఒమ్ము చేయగలిగింది. ప్రాచీన కాలం నుండి న్యాయంపై మనకు అపారమైన నమ్మకం. న్యాయం సామాన్యులకు సైతం అందుబాటులో ఉండాలన్నదే మన ఉద్దేశ్యం. న్యాయవ్యవస్థ సైతం వికేంద్రీకరింపబడాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవ్యవస్థ నిర్మితి జరగాలి. సామాన్య పౌరునికి సైతం త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

కాంగ్రెస్ పార్టీ విధానాల మూలంగా న్యాయం అందించడంలో ఆలస్యమైనందున ప్రజలు అవినీతి, స్వార్థపరత్వం, సంఘవిద్రోహం, గూండాయిజం, తీవ్రవాదం తదితర అవాంఛనీయ పద్ధతులకు అలవాటుపడుతున్నారు.

## ఆదేశిక సూత్రాలు :

మనకు రాజ్యాంగం, ప్రాథమిక హక్కులతోపాటు ప్రసాదించిన వరం ఆదేశిక సూత్రాలు. ప్రాథమిక హక్కుల పరిరక్షణ మాదిరిగా ప్రభుత్వ బాధ్యత కాకున్నా ప్రజాసంక్షేమం - సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంలో ప్రభుత్వాలకు ఆదేశిక సూత్రాలు మార్గదర్శకాలు.

**1.** సామాజికాభివృద్ధి, **2.** ఆర్థిక స్వావలంబన, **3.** సమగ్రత వీటి లక్ష్యం. సామాజిక,

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ లభించగల వ్యవస్థ రూపొందించబడాలనీ వనరుల్లో, అవకాశాల్లో అసమానతలను తొలగించాలని, ఆదాయాల్లో వ్యత్యాసాలు అతి తక్కువ స్థాయికి తగ్గించాలని ఆదేశిక సూత్రాలు చెబుతున్నాయి. ఇన్నేళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ లక్ష్యసాధనవైపు పయనించే ప్రయత్నమైనా చేయలేదు. ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. తద్వారా వివక్షతలు, విద్వేషాలు పెరిగాయి. ఆర్థిక అసమానతలు పెరిగాయి. పేదవారు మరింత నిరుపేదలయ్యారు. ధనికులు మరింత సంపన్నులయ్యారు. గ్రామీణ జీవనం ప్రాథమిక సౌకర్యాలకు సైతం నోచుకోక అస్తవ్యస్తమైంది. వృత్తులకు తగు ప్రోత్సాహం, గౌరవం లేక కొత్త సామాజిక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. క్రమేణా గ్రామీణ ప్రజానీకం వలస వెళ్ళడంతో పట్టణాల్లో సైతం జనాభాకి తగ్గట్లు సౌకర్యాలు లేక పట్టణ జీవితం సైతం దుర్భరమయింది. నిరుద్యోగం పెరిగి జీవనోపాధిలేక అవాంఛనీయ పద్ధతులకు దారితీసింది. ప్రజలకు కూడు, గూడు, గుడ్డతోపాటు మంచినీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాల ఆవశ్యకతను ఆదేశిక సూత్రాలు నొక్కి చెప్పినా ఎన్నో వ్యయ ప్రయాసలలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు జరిపే వరకు రాజ్యాంగంలోని ఈ ఆదేశిక సూత్రాల గురించి పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. వీటిని అమలు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం యావద్భారత దేశానికే మార్గదర్శకమయింది. కుల, మత, విద్వేషాలు లేని స్వచ్ఛమైన లౌకిక ప్రభుత్వ పాలన ఆచరణలో అమలు చేస్తుంది.

**క్రమేణా గ్రామీణ ప్రజానీకం వలస వెళ్ళడంతో పట్టణాల్లో సైతం జనాభాకి తగ్గట్లు సౌకర్యాలు లేక పట్టణ జీవితం సైతం దుర్భరమయింది.**

## జాతీయ ప్రత్యామ్నాయం :

మనకు రాజ్యాంగం అమలులోకి వచ్చి 47 సంవత్సరాలు కావస్తున్నా ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించింది. అధికారాలన్నీ కేంద్రీకృతం చేయడంతో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడే పరాన్న జీవులుగా తయారుచేసింది. ఫలితంగా ఆర్థిక సంపద కేంద్రం గుప్పిట్లో కేంద్రీకృతమయింది. అత్యధిక రాష్ట్రాల్లో సైతం ఎక్కువకాలం కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉండడంతో రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలు కబళిస్తున్నా అడ్డు చెప్పలేకపోయాయి. రాజకీయ కేంద్రీకరణతో క్రమేణా ప్రభుత్వం ప్రజలకు దూరమై ప్రజాసమస్యలు సరైన కోణం నుండి అవగాహన చేసుకోలేక అభివృద్ధి క్రమంలో ప్రజలు భాగస్వామ్యులయ్యే అవకాశం లేక మనదేశం సాంఘికంగా, సామాజికంగా, ఆర్థికంగా అస్థిత్వానికి గురై రాజ్యాంగ లక్ష్యం మరచి. మార్గదర్శక సూత్రాలను విస్మరించి. దేశ ప్రయోజనాలను ప్రక్కన బెట్టి కాంగ్రెస్ పార్టీ తన స్వప్రయోజనాలతో కాంగ్రెస్సే ప్రభుత్వం, ప్రభుత్వమే కాంగ్రెస్‌గా చెలామణి అయింది. సరైన ప్రత్యామ్నాయం లేక దీర్ఘకాలం కాంగ్రెస్ దేశాన్ని పరిపాలించడంతో ఏకఛత్రాధిపత్యం కావడంతో గూండాలు, అవినీతిపరులు,

సంఘవిద్రోహశక్తులు సైతం రాజకీయాలలో ప్రవేశించడంతో అవాంఛనీయ ధోరణులు చోటుచేసుకున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం కాంగ్రెస్ సంస్థను రద్దు చేసి భిన్న రాజకీయ సైద్ధాంతిక దృక్పథాలున్న పార్టీలను ఏర్పాటు చేసుకొమ్మని పూజ్యబాపూజీ పిలుపిచ్చిననూ ఆ సూచన ఖాతరు చేయని కొందరు స్వార్థపరశక్తులు రకరకాల పేరులతో నేటికి కాంగ్రెస్ పార్టీని కొనసాగిస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాల సాధనకై కృషి సల్పక రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి ప్రజల శ్రమనూ, సంపదనూ దోచుకుంటున్న దోపిడీ వర్గాలకే కొమ్ముకాసి రైతాంగ వ్యవస్థను, పేదవర్గాలను విస్మరించారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ, పాలనా రంగాలలో స్వార్థపరత్వం, అవినీతి, ఆశ్రితపక్షపాతం భాగమై వేలాది కోట్ల రూపాయలు ప్రజా సంక్షేమానికి వినియోగపడకపోగా ప్రపంచ ఆర్థిక సంస్థలు, వివిధ దేశాల ముందు తలదించుకునే స్థితికి చేర్చింది. సాంఘికంగానూ, ఆర్థికంగానూ దేశం తన అస్థిత్వాన్ని కోల్పోయింది.

కాంగ్రెస్ ఉక్కు పాదాల క్రింద నలుగుతున్న ప్రజలను కాపాడేందుకు లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా పార్టీ 1977 సంవత్సరంలో కాంగ్రెస్‌ను గద్దె దించింది. అయితే అధికారంలోకి వచ్చిన జనతా పార్టీ ఆనాడు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాలేకపోయింది. 1982లో స్వర్గీయ యన్.టి. రామారావు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటుకు దోహదపరిచింది. ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆర్థిక, రాజకీయ, పరిపాలనా విధానాలకు వ్యతిరేకంగా ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తికి రాష్ట్ర ప్రభుత్వాల స్వయంప్రతిపత్తికి ప్రతీకగా యన్.టి. రామారావుగారి అధ్యక్షతన నేషనల్ ఫ్రంట్ స్థాపించబడింది. పార్లమెంటులో తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి దేశరక్షణను సైతం పణంగా పెట్టినటువంటి భోఫోర్సు శతఘ్నుల కొనుగోలు కుంభకోణాన్ని నిరసించి 104 మంది పార్లమెంటు సభ్యులచే రాజీనామా చేయించగలిగింది. దేశంలోని కాంగ్రెసేతర పక్షాలన్నింటినీ ఒకే వేదిక మీదికి తీసుకువచ్చి 1989 ఎన్నికల్లో దేశంలోనే కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపనకు నాంది పలికింది. దురదృష్టవశాత్తు స్వార్థపరశక్తుల కుతంత్రాలకు బలైపోయింది. బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంటే ప్రభుత్వం పడిపోతుందని తెలిసినా మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే బాబ్రీ మసీదు కూల్చివేత ప్రతిపాదనను అంగీకరించక ప్రభుత్వాన్ని సైతం త్యాగం చేసింది.

**కాంగ్రెస్ ఉక్కు పాదాల క్రింద నలుగుతున్న ప్రజలను కాపాడేందుకు లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా పార్టీ 1977 సంవత్సరంలో కాంగ్రెస్‌ను గద్దె దించింది.**

1991 ఎన్నికల్లో ప్రత్యామ్నాయం లేని అస్తవ్యస్త పరిస్థితుల్లో ప్రజలు ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీని ఇవ్వలేదు. మైనారిటీ ప్రభుత్వానికి ప్రధాని అయిన పి.వి.నరసింహారావు

తమ మైనారిటీ ప్రభుత్వాన్ని మెజారిటీ ప్రభుత్వంగా మార్చడానికి అనుసరించిన విధానాలు రాజకీయ వ్యవస్థనే అప్రదిష్టపాలు చేశాయి. రాజకీయ విలువలనే దిగజార్చింది. ప్రధాని పదవిని నిర్వహించిన పి.వి. నరసింహారావు ఛీటింగ్ కేసు, ఫోర్జరీ కేసు, ముడుపుల కేసుల్లో ఇరుక్కోవడం, చక్కెర, టెలికాం, హవాలా, హౌసింగు కుంభకోణాల్లో మాజీ కేంద్ర మంత్రులే అరెస్టు కావడం.. అంతేగాక రైల్వే, యూరియా, తదితర కుంభకోణాలతో పాటు 1 లక్షా 20 కోట్లు స్వాహా చేసిన షేర్ల కుంభకోణం దేశ ఆర్థిక పరిస్థితినే ఛిన్నాభిన్నం చేసింది. ప్రభుత్వం ప్రజల్లోనూ, ప్రపంచ ఆర్థిక సంస్థల ముందు విశ్వసనీయత కోల్పోయింది. కాంగ్రెస్ పాలనలో అవినీతి చట్టబద్ధమై రాజకీయాలంటేనే ప్రజలకు చులకన భావం ఏర్పడింది

కాంగ్రెస్ పాలనలో కుటిల నీతితో, మతోన్మాద పార్టీ అయిన బీజేపీతో చేతులు కలిపి పరోక్షంగా బాబ్రీ మసీదు కూల్చివేతకు అవకాశమిచ్చి మైనారిటీల మనోభావాలను దెబ్బతీశారు. రాజ్యాంగంలో నిర్దేశించిన లౌకిక వాదానికే విఘాతం కల్గించారు.

**ప్రాంతీయ పార్టీల పాత్రను, ప్రమేయాన్ని ఎవరూ కాదనలేరు. ఈ పరిణామాన్ని గమనించిన మన పార్టీ సరైన సమయంలో ప్రాంతీయ పార్టీల ప్రత్యామ్నాయ వేదికను ప్రజలకు సూచించింది.**

ఇన్నేళ్లుగా అవినీతి అక్రమాలలో కూరుకుపోయి ప్రజలచే తిరస్కరించబడిన కాంగ్రెస్ పార్టీ ఓ వైపు ధనికులకు, వ్యాపారులకు, మతఛాందసులకు ప్రాతినిధ్యం వహించే బీజేపీ మరోవైపు అధికారంలోనికి రావడానికి ఉవ్విళ్లూరుతున్న దశలో, లౌకిక వాదాన్ని ఆదరించే భారతదేశ ప్రజానీకానికి, పార్టీలకు ఎటుపోవాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మతతత్వ బీజేపీ అభివృద్ధికి అవరోధమే కాక, విభిన్న సంస్కృతుల భారతావని సమైక్యతకే ప్రమాదం ఏర్పడి, దేశం అస్థిత్వానికిలోనై ముక్కచెక్కలయ్యే పరిస్థితి నెలకొని ఉంది.

ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రాంతీయ పార్టీలన్నింటినీ, లౌకిక వామపక్షాలను ఒక త్రాటి పైకి తెచ్చి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని స్థాపించడంలో మన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మన పార్టీ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వహించిన పాత్ర దేశ రాజకీయాలలో చరిత్రాత్మకమైనది.

రాబోయేకాలంలో ప్రాంతీయ పార్టీల పాత్రను, ప్రమేయాన్ని ఎవరూ కాదనలేరు. ఈ వాస్తవిక పరిణామాన్ని గమనించిన మన పార్టీ సరైన సమయంలో ప్రాంతీయ పార్టీల ప్రత్నామ్నాయ వేదికను ప్రజలకు సూచించి దేశ రాజకీయాలను అభ్యుదయ పథం వైపు మలుపు తిప్పింది. ప్రాంతీయ పార్టీలన్నీ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వాములవుతూనే తాము అస్థితత్వం కోల్పోకుండా ఉండటానికిగానూ రాజ్యాంగంలో ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలుగకుండా నివారించడానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుని నేతృత్వంలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేయబడింది.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారం చేపడుతూనే అన్ని పార్టీల అభిప్రాయాలకు అనుగుణంగా **"కనీస ఉమ్మడి ప్రణాళిక"**ని రూపొందించుకుంది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వము ప్రజలచే ఎన్నుకోబడ్డ రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసి రాజ్యాంగములోని 356వ ఆర్టికల్‌ను తొలగించడానికి లేక దుర్వినియోగ పరచకుండా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. సర్కారియా కమిషన్ సైతం సూచించినట్లు పలు రాష్ట్రాల మధ్య వివాదాలు పరిష్కరణకు గానూ, అంతర్రాష్ట్ర మండలి ద్వారా పరస్పర చర్చలతో పరిష్కారం కనుగొనబడుతుంది. గవర్నర్ల నియామకంలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నియామకం చేయడం జరుగుతుంది. ప్రజల మద్ధతుతో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల పెత్తనం తగ్గాలి. అధికారాలు పరిమితం కావాలి. అదేవిధంగా పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు మరియు దేశ అవసరాలకు అనుగుణంగా ఉండే పారిశ్రామిక విధానం, వ్యవసాయ విధానం రూపొందించబడాలని అభిలషిస్తోంది.

**గవర్నర్ల నియామకంలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల పెత్తనం తగ్గాలి.**

ఈ నేపథ్యంలో ప్రాంతీయ అవసరాలు ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రణాళికను వికేంద్రీకరించబడి రాష్ట్రాలను బలోపేతం చేయడానికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అంతర్రాష్ట్ర మండలి సమావేశంలో 10 సూత్రాలు ప్రతిపాదించారు.

**1.** కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను రద్దు చేసి సంయుక్త నిధిగా రాష్ట్రాలకు బదలాయించాలి.

**2.** కేంద్ర పన్నులన్నీ కలిపి సెంట్రల్ పూల్‌లో 50% మేరకు రాష్ట్రాలకు తరలించాలి.

**3.** ఆర్టికల్ 275(1) క్రింద ఉన్న కేంద్ర పథకాలు, ప్రణాళికా కేటాయింపులు, పన్నులలో, కేంద్ర భాగస్వామ్యం గణనీయంగా తగ్గాలి.

**4.** చక్కెర, పొగాకు, వస్త్రాలపై ఎక్సైజ్ పన్నులకు బదులు అమ్మకం పన్ను విధించే అధికారం రాష్ట్రాలకివ్వాలి.

**5.** ప్రణాళికాసంఘం వివిధ ఆర్థిక సంస్థలిచ్చే ఋణాలను సమీకరించేందుకు పరిమితం కావాలి.

**6.** పొదుపు సొమ్మును ప్రాథమిక అవసరాలు తీర్చడానికి వినియోగించే రాష్ట్రాలకు సైతం ఋణసహాయం కల్పించాలి.

**7.** మద్యపాన నిషేధం అమలుతో నష్టపోతున్న ఆర్థిక వనరులకు కేంద్రం పరిహారం చెల్లించాలి.

**8.** ఋణ సేకరణపై ఉన్న నిబంధనలు తొలగించాలి.

**9.** విదేశీ వాణిజ్య ఋణాలను తీసుకునే స్వేచ్ఛ కల్పించాలి.

**10.** మౌలిక అవసరాల కల్పనలో విదేశీ సంస్థలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కేంద్రం మార్గదర్శకాలు రూపొందించాలి.

తెలుగుదేశం పార్టీ రానున్న కాలంలో అధికార వికేంద్రీకరణకు నిజమైన ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ ఏర్పాటుకు చిత్తశుద్ధితో కృషిచేస్తుంది. సమగ్రతను కాపాడి సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే లక్ష్యం. ప్రాంతీయ సంకుచిత భావాలు కలిగిన జాతీయ పార్టీలకు కాలం చెల్లింది. లౌకికవాదం, జాతీయభావాలు గల ప్రాంతీయ పార్టీలకు మహర్దశ ప్రారంభమయింది. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, సాంఘిక న్యాయం, సామ్యవాదం, లౌకిక వాదం, ప్రజాస్వామ్యం మాటలలోనే కాదు ఆచరణలో సైతం అనుకరించే ప్రాంతీయ పార్టీలను ప్రజలు ఆదరించారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం తెలుగుదేశం అభ్యున్నతి. సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధిని సైతం సాధిస్తూ నిజమైన ఫెడరలిజం స్ఫూర్తితో ప్రజల విశ్వాసం పొందుతూ రాజ్యాంగ లక్ష్యసాధనలో మీరు సైతం భాగస్వాములు కావాలని అభిలషిస్తున్నాను.

♦ ♦

# కార్యనిర్వాహక వ్యవస్థ

ప్రభుత్వ కార్యక్రమాలను సక్రమంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా అమలుపరిచే బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థదే. ప్రభుత్వం అనేది సచివాలయానికి పరిమితం కాకుండా అన్నిచోట్లకు విస్తరించాలి. గ్రామస్థాయిలో సచివాలయాలు ఏర్పడి అక్కడి నుండి పరిపాలన సాగాలి. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థానిక ప్రభుత్వాల ద్వారానే సాధ్యపడుతుంది. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థ ఉంటే.. ప్రజలు ఎదుర్కొనే అత్యధిక సమస్యలు గ్రామంలోనే పరిష్కారం అవుతాయి. ప్రజలు తమ సౌకార్యార్థం ఏర్పర్చుకున్న వ్యవస్థ.. తమకు లేని అధికారాలను ఆపాదించుకొని ప్రజలను తమ చుట్టూతిప్పుకునే వ్యవస్థగా రూపొందింది. మరోపక్క ప్రభుత్వ యంత్రాంగాన్ని అధికారంలో ఉన్నవారు తమ సొంత పనులకు వాడుకుంటున్నారు. అధికార వికేంద్రీకరణను అడ్డుకొని కేంద్రీకృత విధానాలతో అధికారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొనే విధానాలను అమలు చేస్తున్నారు. రాజ్యాంగంలోని కీలక వ్యవస్థలో ఒకటైన కార్యనిర్వాహక వ్యవస్థ ఎవరు అధికారంలో ఉంటే వారి అవసరాలను యధాతథంగా నెరవేరుస్తూ ప్రస్తుతం తన అస్థిత్వాన్ని కోల్పోయింది. ఈ పరిస్థితులు మారాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ విధులను, ధర్మాలను పాటించేవిధంగా కార్యనిర్వాహక వ్యవస్థను తీర్చిదిద్దాలి. మన దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే.. వారు తమ ముద్ర చూపడానికి అంతకుముందు అధికారంలో ఉన్న వారు చేసిన పనులను, విధానాలను మార్చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ప్రభుత్వం అన్నది ఓ నిరంతర ప్రక్రియ. విలువైన ప్రజాధనాన్ని దుర్వినియోగపర్చకుండా ధర్మకర్తగా వ్యవహరించాల్సిన బాధ్యత అధికారంలో ఉండేవారిపై ఉంటుంది.

◆ ◆

# రాజ్యాంగం సరైనదిశలో అమలు జరగాలి

1950 జనవరి 26న భారతీయుల చిరకాల స్వప్నం నెరవేరింది. భారతీయుల ఘనచరిత్ర, స్వేచ్ఛ స్వతంత్ర భావనలు, స్వపరిపాలనాకాంక్షకు ప్రతీక అయిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దానికి 2 నెలల ముందు.. అంటే 1949 నవంబర్ 26న డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ సారథ్యంలోని రాజ్యాంగ పరిషత్ నుంచి డా॥రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ ముసాయిదాను స్వీకరించారు. ప్రపంచ దేశాల్లోని రాజ్యాంగాలను అధ్యయనం చేసి రెండేళ్ల 11 నెలల 11 రోజుల సుదీర్ఘ కసరత్తు చేశాక ఒక ఆదర్శవంతమైన, అన్ని వర్గాల అభ్యున్నతికి, సమాజ శ్రేయస్సుకు అనుగుణ్యమైన విశిష్ట రాజ్యాంగాన్ని డా॥బి.ఆర్.అంబేద్కర్ తీర్చిదిద్ది దేశానికి అందించారు.

**భారత రాజ్యాంగంలోని ప్రవేశిక భారతదేశాన్ని సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా ఉండాలని నిర్దేశించింది.**

భారత రాజ్యాంగంలోని ప్రవేశిక (ప్రియాంబుల్) భారతదేశాన్ని సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యంగా ఉండాలని నిర్దేశించింది. ఈ లక్ష్యాల సాధనకు ప్రజలందరూ తమకు తామే కట్టుబడి ఉన్నామని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ప్రభుత్వ విధానాలు ఏవిధంగా ఉండాలో నిర్దేశించాయి. తారతమ్యాలు లేని, లింగవివక్ష లేని సమానత్వం రావాలని, సృష్టించబడే సంపద అందరికీ చెందాలని.. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటివి అందరికీ అందాలని చెప్పింది. ప్రజాస్వామ్యానికి మూల స్థంభాలుగా పేర్కొనే ప్రభుత్వ వ్యవస్థ – చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, న్యాయవ్యవస్థలు నడుచుకోవాల్సిన తీరు తెన్నులు, వాటి అంతిమ లక్ష్యాలు.. మొదలైన అంశాలను స్పష్టం చేశాయి. ఆవిధంగా పరిపాలనకు మార్గదర్శిగా, చట్టాల రూపకల్పనకు దిక్సూచిగా

భారతరాజ్యాంగం నిలుస్తోంది. క్లుప్తంగా చెప్పాలంటే, భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత సమాజం సంపూర్ణంగా ప్రజాస్వామికీకరణ జరిగే అవకాశాన్ని, ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు పొందే అవకాశాన్ని ఆదేశిక సూత్రాలు అందించాయి.

స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వ భావనలను ఫ్రెంచ్ రాజ్యాంగం నుంచి, పంచవర్ష ప్రణాళికలను రష్యా నుంచి, మార్గదర్శక సూత్రాలను ఐర్లాండ్ రాజ్యాంగం నుంచి, సుప్రీంకోర్టు విధివిధానాలను జపాన్ నుంచి స్వీకరించారు. ప్రపంచంలోనే అతిగొప్ప రాజ్యాంగంగా భారత రాజ్యాంగం పేరు తెచ్చుకుంది. రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించిన డా॥బి.ఆర్.అంబేద్కర్ తన జీవితంలోని ప్రతి దశలో అనేక అవమానాలకు గురయ్యారు. కాని, రాజ్యాంగ రచన ద్వారా దేశ భవిష్యత్తును నిర్మించే అవకాశం వచ్చినప్పుడు ఆయన ఎక్కడా ప్రతీకార ధోరణి చూపలేదు. దేశంలోని అన్ని వర్గాల శ్రేయస్సును కాంక్షించే అతిగొప్ప రాజ్యాంగాన్ని ఆయన ప్రజలకు అందించారు. **"సమాజంలో ఏ వర్గమూ వెనుకబడకూడదు. శరీరంలో ఏ భాగమైనా బలహీన పడితే అది మొత్తం శరీరాన్ని బలహీన పరుస్తుంది. సమాజం కూడా అంతే. అన్ని వర్గాలు, మతాలు, భాషల ప్రజలు సాధికారత సాధించగలిగితేనే దానిని నిజమైన అభివృద్ధిగా చెప్పవలసి ఉంటుంది"** అని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ ముసాయిదా ప్రతిని సమర్పించే సందర్భంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ విలువైన వ్యాఖ్యలు చేశారు. **"ఈ రాజ్యాంగం ప్రత్యక్షంగా అమలు పర్చడానికి వీలైనది. సర్దుబాటుకు వీలైనది. ప్రతికూల పరిస్థితుల్లో సైతం దేశాన్ని ఒక్కటిగా ఐకమత్యంతో ఉంచగల సామర్థ్యం కలిగినట్టిది. రాజ్యాంగాన్ని సముచిత రీతిలో అనుసరించకపోతే తప్పు రాజ్యాంగానికి కాదు. మనిషిలో గూడుకట్టుకున్న అవలక్షణాలదని చెప్పవలిసి వస్తుంది"** అని అన్నారు.

**డా॥బి.ఆర్.అంబేద్కర్ తన జీవితంలో అనేక అవమానాలకు గురయ్యారు. కాని, రాజ్యాంగ రచన ద్వారా దేశ భవిష్యత్తును నిర్మించే అవకాశం వచ్చినప్పుడు ప్రతీకార ధోరణి చూపలేదు.**

## రాజ్యాంగం పరచిన బాటలు

దేశాన్ని ఓ అవకాశాల గనిగా మార్చే అవకాశాల్ని భారత రాజ్యాంగం కల్పించింది. అన్ని వర్గాల వారి సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేసింది. సమాజంలో సమ్మిళిత అభివృద్ధి (ఇన్‌క్లూజివ్ గ్రోత్) సాధించడానికి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించింది. సామాజికన్యాయం జరగడానికి వివిధ వర్గాలకు సమాన అవకాశాల ప్రాతిపదిక (లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్) కొరకు రిజర్వేషన్లతో సహా ఎన్నో మార్గాలు ఏర్పర్చింది. అన్ని రంగాలలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లేందుకు అనుగుణంగా అధికార వికేంద్రీకరణకు బాటలు వేసింది. క్లుప్తంగా చెప్పాలంటే.. భారత ప్రజలు

అనుభవించిన శతాబ్దాల బానిసత్వాన్ని విడనాడి ఆర్థిక అసమానతలను చెరిపివేసుకొని నిర్వీర్యం కాబడిన శక్తి, సామర్థ్యాలను సంపూర్ణంగా వినియోగించుకోగలిగిన మహత్తర అవకాశాల్ని రాజ్యాంగం ఏర్పర్చింది.

అయితే, 7 దశాబ్దాల స్వాతంత్ర్యం తరువాత వెనుదిరిగి చూసుకుంటే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరాయా? కేంద్రంలో, రాష్ట్రాల్లో సాగుతున్న పరిపాలన రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా ఉన్నదా? అనే ప్రశ్నలు ఉద్భవించటం సహజం. రాజ్యాంగం లక్ష్యం ఏమిటి? రాజ్యాంగ సూత్రాలు ఎక్కడెక్కడ ధ్వంసం అయ్యాయి? రాజ్యాంగానికి తూట్లుపొడిచింది ఎవరు? సామాజికన్యాయం ఎందుకు జరగలేదు? ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగాలా? అనే ప్రశ్నల్ని **'రిపబ్లిక్‌డే'** జరుపుకొనే సందర్భంలో వేసుకోవాల్సిన అవసరముంది.

## రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో విఫలం

స్వాతంత్ర్యానంతరం దేశంలో సమానత్వం వస్తుందని, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి జరుగుతుందని, పౌరులందరికీ సమాన అవకాశాలు లభిస్తాయని, ఒక మనిషిని మరో మనిషి దోపిడీ చేసే వ్యవస్థ నిర్మూలించబడుతుందని ప్రజలెంతో ఆశతో ప్రజాస్వామ్య వ్యవస్థపై అపారమైన నమ్మకంతో ముందుకు కదిలారు. కానీ, దురదృష్టవశాత్తు కొన్ని స్వార్థపూరిత శక్తులు రాజకీయాన్ని భ్రష్టు పట్టించాయి. బ్రిటీష్ పరిపాలనలో ఎవరైతే వారికి తొత్తులుగా పనిచేశారో ఆ వ్యక్తులు, వర్గాలు తమ వేషాలను, భాషలను మార్చుకొని ఓటు ద్వారా అధికారం వస్తుందనే కిటుకు తెలుసుకొని తమ పద్ధతిలోనే ఓట్లు కొల్లగొట్టే విధానాలను అనుసరిస్తూ రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని... రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా రాజకీయాధికారాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని అధికారాన్ని చలాయించారు. సామాజికన్యాయాన్ని బలిచేశారు.

**ఏడు దశాబ్దాలుగా దేశంలో జరిగిన అన్ని రకాల అక్రమాలు రాజ్యాంగం నీడలోనే జరిగాయన్నది నిష్టూర సత్యం. దేశంలో అనేక సందర్భాలలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగింది.**

## రాజ్యాంగం నీడలో అక్రమాలు

ఏడు దశాబ్దాలుగా దేశంలో జరిగిన అన్ని రకాల అక్రమాలు రాజ్యాంగం నీడలోనే జరిగాయన్నది నిష్టూర సత్యం. దేశంలో అనేక సందర్భాలలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగింది. 1975లో విధించిన ఎమర్జెన్సీ పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాసింది. రాజ్యాంగంలోని 356 అధికరణను దుర్వినియోగం చేసి అనేక సందర్భాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోసి రాష్ట్రపతి పాలన విధించి సమాఖ్య వ్యవస్థకు తూట్లు

పొడవటం, పార్టీ ఫిరాయింపులు, టికెట్ల అమ్మకాలు, ఓట్ల కొనుగోలు, కుంభకోణాలు, కులాలు మతాల మధ్య వైషమ్యాలు పెంచడం, విద్యా, వైద్య రంగాలను వ్యాపారమయం చేయడం, పారిశ్రామికీకరణ పేరుతో రైతులు,పేదల భూముల స్వాధీనాలు, కార్పోరేటీకరణ పేరుతో బహుళజాతి సంస్థలకు రాయితీలిచ్చి ఎర్ర తివాచీలు పరచడం, విదేశీ షరతులకు తలొగ్గి ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవటం మొదలైనవన్నీ రాజ్యాంగబద్ధంగానే సాగిపోతున్నాయి. అలాగే దేశ సంపద కొద్దిమంది చేతుల్లో పోగుపడటం, లౌకికవాదాన్ని దెబ్బతీసే అసహన ధోరణి పెచ్చరిల్లడం మొదలైన పరిణామాల కారణంగా మహోన్నతమైన రాజ్యాంగ మౌలిక లక్ష్యాలు దెబ్బతింటున్నాయి. అంతకుమించి.. కొన్ని కులాలు వర్గాలు పాలకవర్గాలుగా ముద్రవేసుకొని తామే పరిపాలనకు అర్హులుగా చలామణీ కావడం ప్రజాస్వామ్య విలువల పతనానికి నిదర్శనం.

## పునరావృతం అవుతున్న చరిత్ర

గత చరిత్రను ఒకసారి పరిశీలిస్తే.. క్రీస్తుపూర్వంగానీ, క్రీస్తుతదనంతరంగానీ విశాలమైన భారతదేశంలో అనేక రాచరిక వ్యవస్థలు, సంస్థానాలు పరిపాలించాయి. ఆ సమయంలోనే భారతదేశంలోని పుష్కలమైన వనరులపై కన్నేసిన విదేశీపాలకులు 'పాడికుండ' లాంటి భారతదేశాన్ని హస్తగతం చేసుకొని వనరులను కొల్లగొట్టాలనే పన్నాగంతో దురాక్రమణకు పాల్పడ్డారు. బ్రిటీష్ పాలకుల పన్నాగాలను గ్రహించలేని అప్పటి రాజులు, సంస్థానాధీశులు తమ వ్యక్తిగత స్వార్థం కొరకు వారికి సాగిలపడి కప్పంకట్టారు. బానిసత్వాన్ని చేజేతులారా ఆహ్వానించారు. తమ అసమర్థత, స్వార్థంతో ప్రజలను బానిసత్వంలోకి నెట్టేశారు. దానిని వదిలించుకోవడానికి, పరాయిపాలనను తరిమికొట్టడానికి దశాబ్ధాలపాటు ప్రజలు పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొన్నారు, ఎన్నో త్యాగాలు చేశారు. ఇదంతా చరిత్ర. అయితే, ప్రస్థుత పరిస్థితులను గమనిస్తే చరిత్ర పునరావృతం అవుతున్నట్లు కనిపిస్తుంది. లాభాల ఆర్జనే ధ్యేయంగా చేసుకొన్న బహుళజాతి కంపెనీలకు దేశంలో ఎర్ర తివాచీలు పరుస్తున్నారు. వారు అడిగినవన్నీ సమకూరుస్తున్నారు. సొంతంగా వనరులుగానీ, సాంకేతిక నైపుణ్యంగానీ, మానవ వనరులనుగానీ పెట్టుబడిగా పెట్టకుండానే విదేశీ సంస్థలు బ్రాండింగ్ పేరుతో మన దేశీయ కంపెనీలను హస్తగతం చేసుకుంటున్నాయి. యాజమాన్య హక్కులు పొందుతున్నాయి. అంటే, ఒకప్పుడు ఈస్ట్ఇండియా కంపెనీకి, బ్రిటీష్ పాలకులకు సంస్థానాదీశులు ఏ విధంగా అయితే కప్పంగట్టారో.. అదే పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి. ఇదంతా అభివృద్ధి కోసమేనన్న ప్రచారం ఆత్మవంచన తప్ప మరొకటి కాదు.

> **పరాయిపాలనను తరిమికొట్టడానికి దశాబ్ధాలపాటు ప్రజలు పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొన్నారు, ఎన్నో త్యాగాలు చేశారు. ఇదంతా చరిత్ర.**

## ప్రజాచైతన్యమే పరిష్కారం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాల నిర్ణయాల పరిధి విస్తృతమైనది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే దాని ఫలితాలు ఎంత తీవ్రంగా ఉన్నా దానికి ప్రజలందరూ తలవంచాల్సిందే. అంటే, ప్రభుత్వాలు అవివేకంతోనో, నియంతృత్వంతోనో తీసుకొనే నిర్ణయాలు ప్రజల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. రాజకీయ వివేకం లోపించే పాలకుల వల్ల ప్రజాసంక్షోభం ఏర్పడుతుందని **'ప్లేటో'** వంటి తత్వవేత్తలు ఎప్పుడో చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అప్రమత్తంగా, చైతన్యంతో ఉండనట్లయితే అనేక అనర్థాలు జరుగుతాయి. నిజానికి, మన దేశంలో జరుగుతున్నది అదే. ఎవరికో ఒకరికి ఓటు వేయడంతోనే తమ బాధ్యత తీరిపోయిందని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారు. రాజ్యాంగబద్దంగా తామే పాలకులమనే సంగతిని ప్రజలు మర్చిపోతున్నారు. 5 ఏళ్ల వరకూ.. తమకు ఎదురయ్యే కష్టనష్టాలను మౌనంగా భరిస్తున్నారు.

**ఆర్థిక వ్యవస్థల అనుసంధానం వల్ల వనరులు పెరుగుతున్నాయి. బడ్జెట్‌ల ద్వారా మౌలిక సదు-పాయాలు, ఇతర రంగాలలో పెట్టిన లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై ఫలితాలు ఇప్పుడొస్తున్నాయి**

ప్రస్థుతం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకునే అనుకూల పరిస్థితులు మన దేశంలో గతంలో కంటే మెరుగయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న రాజకీయ, ఆర్థిక పరిణామాలు అనివార్యంగా మన దేశంపై కూడా ప్రభావం చూపాయి. సమాచార సాంకేతిక విప్లవం, ప్రపంచీకరణలతో ప్రపంచవ్యాప్తంగా ఊహించని పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. ఆర్థిక వ్యవస్థల అనుసంధానం వల్ల వనరులు పెరుగుతున్నాయి. ఇంతకాలం బడ్జెట్‌ల ద్వారా మౌలిక సదుపాయాలు, ఇతర రంగాలలో పెట్టిన లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై ఫలితాలు ఇప్పుడు రావడం మొదలైంది. అలాగే, యంత్ర పరికరాల వినియోగం, వస్తువుల నాణ్యత, సేవల నాణ్యత పెరిగింది. క్లుప్తంగా చెప్పాలంటే ప్రపంచం వేగంగా మారుతున్నది. ప్రజల ఆలోచనలు, అలవాట్లు, జీవనశైలి మారుతున్నాయి. ఈ నేపథ్యంలో.. వనరులను హేతుబద్ధంగా వినియోగిస్తూ.. పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంత ఎక్కువగా ఉపయోగిస్తూ రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల స్ఫూర్తితో, చిత్తశుద్ధి, నిజాయితీతో పనిచేస్తే.. పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడతాయి. అందుకొరకు ముందుగా అన్ని రాజ్యాంగ వ్యవస్థలు, పాలనా వ్యవస్థలను మారిన అవసరాలకు అనుగుణంగా ఆధునీకరించాలి, వాటిని ప్రజాస్వామ్య యుతంగా తీర్చిదిద్దాలి. ఉన్నత నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్నిరంగాలలో ప్రజలను భాగస్వాములను చేయాలి. అధికార వికేంద్రీకరణ జరగాలి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ప్రభుత్వంలో పారదర్శకత పెరగాలి. ప్రభుత్వ

వ్యవస్థలు తమతమ బాధ్యతలను సక్రమంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్వర్తించడానికి ప్రజాచైతన్యం వెల్లివిరియాలి. సమసమాజ నిర్మాణం లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందగలిగే అవకాశాలను ఏ ఒక్కటీ జారవిడుచుకోరాదు. ఒకప్పుడు పారిశ్రామిక విప్లవాన్ని కోల్పోయాము. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక విప్లవాన్ని పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలి.

♦ ♦

# రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ వ్యవస్థలు

ప్రజాస్వామ్యంలో చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ (సమతుల్యత)లో భాగంగా ఉన్న వ్యవస్థలో గవర్నర్ వ్యవస్థ ఒకటి. రాజ్యాంగబద్ధంగా ఎంపికయ్యే గవర్నర్‌కు స్పష్టమైన బాధ్యతలు, అధికారాలు ఉన్నాయి. గవర్నర్ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి. అందుకు గవర్నర్‌గా ఎంపిక చేసే వ్యక్తికి ఏ రాజకీయ పార్టీలో కూడా సభ్యత్వం ఉండరాదు. గవర్నర్ వ్యవస్థతోపాటు ఇతర రాజ్యాంగ వ్యవస్థలైన – రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సిఏజి), ఎన్నికల చీఫ్ కమిషనర్, విజిలెన్స్ కమిషనర్ తదితర పదవులను అధిష్టించే వ్యక్తులు ఏ రాజకీయ పార్టీకి చెందనివారై ఉండాలి. ఆ పదవులు నిర్వహించి.. విరమణ పొందిన తర్వాత ఏ రాజకీయ పార్టీ కార్యకలాపాలలోనూ పాల్గొనకుండా నిబంధనలు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

♦ ♦

## స్వేచ్ఛగా పనిచేసే ఎన్నికల కమిషన్

రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన వ్యవస్థల్లో అతికీలకమైనది – ఎన్నికల కమిషన్. 7 దశాబ్దాల స్వతంత్ర దేశంలో అనేక ఎన్నికలు జరుపుకున్నాము. చెదురుమదురు సంఘటనలు తప్ప ఎన్నికలన్నీ ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల ఫలితాల తర్వాత అధికార మార్పు ప్రశాంతంగా జరుగుతూ వస్తోంది. అయితే, ఇటీవలికాలంలో స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్ ఈనాడు ఆ అర్థాన్ని కోల్పోయే ప్రమాదంలో పడింది. ఎన్నికల కమిషన్ స్వతంత్రత, నిష్పక్షపాతం ప్రశ్నార్థకంగా మారాయి. ముఖ్యంగా.. ఎన్నికల సమయంలో కొన్ని రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా పెడుతున్న వ్యయాన్ని నియంత్రించలేకపోవడం, ఎన్నికల అవకతవకలను అరికట్టలేకపోవడం, ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్న వ్యక్తులపై, పార్టీలపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఉదారంగా వ్యవహరించడం తదితర అంశాలకు సంబంధించి ఎన్నికల కమిషన్ పనితీరును ప్రజలు బహిరంగంగానే తప్పు పడుతున్నారు. అదేవిధంగా.. రాజకీయ పార్టీల కార్యకలాపాలపై దృష్టి సారించకపోవడం, రాజకీయ పార్టీలకు అందుతున్న విరాళాలకు సంబంధించిన వ్యవహారాలపై ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. కొన్ని రాజకీయ పార్టీలు.. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ వాటిపై కొరడా ఝుళిపించడం లేదు. సంఘ వ్యతిరేక శక్తులు, తీవ్ర నేరాలకు పాల్పడినవారు రాజకీయాల్లోకి ప్రవేశించి డబ్బులు పంచుతూ ఎన్నికవుతున్న విధానం ఇటీవల కాలంలో ఎక్కువైంది. కొన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా డబ్బుపై ఆధారపడుతున్నాయి. ఒకప్పుడు కొన్ని రాజకీయ పార్టీలకు దిశానిర్దేశం చేయడానికి ప్రజాస్వామికవాదులు, సిద్ధాంతకర్తలు ఉండేవారు.

**ఇటీవలికాలంలో స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన ఎన్నికల కమిషన్ ఈనాడు ఆ అర్థాన్ని కోల్పోయే ప్రమాదంలో పడింది.**

ఇప్పుడు వారిబదులుగా కొన్ని పార్టీల్లో డబ్బున్నవారి మాటే చెల్లుబాటు అవుతోంది. వారు సూచించినవారికే పార్టీ టిక్కెట్లు లభిస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండటం లేదు. మరోవైపు ప్రజాప్రాతినిధ్య చట్టం అపహాస్యం పాలవుతోంది. ఈ విధంగా ప్రజాస్వామ్యాన్ని కొన్ని రాజకీయ పార్టీలు అవహేళన చేసే రీతిలో నడుచుకుంటున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ వాటిపట్ల ఉదాసీనంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమైన ఎన్నికల ప్రక్రియ ఓ క్రతువుగా, తంతుగా మారిపోవడం అందర్నీ కలవరపరుస్తోంది. ఎన్నికల కమిషన్ అంటే.. తాము అక్రమాలకు పాల్పడితే ఎన్నికల కమిషన్ ఎంతమాత్రం ఉపేక్షించదన్న భయం రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు కలగాలి. ఎన్నికల జాబితాల రూపకల్పన మొదలుకొని, ఈవిఎంలు సక్రమంగా పనిచేయడం వరకూ అన్ని దశలలో కూడా ఎన్నికల కమిషన్ తన పాత్రను పారదర్శకతతో స్వతంత్రంగా పనిచేయాలి.

రాజకీయ పార్టీలు ఓట్ల కోసం తమ ఎన్నికల ప్రణాళికల్లో అమలుకాని హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. ఈ విధానాన్ని ఎన్నికల కమిషన్ సమీక్షించాల్సిన అవసరం ఉంది. బాధ్యతారహితంగా ఇష్టానుసారం హామీలు గుప్పించే రాజకీయ పార్టీలకు 'ఎన్నికల కమిషన్' ముకుతాడు వేయాలి. ఇచ్చేవారు, తీసుకునేవారు అనే విభజన రేఖ ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధం. అలాగే, పాలితులు, పాలకులు అనే విభజన ప్రజాస్వామ్యం కాదు. ఎన్నికల కమిషన్ వీటిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా.. రాజకీయ పార్టీలు ప్రైవేటు కంపెనీలుగా మారకుండా అవి ప్రజావ్యవస్థలుగా ఉండి ప్రాతినిధ్య ప్రభుత్వాలు ఏర్పాటు చేసే వ్యవస్థలుగా రూపొందించే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. అందుకొరకు తీసుకునే చర్యల భాగంగా రాజకీయ పార్టీలకు అధ్యక్షులుగా ఉండేవారు ఆ పదవిని 2 పర్యాయాలు మాత్రమే చేపట్టాలన్న నిబంధనను తేవాలి. నేరం చేసిన ప్రజాప్రతినిధులను చట్ట సభల నుంచి బహిష్కరించేవిధంగా చట్టాలు రూపొందించాలి. ఒక పార్టీపై ఎన్నికై మరో పార్టీలోకి ఫిరాయించే ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేయడానికి స్పీకర్‌కు నిర్ణీత వ్యవధి నిర్ణయించాలి. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ ఇచ్చే రూలింగ్‌లను సమీక్షించి నిర్ణీత గడువులో నిర్దేశించే అధికారం స్వతంత్ర సంస్థ చేపట్టే విధంగా చట్టాల్లో మార్పులు చేయాలి. ఎన్నో గురుతర బాధ్యతలు కలిగిన ఎన్నికల కమిషన్‌పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఏర్పడినప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది.

> **రాజకీయ పార్టీలు ప్రైవేటు కంపెనీలుగా మారకుండా అవి ప్రజావ్యవస్థలుగా ఉండి ప్రాతినిధ్య ప్రభుత్వాలు ఏర్పాటు చేసే వ్యవస్థలుగా రూపొందించే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే.**

◆ ◆

# శాసన వ్యవస్థ - చట్టసభలు

మన దేశ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విధానాన్ని రాజ్యాంగం ద్వారా అమలు చేసుకొంటున్నాం. మన శాసన వ్యవస్థలో కేంద్ర స్థాయిలో భారత పార్లమెంట్ (లోక్‌సభ, రాజ్యసభ), రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర అసెంబ్లీ (విధానసభ, విధాన పరిషత్) ఉన్నాయి. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ఆయా రాజకీయ పార్టీల సభ్యులలో మెజారిటీ బలం గలిగిన రాజకీయ పార్టీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మిగతా పార్టీలకు చెందిన సభ్యులు ప్రతిపక్షంలో ఉంటారు. పార్లమెంటరీ ప్రజస్వామ్య వ్యవస్థలో అధికార పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీలు సైతం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయి. చట్టసభల యొక్క ప్రధాన బాధ్యతలలో దేశానికి మరియు రాష్ట్రానికి అవసరమైన కొత్త చట్టాలను లేక శాసనాలను రూపొందించడం; అప్పటికే ఉన్న చట్టాలకు అవసరమైతే మార్పు (Amend) చేయడం లేదా వాటిని తొలగించడం (Repeal) మొదలైనవి ప్రధానమైనవి. అంతేకాదు.. ప్రజల చేత ఎన్నుకోబడి చట్టసభలకు వచ్చిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి చట్టసభలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. వారు చట్టసభల దృష్టికి ప్రజా సమస్యలను తెచ్చి వాటిపై కూలంకుషంగా చర్చించి, పరిష్కార మార్గాలను కనుగొనాలి. చట్టసభల సమావేశాల్ని హుందాగా నిర్వహించుకొంటూ, గౌరవమైన తమ ప్రవర్తన ద్వారా ప్రజాప్రతినిధులు చట్టసభల ప్రయోజనాల్ని అత్యుత్తమంగా ప్రజలకు అందించగలగాలి. అధికార పార్టీని నిలదీయడానికి, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కల్గించే బిల్లులు చట్టాలుగా రూపొందకుండా అడ్డుకోవడానికి,

**చట్టసభల సమావేశాల్ని హుందాగా నిర్వహించుకొంటూ, గౌరవమైన తమ ప్రవర్తన ద్వారా ప్రజాప్రతినిధులు చట్టసభల ప్రయోజనాల్ని అత్యుత్తమంగా ప్రజలకు అందించగలగాలి.**

తగిన సూచనలతో చట్టాల్ని సవరించడానికి ప్రతిపక్షాలకు అవకాశం ఉంది. దానిని వారు ఉపయోగించుకోగలిగితే ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదొక భాగం.

కొన్ని రాజకీయ పార్టీల బాధ్యతారాహిత్యం, కొంతమంది ప్రజాప్రతినిధుల అనైతిక ప్రవర్తన కారణంగా ఇటీవలి కాలంలో దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం తన అర్థాన్ని కోల్పోతోంది. ప్రతి మాటలో, ప్రతి అడుగులో రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించాల్సిన ప్రజాప్రతినిధులు కొందరు శాసన వ్యవస్థ ప్రతిష్ఠ మసకబారే విధంగా ప్రవర్తిస్తున్నారు. చట్టసభల్ని ఓ **'బాక్సింగ్ రింగ్'** గా మార్చడానికి కూడా కొందరు వెనుకాడటం లేదు. కాలం గడుస్తున్న కొద్దీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. పాలనా నాణ్యత చట్టసభ సభ్యుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందన్న నానుడి అక్షరసత్యం. చిత్తశుద్ధి, నైతిక విలువలులేని వ్యక్తులు చట్టసభలకు ఎన్నిక అయినపుడు వారు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరిస్తారని ఆశించడం కూడా పొరపాటే అవుతుంది. చట్టసభలకు ఎన్నికవుతున్న వారిలో కొందరు దారుణమైన క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు ఉంటున్నారు. ఇంకోపక్క కార్పొరేట్ శక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశించాయి. దీంతో చట్టసభల స్వరూపస్వభావాలు పూర్తిగా మారిపోతున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

**రాష్ట్ర, దేశ రాజకీయాలలో చోటుచేసుకొన్న అనేక ఉజ్జ్వలమైన రాజకీయ సంఘటనలకు, అదే సమయంలో కొన్ని చేదు సంఘటనలకు నేను ప్రత్యక్ష సాక్షిని.**

నా మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో 5 ఏళ్లపాటు రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా, ఆ తర్వాత 3 పర్యాయాలు శాసనసభ్యునిగా ఎన్నికై 10 సంవత్సరాలపాటు క్యాబినెట్ మంత్రిగా పని చేశాను. 5 సంవత్సరాలపాటు శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష ఉపనాయకుడిగా ఉన్నాను. 6 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యునిగా ఉన్నాను. రాష్ట్ర, దేశ రాజకీయాలలో చోటుచేసుకొన్న అనేక ఉజ్జ్వలమైన రాజకీయ సంఘటనలకు, అదే సమయంలో కొన్ని చేదు సంఘటనలకు నేను ప్రత్యక్ష సాక్షిని. నా అనుభవంలో.. చట్టసభల ఔన్నత్యాన్ని పెంచే విధంగా పనితీరు, ప్రవర్తన కనబర్చిన కొందరు మహానుభావుల్ని చూశాను. అదేవిధంగా, ప్రజలకు జవాబుదారీతనం వహించాలన్న కనీస స్పృహ లేకుండా చట్టసభల గౌరవాన్ని దిగజార్చిన వ్యక్తులను కూడా చూశాను. నా వరకు – ఓ ప్రజాప్రతినిధిగా చట్టసభలను ప్రజాస్వామ్య దేవాలయాలుగా పరిగణించాననే అనుకొంటాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేవిధంగా నా విధుల్ని, బాధ్యతల్ని అత్యంత బాధ్యతతో నిర్వర్తించి చట్టసభల ప్రమాణాలను కాపాడటంలో నావంతు పాత్ర పోషించగలిగాను.

ఇటీవలికాలంలో చట్టసభల ప్రమాణాలు పడిపోవడం నాకు బాధగా, ఆందోళనకరంగా కూడా ఉంది. చట్టసభలు సాగకుండా అడ్డుకోవడం, సభ్యులు అనుచితంగా ప్రవర్తించడం,

చర్చలు లేకుండానే పూర్తిగా సభలు వాయిదా పడటం ఈ మధ్య ఓ రివాజుగా మారింది.

ప్రజల అమాయకత్వాన్ని, చైతన్యలేమిని ఆసరగా చేసుకొని కొన్ని రాజకీయ పార్టీలు తాము ఆడిందే ఆటగా, పాడిందే పాటగా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయి. రాజకీయ కార్యకలాపాలు, నిర్ణయాలు పార్టీలో చర్చించకుండా మెజారిటీ సభ్యుల ఆమోదం పొందకుండా ఏకపక్ష నిర్ణయాలతో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా పార్టీని తమ సొంత ఇంటి వ్యవహారంగా మార్చాయి. పేద వర్గాలకు తాత్కాలికంగా మేలు చేసే తాయిలాలు ప్రకటించడంతోనే తమ బాధ్యత తీరిపోయినట్లు, ఇక ఎవ్వరూ తమను ప్రశ్నించాల్సిన అవసరం లేదన్నట్టుగా అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీల తీరుతెన్నులు ఉంటున్నాయి. రాజకీయాన్ని వ్యాపారం చేసుకొని చట్టసభలకు సంఘువ్యతిరేక శక్తుల్ని, ఆర్థిక నేరస్థుల్ని పంపడానికి ఏమాత్రం సంకోచించకపోవడం చూస్తే బాధ, ఆవేదన కలుగుతున్నాయి.

**రాజకీయాన్ని వ్యాపారం చేసుకొని చట్టసభలకు సంఘువ్యతిరేక శక్తుల్ని, ఆర్థిక నేరస్థుల్ని పంపడానికి ఏమాత్రం సంకోచించకపోవడం చూస్తే బాధ, ఆవేదన కలుగుతున్నాయి.**

దేశానికి మేలు చేసే బహుళ పార్టీల వ్యవస్థ ఉండే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని కోరితెచ్చుకొంటే.. నేడు సదరు ప్రజాస్వామ్యానికి రాజకీయ పార్టీలే సవాల్‌గా మారడం ఊహించనిది. ఈ నేపథ్యంలో.. ప్రజల చైతన్యం, ప్రజల అప్రమత్తత ఒక్కటే దీనికి విరుగుడు. కేవలం ఎన్నికల సమయంలోనేకాక.. తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు ఏవిధంగా పని చేస్తున్నారో ఐదేళ్లూ గమనించాలి. ప్రజాప్రతినిధుల పనితీరు, వారి వ్యక్తిత్వం ఆధారంగానే ప్రజలు నిర్ణయాలు తీసుకోవాలి. రాచరికంలో ప్రభువు నియంతృత్వంకంటే, ప్రజాస్వామ్యంలో పౌరుడి ఉదాసీనతే అత్యంత ప్రమాదకరం అన్న నానుడిని ప్రతి పౌరుడు ఎల్లప్పుడూ గుర్తించుకోవాలి. చట్టసభల పనితీరు మెరుగుదలకు ప్రజలే క్రియాశీలంగా వ్యవహరించాలి, చొరవ చూపాలి.

♦ ♦

# వైద్య రంగం

నాణ్యమైన వైద్యం నేటికీ సామాన్యుడికి అందుబాటులో లేకపోవడం అన్నది ఓ చేదు వాస్తవం. ప్రభుత్వరంగంలోని వైద్య సేవలు అరకొరగా ఉండటం వల్ల.. సామాన్యులు అనివార్యంగా ఖరీదైన ప్రైవేటు వైద్యసేవలు పొందుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మందులు లేక, రోగ నిర్ధారణ పరికరాలు లేక, రోగులపట్ల శ్రద్ధ చూపే వైద్యులు లేకపోవడం వల్ల.. పేద, మధ్య తరగతి వర్గాల వారు అనేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి సర్వత్రా ఉంది. వైద్య ఖర్చులు భరించలేక చాలామంది వైద్యశాలలకే వెళ్లడం లేదు. చిన్నచిన్న జబ్బులతోనే ఎంతోమంది అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యరంగాన్ని పునర్వ్యవస్థీకరించి ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించే విధానాన్ని ప్రభుత్వాలు రూపొందించాలి. వైద్య బీమా సౌకర్యం ప్రతి సామాన్యుడికి అందించాలి. రాష్ట్ర బడ్జెట్‌లో సముచితమైన రీతిలో వైద్య రంగానికి నిధులు కేటాయించాలి. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులోకి తీసుకురావాలి. వైద్య సేవల రంగంలో ఆదర్శప్రాయంగా నిలుస్తున్న కొన్ని దేశాలలో అమలు జరుగుతున్న విధానాలను అధ్యయనం చేసి వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉంది.

♦ ♦

# వ్యవసాయ రంగం

జనాభాలో ఇప్పటికి 55% మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడుతున్న రంగం-వ్యవసాయమే. ప్రజలకు ఆహారం అందించే రైతాంగం పరిస్థితి గత కొన్ని దశాబ్దాలుగా దయనీయంగా ఉంది. ప్రకృతి వైపరీత్యాలతోపాటు ప్రభుత్వాల అసంబద్ధ విధానాలతో.. వ్యవసాయం గిట్టుబాటుకాని వృత్తిగా మారింది. అయినప్పటికీ.. వేరే వ్యాపకం లేక.. రైతాంగం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహంలేక అప్పులపాలై పెద్ద ఎత్తున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించి లాభదాయకంగా తీర్చిదిద్దడానికి వ్యవసాయరంగంలో ప్రభుత్వాల పెట్టుబడులు పెరగాలి. సమగ్ర ప్రణాళికతో రైతులకు సకాలంలో కావల్సిన ఇన్‌పుట్స్‌ను అందిస్తూ.. వారు పండించే ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు అందించాలి. మార్కెటింగ్ సదుపాయాలు విస్తరించాలి. కౌలుదారుల ప్రయోజనాలను కాపాడాలి. వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలను, ఫుడ్ ప్రాసెసింగ్ కర్మాగారాలను ఎక్కడికక్కడ నెలకొల్పి.. రైతులకు నష్టాలు రాకుండా చొరవ చూపాలి. అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల్ని సద్వినియోగపర్చుకొని వాటిని వ్యవసాయానికి ఉపయోగించు కోవడానికి సమగ్ర ప్రణాళికను అమలు చేయాలి.

♦ ♦

# రిజర్వేషన్లు

భారతదేశంలో తరతరాలుగా సంప్రదాయాల పేరుతో కొన్ని వర్గాల ప్రజలను విద్యకు, వనరులకు దూరం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజల మధ్య పెరిగిపోయిన ఆర్థిక, సామాజిక అంతరాలను తొలగించి అందరికీ సమాన అవకాశాలు అందించే ఉద్దేశంతో ఈ వర్గాల ప్రజలకు కొన్ని ప్రత్యేక రాయితీలు కల్పించడంలో భాగంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపర్చడం జరిగింది. ఈ రిజర్వేషన్లను 10 ఏళ్లపాటు అమలు చేయాలని నిర్దేశించడం జరిగింది. కానీ, స్వాతంత్ర్యం లభించిన 7 దశాబ్దాల తర్వాత కూడా రిజర్వేషన్లు పొడిగిస్తున్నా.. వాటిని పొందుతున్న వారి జీవన ప్రమాణాలు చెప్పుకోదగ్గ స్థాయిలో పెరగకపోగా.. రిజర్వేషన్లు ఓట్లు రాల్చే అంశంగా మారిపోయింది. ప్రస్థుతం ప్రతి సామాజిక వర్గం తమకు రిజర్వేషన్లు కావాలంటూ రోడ్డెక్కె దుస్థితి ఏర్పడిందంటే.. దేశం ఏ దిశగా పయనిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. అర్హులకు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు అందాలి.

◆ ◆

# మతం

మతం ప్రజల విశ్వాసం. మానవ పరిణామ క్రమంలో మనిషిని అత్యంత ప్రభావితం చేసింది మతమే. ప్రతి మతం బోధనల్లో కన్పించేది – మానవత్వం. సంఘజీవి అయిన మనిషి – తనతోటి వారితో కలిసిమెలసి సహనంతో, సామరస్యంతో, ప్రేమతో మెలగాలని అన్ని మతాలు బోధిస్తున్నాయి. అక్కడి పరిసరాలు, పరిస్థితులను అనుసరించి మతాల ఆచారాలు ఏర్పడ్డాయి. మానవ అభివృద్ధి కోసం ఏర్పడ్డ మతాలను కొందరు స్వార్థంతో మత ధర్మాలను వక్రీకరించి మానవాభివృద్ధికి ఆటంకాలుగా మార్చారు. మతాన్ని తమ రాజ్యకాంక్షకు వాడుకొన్నారు. చరిత్రలో జరిగిన అనేక యుద్ధాలు ఈ క్రమంలోనే జరిగాయి. మతం ఎప్పుడూ ప్రజాబాహుళ్యం మంచినే కాంక్షిస్తుంది. కానీ, మతం సూత్రాలను కొందరు తప్పుగా అన్వయిస్తూ.. ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. అభివృద్ధికి ఆటంకంగా మారుస్తున్నారు. ఈ పరిస్థితులు మారాలి. మతాన్ని మానవ వికాసానికే ఉపయోగించాలి. జీవిన విధానాన్ని క్రమబద్ధీకరించి, ఆధ్యాత్మిక భావనలు పెంచే సాధనంగా మతాన్ని చూడాలి. సర్వమత సంస్కృతి సమాజంలో వెల్లివిరిస్తేనే శాంతి, సామరస్యం, అభివృద్ధి సాధ్యం. ఆ దిశగా ప్రభుత్వాలు, ధార్మిక సంస్థలు, మత పెద్దలు కృషి చేయాలి.

♦ ♦

## మద్యాన్ని ఆదాయ వనరుగా పరిగణించరాదు

దేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధం రావాలన్నది మన రాజ్యాంగ లక్ష్యం. మద్యం, మత్తు పదార్థాలు, జూదం వంటి వాటిని ఆదాయవనరులుగా పరిగణించరాదని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. కానీ, అందుకు విరుద్ధంగా వరుస ప్రభుత్వాలు ప్రజలను మద్యానికి, జూదానికి బానిసలుగా చేసే విధానాలను అమలు చేసి ఆదాయాన్ని పెంచుకుంటున్నాయి. మద్యం కారణంగా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. విలువైన మానవ వనరులు వ్యర్థంగా మారుతున్నాయి. యువత మద్యానికి, మత్తుపదార్థాలకు బానిసలుగా మారుతున్నారు.

ఏ పని చేయకుండా ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. పైగా, వీటివల్ల గృహహింస, మహిళలపై దాడులు, సామాజిక నేరాలు మొదలైనవి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులు మారాలి. మద్యాన్ని ఆదాయ వనరుగా చూసే విధానాన్ని మార్చాలి. మద్యపాన నియంత్రణను కఠినంగా అమలు చేయాలి.

♦ ♦

# పాలక వర్గాలుగా కొన్ని కులాలు మారరాదు

ఏ దేశంలో కూడా లేనివిధంగా వేల సంవత్సరాలపాటు భారతదేశంలో బలంగా వేళ్లూనుకొనిపోయిన **'కులవ్యవస్థ'** వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఆధిపత్య కులాల వారు భారతీయ జీవన వ్యవస్థను కుల వ్యవస్థగా మార్చారు. సమాజాన్ని కులాల దొంతర్లగా వర్గీకరణ చేసి అట్టడుగు కులాల వారి జీవితాలను దుర్భరప్రాయం చేశారు. పాతుకుపోయిన దుష్టసంప్రదాయాలను ఓ మిషగా చూపించి విద్యతోసహా అనేక కీలకరంగాల్లో బడుగు, బలహీన వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కాకుండా చేయడం వల్ల దేశం తీవ్రంగా నష్టపోయింది. అనాదిగా కొన్ని వర్గాల ప్రజలు వ్యవసాయంతోపాటు అనుబంధ వృత్తులను జీవనోపాధిగా ఎంచుకున్నారు. నిజానికి, చేతి వృత్తులు కూడా నైపుణ్యవిద్యలే. కానీ వీటికి విద్యా గౌరవం దక్కలేదు. చేతి వృత్తులను, ఉత్పత్తిదారులను గౌరవించకుండా, గుర్తింపునివ్వకుండా వారిని కులపరంగా వివక్షకు గురిచేశారు. చివరకు.. క్రింది కులాల వారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చే హక్కు, తమకు ఇష్టమైన వృత్తులను, దారులను అనుసరించే హక్కులను కాలరాశారు. కొన్ని కులాలే గొప్పవని వారే కొన్ని పనులు చేయాలని, కొన్ని కులాలు తక్కువని.. ఆ కులాల్లో పుట్టినవారు సేవకులుగానే ఉండాలన్న భావన అందరి మనసులలో గూడుకట్టుకొనేలా బలవంతంగా రుద్దారు. మనిషి మనిషికే పుడతాడు తప్ప కులానికి పుట్టడని.. కులం కంటే గుణం ముఖ్యమన్న కొంతమంది సంఘ సంస్కర్తల వాదన చెల్లుబాటు కాలేదు. ఆ క్రమంలోనే.. దేశంలో అనేక  కులాలు ఉన్నప్పటికీ.. కొన్ని కులాలు మాత్రమే సమాజాన్ని శాసించే స్థాయికి ఎదగగలిగాయి. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధంగా కొన్ని కులాలు డబ్బుతో రాజకీయ వ్యవస్థపై పట్టుసాధించి పాలక వర్గాలుగా మారాయి. తమకు మాత్రమే అధికారం చేపట్టే హక్కు ఉన్నట్లు, పరిపాలించే సామర్థ్యం ఉన్నట్లు ప్రజలను భ్రమలకు లోను చేస్తున్నాయి. అధికారం అన్నది ఎవరి గుత్తసొత్తూ కాదు. మెజారిటీ వర్గాలకు అధికారంలో దామాషా ప్రకారం

భాగస్వామ్యం లభిస్తే సమాజంలో చైతన్యం వెల్లివిరుస్తుంది. కొన్ని కులాల్లో గూడుకట్టుకొనిపోయిన ఆధిపత్య భావన సమసిపోతుంది. అదేవిధంగా.. వృత్తిదారులకు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక పనిముట్లను అందించాలి. సంప్రదాయ కులవృత్తులలో ఉన్నవారికి ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలి.

♦ ♦

# ఎన్నికలు - పతనం అవుతున్న ప్రజాస్వామ్య విలువలు

దేశంలో ప్రజాస్వామ్య విలువలు వేగంగా పతనం అవుతున్న దృశ్యాలు సామాన్య ప్రజలకు సైతం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో కొన్ని రాజకీయ పార్టీలు తెగబడుతున్న విచ్చలవిడి చేష్టలు, గెలుపే లక్ష్యంగా సర్వం ఒడ్డినట్లు బరితెగించడం వంటి తీరుతెన్నులు ప్రజలను నిశ్చేష్టుల్ని చేస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ 75 సంవత్సరాలలో అనేక ఎన్నికలు జరిగాయి. కులం, మతం, డబ్బు, మద్యం ప్రభావం ఆయా ఎన్నికలలో కొంతమేర చూపిన మాట యదార్థమే అయినా ఇటీవలి కాలంలో ఎన్నికలలో రాజకీయ పార్టీలు ప్రదర్శిస్తున్న విన్యాసాలు అన్ని ప్రజాస్వామిక హద్దుల్ని చెరిపేస్తున్నాయి. పెట్టుబడిదారులు, నేరచరిత గలిగిన వారికి రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో దేశంలో ఎన్నికల స్వరూపస్వభావాలే పూర్తిగా మారిపోతున్నాయి. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే బాధ్యత రాజ్యాంగ వ్యవస్థ అయిన **'భారత ఎన్నికల కమిషన్'**దే అయినప్పటికీ.. సదరు సంస్థకు ప్రత్యేకమైన యంత్రాంగం అంటూ లేకపోవడంతో.. ఎన్నికల కమిషన్‌లో కీలక బాధ్యతలు నిర్వహించే అధికారులపై అనేక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. ఎన్నికల అక్రమాలన్నీ నిరోధించలేకపోవడం వల్ల ఎన్నికల కమిషన్ ఓ కోరలు లేని పులి మాదిరిగా మారిందన్న అభిప్రాయం సర్వత్రా నెలకొంది.

> **ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే బాధ్యత రాజ్యాంగ వ్యవస్థ అయిన 'భారత ఎన్నికల కమిషన్'దే.**

ఎన్నికలలో పాల్గొనే రాజకీయ పార్టీలకు ముకుతాడు వేసే అవకాశం, నియంత్రించే అధికారాలు ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించలేపోతున్నారు. కళ్లముందే ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలు జరుగుతుంటే ప్రజలు నిస్సహాయంగా, నిమిత్తమాత్రులుగా కళ్లప్పగించి చూడటం మినహా మరేమీ చేయలేకపోతున్నారు. మన

ప్రజాస్వామ్య వ్యవస్థ రాజకీయ పార్టీల ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఓటర్లు అంగడిసరుకుగా మారిపోయారనడం వారికి కించపర్చడంగా భావించరాదు. అది వాస్తవ పరిస్థితికి అద్దం పడుతుంది. ఎన్నికల ప్రహసనం చూస్తోంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ కంటే మరో వ్యవస్థయే మెరుగేమోననే సందేహాలు కలుగుతున్నాయి. అధికారం సంపాదించడానికి అన్ని రకాల అడ్డదారులు తొక్కడం, అధికారం లభించాక కాంట్రాక్టులు పొంది తద్వారా పెద్దఎత్తున సంపద పోగు చేసి.. అందులో కొంత మొత్తాన్ని ఎన్నికలలో పెట్టుబడిగా పెట్టడం పెట్టుబడిదారులకు రివాజుగా మారింది. ఓటర్ల జాబితాలను తారుమారు చేయడం మొదలుకొని అనేక రకాల ఎన్నికల అక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో చాలాచోట్ల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని యథాతథంగా ప్రతిఫలించలేకపోతున్నాయి.

రాజకీయ పార్టీలపై ప్రజలకుగానీ, ప్రజా సంస్థలకు గానీ ఎటువంటి అదుపు, అజమాయిషీ లేకపోవడం వల్ల.. ఆయా రాజకీయ పార్టీలు నేరమయ చరిత్రగలిగిన వ్యక్తుల్ని అభ్యర్థులుగా నిలబెడుతుంటే, మరో ప్రత్యామ్నాయం లేక ప్రజలు ఒక దుర్మార్గుణ్ణి ఓడించడానికి మరో దుర్మార్గుడిని అనివార్యంగా ఎన్నుకోవలసి వస్తోంది.

**పేదరిక నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే ఏ దేశానికైనా ప్రగతి సూచికలుగా పరిగణించాలి. ఈ దిశగా దేశం పయనించాలంటే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలి.**

ప్రజాస్వామ్యంలో ఎన్నికలే కీలకం. ప్రజలు 5 ఏళ్లకొకసారి తమ తీర్పును వెలువరిస్తుంటారు. ఆ తీర్పుతోనే కొన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చి ప్రజల భవిష్యత్తును నిర్దేశిస్తాయి. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చేవారు రాజ్యాంగ విలువల్ని పాటించకుండా రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న కారణంగానే.. సమాజం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందడం లేదు.

నిజానికి, శాస్త్ర సాంకేతిక రంగాలలో చోటుచేసుకొంటున్న అపూర్వమైన ప్రగతి, అభివృద్ధి వల్ల మెరుగైన వసతులు, సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ.. ఆ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందడం లేదు. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపడం, అణుపరీక్షలను నిర్వహించడం మొదలైన కార్యక్రమాలను అభివృద్ధికి చిహ్నంగా పరిగణించే కొలమానాలకు కాలం చెల్లింది. పేదరిక నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే ఏ దేశానికైనా ప్రగతి సూచికలుగా పరిగణించాలి. ఈ దిశగా దేశం పయనించాలంటే దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలి. రాజకీయ పార్టీలు విలువలకు కట్టుబడాలి. మన ప్రజాస్వామ్య వ్యవస్థను కేవలం ఎన్నికలకు మాత్రమే పరిమితం చేసే పరిస్థితి తొలగిపోవాలి. ప్రజాస్వామ్యాన్ని స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దగల ఎన్నికల సంస్కరణలు జరగాలి. రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండేలా పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలి.

♦ ♦

# మహిళలు - సాధికారత

మన సమాజంలో మహిళలు మొత్తం జనాభాలో రమారమి 50 శాతంగా ఉంటారు. మన దేశంలోనేకాక ప్రపంచంలో దాదాపుగా అన్ని దేశాలలో మహిళలు మగవారి సంఖ్యకు ఇంచుమించు సమానంగా ఉన్నారు.

భారతీయ సమాజంలో మహిళలు ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న సవాళ్లు అనేకం. మధ్యయుగాలనాడు కొనసాగిన సాంఘిక దురాచారాలు, కట్టుబాట్లు మహిళల గౌరవను, శక్తి సామర్థ్యాలను దెబ్బతీశాయి. అనాదిగా సమాజంలో మహిళలకు తగిన గౌరవం, సముచిత స్థానం దక్కలేదు. పైగా, మగవారికి అనుకూలంగా రూపొందించిన శాసనాలు, నెలకొల్పిన సంప్రదాయాలు.. ముఖ్యంగా బాల్య వివాహాలు, సతీసహగమనం, వితంతు వివాహాలు, ఆస్తిలో వారసత్వ హక్కు లేకపోవడం మొదలైనవెన్నో దశాబ్దాలపాటు మహిళల సామాజిక, ఆర్థిక స్వావలంభనకు అవరోధంగా నిలిచాయి.

**మహిళలపై ఒకప్పటిలా తీవ్ర స్థాయిలో సాగిన దురాచారాలు ఇపుడు కొంతమేర తగ్గినప్పటికీ, భిన్నరూపాలలో మహిళలపై ఇంకా దాడులు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి.**

స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక దేశంలో మహిళల అభివృద్ధి, వారి భద్రతకు సంబంధించి హిందూ వారసత్వ చట్టం, వివాహచట్టం, గృహహింస నిరోధక చట్టం మొదలైనవి పార్లమెంట్ ద్వారా చట్టాలుగా రూపొందాయి. రాజ్యాంగంలోని 14, 15 అధికరణల వల్ల పురుషులతోపాటు మహిళలకు సమానంగా లభించిన అవకాశాలు, మహిళలకు ఓటింగ్ హక్కు , పనికి సమానవేతనం తదితర నిర్ణయాలు ఆచరణలోకి వచ్చాక అవి కొంతమేర విజయవంతం కాగలిగాయి. వరకట్న నిషేధ చట్టం కేవలం కాగితాలకే పరిమితం అయింది.

మహిళలపై ఒకప్పటిలా తీవ్ర స్థాయిలో సాగిన దురాచారాలు, అకృత్యాలు ఇపుడు కొంతమేర తగ్గినప్పటికీ, భిన్నరూపాలలో మహిళలపై ఇంకా అనేక అక్రమాలు, దాడులు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి.

దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం మినహా మరో మార్గం లేదు. **"దేశ పురోగతిని కొలిచే సాధనం.. దేశంలో మహిళలకు లభిస్తున్న ఆదరణే"** అని అన్నారు నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్. మహిళావిద్యకు ప్రోత్సహం; ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలకు సమాన అవకాశాల కల్పన; పేద గ్రామీణ మహిళలకు నైపుణ్యాలు అందించి వారిని ఆర్థిక కార్యకలాపాలలో భాగస్వామ్యం చేయడం మొదలైన బహుముఖ వ్యూహాలను కొన్ని దేశాలు అమలుచేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నాయి. మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య, ఉపాధిపై ప్రభుత్వాలు దృష్టి పెడితే వారి శక్తి సామర్థ్యాలు సమాజానికి సంపూర్ణంగా ఉపయోగపడతాయి. అన్ని రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచిన సింగపూర్ దేశం ఆర్థికాభివృద్ధిలో అమెరికాను కూడా మించిపోయింది. రాజకీయ రంగంలో సైతం మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో రాజకీయంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించడానికి కొన్ని రాజకీయ పార్టీలు నేటికీ నిరాకరిస్తూనే ఉన్నాయి. రాజకీయ పార్టీల నడుమ ఏకాభిప్రాయ సాధనతో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉంది. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతతోనే సమాజాభివృద్ధి పరుగులు పెడుతుంది.

**ఏకాభిప్రాయ సాధనతో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరగాలి. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యం.**

♦ ♦

# యువత - వర్తమానం - భవిష్యత్

సమాజాన్ని మార్చడంలో విద్యార్థులు, యువత పాత్ర కీలకం. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా మన దేశంలో 60%కు పైగా 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువత ఉన్నారు. అయితే, మన దేశంలో అనేక దశాబ్దాలపాటు కొనసాగిన విద్యావిధానం లోపభూయిష్టంగా ఉండటం వల్ల పట్టణ ప్రాంతంలో 40% మించి యువతీ యువకులకు సరైన ఉద్యోగాలు దొరకని పరిస్థితి నెలకొని ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకైతే ఎక్కువగా వ్యవసాయం, చేతివృత్తుల మీదనే ఆధారపడే పరిస్థితి.

అయితే, గత కొంత కాలంగా అన్ని రంగాలలో చోటుచేసుకొన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొన్న యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. వృత్తి నైపుణ్యాల్ని పెంచుకొంటున్నారు. కంప్యూటర్, ఇంజనీరింగ్ చదువులు చదివిన వారికి క్యాంపస్ నియామకాలు లభిస్తుండగా, కంప్యూటర్ హార్డ్‌వేర్ రంగాలలో తక్కువ విద్య ఉన్నప్పటికీ నైపుణ్యాలు గలవారికి అవకాశాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు ఉత్పత్తి రంగంలోనే ఎక్కువగా యువతకు అవకాశాలు లభించేవి. ఇపుడు పంపిణీ, మార్కెటింగ్ రంగాలలో అవకాశాలు పెరిగాయి. గ్రామీణ ప్రాంతాలలో ఆయా వృత్తులను కొనసాగిస్తున్న వారుకూడా ఆధునిక పనిముట్లు వాడుతున్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, పశుపోషణ, అపెరల్ పార్క్‌లు, వినోదం, వాణిజ్యం, పారా మెడికల్, సేవారంగం, ఆతిధ్యరంగం మొదలైన కొత్తకొత్త రంగాలలో అవకాశాలు పెరగడం వల్ల.. అందులో పనిచేసేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించడానికి ప్రత్యేక పాలిటెక్నిక్, మల్టీ టెక్నిక్ – విశ్వవిద్యాలయాలు అవసరమవుతున్నాయి. ఇక్కడ కూడా అటువంటి నైపుణ్యాలు పెంపొందించే ఉన్నత నైపుణ్యాల సంస్థల్ని ఏర్పాటు చేస్తే పట్టణ, గ్రామీణ యువతకు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

యువత కూడా తమ అభిరుచికి తగిన వృత్తిని ఎంచుకోవాలి. కళాశాలల్లో చదువుతున్నప్పుడే విద్యార్థులు.. తమ నైపుణ్యాల్ని మెరుగుపర్చుకొనేందుకు దృష్టి పెట్టాలి. ఉపాధి కల్పించే విద్యను అభ్యసించడానికి విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలి. యువత తమ కాళ్ల మీద తాము నిలబడగలిగితే.. ఆ తర్వాత సమాజంలో మెరుగైన మార్పులు రావడానికి వారు ఉత్ప్రేరకంగా ఉపయోగపడతారు.

♦ ♦

## ప్రసార సాధనాలు - బాధ్యత

ప్రజాస్వామ్యంలో ప్రసార సాధనాల పాత్ర ఎనలేనిది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక ప్రజలకు ప్రింట్ మీడియాతోపాటు నిరంతరం వార్తలు అందించే వార్తాచానెళ్లు, సోషల్ మీడియా దగ్గరయ్యాయి. ప్రసార సాధనాల ద్వారా నేడు క్షణాల్లో అన్ని రకాల సమాచారం వెల్లువలా ప్రజలకు చేరువ అవుతోంది. ప్రచార సాధనాల బాధ్యత సమాచారాన్ని అందించడమే కాదు. అందించే సమాచారం కచ్చితత్వంతో కూడినదై, ప్రజలను చైతన్యపర్చేదిగా ఉండాలి. వాస్తవాలను తెలియపర్చడమే లక్ష్యంగా ప్రచార సాధనాలు పని చేయాలి. ప్రచార సాధనాలు సొంత అభిప్రాయాల్ని వాస్తవాలుగా చిత్రీకరించడం, ప్రజలకు అవసరం లేని అంశాలకు విశేష ప్రాధాన్యం ఇవ్వడం, ప్రజల్లో లేనిపోని భయాందోళనల్ని కలుగజేయడం వంటి చర్యలకు పాల్పడరాదు. స్వయం నియంత్రణతో ప్రసార సాధనాలు పని చేయాలి. పత్రికా స్వేచ్ఛకు, వ్యక్తి స్వేచ్ఛకు అనుగుణంగానే ప్రసార సాధనాల పనితీరు ఉండాలి. ప్రజలలో ప్రజాస్వామిక స్పృహ పెరిగేకొద్దీ, వాస్తవాలు ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకొంటారు. అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది.

♦ ♦

# ఎన్.టి. రామారావు గారితో నా అనుబంధం

రాజకీయాలతో అంతవరకు ఎటువంటి సంబంధం లేకున్నా.. పార్టీ ఏర్పాటు చేసిన తొలి రోజు నుండి సమాజాన్ని మార్చాలి.. ప్రజలకు మేలు చేయాలని అని తపన పడి అధికారంలోకి వచ్చాక అందుకు అనుగుణమైన గొప్ప నిర్ణయాలు తీసుకొన్న నిబద్ధత గలిగిన మహామనిషి శ్రీ ఎన్.టి. రామారావు. నిజానికి, ఆయన తీసుకొన్న నిర్ణయాలు చూస్తే ఆయనను ఒక సంఘసంస్కర్తగా పేర్కొనాలి. రాజకీయాల మాయామర్మం తెలియని రాజకీయ నీతిజ్ఞుడాయన.

తెలుగుదేశం పార్టీలో నన్ను తొలుత బాగా ప్రోత్సహించిన వారు శ్రీ ఎన్.టి. రామారావు కాగా, ఆ తర్వాత శ్రీ చంద్రబాబునాయుడు. 1988లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో జరిగినపుడు నాకు రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. నా గెలుపు కోసం తన చైతన్యరథంపై నన్ను ఎక్కించుకొని జిల్లావ్యాప్తంగా 3 రోజులపాటు ప్రచారం చేశారు. నేను పెద్ద మెజారిటీతో గెలుపొందినపుడు ఆనందంతో పొంగిపోయారు. ఆ రోజులలో నేను ఎక్కువుగా ప్రజా సంబంధాలు పెట్టుకొనేవాణ్ణి. నా దృష్టికొచ్చిన కొన్ని జఠిల సమస్యలను శ్రీ ఎన్.టి. రామారావు గారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనం గురించి చెప్పేవాణ్ణి. చిన్నవాణ్ణనే కారణంతో ఆయన ఏనాడూ నేను చెప్పిన అంశాలను తేలిగ్గా తీసుకోలేదు. పైగా, 1991లో నన్ను పార్టీ అత్యున్నత నిర్ణయాక కమిటీ అయిన పోలిట్‌బ్యూరోలో సభ్యునిగా తీసుకొని నాకు ఎనలేని గౌరవాన్ని, ప్రాముఖ్యతను

**1991లో నన్ను పార్టీ అత్యున్నత నిర్ణయాక కమిటీ అయిన పోలిట్‌బ్యూరోలో సభ్యునిగా తీసుకొని నాకు ఎనలేని గౌరవాన్ని, ప్రాముఖ్యతను కల్పించారు.**

కల్పించారు. పార్టీ తీసుకొనే అనేక నిర్ణయాలలో నా సలహా సూచనలు ఉండేవి. 1994 ఎన్నికలు జరగడానికి 6 నెలల ముందే నన్ను మేడ్చల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఎన్టీఆర్ తన తొలి క్యాబినెట్‌లో నాకు స్థానం కల్పించి.. 3 కీలక శాఖలు అప్పజెప్పారు. మంత్రిగా ప్రమాణం చేసేవరకు నాకు 2 శాఖలు ఇండిపెండెంట్ చార్జితో ఇస్తున్నట్లు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేసిన ఆయన తనకెంతో ఇష్టమైన మద్యపాన నిషేధం శాఖను కూడా నాకు కేటాయించారు.

నేను అప్పుడు తొలిసారి ఎమ్మెల్యే. యావత్ రాష్ట్రం ఆసక్తిగా గమనిస్తున్న మద్యనిషేధం బాధ్యతను నా భుజస్కంధాలపై పెట్టినందున నాకు మొదట్లో కొంచెం జంకు కలిగింది. అయితే, నా మనస్సును చదివినట్లుగా ఆయన నాతో **'ఈ శాఖను నిర్వహించడానికి సమర్థుడు, నిజాయితీపరుడైన వ్యక్తి కావాలి.. అందుకు మీరే సరైన వారు బ్రదర్'** అంటూ ఎంతో అభిమానంగా ఆయన నా భుజం తట్టడంతో నాకు కొండంత ధైర్యం కలిగింది. శ్రీ ఎన్.టి. రామారావు గారి ఆలోచనలకు అనుగుణంగానే వారి మార్గదర్శనంలో ఎంతో నిబద్ధతతో నాకప్పగించిన 3 శాఖలను నిర్వహించాను. నాకు కేటాయించిన సహకార శాఖలో ఆనాడు చోటుచేసుకొన్న కొన్ని అపసవ్య పద్ధతులను సరిదిద్దేందుకు **'మ్యూచువల్లీ ఎయిడెడ్ యాక్ట్'** ను తయారుచేసి ఆమోదం కోసం ఆయన వద్దకు వెళ్లినపుడు **"రాజకీయ ప్రమేయం లేని సహకార చట్టం తేవడం ఎంతో ముదావహం. రైతులకు పూర్తిగా అధికారం ఇవ్వాల్సిందే"** అంటూ ఆ బిల్లుకు అంగీకారం తెలిపి సహకారరంగంలో ఓ చారిత్రాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. అంతకుముందే ఆయన ప్రవేశపెట్టిన మాండలిక వ్యవస్థ, ఏకగవాక్ష విధానం, స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు, మహిళలకు ఆస్థిహక్కు, పటేల్‌పట్వారీ వ్యవస్థ రద్దు తదితర సంస్కరణలు ఆనాడు సమాజాన్ని అభివృద్ధి పథం వైపు వేగంగా నడిపించాయి. రాజకీయ, సామాజిక విప్లవాత్మక మార్పులకు దోహదం చేశాయి. తన పార్టీ ద్వారా సామాన్యులకు, యువతకు, విద్యాధికులకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్.

**వ్యక్తిగతంగా ఎన్.టి. రామారావు గారితో గల నా అనుబంధం గురించి చెప్పాలంటే ఎంతో ఉంది. ఎన్టీఆర్ నాపట్ల పుత్రవాత్సల్యం చూపేవారు.**

వ్యక్తిగతంగా ఎన్.టి. రామారావు గారితో గల నా అనుబంధం గురించి చెప్పాలంటే ఎంతో ఉంది. ఎన్టీఆర్ నాపట్ల పుత్రవాత్సల్యం చూపేవారు. 1994లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపూర్ నియోజకవర్గంలో పర్యటించేటప్పుడు తనవెంట నన్ను తీసుకువెళ్లేవారు. నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు తెన్నులు, పార్టీ విషయాలపై సమాచారం సేకరించి నేను ఆయనకు వివరించేవాణ్ణి. ఓసారి మేము హిందూపూర్ వెళ్లినపుడు ఆ రాత్రి

అక్కడే బసచేశాం. మరుసటిరోజు ఉదయం 5 గంటల సమయంలో నేను దంతధావనం ముగించుకొని ఆ రోజు దినపత్రికలు తిరగేస్తుంటే.. **'అన్నగారు వెంటనే రమ్మంటున్నారంటూ'** నాకు కబురొచ్చింది. అప్పటికింకా నా స్నానాధికాలు పూర్తి కాలేదు. కానీ, ఏం అర్జెంటోనని ఆలోచిస్తూ ఉన్నపళంగా ఆయన వద్దకు వెళ్లాను. అప్పటికే ఆయన టేబుల్ మీద బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంది. నన్ను చూడగానే "రండి బ్రదర్ కూర్చోండి" అని స్వహస్తాలతో ఓ ప్లేట్‌లో బ్రేక్‌ఫాస్ట్ వడ్డించి నాకు అందించారు తినమని. ఎన్టీఆర్ భోజన ప్రియులు. అలాగే.. గొప్ప అతిథేయి. ఆయన ప్రేమతో వడ్డించిన ఫలహారం ఎవరైనా పూర్తిగా తినాల్సిందే. ఆహార పదార్థాలను వృథా చేయడం ఆయనకు ఇష్టం ఉండేదికాదు.

**ఎన్టీఆర్‌తో నాకు మరచిపోలేని అనేక మధురానుభూతులు ఉన్నాయి. రాయాలంటే అవన్నీ ఓ పుస్తకం అవుతుంది. అనురాగం, ఆప్యాయత, ప్రేమలకు ప్రతిరూపం ఆయన.**

ఎన్టీఆర్‌తో నాకు మరచిపోలేని అనేక మధురానుభూతులు ఉన్నాయి. రాయాలంటే అవన్నీ ఓ పుస్తకం అవుతుంది. అనురాగం, ఆప్యాయత, ప్రేమలకు ప్రతిరూపం ఆయన. ఎన్టీఆర్ వచ్చాకనే రాజకీయాలకు విలువ పెరిగింది, గౌరవం లభించింది. ఆయన తన జీవితంలోని విలువైన అనుభవాలను రంగరించి వాటిని ప్రజాజీవితంలో అమలు చేసి బడుగుబలహీన వర్గాలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు.

♦ ♦

## పిన్న వయసులో తెలుగుదేశం పోలిట్‌బ్యూరోలో సభ్యునిగా చోటు

ఎన్.టి. రామారావు గారి నేతృత్వంలో ఏర్పాటయిన తెలుగుదేశం పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకొనే అత్యున్నత పార్టీ వేదిక పోలిట్‌బ్యూరో. పాలసీ మేటర్స్ (విధాన నిర్ణయాలు) పై పార్టీ పోలిట్‌బ్యూరోలో విస్తృతమైన చర్చ జరిగిన తర్వాత ఆయా అంశాలపై ఏకాభిప్రాయంతో వాటిని ప్రకటించడం పార్టీ విధానం. తెలుగుదేశం పోలిట్‌బ్యూరోలో అప్పటికి సీనియర్ రాజకీయ నాయకులకు, ప్రత్యేకించి స్థానిక జాతీయ రాజకీయ అంశాలతోపాటు అంతర్జాతీయ పరిణామాలపై సమగ్ర అవగాహన ఉన్న వారికి ఎన్.టి. రామారావు గారు చోటు కల్పించారు. అటువంటి అత్యున్నత పార్టీ విభాగమైన పోలిట్‌బ్యూరోలో 1992లో నాకు స్థానం లభించింది. వయస్సులో పిన్న వయస్కుడనైన నాకు పోలిట్‌బ్యూరోలో చోటు కల్పించడానికి ఓ కీలక సదస్సులో నేను చేసిన ప్రసంగం కారణం అయింది.

**అత్యున్నత పార్టీ విభాగమైన పోలిట్‌బ్యూరోలో 1992లో నాకు స్థానం లభించింది. పిన్న వయస్కుడనైన నాకు పోలిట్‌బ్యూరోలో చోటు కల్పించడానికి ఓ కీలక సదస్సులో నేను చేసిన ప్రసంగం కారణం**

ఆ నేపథ్యం ఏమిటంటే.. 1991లో శ్రీ పి.వి. నరసింహారావు దేశ ప్రధాని అయిన కొన్ని రోజుల్లోనే దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. వ్యవసాయ రంగంలో కూడా సంస్కరణలు పేరిట దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచ స్వేచ్ఛా మార్కెట్‌కు అప్పజెప్పేందుకు తలుపులు బార్లా తెరిచేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న తరుణంలో దేశ రైతాంగంలో అలజడి మొదలయింది. ప్రపంచ వాణిజ్య సంస్థతో భారత్ ఒప్పందం కుదుర్చుకొంటే, ప్రపంచంలోని ఆయా దేశాలకు చెందిన వివిధ వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతై భారత్‌ను ముంచెత్తుతాయని ఫలితంగా.. భారత రైతాంగం నష్టపోతుందన్న భయాందోళనలు

సర్వత్రా నెలకొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలోని వ్యవసాయరంగ స్థితిగతులు ఏకరీతిలో లేవు. అమెరికాతో సహా అనేక దేశాలలో వ్యవసాయ రంగంపై కేవలం 10% మంది మాత్రమే ఆధారపడి ఉన్నారు. అదే భారతదేశంలో 70% మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. వారికి భూమి మాత్రమే ప్రధాన వనరు. సంపన్న దేశాలు తమ వ్యవసాయరంగాలకు పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తున్నాయి. అక్కడి రైతులకు భారీ ప్రోత్సాహకాలు అందుతున్నాయి. పైగా, అప్పటికే కొన్ని దేశాల్లోని వ్యవసాయరంగంలో యంత్రాల వినియోగం పెరిగింది. కాంట్రాక్టు ఫార్మింగ్‌ను అక్కడి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.

**పోలిట్‌బ్యూరో సమావేశాలలో ఎటువంటి మొహమాటాలు లేకుండా అన్ని అంశాలపై నా అభిప్రాయాల్ని స్వేచ్ఛగా తెలియజెప్పేవాణ్ణి.**

ఈపక్క భారతదేశంతోపాటు పలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో చిన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు అధికంగా చిన్నకమతాల మీద ఆధారపడి ఉన్నారు. ఈ దేశాలలో భూమి లేని వ్యవసాయ కూలీలు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ధనిక, పేద దేశాల మధ్య ఎన్నో అసమానతలు ఉన్న నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల స్వేచ్ఛా వాణిజ్యానికి అనుమతి ఇచ్చినట్లయితే మన రైతాంగం పూర్తిగా నష్టపోతారు. కనుక వారికి తగిన రక్షణలు అయినా కల్పించాలి లేదా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)తో భారత్ ఏకపక్షంగా ఒప్పందం కుదుర్చుకోరాదన్న విధానాన్ని అనుసరించాలని నేను గుంటూరులో పార్టీ నిర్వహించిన వ్యవసాయ సదస్సులో గట్టిగా నొక్కి చెప్పాను. అదే తెలుగుదేశం వ్యవసాయ విధానంగా ఉండాలని కూడా చెప్పాను. నిజానికి, ఆ సదస్సులో నాకు మాట్లాడే అవకాశం వస్తుందని ముందుగా ఊహించలేదు. మాట్లాడేందుకు నేనేమీ సమాచారాన్ని ముందస్తుగా తయారు చేసుకోలేదు. ఎన్.టి. రామారావు గారు, ఇంకా అనేక మంది పార్టీ సీనియర్ నేతలు, రైతాంగ ప్రతినిధులు పాల్గొన్న ఆ సభలో నాకు అనుకోకుండా మాట్లాడే అవకాశం కలిగింది. అప్పటికే దేశంలో, అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయంతోసహా వివిధ రంగాలలో చోటుచేసుకొంటున్న పరిణామాలను నేను నిశితంగా గమనిస్తున్నాను. లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ (Level playing field) లేకుండా భారత వ్యవసాయరంగాన్ని స్వేచ్ఛా విపణిలోకి నెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాల పట్ల నాలో ఆగ్రహం ఏర్పడి ఉంది. ఎప్పుడైతే వ్యవసాయ సదస్సులో మాట్లాడే అవకాశం వచ్చిందో, ఇక నా భావాలను, ఆవేదనను, అభ్యంతరాలను, సూచనలను ఏకబికిన ప్రసంగంలో వ్యక్తీకరించాను. భారత రైతాంగానికి సంపూర్ణ మద్దతు ప్రకటించి వారికి అండగా నిలబడటం మినహా వేరే ప్రత్యామ్నాయం లేదని స్పష్టం చేశాను.

నా ప్రసంగం పూర్తి అయిన వెంటనే వేదికపైనున్న ఎన్టీఆర్ నన్ను

అభినందనపూర్వకంగా చూశారు. **"మంచి అంశాలు చెప్పారు బ్రదర్. మీ సలహాలు, సూచనలు పార్టీకి అవసరం"** అని భుజం తట్టారు. గుంటూరు వ్యవసాయ సదస్సు జరిగిన కొన్ని రోజులకే ఎన్టీఆర్ నన్ను పార్టీ పోలిట్‌బ్యూరోలోకి తీసుకొన్నారు. ఆనాడు పార్టీ పోలిట్‌బ్యూరోలో ఉన్న సభ్యులు అందరిలోకెల్లా నేనే చిన్నవాణ్ణి. పోలిట్‌బ్యూరో సమావేశాలలో ఎటువంటి మొహమాటాలు లేకుండా అన్ని అంశాలపై నా అభిప్రాయాల్ని స్వేచ్ఛగా తెలియజెప్పేవాణ్ణి. ఆ విధానాన్ని ఎన్టీ రామారావుగారి హయాంలోను, ఆ తర్వాత కూడా కొనసాగించాను.

♦ ♦

# సమస్యల పరిష్కార కర్త (ట్రబుల్ షూటర్) గా

ప్రజాస్వామ్యంలో ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. వివాదం ఏర్పడిన ఇరు వర్గాలను కూర్చోబెట్టి వారితో మాట్లాడి సమస్యలను సామరస్యంగా పరిష్కరించడం అన్నది విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పట్నుంచీ నాకు అలవాటు. నేను క్యాబినెట్ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో వివిధ అంశాలపై ఉద్యోగ వర్గాలు, కార్మిక వర్గాలు తమ హక్కులు, డిమాండ్ల సాధన కొరకు ఉద్యమబాట పట్టినపుడు వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వ ప్రతినిధిగా నేను వారితో జరిపే చర్చలలో పాల్గొనేవాణ్ణి. సమ్మెలు జరిగినపుడు అవి నా శాఖకు సంబంధం లేకపోయినా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారి సూచనతో ప్రభుత్వ ప్రతినిధిగా సమ్మె విరమింపజేయడానికి చర్చల్లో పాల్గొని.. అందరికీ న్యాయం జరిగేలా కృషి చేసేవాణ్ణి. విద్యుత్ ఉద్యోగుల సమ్మె, ఆర్టీసీ సమ్మె, ఆటో కార్మికుల సమ్మె మొదలైన సమ్మెలు జరిగినపుడు.. ఆ సమ్మెల కారణంగా ప్రజలు ఎక్కువ రోజులు ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా సాధ్యమైనంత త్వరగా **'సమ్మె'** విరమింపజేయడానికి కృషి చేసేవాణ్ణి. నా చాంబర్‌కే ఆయా వర్గాల ప్రతినిధులను పిలిపించుకొని మాట్లాడేవాళ్లం. సామరస్య పూర్వకంగా అనేక సమ్మెల్ని విరమింపజేశాం. ఆవిధంగా ప్రభుత్వం తరఫున అనేక సందర్భాలలో ట్రబుల్ షూటర్‌గా వ్యవహరించడం నాకు వ్యక్తిగతంగా తృప్తిని కలిగించే అంశాలలో ఒకటి.

♦ ♦

# ప్రస్థుత పరిస్థితి

1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగ శిల్పి డా॥ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా ప్రతిని సమర్పించే సందర్భంలో ఇలా అన్నారు. **"మనం వైరుధ్యాలమయిమైన జీవితంలోకి ప్రవేశించబోతున్నాం.. రాజకీయాల్లో మనకు సమానత్వం ఉంటుంది. ఆర్థిక జీవనంలో అసమానత ఉంటుంది. మనుషుల మధ్యనున్న ఆర్థిక వైరుధ్యాలను వీలైనంత త్వరగా తొలగించి తీరాలి. లేకపోతే, ఎంతో శ్రమించి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య సౌధాన్ని అసమానతలు అనుభవిస్తున్నవారు ధ్వంసం చేస్తారు"** అని హెచ్చరించారు. అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలని డా॥ బి.ఆర్ అంబేద్కర్ ఆశించారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తి అన్ని రంగాల్లో ప్రతిఫలించాలన్నారు. దేశ సహజవనరులు అందరికీ చెందాలని.. ఆర్థిక వనరులు మొత్తం ఏ కొద్దిమందికో హస్తగతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ సూత్రాలకు లోబడి పని చేయాలని భారత రాజ్యాంగం సూచించింది. ప్రభుత్వాల లక్ష్యాలను ఆదేశిక సూత్రాల ద్వారా రాజ్యాంగం నిర్దేశించింది. వీటి ఆచరణకై 1) శాసన 2) కార్యనిర్వాహక 3) న్యాయ వ్యవస్థలను పరస్పర ఆధారితంగా ఏర్పరిచింది. ఇందులో న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తి ఉంది. ఈ మూడింటితోపాటు.. సమాచార వ్యవస్థ ప్రజాస్వామ్య సౌధానికి నాలుగో స్తంభంగా రూపుదిద్దుకొంది.

**రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలని డా॥ బి.ఆర్ అంబేద్కర్ ఆశించారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తి అన్ని రంగాల్లో ప్రతిఫలించాలన్నారు.**

7 దశాబ్దాల అనుభవాలను పరిశీలిస్తే.. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన

పార్టీల పాలన రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు ఎంతమాత్రం అనుగుణంగా సాగలేదు. రాజ్యాంగం ఆశించినవిధంగా శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల్లో మెజార్టీ ప్రజలకు భాగస్వామ్యం కల్పించబడలేదు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాలేదు. మెజార్టీ ప్రజలు అనేక రంగాలలో వెనుకబడి పోయారు. వీరందరికీ సమాన అవకాశాలు ప్రాతిపదికన పైకి తేవాలని ఆదేశిక సూత్రాలు నిర్దేశించినా.. ఏ ప్రభుత్వమూ వాటిపై దృష్టి పెట్టలేదు. నిష్పక్షపాత ధోరణి, ప్రజలకు జవాబుదారీ వహించకపోవడం ఈ వ్యవస్థల ప్రధాన లోపాలు. అధిక సంఖ్యాక వర్గాలు.. రాజ్యాంగ వ్యవస్థలలో భాగస్వాములు కానంత వరకు దేశం బాగుపడదు. బ్రిటీష్ నాటి రాచరిక వ్యవస్థలో ఎవరైతే వారికి తాబేదార్లుగా సహకరించి పాలించారో.. ఆ వర్గాల వారే స్వాతంత్రం తర్వాత తమ వేషభాషల్ని మార్చుకొని ప్రజా ప్రతినిధులుగా రూపాంతరం చెంది అధికారాన్ని హస్తగతం చేసుకొన్నారు. మెజార్టీ ప్రజల వెనుకుబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని కొన్ని కులాలు పాలక వర్గాలుగా పాతుకుపోయి తాము మాత్రమే **'పాలకులం'** అనే ఆధిపత్య ధోరణి వహించడం ఎక్కువైంది. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. ప్రజాస్వామ్యం కులస్వామ్యంగా మారడం మంచిది కాదు. ఏ కులం కూడా ప్రజాస్వామ్యంలో పాలకవర్గం కారాదు.

దశాబ్దాలు గడిచినా.. సమాన అవకాశాలు, సామాజిక సమానత అనేవి ప్రజల మధ్య ఏ కోశాన కనపడటం లేదు. ధనికులు, పేదల మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోతోంది. మెజార్టీ వర్గాలు కేవలం ఓట్లు వేసే మరమనుషుల్లా పరిగణించబడుతున్నారు. రాజకీయ రంగంలో వారికి ప్రాతినిధ్యం అన్నది ఊహకందని విషయంగా మారిపోయింది. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజలుకట్టే సొమ్ముతో కొన్ని రాయితీలు ఇస్తామంటూ, అవేవో తమ సొంత జేబు నుండి ఖర్చు పెడుతున్నట్లు పాలకులు ప్రకటించుకొంటున్నారు. పైకి గొప్ప సిద్ధాంతాలు, విధానాలు ప్రకటించే కొన్ని రాజకీయ పార్టీలు ఆచరణలో ఫక్తు వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. ఇవి ఎన్నికలను అత్యంత ఖరీదుగా మార్చాయి. కేవలం డబ్బున్నవాళ్లకే టిక్కెట్లు కేటాయించే విషసంస్కృతిని పెంచిపోషిస్తున్నాయి. ఎన్నికలలో ప్రజలు పార్టీకి ఓట్లేస్తే.. గెల్చినవారు కొందరు తమ స్వలాభం కోసం పార్టీలు ఫిరాయిస్తున్నారు. అధికారం తప్ప మరొక ఆలోచన లేని పాలకులు విద్య, వైద్యం వంటి కీలక రంగాలను వ్యాపారమయం చేసి సామాన్యులకు అందకుండా చేస్తున్నారు. పరిశ్రమల స్థాపన పేరుతో భూమి, నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారు. నైతిక విలువలు యధేచ్ఛగా పతనం అవుతున్నాయి.

భారత సమాజంలో వేల సంవత్సరాలు కొనసాగిన చాతుర్వర్ణ వ్యవస్థ కారణంగా.. కొన్ని కులాలవారు సంప్రదాయంగా ఆధిపత్య ధోరణి ప్రదర్శించారు. అణగారిన వర్గాలను దోపిడీకి గురిచేసి మరింతగా అణచివేశారు. అయితే, తరతరాలుగా తాము చేయని తప్పులకు

కులం పేరుతో అణచివేయబడిన వర్గాలను సామాజికంగా పైకి తేవాలన్న సదుద్దేశంతోనే, స్వాతంత్ర్యానంతరం వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. రిజర్వేషన్లు, రాయితీల ద్వారా సామాజిక, ఆర్థిక సమానత్వం తేవాలన్న ప్రయత్నం జరిగింది. కానీ, ఆ లక్ష్యాన్ని కూడా కొందరు స్వార్థ పరులు దెబ్బతీశారు. రాజ్యాంగంలోని 340 అధికరణ క్రింద బిసి కమిషన్ వేసి ప్రజల యొక్క జీవన విధానాన్ని తెలుసుకొని.. ఆ కమిషన్ అందించే సూచనలు తీసుకోమని.. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం **'కాకా కాలేల్కర్ కమిటీ'** ని నియమించింది. ఆ కమిషన్ విలువైన సూచనలు చేసినప్పటికీ.. రాజకీయ కారణాలతో వాటిని అమలు చేయలేదు. తదుపరి, బి.పి. మండల్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎంతో శ్రమకోర్చి మెజారిటీ ప్రజల స్థితిగతులను తెలుసుకొని.. వారికి మేలు కలిగే సూచనలతో కూడిన నివేదికను అందించింది. అయితే, బి.పి.మండల్ నివేదికను దాదాపు 10 సంవత్సరాల తర్వాత అప్పటి కేంద్రం ఆమోదించింది. కానీ, అందులో ఒకేఒక్క సూచనను మాత్రమే పరిగణనలోకి తీసుకొని.. విద్య, ఉద్యోగ రంగాలలో ఓబీసీలకు 27% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. దురదృష్టం ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఓబీసీలకు అందించే రిజర్వేషన్లు 10% మించలేదు. ఇదొక చేదు వాస్తవం. మెజార్టీ ప్రజలకు అన్ని రంగాలలో భాగస్వామ్యం లేకుండా సమ్మిళిత అభివృద్ధి (ఇన్‌క్లూజివ్‌గ్రోత్) సాధ్యం కాదు.

**అధికారం తప్ప మరొక ఆలోచన లేని పాలకులు విద్య, వైద్యం వంటి కీలక రంగాలను వ్యాపారమయం చేసి సామాన్యులకు అందకుండా చేస్తున్నారు.**

ప్రస్తుత పరిస్థితిని చూసినట్లయితే.. ప్రపంచంలో సాంకేతిక విప్లవం అప్రతిహతంగా కొనసాగుతోంది. ఇందులో భారతదేశం ప్రధాన భూమిక పోషిస్తోంది. దీంతో, దేశంలో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడింది. ఎంతో శ్రమకోర్చి ప్రజలు అనేక రకాలైన పన్నులు చెల్లిస్తున్న కారణంగా ప్రభుత్వాల ఆదాయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. మౌలిక సదుపాయాల రంగం, సాగునీటి రంగం, ఐటీ రంగం, తయారీరంగం, సేవారంగం ఇలా అనేక రంగాల్లో విస్తృతమైన అభివృద్ధి చోటుచేసుకుంది. ఫలితంగా, ప్రభుత్వాలకు ఇబ్బడిముబ్బడిగా ఆదాయం పెరుగుతున్నది. అయితే, పెరుగుతున్న ఆదాయాలు, సృష్టించబడుతున్న సంపద అన్ని వర్గాలకు అందటమే ప్రధాన సమస్య. నిజానికి, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిఫలించే విధంగా వరుస ప్రభుత్వాలు తమ బాధ్యతను నిర్వహించి ఉంటే.. దేశం ప్రగతిపథంలో వడివడిగా ముందుకు వెళ్లగలిగేది. కానీ, అనేక దశాబ్దాలుగా మనం రాసుకున్న రాజ్యాంగం కాకుండా కంటికి కన్పించని రాజ్యాంగమే అమలు జరగడం వల్ల.. అనేక సమస్యలు అంతకంతకూ జఠిలంగా తయారవుతున్నాయి.

ఈ నేపథ్యంలో, జరుగుతున్న పరిణామాలను నిర్లిప్తంగా చూస్తూ ఉండిపోవడం,

యధాతథస్థితిని కొనసాగించడం ఎంతమాత్రం మంచిదికాదు. ఈ స్థితి నుండి అనివార్యంగా బయటపడాలి. మార్పును ఆహ్వానించాలి. ప్రజల్లో ఉవ్వెత్తున చైతన్యం ఎగసిపడాలి. **'ఐకమత్యమేబలం-ప్రజలే పాలకులు'** అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియపర్చి వారిలో చైతన్యాన్ని, కసిని రగల్చాలి. మైనార్టీగా ఉన్న అగ్రవర్ణాలు.. మెజార్టీగా ఉన్న బలహీన వర్గాలపై ఇంతకాలం కొనసాగిస్తున్న అన్ని రకాల ఆధిపత్య ధోరణులకు కళ్లెం పడాలి. ప్రజలు రాసుకున్న ప్రజారాజ్యాంగం అమలు జరగాలి.

♦ ♦

# వెనుకబడిన వర్గాల సాధికారత సంస్థ (బిసిసిఇ) ఏర్పాటు - లక్ష్యాలు

సమున్నత ఆశయాల సాధన కోసం ఏర్పాటు చేసిన **"వెనుకబడిన వర్గాల సాధికారత సంస్థ"** 8 ఏండ్ల కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. చుట్టూ ఉన్న చీకటిని పారద్రోలడానికి చిరుదివ్వెనైనా వెలిగించాలన్న ఆలోచనల నుంచి పుట్టిన ఈ సంస్థ ఏర్పాటు చేయడానికి బలవత్తరమైన కారణాలు, ఉన్నత లక్ష్యాలు ఉన్నాయి.

బాల్యంలో, ఆ తర్వాత విద్యార్థిగా నేను చూసిన సామాజిక స్థితిగతులు; రాజకీయాల్లోకి వచ్చాక, ప్రజాప్రతినిధిగా అధికారంలో ఉన్నప్పుడు.. అనేక అంశాలు నా అనుభవంలోకి వచ్చాయి. రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాల్సిన సంస్థలు, వ్యవస్థలు గాడి తప్పడం, ఫలితంగా సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరగడం ఎక్కువగా నన్ను బాధపెట్టింది. ప్రజాప్రతినిధిగా నా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తునే వ్యక్తిగతంగా కూడా సమాజంలో మార్పునకు నావంతు కృషి చేయాలని తీర్మానించుకొన్నాను. పేదరికంలేని, ఆర్థికాంతరాలు లేని, అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమసమాజ నిర్మాణం జరగాలని, ప్రజాస్వామిక సమాజం ఏర్పడాలన్నది నా కోరిక. ఇది వాస్తవ రూపం దాల్చడానికి ఆలస్యం కావొచ్చేమో గానీ... అసాధ్యం కాదన్నది నా నమ్మకం. సమస్యలను గుర్తిస్తే ఆ సమస్యలపై పోరాడటం సాధ్యమౌతుంది, సులభం అవుతుంది. బడుగు బలహీన వర్గాలు, పేదల్లో సామాజిక స్పృహ, చైతన్యం లేకపోవడం, తమ హక్కులపై అవగాహన లేకపోవడం వల్లనే ఈ వర్గాలు దోపిడీకి, నిర్లక్ష్యానికి, వివక్షకు గురవుతూ వచ్చాయి. భారతదేశంతో పాటు కొంచెం అటుఇటుగా

> **భారతదేశంతో పాటు కొంచెం అటుఇటుగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభివృద్ధిలో ఎంతో ముందున్నాయంటే కారణం-అక్కడి ప్రజలు చైతన్యవంతులు కావడమే.**

స్వాతంత్ర్యం పొందిన దేశాలు అభివృద్ధిలో ఎంతో ముందున్నాయంటే కారణం-అక్కడి ప్రజలు చైతన్యవంతులు కావడమే. ఆ మార్పు మన సమాజంలో కూడా రావాలి.

నిజానికి భారతదేశంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న దుర్భర పేదరికం.. మెజార్టీ ప్రజల సృజనాత్మక నైపుణ్యాల్ని అనేక తరాలపాటు దెబ్బతీసింది. వారిలో చైతన్యాన్ని అణచివేసి బానిస మనస్థత్వాన్ని పెంచింది. పేదరికం వల్ల ఉత్పన్నమైన అనేక సామాజిక రుగ్మతలకు ఎక్కువగా బాధపడింది, బాధితులైంది జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలే.

దేశం అభివృద్ధి సాధించలేదా అని ప్రశ్నించుకొంటే కొంతమేర సాధించింది అనే చెప్పాలి. కాని అది ఎలాంటి అభివృద్ధి?! మెజార్టీ ప్రజల కనీసావసరాలను ఆ అభివృద్ధి తీర్చగలిగిందా? దేశానికి స్వాతంత్ర్యం లభించాక అనేక అభివృద్ధి ప్రణాళికలొచ్చాయి. సాగునీటి ప్రాజెక్టులొచ్చాయి. హరిత, క్షీర విప్లవాలు వచ్చాయి. పారిశ్రామికాభివృద్ధి జరిగింది. వీటన్నింటి ఫలితంగా దేశం ప్రతియేటా 5-6 శాతం మేర ఆర్థికాభివృద్ధి సాధించిందంటూ అంకెలు, గణాంకాలు తెలుపుతున్నాయి. నిజమే, దేశంలో సంపద పెరిగింది. కాని పెరిగిన సంపద కొందరికే పరిమితం అయింది. దానివల్ల సమాజంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఆర్థికాంతరాలు అంతకంతకూ పెరిగిపోయాయి. సృష్టించబడే సంపదను ఎలాంటి తాత్సారం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించగలిగినప్పుడే సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. సృష్టించబడిన సంపద అన్ని వర్గాల ప్రజలకు అందకపోవడం వల్లనే పేదల జీవితాలు మెరుగు పడలేదు. ఉత్పత్తి కారకులైన వర్గాల ప్రజల ఆర్థిక సామాజికాభ్యున్నతిలో చెప్పుకోదగ్గ మార్పులేదు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు నానీఫాల్కీవాలా అన్నట్లు... మనం అనుసరించిన అపసవ్య ఆర్థిక, అభివృద్ధి విధానాల వల్ల.. పేదరికం అనే మహా సముద్రంలో.. వెలిగిపోతున్న ద్వీపాలు మాదిరిగా సంపన్న వర్గాలు, పారిశ్రామిక వేత్తలు తయారయ్యారు. వారి ఆర్థికాభివృద్ధే దేశ ఆర్థికాభివృద్ధిగా పరిగణిస్తున్నాం. కొద్దిమంది మిలియనీర్ల ఆదాయంతో కలుపుకొని జిడిపి సగటు లెక్కిస్తున్నాం. ఏటికాయేడు జీడీపీ 5-6% వృద్ధిరేటు సాధిస్తే... అది ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు సంకేతమని భావించి భ్రమపడుతున్నాం. ప్రపంచ కుబేరుల జాబితాలో ఇద్దరు, ముగ్గురు భారతీయ వ్యాపారవేత్తలకు చోటు లభిస్తే అదొక ఘనతగా చాటుకొంటున్నాం. అంతేతప్ప మెజార్టీ ప్రజలు ఎలా ఉన్నారు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయా? గ్రామీణ భారతదేశం ఎలా ఉంది? అనే ఆలోచనలు పాలకులకు కలగడం లేదు.

**దేశంలో సంపద పెరిగింది. కాని పెరిగిన సంపద కొందరికే పరిమితం అయింది. దానివల్ల సమాజంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఆర్థికాంతరాలు అంతకంతకూ పెరిగిపోయాయి.**

# రిజర్వేషన్ల భర్తీకి క్రీమిలేయర్ కుంటిసాకు



## ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్: స్వాతంత్ర్య అనంతరం దేశ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి అనేక అధ్యయనాలు జరిగాయని మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారత సంస్థ కార్యాలయంలో ... చేయాలని డిమాండ్ చేశారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రొఫెసర్ తిరుమలి మాట్లాడుతూ... వెనకబడిన వర్గాల (ఓబీసీ)కు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కమిషన్‌ను నియమించాలి... నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.

### మూడు తీర్మానాలు

1. దేశంలోని ఓబీసీల ప్రస్తుత స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి 3వ ఓబీసీ ... ఏర్పాటు చేయాలి. సదరు కమిషన్ ... పరిమితి నిర్ణయించి, వారిచ్చే ... వేదికలోని అంశాలను ...

- బీసీసీఈ సంస్థ వ్యవస్థాపకుడు టి. దేవేందర్ గౌడ్
- ఓబీసీల సాధికారత అంశంపై మూడు తీర్మానాల పుస్తక ఆవిష్కరణ

## అందరికీ న్యాయమే రాజ్యాంగ అమలు లక్ష్యం

- రిజర్వేషన్ల న్యాయసమ్మతిని తొలిమెట్టు మాత్రమే
- సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్

రిజర్వేషన్ల ... చూపిస్తూ ప్రభుత్వాలు ... బీసీసీఈ సంస్థ వ్యవస్థాపకుడు తూ... అన్నారు. సోమవారం 'వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ' (బీసీసీఈ) విస్తృత స్థాయి సమావేశం హిమాయత్‌నగర్ రాష్ట్ర కార్యాలయంలో ని... చారు. ఓబీసీల సాధికారత అంశంపై ... నాల పుస్తకాన్ని ప్రొఫెసర్ ఐ.తిరుమలి ...

## అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌కు రూ. 50 లక్షలు

...ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు ... సోమవారం లేఖ రాశారు. రాష్ట్ర ... నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాలెడ్జ్ ... ను ఎంపీల్యాడ్ నుంచి ఇవ్వనున్నట్లు ... పక్కన అంబేడ్కర్ 125 జయంతి ... గృహంతోపాటు నాలెడ్జ్ సెంటర్ ... శుభపరిణామమని, ... ఆవకాశం ... పుస్తకాలు, సీడీలు, ... కేసీఆర్‌కు

## లౌకికవాదాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

పుస్తకం ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఈశ్వరయ్య, దేవేందర్‌గౌడ్

హిమాయత్‌నగర్: లౌకికవాద ... టి. దేవేందర్‌గౌడ్ ... గురువారం హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారత ... పుస్తకాన్ని ... జస్టిస్ ఈశ్వరయ్య ...

### రిజర్వేషన్లతోనే అన్నింటిలో సమానత్వం

సమాజంలో సమానత్వం తీసుకురావడానికి నిరంతరం కృషి ... 27 శాతం ...

## బిసిల భాగస్వామ్యంతోనే నిజమైన గణతంత్రం

గురువారం "రాజ్యాంగం అమలు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన దేవేందర్ గౌడ్

- దేవేందర్ గౌడ్

మన తెలంగాణ/హైదరాబాద్ : ప్రభుత్వ పాలనలో వెనకబడిన తరగతులు(బిసి) భాగస్వామ్యం పంచుకున్నప్పుడే నిజమైన గణతంత్రమని రాజ్యసభ ఎంపి, బిసి సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు టి. దేవేందర్‌గౌడ్ అన్నారు. అధికారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా దేశంలోని సంపద అట్టడుగు ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకో... తరం చెంది ప్రజలు అభివృద్ధి చెంద... ఉంటుందన్నారు. అట్టడుగు వర్గా... లేవే వెనకబాటుతనానికి గుర... అంతిమంగా చైతన్యం వస్తేనే ... పౌరుడు సుఖంగా జీవించగ... ఆర్థిక, సామాజిక, రాజకీయ ... డుగు వర్గాలు అభివృద్ధి చెంద... రంలోకి రావాల్సిందేనని ... మాజీ చైర్మన్, జస్టిస్ వి. ఈ...

మన తెలంగాణ Fri, 27 January 2017

## ఓబీసీ కమిషన్‌ను ఏర్పా...

హిమాయత్‌నగర్: స్వాతంత్ర్య అనంతరం దేశ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి అనేక అధ్యయనాలు జరిగాయని మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారత సంస్థ కార్యాలయంలో ... చేయాలని డిమాండ్ ... పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రొఫెసర్ తిరు... వెనకబడిన వర్గాల (ఓబీసీ)కు ... ప్రయోజనాలు అందించేందుకు ... ప్రభుత్వాలు ప్రత్యేక ...

సాక్షి Tue, 13 Decem... epaper.sakshi...

**"దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుషులు"** అన్నాడొక మహాకవి. దేశ ప్రజలు అభివృద్ధి చెందిననాడే దేశం అభివృద్ధి చెందుతుంది. విశాలమైన రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు మొదలైన మౌలిక సదుపాయాలు మాత్రమే అభివృద్ధికి సంకేతం కాదు. ప్రజలందరికీ చదువు, ఉపాధి, గూడు వంటి మౌలిక సదుపాయాలు అందాలి. అవి లేకుండా పేదల జీవన విధానంలో మార్పు ఆశించలేము. జనాభాలో అత్యధికశాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువనే ఉండి... కొద్దిమంది వ్యక్తులు, సంస్థలు మిలియన్లు గడిస్తే అది నిజమైన అభివృద్ధి కాజాలదు.

ఇటీవలి కాలంలో... నేనొక పదాన్ని తరచుగా వింటున్నాను. అదేమిటంటే.. Level playing field. పాలక వర్గాలు – పారిశ్రామికవేత్తలకు ఎక్కువ సదుపాయాలు, రాయితీలు అందించడానికి వాడుతున్న అందమైన మాట ఇది. ఇప్పటికే మార్కెట్‌లో బలంగా ఉన్న పారిశ్రామిక సంస్థలతో పోటీపడడానికి కొత్తగా ఏర్పాటుయ్యే సంస్థలకు భారీ రాయితీలు అందించే సమాన వేదికను – లెవల్‌ప్లేయింగ్ ఫీల్డ్ అంటున్నారు.

**పారిశ్రామికాభివృద్ధి పేరుతో కొంతమందికి అవసరానికి మించి భూముల్ని కేటాయిస్తున్నారు. అవి ఏ విధంగా ఉపయోగిస్తున్నారో సమీక్షించడం లేదు.**

వీరు చెప్పే **'లెవల్‌ప్లేయింగ్ ఫీల్డ్'** ప్రజలకు అవసరం లేదా? ఉన్నవాడు కార్పొరేట్ స్కూల్స్‌లో చదువుకొంటుంటే.. పేదల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉండటం లేదే? మరి ఈ వర్గాల మధ్య లెవల్‌ప్లేయింగ్ ఫీల్డ్ ఎవరు ఏర్పరచాలి?

ఉన్నవాడి పిల్లలు బిజినెస్ స్కూల్స్‌లో చదివి కోట్లాది రూపాయల వార్షిక వేతనాలు పొందుతుంటే... మరోపక్క పేదవాళ్ల పిల్లలకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ చేయదానికి ప్రభుత్వాలు కిందమీద పడటం చూస్తున్నాం. ఇటువంటి పరిస్థితుల్లో అన్ని వర్గాల ప్రజలు సమానంగా అభివృద్ధి చెందగలరా?

పారిశ్రామికాభివృద్ధి పేరుతో కొంతమంది పారిశ్రామిక వేత్తలకు అవసరానికి మించి భూముల్ని కేటాయిస్తున్నారు. కేటాయించిన భూములు ఏ విధంగా ఉపయోగిస్తున్నారో కనీసం సమీక్షించడం లేదు. మరోపక్క 80 గజాల స్థలాన్ని ఇంటి జాగాగా ఇవ్వాలని పేదలు, బడుగుబలహీన వర్గాలు కోరుతున్నా.. వారికి ఇవ్వడానికి భూములు లేవంటున్నారు. పేదల గృహనిర్మాణం అంతా అస్తవ్యస్తంగా, అవినీతిమయంగా మారింది. ఇది ఏదో ఏ ఒక్క ప్రభుత్వహయాంలోనే జరుగుతున్నది కాదు. పాలకులు మారుతున్నా పేదలు, బడుగుబలహీన వర్గాల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. పేదల పట్ల ప్రధాన రాజకీయ పార్టీల వైఖరి చాలా దారుణంగా ఉంది.

రాజ్యాంగంలో ఏర్పరచుకొన్న సంక్షేమ రాజ్యస్థాపన లక్ష్యాలకు దూరంగా ప్రభుత్వాలు జరగడంతోనే; వాటిని విస్మరించడం వల్లనే ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఏటా

ప్రవేశపెడుతున్న లక్షల కోట్ల బడ్జెట్‌లలో బడుగు బలహీన వర్గాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాలకు జరిగే కేటాయింపులు నామమాత్రంగా మారాయి. నిజానికి ఇవి ప్రాధాన్యత రంగాల స్థాయి నుండి మొక్కుబడి స్థాయికి ఏనాడో దిగిపోయాయి. ప్రభుత్వానికి సమకూరే ఆదాయంలో దాదాపు 80% ఆదాయం పన్నులు ద్వారా సమకూరుతున్నదే. సామాన్యులు వాడే అగ్గిపెట్టె నుంచి దుస్తులు వరకు.. ఏది ఖరీదు చేసినా దానిపైన పన్ను ఉంటుంది. ప్రజల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఎంతమేరకు తిరిగి వారి సంక్షేమానికి ఖర్చుపెడుతున్నారో లెక్కలు తీస్తే జరుగుతున్న అన్యాయం అర్థం అవుతుంది. సంక్షేమరంగంలో ఖర్చుపెట్టేందుకు నిధులు లేవంటూ.. కేటాయించే అరకొర నిధుల్ని కూడా సరిగ్గా ఖర్చు పెట్టకుండా కోతలు పెట్టే ప్రభుత్వాలు... మరోపక్క విపరీతమైన దుబారా చేయడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారి విలాసాలకు కోట్లాది రూపాయల ప్రజాధనం మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తున్నారు. ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ఉండాల్సిన వారు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాజ్యాంగ మౌలిక విలువలకు విరుద్ధంగా, ఎలాంటి ప్రాధాన్యతలు లేకుండా నిధులను తమ ఇష్టానుసారం ఖర్చు చేస్తున్నారు. వీరి వైఖరిని గమనిస్తే తాము ఐదేళ్లకు ప్రజలు ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులం అనే స్పృహ లేకుండా రాచరిక వ్యవస్థకు ప్రతిరూపంగా, చక్రవర్తులుగా తమను తాము భావించుకోవడం, ఆ విధంగా ప్రవర్తించడం చూస్తూనే ఉన్నాం. ఇంతకంటే దురదృష్టం, సిగ్గుమాలిన చర్య మరొకటి ఉండదు.

**ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ఉండాల్సిన వారు రాజ్యాంగ మౌలిక విలువలకు విరుద్ధంగా, ఎలాంటి ప్రాధాన్యతలు లేకుండా నిధులను తమ ఇష్టానుసారం ఖర్చు చేస్తున్నారు.**

భారత రాజ్యాంగం ఉన్నత లక్ష్యాలను నిర్దేశించింది. తారతమ్యాలు లేని, లింగవివక్ష లేని సమానత్వం రావాలని, సృష్టించబడే సంపద అందరికీ చెందాలని... విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటివి అందరికీ అందాలని చెప్పింది. కాని, ఏడు దశాబ్దాల ఆచరణలో జరిగిందేమిటి? సమాజంలో వివిధ వర్గాల మధ్య అంతరాలు, తారతమ్యాలు పెరిగాయి. సమాన అవకాశాలు మృగ్యం అయిపోయాయి. మొత్తం వ్యవస్థలన్నింటినీ రాజకీయ వ్యవస్థ గుప్పిట్లో పెట్టుకొంది. ఆ రాజకీయ వ్యవస్థను కొన్ని రాజకీయ పార్టీలు, ఆ రాజకీయ పార్టీలను కొన్ని కుటుంబాలు శాసించే స్థాయికి చేరి.. మొత్తంగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాశాయి. కులాన్ని, మతాన్ని ఉపయోగించుకోవడానికి, వాటితో ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడానికి రాజకీయ పార్టీలు ఏ మాత్రం సంకోచించడం లేదు. మద్యం, డబ్బులిచ్చి ఓట్లేయించుకోవడానికి రాజకీయ పార్టీలు సిద్ధపడుతున్నాయి. అసలు రాజకీయ పార్టీల ఎజెండా మొత్తం ఎన్నికల చుట్టూనే తిరుగుతోంది. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచే మళ్లీ ఎన్నికల్లో గెలవడం గురించి ఆలోచిస్తున్నారు. రాజకీయ నాయకుల ప్రధాన వ్యాపకం వ్యాపారాలు, కాంట్రాక్టులు, పైరవీలయిపోయాయి.

చట్ట సభల్లో బడుగుబలహీన వర్గాలకు, సామాన్యులకు తగిన ప్రాతినిధ్యం లేకుండా చేసేస్తున్నారు. ఎవరు డబ్బు ఎక్కువ ఇస్తే వారికి పార్టీ టిక్కెట్లు దారాదత్తం చేసే విషసంస్కృతి పెరిగిపోయింది. సామాజికన్యాయం చేయాలన్న కనీస ఆలోచన ఏ రాజకీయ పార్టీలో కూడా కనిపించడం లేదు. అసెంబ్లీ, కౌన్సిల్, లోక్‌సభ, రాజ్యసభలతోపాటు దిగువన ఉన్న చట్టసభల్లో సైతం కొన్ని అగ్రకులాలవారే ఆధిపత్యం వహించడం కనిపిస్తోంది. నామమాత్రపు సంఖ్యలో జనాభా ఉన్న మైనార్టీ అగ్రకులాలు మెజారిటీ సీట్లను ఆక్రమించడం అనేక దశాబ్దాలుగా సాగుతున్నది. దీనివల్ల అనేక బలహీన వర్గాల వారు చట్టసభల గుమ్మం వరకు వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. **'చెక్స్ అండ్ బ్యాలెన్స్'**తో ప్రజాస్వామ్యాన్ని కాపాడగలిగే వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు. వీటన్నింటివల్ల సమాజంలో మెజార్టీ ప్రజలు అట్టడుగు స్థాయికి నెట్టివేయబడ్డారు.

ఇటీవలి కాలంలో చట్టసభల్లో జరుగుతున్న దౌర్జన్యాలు, దుశ్చర్యలు ప్రజాస్వామ్యానికి సవాల్‌గా మారాయి. న్యాయ స్థానాలు వెలువరిస్తున్న తీర్పులు.. ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని, భయాందోళనల్ని రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ప్రజాస్వామ్యం పరిపుష్టం కావడానికి ప్రజలు సమాయత్తం కావాలి. మన దేశంలో వనరులకు కొరత లేదు. సహజవనరులు, మానవ వనరులు పుష్కలంగానే ఉన్నాయి. సహజ వనరులు కొంతమంది గుప్పెట్లో ఉంటే.. మానవ వనరులకు తగిన నైపుణ్యాలు లేవు. వాటిని వినియోగించుకోవడానికి చొరవ చూపేవారు లేరు. నాయకత్వంలో చిత్తశుద్ధి లోపించడం వల్ల మానవ వనరులు నిరుపయోగంగా మారుతున్నాయి.

> **మన దేశంలో సహజ, మానవ వనరులు పుష్కలంగానే ఉన్నాయి. సహజ వనరులు కొంతమంది గుప్పెట్లో ఉంటే.. మానవ వనరులకు తగిన నైపుణ్యాలు లేవు.**

భారతదేశ జనాభాలో 60% మంది ఇంకా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారన్నది వాస్తవం. అందులో ఎక్కువ మంది వ్యవసాయం మీద, వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న చేతివృత్తుల మీద ఆధారపడి ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకొని పోయింది. వరుసగా సంభవిస్తున్న కరువులు, తుఫాన్‌ల వంటి ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని దెబ్బతీస్తున్నాయి. పంటనష్టాలు, చేతికొచ్చిన పంటలకు గిట్టుబాటు ధరలు అందకపోవడం వల్ల అప్పులపాలై.. నిరాశ, నిస్పృహలతో రైతులు బలన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం 1995 నుంచి.. ఈ రెండున్నర దశాబ్దాల కాలంలోనే సుమారు 2 లక్షల రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో ఎక్కువశాతం మంది కౌలురైతులు. బలవన్మరణాలకు పాల్పడుతున్న వారిలో యువరైతులు ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. రైతుల ఆత్మహత్యల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండటం ఇక్కడి వ్యవసాయ సంక్షోభానికి అద్దం పడుతుంది.

ప్రపంచీకరణ జరిగాక.. దేశంలోకి ఆహారధాన్యాల దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. దీనివల్ల భారత రైతాంగానికి తమ ఉత్పత్తుల్ని గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం కష్టంగా మారింది. మరోపక్క మన వ్యవసాయ ఉత్పత్తుల్ని అంతర్జాతీయంగా మార్కెట్ చేసుకొనే సౌకర్యాలు పెరగలేదు. వాణిజ్య బ్యాంకులతో పాటు ప్రభుత్వ బ్యాంకులు సైతం వ్యవసాయ రంగంలో రుణాలందించడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మన బ్యాంకుల పరపతి విధానం లోపభూయిష్టంగా ఉంది. వ్యవసాయ రంగంలో రుణాల డిఫాల్ట్ పర్సంటేజీ చాలా తక్కువ. అయినా సకాలంలో బ్యాంకులు రైతులకు రుణాలు అందించడంలేదు. వ్యవసాయానికి అనుబంధంగా ఉండే చేతివృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు కుటీర పరిశ్రమలుగా భాసిల్లిన చేతివృత్తులు నేడు నామమాత్రంగా కనిపిస్తున్నాయి. వాటిమీద ఆధారపడిన బలహీనవర్గాలు ఆర్థికంగా చితికిపోయారు. ఉపాధిలేక చేతివృత్తుల వారు ఆకలిచావులకు గురి కావడం సమాజానికి సిగ్గుచేటు. కొంతమంది బ్రతుకు తెరువు కొరకు వలసలబాట పడుతున్నారు. అప్పుసప్పు చేసి దుబాయ్ వంటి ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందుల పాలవుతున్నారు. కుటీర పరిశ్రమల పునరుజ్జీవనానికి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఈ పరిణామాలన్నీ ఎక్కువగా బడుగుబలహీన వర్గాలనే దెబ్బతీశాయి. గ్రామీణ ప్రాంతాలు బాగుపడకుండా.. వ్యవసాయం, అనుబంధ రంగాలు పునరుజ్జీవం పొందకుండా చేతివృత్తులకు ప్రోత్సాహం లేకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడదు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలి.

**గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు భాసిల్లిన చేతివృత్తులు నేడు నామమాత్రంగా కనిపిస్తున్నాయి. వాటిమీద ఆధారపడిన బలహీనవర్గాలు ఆర్థికంగా చితికిపోయారు.**

మనం ఉన్న వ్యవస్థను ప్రజాస్వామిక వ్యవస్థగా పిలుపించుకొంటున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రజలు 'శక్తిమంతులై' ఉంటారు. మన ప్రజలు శక్తివంతంగా తయారయ్యారా? ప్రజలకు ఆ "శక్తి స్వాభావికంగా రాదు. వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేయాలి. వారిని సాధికారులుగా చేయాలి. ఆ బాధ్యత ఎక్కువగా ప్రభుత్వాలే స్వీకరించాలి. అటువంటి సాధికారత వల్లనే ప్రజాస్వామ్యం మనుగడ సాధించగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు పోషించే పాత్ర అపరిమితం. ఎన్నికలలో ప్రజలు పాల్గొనడం అన్నది ప్రజాస్వామ్యంలో ఒక ప్రాధమిక అంశమే తప్ప అదే మొదలు కాదు, చివర కాదు. ప్రజాస్వామికీకరణ అన్నది ప్రతి రంగంలో జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది.

నిజానికి ప్రజాస్వామ్యంతో సహా ఏ వ్యవస్థ కూడా దానంతట అదే పని చేయలేదు.

వ్యవస్థలను నిర్వహించే వ్యక్తుల నైజాన్ని బట్టి, వాటి పనితీరు ఆధారపడి ఉంటుంది. అందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలు మినహాయింపుకాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సైతం అధికారంలో ఉండే వ్యక్తుల సమర్థత, నిబద్ధతలను అనుసరించి ఫలితాలు వెలువడుతున్నాయి. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తులకు అధికారం అన్నది రాజ్యాంగం ద్వారా సంక్రమిస్తుంది. రాజ్యాంగం వారికి అధికారాలను అందించడంతోపాటు కొన్ని బాధ్యతలను నిర్దేశించింది, లక్ష్యాలను సూచించింది. కాని అధికారంలోకి వచ్చిన వారు రాజ్యాంగ బాధ్యతలను విస్మరించి.. అధికారాలను అనుభవించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారు. ప్రజలు రాసుకున్న రాజ్యాంగాన్ని పక్కన పెట్టి కనిపించని తమ సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, నిర్లక్ష్యం చేయడం పరిపాటిగా మారింది. అసలు రాజ్యాంగం అంటూ ఒకటున్నదని, ఆ స్ఫూర్తితో పనిచేయాలన్న అవగాహన చాలామంది ప్రజాప్రతినిధులకు తెలియదంటే అతిశయోక్తి కాదు. అందుకే మన దేశంలో ఒక్కో ప్రభుత్వం ఉన్నప్పుడు ఫలితాలు ఒక్కోలా ఉంటున్నాయి. ఒక్క భారతదేశమే కాదు ప్రపంచ దేశాల్లో చాలా వరకు ప్రభుత్వాధినేతల ఆలోచనా విధానం ఎంతో కీలకంగా మారింది.

**ప్రజాస్వామ్యంతో సహా ఏ వ్యవస్థ కూడా దానంతట అదే పని చేయలేదు. వ్యవస్థలను నిర్వహించే వ్యక్తుల నైజాన్ని బట్టి, వాటి పనితీరు ఆధారపడి ఉంటుంది.**

బ్రిటీష్ వలస సామ్రాజ్య వాదంపై అహింసాయుత విధానంలో పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకొన్న భారతదేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలు ఏ విధంగా అర్థం కోల్పోయి.. వేగంగా పతనావస్థకు చేరుకొంటున్నాయో గమనిస్తున్నాము. ఈ పరిణామాలను గమనిస్తుంటే.. అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు కుప్పకూలుతాయోమోనన్న భయం కూడా కలుగుతోంది.

భారతదేశానికి.. అత్యద్భుతమైన రాజ్యాంగాన్ని రచించిన డా॥బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మాటొకటి గుర్తు చేసుకోవాలి. **"అత్యున్నతమైన రాజ్యాంగం ఏర్పడింది. రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చాల్సిన బాధ్యత తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే"** అని అన్నారు. ఆయన చెప్పింది అక్షరసత్యం. రాజ్యాంగంలో నిర్దేశించుకొన్న ఆదేశిక సూత్రాలు గానీ ఏర్పర్చుకొన్న సమున్నత లక్ష్యాలను గానీ సాధించాల్సింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే. వాటి అధీనంలో పని చేసే వ్యవస్థలే.

మనకు 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అంటే.. ఇప్పటికి ఏడున్నర దశాబ్దాలు దాటాయి. ఈ కాలంలో ఒనగూరిన ఫలితాలు చూస్తే.. ప్రజాస్వామ్యం చిక్కబడుతున్నదా.. పల్చబడుతున్నాదా.. అన్నది సామాన్య పౌరుడు సైతం చెప్పగలడు.

పాలకుల చిత్తశుద్ధి లోపం వల్ల రాజ్యాంగంలో నిర్దేశించుకొన్న లక్ష్యాల సాధనలో

ఎంతో వెనుకబడ్డాం. శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించుకొన్న పురోగతి, అభివృద్ధి... సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో చూపించలేకపోయాం.

ప్రతిరంగాన్ని మరింత ప్రజాస్వామ్యయుతంగా తీర్చిదిద్దాల్సిన రాజకీయపార్టీల నేతల ఎజెండా వేరుగా ఉంది. ఎన్నికలలో టిక్కెట్ సాధించడం తొలిమెట్టుగా.. సాధించుకొన్న టిక్కెట్‌పై గెలుపొంది చట్టసభల్లో అడుగుపెట్టడానికి ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధపడడం మలిమెట్టుగా, దక్కించుకొన్న అధికారాన్ని శాశ్వత పర్చుకోవడమే పరమావధిగా పనిచేస్తున్నారు.

అధికార వికేంద్రీకరణ, వనరుల వికేంద్రీకరణ జరగకపోవడం కూడా ఉపాధిలేమికి, పేదరికం పెరుగుదలకు దోహదం చేసింది. నినాదాలు అందరూ ఇస్తారు. సిద్ధాంతాలు వల్లె వేస్తారు. కాని ఆచరణలో పెట్టనప్పుడు, ఫలితాలు అందనప్పుడు వాటి ఉపయోగం ఏమిటి? ఈ సమస్యలకు పరిష్కారం ఏమిటి? పేదరిక నిర్మూలనకు ప్రధాన ఆయుధం 'విద్య'. విద్యతో చైతన్యం సాధించగలం. ప్రజల్ని సంఘటితం చేయగలం. వారి హక్కుల్ని పరిరక్షించగలం. ఆర్థిక, సామాజిక, రాజకీయ ఫలాలు అందుకోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసాన్ని, పోరాటపటిమను సంతరింపజేయగలం. విద్య అంటే పుస్తకాల్లో చదువుకొన్నదే కాదు. విద్య అంటే చైతన్యం, వికాసం, స్ఫూర్తి, పట్టుదల, కార్యాచరణ, నాయకత్వం, నైపుణ్యాల పెంపుదల.. ఇవన్నీ విద్యలోని అంతర్భాగాలే.

**వెనుకబడిన వర్గాల ప్రజలను చైతన్య పర్చడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఓ సాధికారత సాధన సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.**

అందుకే.. వెనుకబడిన వర్గాల ప్రజలను చైతన్య పర్చడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఓ సాధికారత సాధన సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థ ద్వారా.. ఓబీసీలలో చైతన్యం తేవడం, వారికుండే హక్కులపై అవగాహన కల్పించడం, వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి పర్చి.. నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూనే.. ఓబీసీల అభ్యున్నతికి ఉపయోగపడే విధానాల రూపకల్పనకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తున్నాము. ముఖ్యంగా.. ప్రపంచీకరణ, శాస్త్ర సాంకేతిక విప్లవం నేపథ్యంలో.. మారిన పరిస్థితులకు అనుగుణంగా.. అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలిగే విధంగా ఓబీసీలను సంఘటితం చేసి వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నాం! మెజారిటీ ప్రజలు బాగుపడితేనే ఈ దేశం బాగుపడుతుంది. కొనసాగుతున్నటువంటి ప్రస్తుత వ్యవస్థ మార్పు కోరదు. యథాతథ స్థితి ఉండాలని కోరుకుంటుంది. ఈ దేశం బాగుపడటానికి అందరూ కలిసి రావాలి.

ఇక, ఏవైతే సమున్నత లక్ష్యాలను ఏర్పరచుకొన్నామో.. అవి ఆచరణలోకి

తీసుకురావడానికి అవసరమైన అధునాతన సాంకేతిక మౌలిక సదుపాయాల్ని ఈ కేంద్రంలో కల్పించాము. మీటింగ్ హాల్, రౌండ్ టేబుల్ హాల్, లెక్చర్ హాల్, కాన్ఫరెన్స్ రూమ్, సమగ్రమైన లైబ్రరీ.. ఇందులో పొందుపర్చబడిన కొన్ని సదుపాయాలు.

గడచిన 12 సంవత్సరాల కాలంలో వందలాది సమావేశాల్ని ఈ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. వెనుకబడిన వర్గాలకు చెందిన ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, యువత, విద్యార్థులు, మహిళలు.. వీరందరూ తమతమ సమస్యలపై సమావేశాలు నిర్వహించుకొన్నారు.

సుదీర్ఘ ప్రయాణంలో భాగంగా వేసిన అడుగు విజయవంతం కావడం నాకెంతో సంతోషంగా ఉంది. **"వెనుకబడిన వర్గాల సాధికారత సంస్థ"** కు లభించిన స్పందన చూశాక.. మా అడుగులు వడివడిగా ముందుకు సాగుతాయని, ఏర్పరచుకొన్న లక్ష్యం సాధించగలమన్న విశ్వాసం సంపూర్ణంగా కలుగుతోంది. ఈ ప్రయాణంలో నాకు సహకరిస్తున్న వారికి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహిస్తున్న వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

♦ ♦

**మెజారిటీ ప్రజలు బాగుపడితేనే ఈ దేశం బాగుపడుతుంది. ప్రస్తుత వ్యవస్థ మార్పు కోరదు. యథాతథ స్థితి ఉండాలని కోరుకుంటుంది. ఈ దేశం బాగుపడటానికి అందరూ కలిసి రావాలి.**

# ఎంపీ నిధులతో దత్తత గ్రామ అభివృద్ధి: దేవేందర్‌గౌడ్



# House panel wants MPs' pay doubled, regular hike

Dipak.Dash@timesgroup.com

New Delhi: A parliamentary panel has recommended doubling the salary of law makers and also increasing pension of former MPs by almost 75%. The joint committee, which has submitted its recommendations to the government has also proposed an automatic pay revision mechanism for parliamentarians like that of pay commission for government employees.

Sources said the panel has made a total of around 60 recommendations. "The committee has reasoned that the last revision of MPs salary happened in 2010 and they don't get dearness allowance like government employees," said a government source.

At present, sitting MPs get monthly salary of Rs 50,000. The panel has also recommended that the daily allowance of Rs 2,000, which they get for attending the House during Parliament sessions should be increased substantially, sources said.

"The hike is overdue. Our daily expenses only for offering tea to visitors come to around Rs 1,000. Can we stop showing this little courtesy to electorates?" asked a sitting BJP lawmaker.

TOI has learnt that the panel headed by BJP MP Yogi Adityanath has recommended that former MPs should also be entitled for 20-25 free domestic air travel in a year and increase in pension from Rs ... 35,000 per month.

There is another recommendation that each MP should get an additional free air conditioned first class railway pass for their companion, such as private secretary. At present, only the MPs and their spouses are entitled for first class AC travel. Moreover, there is a proposal that the MPs should get an amount equal to first class rail ticket, which is informally known as pocket money. Parliamentarians now get allowance equivalent to fare of one second class AC ticket.

Sources said some the recommendations are exorbitant and all issues would be looked into before taking any decision.

## హైదరాబాద్-శ్రీశైలం రహదారి విస్తరణ నా కృషి ఫలితమే..

ఎంపీ దేవేందర్‌గౌడ్



# తెలంగాణ, ఏపీల్లో అసెంబ్లీ సీట్ల పెంపు సాధ్యం కాదు

రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

- అలాంటి ప్రతిపాదన మా వద్ద లేదు.. విభజన చట్టాన్ని సవరించినా పెంపు సాధ్యం కాదు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 సవరించకుండా అసెంబ్లీ సీట్లు పెంచలేం
- దేవేందర్‌గౌడ్ ప్రశ్నకు హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం సమాధానాలు
- 2026 తరువాతే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు అవకాశం

- వివరాలు 6లో

సాక్షి Thu, 28 July 2016 epaper.sakshi.com/c/12065348

...బాగుందని చెప్పారు. యూపీఏ ప్రభుత్వంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌తో ఇక్కడి సమస్యను వివరించానని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలానికి ఇక్కడి నుంచి రైలు మార్గం కాకుండా రోడ్డు మార్గమే ఉన్నందు వల్ల ఈ రోడ్డును జాతీయ రహదారిగా మార్చాలని తాను ప్రధాన మంత్రిని కోరానని చెప్పారు. ఈ రోడ్డు జాతీయ రహదారిగా మార్చితే దోర్నాల, ఆత్మకూరు లింక్ రోడ్లు కలుస్తాయని తాను వివరించడంతో వెంటనే ప్రధాన మంత్రి స్పందించి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి సీపీ జోషికి నిధులను మంజూరు చేయాలని ఆదేశించారని తెలిపారు. అప్పుడు రూ.270 కోట్లు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ దృష్ట్యా పనులు నిలిచిపోయాయన్నారు. అనంతరం ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో... వెంటనే తిరిగి ప్రధాని నరేంద్రమోడీకి, రవాణా మంత్రి నితిన్ గ... చేస్తున్నారని, అయితే ప్రమాదాలు జరిగే అవ... ఏర్పాటు చేయాలని కోరడంతో వారు ...చ్చారు. ఈ జాతీయ ...కోరినట్లు ఎంపీ ...

- చెరువుకున్న ఫీడర్ చానళ్ల సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక పంపా...
- ఆదర్శంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టాలి
- రాజ్యసభ సభ్యుడు టి. దేవేందర్‌గౌడ్



పంచాయతీ భవన నిర్మా...

మహేశ్వరం: రావిర్యాల పెద్ద చెరువు బాగుంటే చుట్టు పక్కల గ్రామాలలో తాగు, సాగు నీరు అందుతుండేదని రాజ్యసభ సభ్యుడు టి.దేవేందర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మహేశ్వరం మండలంలోని రావిర్యాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించడానికి వచ్చారు. ఒక ప్పు... చెరువులో నీరు కళకళాడుతుండేదంటూ పాత ... ప్రస్తుతం ఆ చెరువును ... అన్నారు.


# Centre rules out increase in assembly seats in AP, T

TIMES NEWS NETWORK

Hyderabad: Union minister of state for home affairs Hansraj Gangaram Ahir on Wednesday made it clear that it was not possible to increase the number of assembly seats in Andhra Pradesh and Telangana without amending the Constitution.

In a written reply in the Rajya Sabha to TDP member ...vender Goud, he said ... is no proposal ... government ... the number of ... states. Since ...

# ప్రధానికి ఎంపీ దేవేందర్ గౌడ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రధాని నరేంద్రమోడికి టీడీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు టి. దేవేందర్‌గౌడ్ శనివారం లేఖ రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా అమలయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పిల్లలు పాఠశాలలో చేరడానికి మార్గం ఏర్పడిందని, ఈ పథకం అమలు... ఈ విషయాన్ని తాను స్వయంగా ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు... అవకాశం తనకు దక్కిందన్నారు. ... తీసుకోవాలని ఆయన కోరారు.

# నియోజకవర్గాల సంఖ్య పెంపు కుదరదు

విభజన చట్టం సవరణ వల్లా సాధ్యం కాదని కేంద్రం వెల్లడి



మన తెలంగాణ/న్యూఢిల్లీ: ఇరు తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు సాధ్యం కాదని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. ...

# 'రాజకీయాలకతీతంగా గ్రామాలాభివృద్ధికి సహకరించాలి'



మహేశ్వరం : గ్రామాలన్నీ బాగుపడాలనే సంకల్పం ప్రజల్లో వచ్చి రాజకీయాలకతీతంగా ఎన్ని నిధులైనా కేటాయించి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ హోంమంత్రి , రాజ్యసభ ... ఎంపీ దేవేందర్‌గౌడ్ ...

...జిల్లాల లక్ష్మయ్య ... అభివృద్ధికి ఎనలేని నిధులు ఇచ్చి ఆ... ...గౌడ్‌ను మేలు మరువలేమన్నారు. వీకర్‌సెక్ష... కాలనీకి కోట్ల రూపాయల మంజూరు చేసి ఉన్నత...గా మార్చిందన్నారు. రావిర్యాలలోని ఎస్సీ ... ...లు కేటాయించాలని ఎంపీకి ... పంచాయతీ భవన...

# రాజ్యసభ సభ్యునిగా

2012–18 మధ్య నేను ఆరేళ్లపాటు రాజ్యసభ సభ్యునిగా ఉన్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేశాను. రైల్వేలకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చాం. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అంశాలతోపాటు ప్రజలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సభలో వివిధ పార్లమెంటరీ విధానాలలో లేవనెత్తి ప్రభుత్వం స్పందించేందుకు కృషి చేశాను. ఓ దశలో నన్ను డిప్యూటీ స్పీకర్ పదవిని చేపట్టమని అధికార పార్టీ వారు ప్రతిపాదించారు. కానీ, నేను ఆ పదవిని స్వీకరించలేదు. అయితే, ప్యానెల్ స్పీకర్‌గా కొంతకాలం ఉన్నాను. నేను రాజ్యసభ సభ్యునిగా ఉన్నప్పుడే తెలంగాణ అంశం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. రాజ్యసభలో నేను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ఆయా సందర్భాలలో స్పష్టంగా వివరించగలిగాను. సభ బయట కూడా గట్టిగా మాట్లాడ గలిగాను. నేను రాజ్యసభ సభ్యునిగా ఉండగానే తెలంగాణ బిల్లు ఆమోదం పొందడం వ్యక్తిగతంగా నాకు తృప్తినిచ్చే అంశం. ఇక కొన్ని అంశాల పరిష్కారానికి ప్రధానమంత్రి గారిని, కొంతమంది కేంద్ర మంత్రులను వ్యక్తిగతంగా కలిసి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకొన్నాను. అటువంటి వాటిల్లో శ్రీశైలం జాతీయ రహదారి అంశం ఒకటి. నాడు దేశ ప్రధానిగా ఉన్న డాక్టర్ మన్మోహన్ సింగ్ గారిని కలిసి శ్రీశైలం రహదారిని జాతీయ రహదారిగా మార్చవలసిన ఆవశ్యకతను వివరించడం జరిగింది. అందుకు సంబంధించి నేను ఇచ్చిన విజ్ఞాపన పత్రంపై ఆయన సానుకూలంగా స్పందించి అనుమతి మంజూరు చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీశైలం జాతీయ రహదారి ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి అయింది. రాజ్యసభ సభ్యునిగా ఉన్న ఆరేళ్లల్లో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నా శక్తి మేరకు కృషి చేశాను. నాకు కేటాయించిన ఎంపీ నిధులను పూర్తిగా అభివృద్ధి పనులకే వినియోగించాను.

♦ ♦


కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు
దేవేందర్‌గౌడ్ చేతుల మీదుగా నిధుల మంజూరు ఉత్తర్వులను అందుకుంటున్న కూతాడి నర్సింహ తదితరులు
క్లిష్టపరిస్థితులను
'శాసనసభ ప్రసంగాలు' పుస్తకావిష్కరణలో రోశయ్య
స్వీయ చరిత్రల ద్వారా వెలుగులోకి విశేషాలు
'మై జర్నీ' పుస్తకావిష్కరణ సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్య
VP releases coffee-table book on Devender Goud
EXPRESS NEWS SERVICE
కాలకతీతంగా గ్రామాలాభివృద్ధికి సహకరించాలి'
ప్రజాస్వామ్యం
నియంతృత్వానికి దారితీస్తున్న
రాజ్యసభ సభ్యుడు దేవేందర్‌గౌడ్
వ్యవస్థలను బలోపేతం చేయాలి
రాజ్యసభ సభ్యుడు దేవేందర్‌గౌడ్

# స్ఫూర్తిదాయక ప్రస్థానం

తెలుగునాట పరిచయం అవసరం లేని సమకాలీన రాజకీయ నాయకుల్లో శ్రీ దేవేందర్‌గౌడ్ ఒకరు. శ్రీ దేవేందర్ గౌడ్ తొలుత రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాజకీయ జీవితం ప్రారంభించారు. రాష్ట్ర జడ్పీచైర్మన్‌ల కన్వీనర్‌గా, 3 పర్యాయాలు శాసనసభ్యులుగా, 10 ఏళ్ల పాటు క్యాబినెట్ మంత్రిగా, తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు నవ తెలంగాణపార్టీ సారధిగా, రాజ్యసభ సభ్యులుగా శ్రీ దేవేందర్ గౌడ్ రాజకీయాలలో తనదైన ముద్రను బలంగా వేశారు.

నిర్భీతికి, నిష్కర్షకు, నిజాయితీకి, నిబద్ధతకు మారు పేరు శ్రీ దేవేందర్‌గౌడ్. సమాజహితం కొరకు నిరంతరం తపించే వ్యక్తిగా, దేశభక్తికి నిలువెత్తు సంతకంగా నిలుస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్ మార్చి 18, 1953న రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, తుక్కుగూడ గ్రామంలో శ్రీ సాయన్న గౌడ్, శ్రీమతి సత్తెమ్మ దంపతులకు జన్మించారు. తుక్కుగూడలో ప్రాథమిక విద్య తర్వాత హైదరాబాద్‌లో చదువును కొనసాగించిన శ్రీ దేవేందర్ గౌడ్ ధర్మవంత్ కాలేజీ ప్రెసిడెంట్‌గా విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని 'బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్' నుంచి పట్టా పుచ్చుకున్నారు. చిన్నతనం నుండే సామాజిక సమస్యలపై లోతైన అధ్యయనంతో అవగాహన పెంచుకున్న శ్రీ దేవేందర్ గౌడ్ మంచి వక్తగా, మేధావిగా పేరుతెచ్చుకున్నారు.

**చిన్నతనం నుండే సామాజిక సమస్యలపై లోతైన అధ్యయనంతో అవగాహన పెంచుకున్న శ్రీ దేవేందర్ గౌడ్ మంచి వక్తగా, మేధావిగా పేరుతెచ్చుకున్నారు.**

కాలేజీ చదువు, వివాహం తర్వాత కొద్దికాలం వ్యాపార రంగంపై దృష్టిపెట్టారు. 1982లో ప్రముఖ సినీనటులు శ్రీ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం

పార్టీలో చేరారు. శ్రీ ఎన్టీరామారావు ప్రోత్సాహంతో 1988లో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పోటీచేసే అవకాశం లభించడం దేవేందర్ గౌడ్ రాజకీయ జీవితంలో కీలకమైన మలుపు. రంగారెడ్డి జడ్పీ చైర్మన్‌గా గెలిచిన తర్వాత రాష్ట్ర జడ్పీచైర్మన్ల కన్వీనర్ ఎంపికై స్థానిక సంస్థల నిధులు, విధులు; స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలు, గౌరవం కోసం ఆనాడు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారు.

రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూనే శ్రీ దేవేందర్ గౌడ్ కుటుంబానికి తగిన సమయాన్ని కేటాయించి తన ముగ్గురు మగ పిల్లలను ఉన్నత చదువులు చదివించి తదుపరి వారి వివాహాలు నిర్వహించారు. కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చే శ్రీ దేవేందర్ గౌడ్ ముఖ్యమైన సంప్రదాయ పండుగలను, వేడుకలను సోదరులు, తోబుట్టువుల కుటుంబ సభ్యులందరితో కలిసి స్వగ్రామంలో జరుపుకోవడం ఆనవాయితీగా చేసుకొన్నారు.

శ్రీ దేవేందర్ గౌడ్ 1994, 1999, 2004లలో వరుసగా 3 సార్లు శాసనసభ్యునిగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఎన్టీఆర్ మరియు చంద్రబాబు నాయుడు గార్ల క్యాబినెట్‌లలో వెనుకబడిన కులాల సంక్షేమం, ప్రొహిబిషన్-ఎక్సైజ్, కోఆపరేటివ్; రెవెన్యూ మరియు పునరావాసం; హోం మరియు సినిమాటోగ్రఫీ శాఖలను 10 సంవత్సరాల పాటు సమర్థవంతంగా నిర్వహించారు. ఆ సమయంలో పలు క్యాబినెట్ సబ్ కమిటీలకు చైర్మన్‌గా, సభ్యునిగా ఉన్నారు. ముఖ్యంగా పరిపాలన సంస్కరణల కమిటీకి అధ్యక్షునిగా ఉండి, పరిపాలనలో అనేక సంస్కరణలకు మార్పులకు నాంది పలికారు. దేశ విదేశాలలో పర్యటించి అక్కడి పాలనా విధానాలను, వ్యవస్థల పనితీరును అధ్యయనం చేసి.. స్థానిక పరిస్థితులకు తగినట్లుగా రాష్ట్రంలో అమలు చేయడంలో కీలకపాత్ర వహించారు.

**పరిపాలన సంస్కరణల కమిటీకి అధ్యక్షునిగా ఉండి, పరిపాలనలో అనేక సంస్కరణలకు మార్పులకు నాంది పలికారు.**

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా పార్టీ విధానాలు, ప్రణాళికల రూపకల్పనలో, పార్టీ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.

2004-2009 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ లీడర్‌గా వ్యవహరించారు. అనేక ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తి అందరి మన్ననలను పొందారు. ఆ సమయంలో శ్రీ దేవేందర్ గౌడ్ చేపట్టిన గోదావరి జలసాధనయాత్ర, బాబ్లీ ఉద్యమం, బడుగువర్గాల సంక్షేమయాత్ర, పేదలకు ఇండ్ల స్థలాల పోరాటం మొదలైన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో మైలు రాళ్లుగా నిలిచాయి.

నాడు ప్రజాభీష్టానికి అనుగుణంగా **'నవ తెలంగాణ పార్టీ'** ఏర్పాటు చేశారు. ప్రజల్లోకి

వెళ్లి వివిధ వర్గాల ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు కావాల్సిన ప్రాధాన్యతను జాతీయ నేతలకు వివరించి ఏకాభిప్రాయ సాధన కోసం కృషి చేసి.. అంతిమంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. పీఆర్పీలో ఎన్.టి.పి. విలీనం తర్వాత 2009లో జరిగిన ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవించి.. తనయొక్క ఆశయం నెరవేరడానికి తిరిగి సొంత పార్టీ టీడీపీలో చేరారు.

తన ప్రజాప్రస్థానంలో శ్రీ దేవేందర్ గౌడ్ అనేక సందర్భాలలో అధికారికంగా, పార్టీపరంగా జాతీయ, అంతర్జాతీయ నేతలను కలుసుకొన్నారు. అనేక అంశాలపై తమ అభిప్రాయాలను పరస్పరం పంచుకొన్నారు.

**'2012 మే'** లో శ్రీ దేవేందర్ గౌడ్ రాజ్యసభకు ఎన్నికై 2018 ఏప్రిల్ వరకూ కొనసాగారు. 6 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యునిగా ఉన్న ఆయన పలు పార్లమెంటరీ కమిటీలలో మెంబర్‌గా ఉన్నారు. పార్లమెంట్ సభ్యునిగా తన ఎంపీల్యాడ్స్ నిధులను వివిధ అభివృద్ధి, ప్రజాపయోగ కార్యక్రమాలకు వినియోగించారు.

**'దేవేంద్ర ఫౌండేషన్' ఆధ్వర్యంలో తుక్కుగూడలో అన్ని మౌలిక సదు-పాయాలతో కూడిన ఒక స్కూల్‌ను ఏర్పాటుచేసి విజయవంతంగా గత దశాబ్దానికి పైగా నిర్వహిస్తున్నారు.**

## దేవేంద్ర ఫౌండేషన్ ఏర్పాటు

ఒకవైపు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూనే మరోవైపు స్వచ్ఛంద సామాజిక కార్యక్రమాలను చేపట్టారు. 'దేవేంద్ర ఫౌండేషన్' ఆధ్వర్యంలో తుక్కుగూడలో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఒక స్కూల్‌ను ఏర్పాటుచేసి విజయవంతంగా గత దశాబ్దానికి పైగా నిర్వహిస్తున్నారు. 1450 మంది విద్యార్థులు చదువుకుంటున్న దేవేంద్ర విద్యాలయలో 3వ వంతు విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పుస్తకాలు, దుస్తులు, స్కాలర్‌షిప్‌లు మొదలైనవి అందిస్తున్నారు.

### 'బిసిసిఇ'

వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, చైతన్యం, ఐకమత్యంతో వారిని సాధికారులుగా చేయాలన్న లక్ష్యంతో శ్రీ దేవేందర్ గౌడ్ వెనుకబడిన వర్గాల సాధికారిత సంస్థ **'బిసిసిఇ'** ను 2015లో ఏర్పాటు చేశారు. బిసిసిఇ వేదికగా సమాజంలోని వెనుకబడిన కులాలవారు తమ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించడానికి జాతీయస్థాయిలో సెమినార్‌ల నిర్వహణకు శ్రీ దేవేందర్ గౌడ్ చొరవ చూపుతున్నారు.

అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. అసెంబ్లీలో అయినా, బహిరంగ వేదికల మీద అయినా శ్రీ దేవేందర్ గౌడ్ ప్రసంగాలు ప్రజా సమస్యలతో ముడిపడి గంభీరంగా, సూటిగా, స్పష్టంగా అనర్గళంగా సాగుతాయి. శ్రీ దేవేందర్ గౌడ్ స్పృశించని ప్రజా సమస్యలేదు. 9 ఏళ్లపాటు మంత్రిగా పనిచేసిన కాలంలో మరియు 5 ఏళ్లపాటు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అసెంబ్లీలో చేసిన కీలక ఉపన్యాసాలను సంకలనం చేసి పుస్తకాలుగా వెలువరించారు.

శ్రీ దేవేందర్ గౌడ్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్నప్పుడు 2004-09 మధ్యకాలంలో చేసిన ఉద్యమాలను, వాటి నేపథ్యాలను అక్షరబద్ధం చేసి **'ఉద్యమబాట'** పుస్తకరూపంగా వెలువరించారు. తన జీవితంలోని ముఖ్య ఘట్టాలతో సంక్షిప్తంగా రాసిన పిక్టోరియల్ ఆటో బయోగ్రఫీ **'మై జర్నీ'** పుస్తకాన్ని నాటి ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. నాలుగు దశాబ్ధాలుగా సాగుతున్న శ్రీ దేవేందర్ గౌడ్ సుదీర్ఘ రాజకీయ జీవితం నిత్యపరిణామ శీలం. రంగారెడ్డిజిల్లా నుండి మొదలైన ఆయన రాజకీయ జీవితం ఢిల్లీ వరకు విస్తరించింది. ఎక్కడా రాజీపడని స్వభావంతో, నమ్మిన సిద్ధాంతాల్ని, విధానాల్ని ఎన్ని కష్టాలు ఎదురైనా ముందుకు తీసుకెళ్లే ధీరత్వం శ్రీ దేవేందర్ గౌడ్ సొంతం.

**చిన్నతనం నుండే సామాజిక సమస్యలపై లోతైన అధ్యయనంతో అవగాహన పెంచుకున్న శ్రీ దేవేందర్ గౌడ్ మంచి వక్తగా, మేధావిగా పేరుతెచ్చుకున్నారు.**

అన్ని మతాల సారం మానవీయతేనని భావించే శ్రీ దేవేందర్ గౌడ్ దేశ విదేశాలలోని పలు పుణ్యక్షేత్రాలను, ఆధ్యాత్మిక కేంద్రాలను దర్శించి మతాల ప్రభోదాలలోని పరమార్థాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నం చేశారు.

రాజకీయ జీవితంలో, వ్యక్తిగత జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా, ఆరోగ్యం ఇబ్బందిపెట్టినా.. మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగుతూ.. భావితరాల వారికి స్ఫూర్తిని అందించే ఉద్దేశంతో శ్రీ దేవేందర్ గౌడ్ సామాజిక చైతన్యం పెంచే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

♦ ♦

# ప్రముఖులకు రాసిన లేఖలు

**T. DEVENDER GOUD, M.P.**

Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Railways
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-2335017
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com


**తేది: 10.07.2015**

**గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు గారికి,**
**నమస్కారం!**

ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు, 2004 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆనాడు జలయజ్ఞం పేరుతో ఇష్టానుసారంగా కొన్ని సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిన సందర్భంలో.. తెలంగాణ వరప్రదాయని 'ప్రాణహిత–చేవెళ్ల' ప్రాజెక్టును తక్షణం చేపట్టాలని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మేము డిమాండ్ చేశాం. ఈ అంశంపై యావత్ తెలంగాణ సమాజం ఏకమై.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు సందర్భాలలో గట్టిగా ఒత్తిడి తెచ్చిన విషయం మీకు విదితమే.

వెనుకబడిన తెలంగాణ సస్యశ్యామలం కావాలంటే.. 'ప్రాణహిత–చేవెళ్ల' ప్రాజెక్టు చేపట్టాలని, జాతీయ హెూదా సాధించాలని ఆనాడు అనేక మంది నాయకులు, మేధావులు, ఇంజనీరింగ్ నిపుణులు చర్చలు, సమావేశాలు నిర్వహించారు. అప్పటి అసెంబ్లీలో పలుమార్లు పార్టీ తరపున నేను, మరికొంత మంది సభ్యులం గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీశాము. 'ప్రాణహిత–చేవెళ్ల' ను చేపట్టి తీరాలని కోరుతూ.. అందుకు గల కారణాలను, ప్రాజెక్టు ఆవశ్యకతను తెలియజెప్పాము. ప్రత్యేకంగా **ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, హైదరాబాద్,** చొరవ తీసుకొని.. అన్ని రాజకీయపార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాజెక్టు ప్రయోజనాలపై సమగ్ర సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. రాజకీయపార్టీలు, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు చేసిన కృషి మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

అయినప్పటికీ ఆనాటి ప్రభుత్వం 'ప్రాణహిత–చేవెళ్ల' ప్రాజెక్టు చేపట్టకుండా మీనవేషాలు లెక్కబెడుతున్న నేపథ్యంలో.. ప్రజల ఆకాంక్ష మేరకు.. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. ప్రాజెక్టు సాధించడం కోసం.. **'గోదావరి జలసాధన యాత్ర'** పేరుతో నేను.. నా సహచర పార్టీ నాయకులతో కలిసి ఫిబ్రవరి 27, 2006న ఆదిలాబాద్ నుంచి పాదయాత్ర చేపట్టాం. దాదాపు 500 కి.మీటర్లు 21 రోజులపాటు నడుస్తూ ప్రజలను కలుసుకొని.. ప్రాజెక్టు అవసరాన్ని తెలియజెపుతూ 20 మార్చి 2006న హైదరాబాద్‌కు చేరుకొన్నాం. అన్ని అంశాలతో ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని అందించాం. ఆనాటి మా పాదయాత్రలో నాతోపాటు పాల్గొన్న నాయకులు కొందరు ప్రస్తుతం మీ పార్టీలో; క్యాబినెట్‌లో ఉన్నారు. ఇదంతా చరిత్ర!

తెలంగాణ ప్రజల మనోభావాలను గమనించిన ఆనాటి ప్రభుత్వం కదిలింది. 'ప్రాణహిత–చేవెళ్ల' ను రూ. 38,500 కోట్ల అంచనాలతో 160 టీఎంసీల సామర్థ్యంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరుతోపాటు గ్రామీణ ప్రజల; జంటనగరాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా ప్రాజెక్టుకు రూపకల్పన చేసి 2007వ సంవత్సరంలో శంకుస్థాపన చేసింది. తదుపరి, మొత్తం ప్రాజెక్టును పలు ప్యాకేజీలుగా విభజించి, బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టడం జరిగింది. ఒక అంచనా ప్రకారం ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుకు దాదాపు వేల కోట్ల నిధులు ఖర్చయ్యాయి. అయితే జలయజ్ఞంలో ఏ విధంగానైతే అవినీతి జరిగిందో, ఈ ప్రాజెక్టు పనుల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంది. అందుకు బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టి దుర్వినియోగం అయిన ప్రజా ధనాన్ని తిరిగి రాబట్టాల్సిన బాధ్యత కూడా మీపైన ఉన్నదని తెలియజేస్తున్నాను.

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Railways
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-233501
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com



జాతీయ ప్రాజెక్టుగా 'ప్రాణహిత-చేవెళ్ల' ను కేంద్రం ప్రకటిస్తే.. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారం కాకుండా 90% నిధులను కేంద్రమే భరిస్తుంది కనుక.. నేను, నాతోపాటు మరికొంత మంది తెలంగాణకు చెందిన గౌరవ పార్లమెంట్ సభ్యులం పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాం. జాతీయ ప్రాజెక్టుగా 'ప్రాణహిత-చేవెళ్ల' ను ప్రకటించాల్సిన ఆవశ్యకతను కేంద్రానికి వివరించాము. మీడియా ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించింది. ఆ విధంగా, అందరి కృషి ఫలితంగా 'ప్రాణహిత-చేవెళ్ల' కు జాతీయ ప్రాజెక్టు హోదా ప్రకటించడానికి కేంద్రం సంసిద్ధంగా ఉంది. నేడోరేపో ఆ ప్రకటన వస్తుందనుకుంటున్నాము.

కాగా, మీరు అధికారంలోకి వచ్చాక.. 'ప్రాణహిత-చేవెళ్ల' ప్రాజెక్టు పనులు మరింత వేగంగా జరిగి, ఏర్పరుచుకొన్న లక్ష్యాన్ని సాధించి, ఆదిలాబాద్‌తో సహా మొత్తం 6 జిల్లాల రైతాంగం కలలు సాకారం అవుతాయని భావిస్తున్న నేపథ్యంలో.. నిర్మాణంలో వున్న ప్రాజెక్టుల్ని రీ ఇంజరీరింగ్ చేస్తామని మీరు ఇస్తున్న ప్రకటనలు మీడియాలో చూసి ఆశ్చర్యం కలిగింది.

తెలంగాణకు గుండెకాయలాంటిదని అభివర్ణిస్తున్న 'ప్రాణహిత-చేవెళ్ల' డిజైన్ మార్పు చేసి.. ప్రాజెక్టును కుదించడం.. అందుకు మహారాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తున్న అభ్యంతరాలను సాకుగా చూపడం సమంజసంగా లేదు. ఈ ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే ప్రాంతం 5 వేల ఎకరాలను మించదని, అదికూడా వ్యవసాయ యోగ్యమైన భూములు కావన్న విషయం మీ దృష్టికి రాకపోవడం దురదృష్టకరం. పైగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి అయిన హన్సరాజ్ గంగారామ్ అహిర్.. ఈ ప్రాజెక్టు వల్ల ఇరు ప్రాంతాల ప్రయోజనాలు నెరవేరతాయంటూ స్వయంగా తమ ముఖ్యమంత్రి శ్రీ దేవేంద ఫడ్నవీస్‌కు లేఖ రాసినట్లు మీడియాలో వచ్చిన విషయాన్ని మీరు పరిగణనలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

'ప్రాణహిత-చేవెళ్ల' ప్రాజెక్టును కుదించడం వల్ల, ప్రాజెక్టుకు 'జాతీయ హోదా' లభించడం కష్టమవుతుంది. రాష్ట్ర ఖజానాపై అనవసర భారం పడుతుంది. ఈ నేపథ్యంలో.. మీరు ప్రాజెక్టు డిజైన్ మార్పుపై పునరాలోచన చేయండి. ఒరిజనల్ ప్రాజెక్టుకు సంబంధించి డిజైన్, మెటార్ల ఎంపిక.. ఇతరత్ర విషయాల్లో జరిగిన పొరపాట్లను, అవినీతిని సరిచేయించండి. కాని ప్రాజెక్టును కుదించకండి.. మార్పు చేయకండి. మీ పార్టీ నేతలు విమర్శిస్తున్నట్లు ఇది దుష్ప్రచారం కాదు. మంచి సలహా, సూచన మాత్రమే.

రాజకీయ నాయకులు, పార్టీలే కాకుండా సాగునీటి రంగ నిపుణులు సైతం చేస్తున్న విజ్ఞప్తులను విజ్ఞతతో స్వీకరించి.. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయం తీసుకొంటారని, అందర్నీ కలుపుకొని కేంద్రానికి నివేదించి సత్వరం ఈ ప్రాజెక్టుకు కేంద్రంచే జాతీయ హోదా ప్రకటించేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు

(టి. దేవేందర్ గౌడ్)

**T. DEVENDER GOUD**
MEMBER OF PARLIAMENT (RS)

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad-500034, Telangana
Ph.: 040-23356565, 23355555
Fax : 040-23350179 Mobile : 09848725244

తేది: 26.03.2016.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు
గౌ॥ ముఖ్యమంత్రి
తెలంగాణ రాష్ట్రం,
హైదరాబాద్.

మిత్రమా,

ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణారాష్ట్రం ఏర్పాటై 20 నెలలు దాటిన సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై నా ఆలోచనలను, అభిప్రాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. ఎంతోకాలంగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దగాపడిన తెలంగాణలో పేద బడుగుబలహీన వర్గాల ప్రజలు ఎన్నో కష్టనష్టాలు అనుభవించారు. పలు విధాలుగా అణచివేతకు, వివక్షకు గురై, బానిసత్వపు సంకెళ్లతో తాము చేయని తప్పులకు వారు శిక్షలు అనుభవించారు.

గతపాలకుల అలసత్వం, చోటుచేసుకున్న ప్రంపంచీకరణ కారణంగా తెలంగాణ ఎన్నో విధ్వంసాలకు గురయింది. వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. రైతులు పెద్దసంఖ్యలో ఆత్మహత్యలు చేసుకొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు తమ వృత్తుల్ని కోల్పోయారు, నిర్వాసితులయ్యారు. ఉపాధి అవకాశాలు లేక లక్షలాది మంది పొట్ట చేత్తోపట్టుకొని వలసలు పోయారు. కొందరు తినడానికి తిండికి నోచుకోక ఆకలిచావులకు గురయ్యారు. బాహ్య ప్రపంచానికి తెలియని అనేక అన్యాయాలు జరిగాయి. **'ప్రత్యేక తెలంగాణ'** కావాలన్న చిరకాల ఆకాంక్ష అందరిలో బలంగా వ్యక్తమై తెలంగాణ ఉద్యమం కుల, మత, వర్గాలకు అతీతంగా ఉవ్వెత్తున లేచి మహోద్యమ రూపం దాల్చింది. వివిధ రకాలుగా, ప్రజలు అనేక రూపాల్లో సుధీర్ఘ పోరాటాలు చేశారు. లక్ష్యసాధన కొరకు ధన, మాన,ప్రాణాలు పణంగా పెట్టారు. ఆ క్రమంలో వేలాదిమంది ప్రాణాలు లెక్కచేయక ప్రాణార్పణాలు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయడానికి ఎన్నో కుతంత్రాలు జరిగాయి. అయినా ప్రజా చైతన్యమే దానిని కాపాడింది, ముందుకు తీసుకు వెళ్లింది. ఆ విధంగా, ఎంతోమంది మహనీయులు అనేక సంవత్సరాలుగా సాగించిన పోరాటాలు, చేసిన త్యాగఫలాల ఫలితంగా 'తెలంగాణ' వచ్చింది. తెలుగుప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడినాక.. రెండు ప్రాంతాల్లో అభివృద్ధి సజావుగా, వేగంగా జరుగుతుందని, అధికార వికేంద్రీకరణ జరిగి అధికార యంత్రాంగం ప్రజలకు చేరువై, ప్రజల భాగస్వామ్యంతో, ప్రజాస్వామ్యయుతంగా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశించాము.

అభివృద్ధికి ఇప్పుడు ఎన్నో సానుకూల అంశాలున్నాయి. మనకు అందుబాటులోకి వచ్చిన ఆర్థిక వనరుల్ని, ఆధునిక యంత్రాలు, పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని, మానవ వనరుల్ని ప్రపంచంలో ప్రస్థుతం మనకు అనుకూల పరిస్థితుల్ని సమర్ధవంతంగా, ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకొని పేదరికాన్ని తగ్గించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే అవకాశం ఉంది. అయితే అందుకు బలమైన సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg, New Delhi-110001 Ph.: 011-23381063
E-mail : devendergoudtulla@gmail.com / dgmp.leadertdprs@gmail.com

**T. DEVENDER GOUD**
MEMBER OF PARLIAMENT (RS)

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad-500034, Telangana
Ph.: 040-23356565, 23355555
Fax : 040-23350179 Mobile : 09848725244

//2//

వికేంద్రీకరణ అవసరం. అలాగే, పరిపాలనలో వివక్షకు తావులేకుండా కుల,మతాలకు అతీతంగా ప్రజాస్వామ్యయుతంగా మానవీయకోణంతో పాలన కొనసాగించాలి. తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొన్న విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ఉపాధ్యాయులు, మేధావులు, ఇతరుల్ని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యుల్ని చేయగలగాలి. ఒక వ్యక్తికి అన్ని విషయాలు  తెలియడం సాధ్యం కాదు. అది సహజం కూడా!. వివిధ రంగాలలో ఉన్న అనుభవజ్ఞులు, నిపుణులు, సమర్థులకు పూర్తి స్వేచ్ఛనిస్తూ వారికి పనిచేసే వాతావరణాన్ని కలుగజేయాలి. అందరి సలహాలు, సూచనలు, శక్తియుక్తులు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడాలి.

మన ప్రాతినిధ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ఫలితాలు ప్రజల ఆకాంక్షలకు సరియైన వ్యక్తీకరణగా భావించలేము. ఎన్నికల ఆధారిత ప్రజాస్వామ్యంలో ఎన్నో పరిమితులు, లోటుపాట్లు ఉన్నాయి. ఎన్నికల విజయం సాధించాం కనుక.. ఇష్టానుసారంగా ఏ పని చేయడానికైనా ప్రజల అంగీకారం లభించినట్లేనని భావించడం పొరపాటు. ఇంతవరకు జరిగిన ఎన్నికలను పరిశీలించినట్లయితే సగటున 50% నుంచి 60% మంది ప్రజలే ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. అందులో సగం మంది వేసే ఓట్లతోనే విజేతలను ప్రకటించడం జరుగుతున్నది. రమారమి సగం మంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మిగతావారు ఎన్నికల ప్రక్రియలో పాలుపంచుకోక పోవడం వల్ల వారి అభిప్రాయాలు వ్యక్తం కావడం లేదు. ఇది కేవలం ఏ ఒక్క పార్టీకో కాదు. మొత్తం వ్యవస్థకు అద్దం పడుతుంది. కనుక, మెజారిటీ ప్రతినిధులు ఏర్పాటుచేసే ప్రభుత్వంలో సార్వభౌమాధికారులైన ప్రజల సంపూర్ణ భాగస్వామ్యం ఉండటం లేదు. ఈ వాస్తవాన్ని గ్రహించాలి. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏ వ్యవస్థకూడా పరిపూర్ణంగా ఉండకపోవచ్చు. కాని, దానిని ప్రజలకు ఉపయోగపడేవిధంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా సరిచేసుకోవడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలి. అంతేతప్ప.. వ్యవస్థలోని లొసుగుల్ని ఆసరాగా చేసుకొని అధికారం సుస్థిరం చేసుకోవడానికి ఎవరు చేసినా అది దుష్ట సంప్రదాయం అవుతుంది. ప్రభుత్వం ఖర్చుచేసే ప్రతి పైసా ప్రజల నుండి పన్నుల రూపేణా వసూలు చేసేదే. 5 సంవత్సరాల కాలానికి మాత్రమే ప్రజాప్రతినిధిగా ఉండే అవకాశాన్ని ప్రజలు ఇచ్చారు. పెరుగుతున్న వనరులు ప్రజలకు సంపూర్ణంగా ఉపయోగపడేందుకు ప్రజాధనానికి ధర్మకర్తగా వ్యవహరిస్తూ ప్రణాళికాబద్ధంగా అవినీతికి తావులేకుండా వినియోగిస్తే అభివృద్ధి సాధ్యపడుతుంది.

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలతోపాటు రాజ్యాంగం అప్పజెప్పిన బాధ్యతల్ని సక్రమంగా, నిజాయితీగా నిర్వహించి కులాలకు, మతాలకు అతీతంగా నిష్పక్షపాతంగా ప్రజాస్వామ్యయుతంగా అవినీతిరహిత పరిపాలన సాగాలి. ప్రజాస్వామ్యం పేరుతో వ్యక్తి, వ్యక్తుల చుట్టూ తిరిగే వ్యవస్థ నియంతృత్వానికి దారితీస్తుంది. ఇది చరిత్ర చెప్పే సత్యం. అంశాలన్నింటిని పరిశీలించి మీ విధానాలను పున:సమీక్షించుకొని ప్రజల ఆకాంక్షల మేరకు మసులుకుంటారని ఆశిస్తున్నాను.

(టి. దేవేందర్ గౌడ్)

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg, New Delhi-110001 Ph.: 011-23381063
E-mail : devendergoudtulla@gmail.com / dgmp.leadertdprs@gmail.com

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Railways
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244
# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

D.O. Lr.No.DG/MP(RS)/40/2016,Date:11.07.2016.

**Dear Shri K. Chandra Sekhar Rao Garu,**

It is very heartening to know, that the Telangana Govt has decided to put up a 125ft Grand statue of Dr. B.R. Ambedkar at NTR gardens near Hussain Sagar to commemorate his 125th Birthday. No doubt, it would become a major Land Mark in Hyderabad city.

We all know, Dr. B.R. Ambedkar was a great patriot and architect of Indian constitution. His efforts and foresight to safeguard the interests of the deprived and marginalized sections of the society were responsible for making India, a great Nation of 'unity in diversity'. His contribution in various fields is invaluable. Telangana is indebted to Dr. Ambedkar, as his foresight to keep the power to form the new states with the centre clearly paved the way to create a separate Telangana state. Dr. Ambedkar's thoughts and philosophy are fully reflected in his books, letters and other forms of literature. So, it is very important to spread his ideology to propagate social justice, equality, equal opportunities and strengthen the democratic institutions for which he propagated in his life time.

Hence, I suggest you that, at the venue, where Dr. Ambedkar's Grand Statue is to be put up, a knowledge centre should be established with books, CDs, other related literature. It may help the public and future generations to know and imbibe his ideology to strengthen the democratic Institutions. I want to contribute Rs.50.00 lakhs from my MPLADS funds to Government to setup 'Ambedkar knowledge centre'.

I hope, you will consider my request and oblige.

**With warm regards,**

Yours sincerely,

**(T.DEVENDER GOUD)**

**Shri K. Chandra Sekhar Rao Garu,**
Hon'ble Chief Minister,
Govt. of Telangana,
Secretariat,
Hyderabad.

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member
- Standing Committee on Rural Development
- Consultative Committee for Ministry of Home Affairs
- Committee on Ethics
- Committee on Rules
- Business Advisory Committee
- General Purpose Committee

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

D.O. Lr.No.DG/MP(RS)/84/2016,Date: 22.12.2016.

**Dear Shri Manoj Sinha Ji,**

**Sub:** Request for creation of new postal civil sub divisions at Warangal and Karimnagar in Telangana State.

***

I would like to bring to your kind notice, that I have received representation from Mr. Suribabu Kola, General Secretary, Bhartiya Postal Civil Wing Non-Gazetted Employees Union, Hyderabad., requesting for creation of new postal sub divisions at Warangal and Karimnagar consequent upon formation of new state of Telangana. The present postal sub division located at Hyderabad has to look after the engineering works of entire Telangana state by which quality as well as quantity of work will be hampered and public money spending on travelling expenses which can be avoided by creation of new postal civil sub divisions at Warangal and Karimnagar. The works expected to be cropped up on recent announcement of 21 new districts (total 31 districts) and expecting upcoming project works and infrastructural works consequent on introduction of new postal payment banks can be dealt easily with the introductions of these new offices.

I shall be grateful if the Hon'ble Minister could kindly intervene in the matter and do the needful.

With regards,

Yours sincerely,

**(T. DEVENDER GOUD)**

To
**Shri Manoj Sinha Ji,**
Minister for Telecommunications,
Govt. of India,
New Delhi.

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Rural Development
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com


లెటర్ నెం.10/2017/DG/MP(RS) తేది:12.01.2017

**గౌరవ ముఖ్యమంత్రి వర్యులు,**
తెలంగాణ ప్రభుత్వం,
హైదరాబాద్ గారికి,

అనేక ప్రజా ఉద్యమాలతో, ఎంతోమంది అసమాన త్యాగాలతో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అధికార యంత్రాంగాన్ని వికేంద్రీకరించి నిరంతర పర్యవేక్షణతో జవాబుదారీ తనాన్ని పెంచి ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలనే సదుద్దేశంతో పునర్వ్యవస్థీకరణ ద్వారా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారు. అయితే, జిల్లాల ఏర్పాటు చేసిన విధానానికి సంబంధించిన అంశాలను ప్రస్తుతం నేను ప్రస్తావించదలుచుకోలేదు. కొత్త జిల్లాలైతే ఏర్పడ్డాయికానీ, పరిపాలన సజావుగా సాగడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు జిల్లా స్థాయి ప్రభుత్వ యంత్రాంగం కొరత వల్ల ఆశించిన ఫలితాలు అందటం లేదు. మన ప్రాతినిధ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల మధ్య ఉండే శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అనేక సమస్యలపై విజ్ఞాపనలు అందుతుంటాయి. వారి ద్వారా అవి సత్వరం పరిష్కారం అవుతాయన్న ఆశాభావం ప్రజల్లో ఉంటుంది. అందుకు అనుగుణంగా ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు అందరూ సంబంధిత అధికార యంత్రాంగంతో సమావేశమై చర్చించడానికి ఒక వేదిక అవసరం. అటువంటి వేదికపై జరిగే చర్చ, తీసుకొనబడే నిర్ణయాలకు సంబంధించిన సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరుతుంది.

ఎన్నో దశాబ్దాలుగా వివిధ కారణాల వల్ల అనేక విధాలుగా తెలంగాణ ప్రజానీకం అణచివేతకు, వివక్షకు గురైనారు. తమ సొంత రాష్ట్రంలో ఈ ప్రాంత ప్రజలు అవసరమైన సౌకర్యాలతో జీవించడానికి అన్ని వ్యవస్థలు రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. పన్నుల ద్వారా సమకూరే ప్రజల సొమ్ము వారికే చెందాలి. ప్రజాధనం ప్రజల అవసరాలకే వినియోగించాలి. జిల్లాల్లో పరిపాలన సజావుగా, పారదర్శకంగా జరగాలన్నా. ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జిల్లా స్థాయి ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టం చేయాలన్నా, అవసరమైన సంఖ్యలో ప్రభుత్వోద్యోగులను నియమించాలి. దాంతోపాటు అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక మౌలిక సదుపాయాలను ప్రభుత్వ కార్యాలయాల్లో కల్పించి ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని పెంచాలని మిమ్ములను కోరుతున్నాను.

(టి. దేవేందర్ గౌడ్)

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Rural Development
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

D.O. Lr.No.DG/MP(RS)/108/2017,Date: 24.07.2017

**Dear Shri Dattatreya Garu,**
**Namaskar,**

**Sub:** Illegal termination of 32 GAETEC Contract Workers (Technical and Non-Technical Categories) by GAETEC (DRDO, Hyderabad) management from 20.05.2017- Reinstatement- Req.

***

Please find enclosed the representation submitted by the GAETEC Contract Employees Union, Santosh Nagar, Hyderabad, Telangana State. They have stated that they are working from 5 to 16 years in GAETEC as technical and non-technical staff. They were illegally terminated from service without giving any notice on 20.05.2017. They approached the Deputy Chief Labour Commissioner (Central), Hyderabad. He instructed the management for their reinstatement into service with immediate effect. No action has been taken by the management on the orders of the Deputy CLC(C) even after completion of 65 days.

In this connection I like to bring to your kind notice that all the 32 employees are belongs to very poor SC, ST, BC communities. The families depending on them are starving due to their termination. Being a Central Government undertaking their request may be consider sympathetically and save the 32 families of contract workers.

I shall be grateful, if the Hon'ble Minister could kindly intervene in the matter and arrange for reinstatement of 32 contract workers into service and do the justice.

**With regards,**

Yours sincerely,

**(T. DEVENDER GOUD)**

**To**
**Shri Bandaru Dattatreya Garu,**
Hon'ble Ministers of State (IC) of Labour and Employment,
Shram Shakti Bhawan,
New Delhi-110001

**T. DEVENDER GOUD, M.P.**
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member
- Standing Committee on Rural Development
- Consultative Committee for Ministry of Home Affairs
- Committee on Ethics
- Committee on Rules
- Business Advisory Committee
- General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax: 040-23350179
Mobile: 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House: 011-23034783, 23793223
E-mail: devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

D.O. Lr.No.DG/MP(RS)/121/2017,Date: 22.09.2017

**Dear Shri Javadekar Ji,**

The State Resource Centre (SRC), Hyderabad, Telangana State is one of the oldest SRCs functioning across the country with the financial support of your Ministry since 1978. The institution is the only available academic and technical resource support organization for adult & continuing education and lifelong learning programmes in the State. The expertize and its publications are being used so often by the State Departments of Open School, Sarva Siksha Abhiyan (SSA), NIOS, Health and Rural Development.

The institution did a commendable job in my adopted Gram Panchayat **Harshaguda** of Ranga Reddy district under SAGY Programme and implemented a variety of innovative activities to improve the literacy rate substantially along with over all development of the village.

It has also worked extensively on providing life skills and vocational skills to the neo-literates by utilizing the services of the local Jan Shikshan Sansthans, Resource Support institutions. Further the initiatives of the SRC under environment building and advocacy are very much laudable and result oriented.

The SRC equally took active part and very much proactive in contributing its services for many flagship programmes like NIOS Test, Rashtriya Ekta Saptah, International Yoga Day, Pradhan Mantri Jan Dhan Yojana, Pradhan Mantri Suraksha Beema Yojana etc.

Having very much impressed with the institutions work since long time, I strongly recommend for your continued patronage and strengthening of the SRC further with enhanced funding and increased responsibilities in the field of Lifelong Learning including Basic Literacy, Digital Literacy and other allied interventions.

With kind regards,

Yours sincerely,

**(T. DEVENDER GOUD)**

**SHRI PRAKASH JAVADEKAR JI,**
Hon'ble Minister for Human Resource Development,
Government of India,
New Delhi.

**T. DEVENDER GOUD**
MEMBER OF PARLIAMENT (RS)

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad-500034, Telangana
Ph.: 040-23356565, 23355555
Fax : 040-23350179 Mobile : 09848725244

తేది: 10.11.2017

**శ్రీ కె. చంద్రశేఖరరావు,**
**గౌ॥ ముఖ్యమంత్రి,**
**తెలంగాణ రాష్ట్రం.**

సమాజంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలని మన రాజ్యాంగం నిర్దేశించింది. అయితే, సమాజంలో అంతర్భాగమైన సంచార జాతుల వారు నేటికీ స్థిరమైన ఆవాసం, ఉపాధి లేకుండా నాగరిక సమాజానికి దూరంగా అనేక సమస్యలతో దుర్భరజీవితం గడుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వేలోనే సంచార జాతులకు సంబంధించిన అనేక చేదు వాస్తవాలు వెల్లడైన విషయం మీకు తెలుసు. ఈ నేపథ్యంలో సంచార జాతుల వారికి స్థిర నివాసం ఏర్పాటు చేసి, వారు మెరుగైన జీవనం కొనసాగించడానికి ఆర్థికంగా, సామాజికంగా ప్రభుత్వం తగిన తోడ్పాటును అందించాలి. ప్రభుత్వపరంగా అమలు అవుతున్న అన్ని సంక్షేమ పథకాలను వారికి అందే విధంగా ప్రత్యేక చొరవ చూపాలి. వారి పిల్లలకు ప్రతి జిల్లాలో ఒక ఆశ్రమ పాఠశాల ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందించాలి. సంచారజాతులను నాగరిక సమాజంలో మమేకం చెందేలా తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

<u>సూచన:</u> మీ రిఫరెన్స్ కోసం సంచారజాతుల వారిపై ఒక సమగ్రమైన నోట్‌ను ఈ లేఖ ద్వారా జత చేస్తూ మీకు పంపిస్తున్నాను. పరిశీలించగలరు.

దేవేందర్

(టి. దేవేందర్ గౌడ్)

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg, New Delhi-110001 Ph.: 011-23381063
E-mail : devendergoudtulla@gmail.com / dgmp.leadertdprs@gmail.com

**T. DEVENDER GOUD,** M.P. (Ex)
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Urban Development
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

తేది: 03.11.2018

**శ్రీ కె. చంద్రశేఖర రావు,**
**తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు.**

మిత్రమా,

**మీరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను.**

అసెంబ్లీ ఎన్నికల ముంగిట నిలబడిన నేపథ్యంలో కొన్ని అంశాలను మీతో ప్రస్తావించదలిచాను. మీకు తెలుసు.. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేను 5 ఏళ్లపాటు రంగారెడ్డి జిల్లా పరిషత్ అధ్యక్షుడిగా, ఆ తర్వాత 3 పర్యాయాలు శాసనసభ్యుడిగా, 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా, 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా పనిచేశాను. గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకూ నెలకొన్న అనేక అంశాలను సునిశితంగా పరిశీలించే అవకాశం నాకు దక్కింది. సుమారు రెండు దశాబ్దాల ముందు రెవెన్యూమంత్రిగా నేను, రవాణా శాఖామాత్యులుగా మీరు.. సహచర మంత్రులుగా ఆనాడు రాష్ట్రాభివృద్ధికి కృషి చేశాము. ప్రజా ప్రతినిధిగా, రాజకీయ నాయకుడిగా నీతి, నిజాయితీలతో అంతరాత్మ సాక్షిగా ప్రజల కోసం పని చేశాను. 2004 ఎన్నికల అనంతరం అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్న సమయంలో తెలంగాణ ప్రాంతంలోని సాగునీటి వనరులను అత్యధికంగా ఉపయోగించుకోవడంలో జరుగుతున్న వివక్ష, అన్యాయంపై నేను ఆనాటి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయడమేకాక, న్యాయం జరగని సందర్భంలో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పాదయాత్ర చేసిన విషయం అందరికీ తెలుసు. ఆ సందర్భంగా ఇక్కడి ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను గ్రహించగలిగాను. ఫలితంగానే, అంతకుముందుండిన నా అభిప్రాయాలను మార్చుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని, దానివల్ల రెండు రాష్ట్రాలూ వేగంగా అభివృద్ధి చెందుతాయనే భావనతోనే ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వాటిని తట్టుకుంటూ ఎన్నో కార్యక్రమాలను చేపట్టాను. తాము చేయని తప్పులకు తరతరాలుగా అనేక బాధలుపడ్డ ఇక్కడి ప్రజానీకం తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో జీవిస్తారని, వారి జీవితాల్లో మెరుగైన మార్పు వస్తుందని ఆశించాను.

1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అనేక వందల మంది ఉద్యమకారులు పోలీసు తూటాలకు బలైపోయారు. మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాలు చేశారు. విద్యార్థులు లాఠీ దెబ్బలు తిన్నారు, ఎంతో నష్టపోయారు. చివరకు అందరి కృషితో ప్రజలే విజేతలుగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 50 సంవత్సరాల ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్ష నెరవేరడంతోఅందరూ సంతోషించారు. ప్రతి వ్యవస్థ తాము ఆశించినట్లు ప్రజాస్వామ్యయుతంగా రూపుదిద్దుకుంటాయని సంబర పడ్డారు. మీరు కూడా ప్రజలలో ఎన్నో ఆశలు రేకెత్తించారు. ఫలితంగానే, ప్రజలు మీకు అధికారం అందించారు. **కోట్లాదిమంది ప్రజలు అసెంబ్లీలో కూర్చోజాలరు. కనుకనే, వారి**

1 of 3

**T. DEVENDER GOUD,** M.P. (Ex)
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Urban Development
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-2335017
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

**ప్రతినిధులుగా 5 సంవత్సరాల కాలానికి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం మన ప్రాతినిధ్య పార్లమెంట్ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న ప్రత్యేకత.** అయితే, ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు భిన్నంగా తొలి రోజు నుండే మీ పరిపాలన సాగడం నాతో సహా అందర్నీ ద్రిగ్భాంతికి గురిచేసింది. ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధంగా తొందరపాటు చర్యలతో ప్రభుత్వాన్ని నడపడం మీ అనుభవ రాహిత్యానికి, నియంతృత్వ పోకడలకు అద్దం పట్టాయి. న్యాయస్థానాలతో చీవాట్లు తిన్నారు. నిజానికి, తెలంగాణ ఏర్పాటు వల్ల రాష్ట్రం ఓ నూతన శకంలోకి అడుగిడే చారిత్రక అవకాశం మన ముంగిట నిలిచింది. రెవెన్యూ మిగులు, గరిష్టంగా తలసరి ఆదాయం, ముందుగానే పెద్ద ఎత్తున విస్తరించి ఉన్న మౌలిక సదుపాయాలు, కొత్త పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం.. భిన్న సంస్కృతులు కలిగి అనేక భాషలు మాట్లాడే ప్రజలు సమ్మిళితంగా కలిగిన హైదరాబాద్ ఓ అంతర్జాతీయ నగరం కావడం.. వడ్డించిన విస్తరాకులా అందివచ్చాయి. అలాగే, అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలు కలిగిన తెలంగాణలో ప్రజలపై ఎటువంటి భారం మోపకుండానే ప్రజల ద్వారా సమకూరే ఆదాయం ఏటా సగటున 20% మేర పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. పెరుగుతున్న ఆదాయాన్ని తిరిగి తాత్కాలిక మరియు దీర్ఘకాలిక పథకాల మీద ఖర్చు పెట్టి దాంతోపాటు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఈ నాలుగున్నరేళ్లల్లో గణనీయమైన ప్రగతిని, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలను సాధించి ఉండాల్సింది. కానీ, అహంకారంతో బంగారంలాంటి అవకాశాలను కాలదన్నారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడంతో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేశారు. మరోపక్క, బంగారు తెలంగాణ పేరుతో అనేక అనైతిక పనులకు పాల్పడ్డారు. ప్రజల సొమ్ముకు ధర్మకర్తలుగా ప్రతి పైసాకు జవాబుదారీతనం వహించాల్సిన మీరు సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో ప్రజా ధనాన్ని విచ్చల విడిగా దుబారా చేయడం నన్ను ఆశ్చర్యపర్చింది. అలాగే, ప్రజలను ప్రజలుగా కాకుండా ఓటర్లుగా మార్చి ఆ ఓట్లు దండుకోవడం లక్ష్యంగా సంక్షేమం పేరుతో అర్థం పర్థంలేని కార్యక్రమాలను చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగ పర్చారు. ప్రజల నిజమైన అవసరాలకు, కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయకుండా అవినీతి కోసం కొన్ని అనవసరమైన కార్యక్రమాలను తలకెత్తుకున్నారు.

అధికారం అన్నది ప్రజలకు సేవ చేసే అవకాశం అన్న నిజాన్ని మీరు తెలుసుకోలేకపోయారు. మీ వ్యవహార శైలిని గమనిస్తే.. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? రాచరిక వ్యవస్థలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతుంది. మీరు ప్రజలను కలవరు, వారి సమస్యలను తెలుసుకోరు, మీ పార్టీ ప్రజా ప్రతినిధులనుసైతం పట్టించుకోరు, మీ దర్శనభాగ్యం మంత్రులకు సైతం దక్కదంటే.. మీ నియంతృత్వం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతున్నది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం చుట్టూ తిరగడం కాదు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగమే ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లడమే అసలైన ప్రజాస్వామ్యం. ప్రగతి భవన్ నుండి కదలని మీకు ఈ విషయాన్ని ఎవరు చెప్పాలి? మీరు ఎవరి సలహాలను స్వీకరించరు, విమర్శను భరించలేరు. మీరు చెప్పిందే చట్టం. మీ పాలనలో వ్యక్తి స్వేచ్ఛకు ప్రాధాన్యం పోయింది. ప్రజలు నాయకుల భాష, ప్రవర్తన గమనిస్తారు. దానిని దృష్టిలో పెట్టుకొని నలుగురికి ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి. కానీ, మీరు మీ భాష, ప్రవర్తనతో తెలంగాణకు

2 of 3

**T. DEVENDER GOUD,** M.P.
Leader, Telugu Desam Party in Rajya Sabha
Former Revenue & Home Minister of Andhra Pradesh
Member • Standing Committee on Urban Development
• Consultative Committee for Ministry of Home Affairs
• Committee on Ethics
• Committee on Rules
• Business Advisory Committee
• General Purpose Committee

सत्यमेव जयते

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad, Telangana-500034
Ph.: 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 09848725244

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg
New Delhi-110001 Ph.: 011-23381063
Parliament House : 011-23034783, 23793223
E-mail : devendergoudtulla@gmail.com
dgmp.leadertdprs@gmail.com

తలవొంపులు తెచ్చారు. అలాగే, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మన రాజ్యాంగ నిర్మాతలు ఏర్పరిచిన అనేక వ్యవస్థలను నీరు గార్చడానికి ఆయా సందర్భాలలో ఆ వ్యవస్థలకు నేతృత్వం వహించే వ్యక్తుల బలహీనతలను ఆసరాగా చేసుకొన్నారు. వాటిని మీకు అనుకూలంగా మలుచుకొని గత నాలుగున్నర సంవత్సరాలుగా వాటిని ధ్వంసం చేస్తున్నారు. ఏకపక్ష నిర్ణయాలతో పాలనా వ్యవస్థలో అయోమయాన్ని, గందరగోళాన్ని సృష్టించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఓ ప్రక్రియ మాత్రమే. ఐదేళ్లపాటు కొనసాగాల్సిన శాసన సభకు ముందుగానే ఎన్నికలు తేవడంలో మీ స్వార్థం తప్ప ప్రజాహితం ఏమీ లేదు.

ప్రస్తుతం తెలంగాణ ప్రజలు చెందుతున్న ఆవేదన, బాధ నా 65 సంవత్సరాల జీవితంలో ఎప్పుడూ చూడలేదు. చారిత్రాత్మకంగా ఎంతో ఉన్నతమైన తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక ఇక్కడి ప్రజలు స్వేచ్ఛతో, ఆత్మగౌరవంతో ఉండగలరని భావించాను. బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కుతాయని ఆశించాను. **కానీ, ప్రజాస్వామిక మౌలిక సూత్రాలకు విరుద్ధంగా కొన్ని కులాలు పాలక వర్గాలుగా మారే ప్రక్రియకు మీరు దోహదం చేస్తున్నారు. కుల వ్యవస్థ ప్రాధాన్యత తగ్గించకుండా కులాల మధ్య 'విభజించు.. పాలించు' అనే సూత్రాన్ని అవలంభించారు.** మీ పాలనలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం కావడం చూసి ఎంతో కలత చెందుతున్నాను. ఇది నాకు ఎంతమాత్రం నచ్చడం లేదు. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ నేను మౌనంగా ఉండదలచుకోలేదు. **ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే పాలకులు.** అంతిమ నిర్ణేతలు ప్రజలే కనుక మీ నియంతృత్వ వ్యవహార శైలి, ప్రజా వ్యతిరేక విధానాలు, అభివృద్ధి నిరోధక నిర్ణయాలపై అంతిమంగా ప్రజలే తీర్పు చెబుతారన్న నమ్మకం నాకుంది. గత చరిత్రను పరిశీలిస్తే.. ఎంతో మంది నియంతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి కాలగర్భంలో కలిసిపోయారు. మీ మీద నాకు వ్యక్తిగతంగా ఎటువంటి వ్యతిరేకత లేదు. ఒక స్నేహితుడిగా మీకొక సలహా ఇవ్వదలిచాను. మీరు కూడా ఇంచుమించు 65 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. జీవితంలో రాజకీయం ఒకటే కాదు. రాజకీయాల్ని వదిలి మిగతా జీవితాన్ని సార్థకత చేసుకోవడం మంచిది. యువతరానికి అవకాశం కల్పిస్తే.. నూతన ఆలోచనలతో సమాజాన్ని తీర్చిదిద్దుతారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు అన్ని అవకాశాలున్నా ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన తెలంగాణలో మరోసారి ఉద్యమం రాకుండా చూడాలి. వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నా ఈ సమయంలో సరైన విధానంలో, రాజ్యాంగబద్ధ పాలనలో, ప్రజల భాగస్వామ్యంతో, పరిపాలనా వికేంద్రీకరణతో అభివృద్ధి పథంలోకి సాగాలంటే మీ నుండి విముక్తి కావాలి. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ఆత్మగౌరవంతో, సంతోషంతో జీవించాలి. ఇక్కడ ప్రజాపాలన జరగాలి. అదే నా ఆకాంక్ష !

ఇట్లు

(తూళ్ల దేవేందర్ గౌడ్)

3 of 3

**T. DEVENDER GOUD,** Ex. MP
Former Revenue & Home Minister

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad-500034, Telangana
Ph : 040-23356565, 23355555 Fax : 040-23350179
Mobile : 9848725244
E-mail : dg.tulla@gmail.com

తేది: 25.09.2019

శ్రీ కె. చంద్రశేఖర రావు,
గౌరవ ముఖ్యమంత్రి,
తెలంగాణ రాష్ట్రం.

విషయం : బాబ్లీ ఉద్యమం ప్రాముఖ్యతను గుర్తు చేయడం

****

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) ఆయకట్టును దెబ్బతీసే విధంగా మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై అక్రమంగా కట్టిన బాబ్లీ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ.. సాగించిన బాబ్లీ ఉద్యమంలో నేను చురుకైన పాత్ర పోషించాను. ఆ మహోద్యమంలో నాతోపాటు ఎంతోమంది పాలుపంచుకొన్నారు. అదేవిధంగా ఆనాటి పాలకులు తెలంగాణ ప్రాంత సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో చూపిన వివక్షకు వ్యతిరేకంగా మరియు ఈ ప్రాంతంలో గోదావరి జలాల సద్వినియోగానికై తెలంగాణ నది పరీవాహక ప్రాంత జిల్లాల్లో తెలంగాణ ప్రాంత నాయకులందరం ఒక బాధ్యతతో పాదయాత్ర చేపట్టి న్యాయం జరిగేందుకు అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాము. నాటి పాదయాత్రలో పాల్గొన్నవారిలో కొందరు నేతలు ఈనాడు మీ టీఆర్ఎస్‌లో ఉన్నారు. తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన జలాలను సంరక్షించుకోవడానికి అది నాంది పలికింది.

బాబ్లీ ఉద్యమాన్ని మీరు అపహాస్యం చేస్తూ మాట్లాడిన తీరు నన్ను బాధించింది. ఆనాడు తెలంగాణ ప్రాంతానికి చెందిన మేమంతా ఏమీ ఆశించకుండా బాధ్యతతో, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాడాము. ఎస్సారెస్పీ ఆయకట్టును పరిరక్షించడానికి శాయశక్తులా కృషి చేశాము. దీనికి ప్రజల మద్దతు సంపూర్ణంగా లభించింది.

ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు. దేశంలో ఉన్న కోట్లాదిమంది ప్రజలు పార్లమెంట్‌లోగానీ, అసెంబ్లీలోగానీ కూర్చోజాలరు కనుక తమ ప్రాంతం నుండి తమకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులను 5 సంవత్సరాలకొకసారి ఎన్నుకొని చట్టసభలకు పంపిస్తుంటారు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య వ్యవస్థ (Representative Democracy) అయిన మన దేశంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల మనోభావాలకు, అవసరాలకు అనుగుణంగా చట్టాలు రూపొందించడంలో, ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పనలో పాలుపంచుకొంటారు. అయితే, ఈ వాస్తవాన్ని విస్మరించి 'అన్నీ నాకే తెలుసునని' ఎక్కువగా ఊహించుకోవడం, అలాగే వ్యవస్థలను తమ చుట్టూ తిప్పుకున్న నియంతలకు చరిత్రలో ఎటువంటి స్థానం లభించిందో అందరికీ తెలుసు.

టి. దేవేందర్

(టి. దేవేందర్ గౌడ్)

**T. DEVENDER GOUD**
MEMBER OF PARLIAMENT (RS)

# 8-2-503, Road No. 7
Banjara Hills, Hyderabad-500034, Telangana
Ph.: 040-23356565, 23355555
Fax : 040-23350179 Mobile : 09848725244

తేది: 06.01.2020

శ్రీ కె. చంద్రశేఖర రావు,
గౌరవ ముఖ్యమంత్రి,
తెలంగాణ రాష్ట్రం.

విషయం: పర్యావరణ సమతుల్యత కాపాడుతూ వికారాబాద్‌లో నేచరోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించి..

****

అనాదికాలంగా మన పూర్వీకులు పలు జబ్బులను నయం చేయడానికి, జబ్బులు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రకృతి వైద్యంపై ఆధారపడేవారన్న విషయం మనందరికీ తెలుసు. భారతీయ ప్రకృతి వైద్యానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. మహాత్మాగాంధీ ప్రకృతి వైద్యం, చికిత్సల ప్రాముఖ్యాన్ని పలు సందర్భాలలో తెలియజెప్పారు. ప్రకృతి వైద్యాన్ని ఆచరించి మంచి ఫలితాలు పొందినట్లు ఆయన స్వయంగా తెలియజెప్పారు. కారణాలు ఏవైనా మన దగ్గర ప్రకృతి వైద్యానికి ప్రాముఖ్యత తగ్గినప్పటికీ.. పలు దేశాల ప్రజలు భారతీయ ప్రకృతి వైద్యాన్ని ఆచరిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారు. మన దగ్గర సహజ సిద్ధమైన ప్రకృతి వైద్యాన్ని తిరిగి విస్తృతంగా ఉపయోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

హైదరాబాద్‌కు 80 కి.మీ దూరంలో ఉన్న వికారాబాద్ సమీపంలోని అనంతగిరి కొండలు ప్రకృతి సిద్ధమైన అనేక రకాల అరుదైన ఔషధ మొక్కలతోనిండిన అటవీ ప్రాంతంగా గుర్తింపుపొందింది. ఈ ప్రాంతంలో ప్రకృతి యూనివర్సిటీని నెలకొల్పడానికి అనువైన పరిస్థితులున్నాయి. క్యూరేటిక్ పద్ధతిలో ఈ రోజు ఆరోగ్యపరమైన సమస్యలపై పలు అధునాతన చికిత్సా పద్ధతులు, ఆసుపత్రులు అందుబాటులో వచ్చాయి. జబ్బులు రాకుండా నివారించడానికి అవసరమైన ప్రకృతి చికిత్సాలయాలు నెలకొల్పే అవకాశం మనకు ఉంది. వికారాబాద్- అనంతగిరి ప్రాంతంలో ఇప్పటికే క్షయ నివారణ కేంద్రం ఉంది. ఎంతో ముఖ్యమైన మూసీనది జన్మస్థలం కూడా ఇదే ప్రాంతం కావడం విశేషం. ప్రకృతి వైద్యం చేయించుకోవడానికి మన రాష్ట్రం నుండి అనేక మంది బెంగుళూరులోని జిందాల్ కేంద్రానికి వెళు తున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న అనంతగిరిలో ప్రకృతిచికిత్సాలయ యూనివర్సిటీని నెలకొల్పినట్లయితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. మెడికల్ టూరిజం అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

ప్రకృతి అందించిన అరుదైన వృక్షాలు, మొక్కలు, ఇతర వన సంపదకు ఎటువంటి హాని కలుగని రీతిలో పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా సిమెంట్, కాంక్రీట్, విద్యుత్ స్థంబాలను కూడా ఉపయోగించకుండా సోలార్ విద్యుత్ సౌకర్యాలు వంటి వాటితో నేచరోపతి యూనివర్సిటీ ఏర్పాటు చేయవచ్చు. ప్రకృతి వైద్యం ఎంతోమందికి ఉపయోగకరంగా ఉంటుంది. దీనిని పాటించేవారు రోగాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది. ఎన్నో ప్రయోజనాలు కలిగిన నేచరోపతి యూనివర్సిటీ ఏర్పాటుపై మీరు ఆలోచన చేస్తారని, సత్వరం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

(టి. దేవేందర్ గౌడ్)

# 15, Balwant Rai Mehta Lane, K.G. Marg, New Delhi-110001 Ph.: 011-23381063
E-mail : devendergoudtulla@gmail.com / dgmp.leadertdprs@gmail.com

# ముగింపు

ప్రజల మధ్య నెలకొన్న ఆర్థిక సామాజిక అసమానతలు, తారతమ్యాలు తొలగిపోయి రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు అమలు జరగాలంటే అందుకు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఒక్కటే అనువైనది. చరిత్రను పరిశీలించినట్లయితే, అనేక శతాబ్దాలపాటు భారతీయులు  పేదరికంతోపాటు ఎన్నో కష్టాలకు, పీడనలకు, దోపిడీకి, వివక్షకు గురయ్యారు. ప్రజలు సంఘటితమై పోరాడిన నేపథ్యంలోనే స్వాతంత్ర్యనంతరం కొంత స్వేచ్ఛను పొందగలిగారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక హక్కులు, రక్షణలు దఖలు పడ్డాయి. అయితే, అవి పూర్తిస్థాయిలో అమలు జరగాలి. అందుకు, అన్ని స్థాయిలలో ప్రజాస్వామికీకరణ జరగాలి. భారతదేశం సువిశాలమైనది. ఇక్కడ వివిధ ప్రాంతాల ప్రజలు ఆచరించే ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో భిన్నత్వం ఉంది. అయినప్పటికీ ప్రజలందరూ ఐక్యంగా దేశ సమగ్రతను కాపాడగలుగుతున్నారంటే కారణం వారికి ప్రజాస్వామ్యం పట్ల గల నమ్మకంతోపాటు, ఆచరణలో పాటిస్తున్న విలువలే.

దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే రాష్ట్రాలు బలోపేతం కావాలి. కేంద్రం రాష్ట్రాల మధ్య సహకార స్ఫూర్తి, పటిష్టమైన సంబంధాలు ఉండాలి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల వైశాల్యం చూస్తే.. ప్రపంచంలోని పలు దేశాల వైశాల్యం కంటే ఎక్కువగా ఉంది. అందువల్ల రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వం కేంద్రీకృత విధానాలకు స్వస్తి పలకాలి. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు గలిగి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాల్సిన రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు అందించాలి. రాష్ట్రాలు సైతం స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు బదలాయించాలి. క్లుప్తంగా చెప్పాలంటే, పై నుంచి క్రింది స్థాయికి; క్రింది స్థాయి నుంచి పై స్థాయికి అధికారాలు, బాధ్యతలు వికేంద్రీకరించబడాలి. దానివల్ల, స్థానికంగా ఉండే సమస్యలలో దాదాపు 70 శాతం పైగా స్థానిక సంస్థలే పరిష్కరించుకోగలుగుతాయి.

కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాలు, నిధుల బదలాయింపులలో హేతుబద్ధత లోపించడం వల్ల.. దేశ స్థూల ఉత్పత్తి (జిడిపి)కి ఎక్కువగా దోహదం చేస్తున్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అందించే నిధులు, గ్రాంట్లు, పరిశ్రమల మంజూరులో తగిన న్యాయం జరగడం లేదు. మరోపక్క, జనాభా నియంత్రణ, పేదరికం నిర్మూలన మొదలైన రంగాలలో ప్రగతి సాధించడంలో విఫలం అయిన కొన్ని ఉత్తరాది రాష్ట్రాలకు నిధులు కోత పెట్టకుండా వాటికి కేంద్రం ఉదారంగా అధిక నిధులు కేటాయిస్తున్నది. వెనుకబడ్డ రాష్ట్రాలను ఆదుకొని వాటిని అభివృద్ధి పథంలోకి తేవడం కోసం గత 7 దశాబ్దాలు పైగా కృషి జరుగుతోంది. అయినప్పటికీ మనవాభివృద్ధి సూచికలలో కొన్ని ఉత్తరాది రాష్ట్రాలు ఎందువల్ల వెనుకబడుతున్నాయో సమగ్రంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది. మరోపక్క వివిధ రంగాలలో మెరుగైన ఫలితాలు చూపుతున్న రాష్ట్రాలకు (పెర్ ఫార్మింగ్ స్టేట్స్) అందించే నిధులలో కేంద్ర ప్రభుత్వం కోత విధించడం ఆశ్యర్యం. మెరుగైన ఫలితాలు సాధించే రాష్ట్రాలను శిక్షిస్తూ, ఫలితాలు సాధించడంలో వెనుకబడిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు అందించడంలో హేతుబద్దత లేదు. ఈ ధోరణి ఇలాగే సాగితే రాబోయే రోజుల్లో ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే ప్రాంతీయ బేధభావాలు క్రమంగా బలపడి చివరకు దేశ సమగ్రతను దెబ్బతీస్తాయి. అటువంటి ప్రమాదం రాకముందే.. జాతి విశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అధికారాలన్నీ పూర్తిగా వికేంద్రీకరించాలి. ప్రతి రంగాన్ని ప్రజాస్వామికీకరించాలి.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచంలోని అన్ని దేశాలకూ అందుబాటులో ఉంది. ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సమాజాన్ని పట్టిపీడించే అనేక మౌలిక సమస్యలను సులభంగా, వేగంగా పరిష్కరించుకోవడంలో ప్రపంచంలోని అన్ని దేశాల మధ్య పోటీ ఏర్పడింది. ఎవరు ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని రంగాలలో ఉపయోగించు కోగలుగుతున్నారో వారు అభివృద్ధి పథంలో వడివడిగా ముందుకు సాగుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాక వివిధ దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ప్రజలు విద్యావంతులు కావడం, ప్రసార మాధ్యమాల విస్తృతి పెరగడం తదితర కారణాలతో యావత్ ప్రపంచం నేడు సరిహద్దులులేని ఓ కుగ్రామంగా తయారైంది. అయితే.. భారతదేశంలో ఒకవైపు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతమైన పురోగతి కనిపిస్తున్నప్పటికీ, దానికి సమాంతరంగా సమాజంలో కులం, మతం వంటి వ్యవస్థలు నానాటికి బలపడుతున్నాయి. ఇవి జరుగుతున్న అభివృద్ధికి ఎన్నో అవరోధాలను, ఆటంకాలను ఏర్పరుస్తున్నాయి.

మన దేశంలో అనాదిగా కుల వ్యవస్థ వ్రేళ్లూనుకొని ఉంది. వాటివల్ల భారతీయ సమాజం నష్టపోతూ వస్తోంది. కుల నిర్మూలన కొరకు ఎందరో మహానుభావులు కృషి చేశారు గానీ, ఆశించిన స్థాయిలో వారు విజయం సాధించలేకపోయారు. బలపడిన కుల వ్యవస్థ కారణంగా ఉత్పన్నం అవుతున్న సమస్యలను రూపుమాపడమే అతి పెద్ద సవాలు. రాజ్యాంగ

నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్‌తో సహా అనేక మంది సమాజ శాస్త్రవేత్తలు కుల నిర్మూలన గురించి విస్తృతంగా చర్చించారు. అయితే, ప్రపంచవ్యాప్త అనుభవాలను పరిగణనలోకి తీసుకొని చూస్తే, ప్రత్యేకంగా కుల నిర్మూలన కొరకు ప్రయత్నం చేసేకంటే దానిని విస్మరించడమే మంచిదని తెలుస్తుంది. కుల వ్యవస్థను విస్మరించడం వల్ల, కుల రహితంగా ప్రవర్తించడం వల్ల క్రమక్రమంగా దాని యొక్క ప్రభావం తగ్గుతుంది.

ఇక, మతం గురించి మాట్లాడుకోవాల్సివస్తే, మనిషిపై ఎక్కువ ప్రభావం చూపినది, వారి జీవితాల్ని ప్రభావితం చేసింది మతమే. అయితే, మతం అనే దానిని నేటి పరిస్థితులలో అర్థం చేసుకొంటున్నది ఒకలా, గతంలో మరొకలా ఉండింది. ఆనాటి పరిస్థితులలో సంప్రదాయాలు, కట్టుబాట్లు, నైతిక ప్రవర్తన మొదలైన మనిషి జీవితాన్ని క్రమబద్ధీకరించడానికి ఉపకరించిన మార్గాలన్నీ మతం నుంచే స్వీకరించబడ్డాయి. ప్రతి మతం యొక్క సారం ప్రేమ, సౌభ్రాతత్వం, సహజీవనం, శాంతి మొదలైన ఉదాత్తమైన ధర్మాలే. కానీ, కొంతమంది స్వార్థపరులు తమ ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి మనుషుల మధ్య మతం పేరిట అగాధాలు సృష్టించారు. విద్వేషాల్ని రేకెత్తించారు. తమ మతం ఒక్కటే ఇతర మతాల కంటే గొప్పదనే భ్రమను, నమ్మకాన్ని కల్పించారు. మతంలో చెప్పబడిన పలు చక్కని అంశాలను వక్రీకరించారు. వాటిని తమకు అనుకూలంగా మలుచుకొన్నారు.


మనుషులు ఏ మతాన్నైనా ఆచరించవచ్చు. మతం ప్రభోదించిన మానవీయ విలువల్ని పాటించడంతోపాటు వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన ఆహార నియమాలు, వస్త్రధారణ, కట్టుబాట్లు అనుసరిస్తే ప్రజలు సుఖంగా జీవించగలుగుతారు. వివిధ ప్రాంతాలలోని ప్రజలు ఆచరించే సంప్రదాయాలు, వస్త్రధారణ, ఆహార అలవాట్లను అందరూ అర్థం చేసుకోవాలి. వాటిని గౌరవించాలి. ఎందుకంటే, ప్రపంచంలోని వాతావరణ పరిస్థితులు అన్నిచోట్ల ఏకరీతిన లేవు. మంచు పర్వతాలు ఉన్నచోట చలి, కొన్ని ప్రాంతాలలో అధిక వర్షపాతం, ఎడారి ప్రాంతాలలో అతి వేడిమి, కొన్ని చోట్ల అడవులు.. ఇలా భిన్నమైన, వైవిధ్యభరితమైన పర్యావరణ పరిస్థితులు ఉండటం వల్ల ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానం ఆయా పరిస్థితులకు అనువుగా ఉంటుంది. దీనిని అందరూ అర్థం చేసుకోవాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన జీవన శైలి అలవర్చుకొని ఆరోగ్యంగా జీవించవచ్చు. ప్రకృతికి ఎంత చేరువగా ఉండగలిగితే, మనిషికి అంత మేలు జరుగుతుంది.

చరిత్రలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. చెప్పలేని హింస జరిగింది. రక్తపుటేరులు పారాయి. అపార ప్రాణ, ఆస్థినష్టాలు జరిగాయి. వాస్తవం ఏమంటే, ఏ ఒక్క యుద్ధమూ ప్రజా సంక్షేమం కోసం జరిగిన దాఖలాలు లేవు. రాజ్య విస్తరణ, అధికార కాంక్ష, స్త్రీ వ్యామోహం తదితర స్వార్థ కారణాలతోనే యుద్ధాలు జరిగాయి. ఏ కారణంతో యుద్ధం జరిగినా అవన్నీ సమాజాభివృద్ధిని కోలుకోలేని విధంగా దెబ్బ తీశాయి. కొత్తకొత్త సమస్యల్ని సృష్టించాయి.

ప్రపంచంలోని అనేక దేశాలతో పోలిస్తే సాపేక్షంగా భారతదేశంకు ఉజ్జ్వల భవిష్యత్తు ఉంది. ఇక్కడ యువశక్తి ఎక్కువ. విలువైన సహజ వనరులు ఉన్నాయి. వీటికి తోడుగా అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తే ఆకాశమే హద్దుగా మన దేశం పురోగమిస్తుందనడం అతిశయోక్తికాదు. అయితే, అనేక అవకాశాలు అందివస్తున్న ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా సమన్వయంతో పనిచేస్తూ తమ ప్రాధాన్యతల్ని తీర్చిదిద్దుకోవాలి. అందరికీ నాణ్యమైన విద్య అందించాలి. విద్యపై చేసే వ్యయాన్ని ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా, హ్యూమన్ క్యాపిటల్‌గా పరిగణించాలి. భారతరాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ప్రజలందరికీ ఎటువంటి తారతమ్యాలు, వివక్ష లేకుండా సమాన అవకాశాలు కల్పించాలి. అభివృద్ధి ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందాలి. ప్రజాస్వామ్యాన్ని పూర్తిస్థాయికి విస్తరించి ప్రజలే నిజమైన పాలకులు అని రుజువు చేయాలి.

♦ ♦

# జీవన సూత్రాలు



## గౌతమ బుద్ధ

- ఉత్తములు ఎదుటివారిలో మంచితనాన్నే చూస్తారు.
- ఏదీ శాశ్వతం కాదు, నిన్ను నువ్వు ఒత్తిడికి గురి చేసుకోకు.
- ఎదుటి మనిషిని అర్థం చేసుకోవాలంటే నీకు క్షమించే గుణం ఉండాలి.
- కాలాన్ని వృథా చేయడమంటే నిన్ను నువ్వు దోపిడీ చేసుకోవడమే.
- యుద్ధంలో వెయ్యిమంది వీరులను సంహరించే వాడికన్నా తన మనసును తాను.. జయించిన వాడే నిజమైన వీరుడు.
- జీవితం అంటేనే పోరాటం, స్వార్థం కోసమో , అధర్మం కోసమో కాక ధర్మం కోసం పోరాడు.
- సానుకూల ఆలోచనలు ఉన్నవారికి.. ఆనందం నీడలా వెంటే ఉంటుంది.
- మనం ఎలా ఆలోచిస్తే.. అలానే ఉంటాం.
- ముందు నిన్ను నువ్వు సంస్కరించుకో, తర్వాత సమాజాన్ని సంస్కరించు.
- మనసు ఆనందంగా ఉంటే..శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
- ప్రతి ఒక్కరిలో మంచి, చెడు రెండూ ఉంటాయి. కానీ అందరిలో మంచే చూడాలి.
- అవసరమైతేనే మాట్లాడు. లేకపోతే, మౌనంగా ఉండేందుకు ప్రయత్నించు.
- దేవుడు వరాలు, శాపాలు ఇవ్వడు. కేవలం అవకాశాలు మాత్రమే ఇస్తాడు.
- లేని గొప్పతనాన్ని ప్రదర్శిస్తే, నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడుతుంది.
- ఏ మనిషినైనా అతని బుద్ధి మాత్రమే నాశనం చేస్తుంది. కానీ, అతని శత్రువులు కాదు.
- తప్పుదారి పట్టిన మనసు కంటే పెద్ద శత్రువు లేదు.
- వ్యర్థమైన వేల పలుకులకన్నా, శాంతి, సహనాన్ని బోధించే ఒక్క మాట చాలు.
- అంకెలతో దేన్నైనా నిరూపించవచ్చు. ఒక్క నిజాన్ని తప్ప.

- మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు.
- ఏవ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడతాడో, ఎప్పటికీ విడువని నీడలాగా ఆనందం ఆ వ్యక్తి వెన్నంటే ఉంటుంది.
- మనసుచెప్పినట్లు వినడం కాదు, మనం చెప్పినట్లు మనసు వినేలా చేసుకోవాలి.
- నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు.. ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.
- విజేత అంటే ఎవరినో ఓడించడం కాదు.. నిన్ను నువ్వు గెలవడం.
- శరీరానికి మరణం ఒక్కసారి మాత్రమే. కానీ, మనసుకు తప్పు చేసిన ప్రతిసారీ మరణమే.
- విజేత అవ్వాలంటే, ఎవరినో ఓడించాల్సిన అవసరం లేదు. ముందు మనల్ని మనం గెలవాలి.
- సాధించిన విజయం కన్నా, దానికోసం నిబద్ధతతో చేసే ప్రయత్నం చాలా గొప్పది.
- అన్ని సంపదలకన్నా, సంతృప్తి ఉత్తమమైనది.
- మంచి పనిచేయాలనుకున్నప్పుడు, దాన్ని వెంటనే చేసేయాలి.
- ఏ ప్రాణికీ హాని కలిగించకుండా ఉండటమే, ఉత్తమమైన ధర్మం.
- అదుపులేని ఆలోచనలు శత్రువుకన్నా ప్రమాదకరం.
- నిర్మలమైన మనసు కలిగి ఉండటంకన్నా గొప్ప శాంతి లేదు.
- ఇతరుల్ని జయించడం కంటే, తననితాను జయించడం చాలా కష్టమైన పని.
- ఒకరికొకరు పంచుకోవడంలోనే గొప్ప ఆనందం ఉంది.
- నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు. కానీ, ఆకారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.
- ఆశ దుఃఖానికి కారణం, దాని నుంచి మనం దూరమైతే దుఃఖం మన దరి చేరదు.
- అందమైనది ఎప్పుడూ మంచిగానే ఉంటుంది, మంచిగా ఉన్నవారు ఎప్పుడూ అందాన్ని పొందుతారు.
- నీవు సంతోషంగా ఉండు, దాన్ని నలుగురితో పంచుకో, అదే అసలైన సంతోష రహస్యం.
- ద్వేషాన్ని పోగొట్టేది ద్వేషం కాదు, ప్రేమ మాత్రమే.
- తనకు ఇష్టమైన పనిని ఎవరైనా బాగానే చేస్తారు, వివేకవంతులు మాత్రమే తాము చేసే పనిని ఇష్టంగా మార్చుకుంటారు.


- ఏదీశాశ్వతం కాదు, ఎంతటి గడ్డు పరిస్థితులైనా మారకతప్పదన్నది గుర్తుంచుకున్నప్పుడు ఒత్తిడి నుంచి తప్పక దూరం అవుతాం.
- జీవితంలో విజయాన్ని పొందాలంటే నీ పని పట్ల నీవు నిజాయితీగా ఉండాలి.
- నువ్వు ఎంత గొప్పవాడివి అనేదానికంటే ఎంత దయగల వాడివి అనేదే ముఖ్యమైన విషయం. చాలా సార్లు నీ డబ్బు,తెలివి కంటే నీ దయే ఎదుట వారి హృదయం నింపగలదు.
- సూర్యుని వెలుగు, చంద్రుని కాంతి, నిజానికి ఉన్న శక్తి, ఈ మూడు దాచాలన్నా దాగవు.
- ప్రేమను అడిగేవానిగా ఉండకు, ప్రేమను ఇచ్చేవానిగా ఉండు.
- విజయాన్ని పొందే వారి పెదవులపై ఎప్పుడూ రెండు విషయాలు ఉంటాయి ఒకటి మౌనం, రెండవది చిరునవ్వు
- అందమైన వారు ఎప్పుడూ మంచిగా ఉండకపోవచ్చు కానీ మంచివారు ఎప్పుడూ అందమైన వారే.
- బంధాలకు మరణం అంటూ ఉండదు. మనమే మన అహంతో, అవివేకంతో బలవంతంగా చంపేస్తాం.
- నమ్మకం, ప్రార్థన.. ఈ రెండూ అసాధ్యమైన వాటిని కూడా సుసాధ్యం చేయగలవు.
- గతం దేన్నయినా కోల్పోయేలా చేయవచ్చు.. కానీ తిరిగి మొదలుపెట్టే అవకాశం ఎప్పటికీ మన చేతుల్లోనే ఉంది.
- నీ ఆనందం కోసం ఇతరులపై ఆధారపడకు. అది నిన్ను ఒంటరిగా మిగల్చవచ్చు. నిన్ను నిరుత్సాహపరచవచ్చు. కానీ అదే ఆనందాన్ని నీలోనే వెతుక్కోంటే అపుడు ఒంటరిగా ఉన్నా ఆనందంగా ఉండగలవు.
- ప్రతిరోజూ మనం సరికొత్తగా పుడతాం ఈ రోజు మనం ఏం చేస్తున్నాం అనేదే అతిముఖ్యమైన విషయం.
- నీవు ఇతరులకోసం దీపం వెలిగిస్తే అది నీకు కూడా దారిచూపిస్తుంది.
- నీవు మౌనంగా ఉన్నపుడు మాత్రమే దేన్నయినా బాగా వినగలవు.
- మీకు లభించినదానికి కృతజ్ఞత కలిగి ఉండండి. ఎందుకంటే ఇవి కూడా దొరకని వారు చాలా మంది ఉంటారు.
- చిరునవ్వు.. నువ్వు హాయిగా ఉండేలా చేస్తుంది, ప్రార్థన.. నువ్వు దృఢంగా ఉండేలా చేస్తుంది, ప్రేమ.. నువ్వు ఆనందంగా ఉండేలా చేస్తుంది.

- ఒక నిమిషం – రోజునే మార్చగలదు, ఒక రోజు – జీవితాన్నే మార్చగలదు, ఒక జీవితం ప్రపంచాన్నే మార్చివేయగలదు.
- మౌనం నవ్వు ఈ రెండూ అద్భుతమైన సాధనాలు. నవ్వు సమస్యలు సులువుగా దాటేలా చేస్తుంది. మౌనం సమస్యలే లేకుండా చేయగలుగుతుంది.
- నీ జీవితాన్ని ఎవరితోనూ పోల్చుకోకు.. సూర్యుడు, చంద్రుడు పూర్తిగా వేరు ఎవరి సమయం వచ్చినపుడు వారు ప్రకాశిస్తారు. ఎవ్వరి విలువ వారిదే
- సానుకూల ఆలోచనలు ఉన్నవారికి ఆనందం నీడలా వెంటే ఉంటుంది.
- శాంతంగా ఉన్నవారే జీవితంలో ఏదైనా సాధించగలరు.
- ఆనందంగా ఉండేవారు తమ దగ్గర ఉన్నాడని గురించి ఆలోచిస్తే, ఆనందంగా లేనివారు తమ దగ్గర లేనిదాని గురించి ఆలోచిస్తారు.
- జీవితం అంటే పోరాటం, అలాంటప్పుడు స్వార్థం కోసమో, అధర్మం కోసమో ఎందుకు పోరాటం చేస్తావు. ఆ పోరాడేదేదో ధర్మం కోసం పోరాడు.
- ప్రియమైన వారి వలన సంతోషమే కాదు, దుఃఖం, బాధ, కష్టాలు కూడా కలుగుతాయి.
- కులాన్ని బట్టి కాక, గుణాన్ని బట్టి మనిషిని గౌరవించాలి.
- సాయం చేసేవాడు దేవుడు, మంచిగా మాటలు చెప్పేవాడు గురువు, నీతిగా బ్రతికేవాడు మనిషి.
- చదువు కన్నా మంచి నడవడిక ముఖ్యం.
- ఏదైనా చేయడం విలువైనది ఐతే, మీ హృదయంతో చేయండి.
- నాలుక పదునైన కత్తి లాంటిది... రక్తం తీయకుండానే చంపేస్తుంది.
- వివేకంతో జీవించిన వ్యక్తి మరణానికి కూడా భయపడకూడదు.
- అభిప్రాయాలు ఉన్న వ్యక్తులు ఒకరినొకరు ఇబ్బంది పెట్టుకొంటారు.
- ఆవేశపూరిత ఆలోచనలు లేని వారు ఖచ్చితంగా శాంతిని పొందుతారు.
- బాధలకు మూలం అనుబంధం.
- నిజమైన ప్రేమ అవగాహన నుండి పుడుతుంది.
- ఒక పువ్వు యొక్క అద్భుతాన్ని మనం స్పష్టంగా చూడగలిగితే, మన జీవితమంతా మారిపోతుంది.

- ప్రతి ఉదయం మనం మళ్లీ పుడతాం. ఈరోజు మనం చేసేది చాలా ముఖ్యమైనది.
- మనస్సు మరియు శరీరం రెంటికీ ఆరోగ్య రహస్యం ఏమిటంటే, గతం గురించి దుఃఖించడం, భవిష్యత్తు గురించి చింతించడం లేదా ఇబ్బందులను అంచనా వేయడం కాదు, కానీ ప్రస్తుత క్షణంలో తెలివిగా మరియు శ్రద్ధగా జీవించడం.
- ఆరోగ్యం గొప్ప బహుమతి, సంతృప్తి గొప్ప సంపద.
- మనలోని ఆలోచనలతో మనం ప్రపంచాన్ని తయారుచేస్తున్నాము.
- మీ పని మరియు మాటలు ఇతరులకు ప్రయోజనకరంగా ఉంటే ఆనందం వస్తుంది.
- మీరు ముళ్ళు విసురుతారు, నా మౌనంలో పడి అవి పువ్వులుగా మారతాయి.

♦ ♦

## మహాత్మా గాంధీ



- సాధ్యమని తలిస్తే ఎంతటి పనైనా సులువుగా పూర్తవుతుంది.
- కష్టపడి  పనిచేయని వ్యక్తికి తిండి తినే హక్కులేదు.
- ముఖం మీద చిరునవ్వు లేకపోతే అందమైన దుస్తులు వేసుకున్నా ముస్తాబు పూర్తికానట్లే.
- పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.
- ఒప్పుకున్న తప్పు చీపురులా దుమ్మును దులిపి మనసును శుభ్రం చేస్తుంది.
- మన ఆత్మగౌరవాన్ని మనమే కోల్పోవాలి తప్ప దాన్నీ దిగజార్చే శక్తి ఎవరికీ ఉండదు.
- అహింస అంటే ఆటుపోట్లను సహించేది, అనురాగాన్ని, మమతను పెంచేది.
- బలహీనుడిలో క్షమాగుణం ఎన్నటికీ కనిపించదు, అది బలవంతుడి లక్షణం.
- జీవితమంటే విశ్రాంతి కాదు, చైతన్యం. అందుకే జీవితమంతా ఆచరణ, ఆచరణ, ఆచరణగా ఉండాలి.
- గురువును మించిన పాఠ్యగ్రంథం లేదు.
- నిజాయితీతోనే మన జీవితం నిలబడుతుంది, అవినీతికి దిగినప్పుడే మన పతనం ప్రాంభమవుతుంది.
- విధి నిర్వహణకు మించిన దేశసేవ లేదు.
- మతాలన్నీ గొప్పవే, వాటిలో దోషమేమి లేదు, దోషమంతా వాటిని అనుసరించే మనుషుల్లోనే ఉంది.
- మనిషి శీల ప్రవర్తనలను తీర్చిదిద్దలేని విద్య విలువ లేనిది.
- సత్యం,ప్రేమ ఎక్కడుంటాయో అక్కడ శాంతి తప్పక ఉంటుంది.
- శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. ఆత్మబలం ద్వారానే అది సాధ్యం.
- ప్రేమ బాధల్ని సహిస్తుందే కాని ఎప్పుడూ ప్రతీకారాన్ని తలపెట్టదు.

- భయం ఆత్మను చంపేస్తుంది.
- భవిష్యత్తు గురించి ఆలోచించుకోవడం కంటే ఈ క్షణాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవడమే నాకిష్టం.
- ప్రేమతో వచ్చే అధికారం భయంతో వచ్చేదానికన్నా శక్తివంతమైనది.
- ఎక్కడ ప్రేమ ఉందో అక్కడ దేవుడు ఉన్నాడు.
- తప్పును ఒప్పుకోకపోవడం కంటె పెద్ద అవమానం వేరే లేదు.
- చెడు వేరు, చెడును చేసేవారు వేరు అనే భావనను ఎల్లప్పుడు మర్చిపోకూడదు.
- నియమాల్ని పాటించకుండా ఏ పని జరుగదు.
- ఆదర్శమంటూ లేని మనిషి తెడ్డులేని నావ లాంటివాడు.
- సుగుణం అనేది జీవితపు సౌందర్యం.
- కష్టించి పని చేసేవానికే విశ్రాంతిలోని ఆనందం తెలుస్తుంది.
- సత్యం నా జీవితానికి ఊపిరి వంటిది.
- వెలుగు ఎక్కడ ఉంటుందో, నీడ కూడా అక్కడే ఉంటుంది.
- ప్రతి పౌరుడు హక్కులను మాత్రమే కోరుకుంటూ, బాధ్యతలను విస్మరిస్తే అరాచకం తప్పదు.
- మన దేశంలో ఏ రంగంలో ప్రగతి సాధించినా దాని ఫలితాలు అందరికీ సమానంగా దక్కాలి.
- అభ్యుదయాన్ని సృష్టించాలంటే నూతన చరిత్రను సృష్టించగలగాలి.
- ఆశ మానవుణ్ణి గొప్పవాణ్ణి, దురాశ నీచుణ్ణి చేస్తుంది.
- విద్యను దాచుకోకు దానిని పది మందికీ పంచితే మరింత రాణిస్తుంది.
- గమ్యం లేని నావలాగా ఆదర్శం లేని శ్రమ నిరర్థకం.
- హింసాత్మక పోకడలతో సాధించిన విజయం ఓటమితో సమానం.
- అహింసకు మించిన ఆయుధం లేదు.
- ఓటు, సత్యాగ్రహం ఈ రెండూ ప్రజల చేతిలోని ఆయుధాలు.
- రేపే మరణిస్తానన్న ఆలోచనతో జీవించు.. శాశ్వతంగా ఉంటానన్న భావనతో విజ్ఞానాన్ని సంపాదించు.

- తృప్తి అనేది ప్రయత్నంలో తప్ప విజయం ద్వారా లభించదు. పూర్తి ప్రయత్నమే సంపూర్ణ విజయం.
- సముద్రంలో చారెడు నీళ్లు కలుషితమైతే.. సముద్రమంతా చెడిపోయినట్టు కాదు. ఎక్కడో ఓ చేదు అనుభవం ఎదురైనంత మాత్రాన మానవత్వం మంట గలిసినట్టు కాదు.
- నన్ను స్తుతించేవారికంటే కఠినంగా విమర్శించే వారివల్లనే అధికంగా లబ్ధి పొందుతా.
- ఆత్మాభిమానం, గౌరవాల్ని వేరెవరో పరిరక్షించరు, మనకు మనమే వాటిని కాపాడుకోవాలి.
- మేధావులు మాట్లాడుతారు.. అదే మూర్ఖులైతే వాదిస్తారు.
- ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలి.
- మంచి పుస్తకాలు మనచెంత ఉంటే మంచి మిత్రుడులేని లోటు తీరినట్లే.
- బలహీనులు ఎప్పటికీ క్షమించలేరు. క్షమించడానికి ఎంతో ధైర్యం కావాలి.
- ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి.. ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి.
- విశ్వాసం అనేది కొద్దిపాటి గాలికి వాలిపోయేది కాదు.. అది అచంచలమైనది. హిమాలయాలంత స్థిరమైనది.
- చాలా సమస్యలు మౌనంతో పరిష్కారం అవుతాయి. కానీ, మనం మాటలతో ఆ అవకాశాన్ని చేజార్చుకుంటాం.
- అంతరాత్మ 'ఇదితప్పు' అనిచెప్పినా, ఇతరుల మెప్పు కోసమో, తాత్కాలిక ప్రయోజనం కోసమో ఒకరికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం అనైతికం.
- ఎవరికైనా సహాయం చేస్తే మరిచిపో.. ఇతరుల సాయం పొందితే మాత్రం గుర్తుంచుకో.
- కంటికి కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని అంధకారంలోకి నెట్టివేస్తుంది.
- పుస్తకం గొప్పతనం అందులోని విషయాలపై ఆధారపడదు. అది మనకు అందించే వినూత్న ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది.
- మానవుల ఆవేశాలు వేగంగా పరుగెత్తుతాయి.. వీటిని అదుపులో పెట్టడానికి కొండంత సహనం కావాలి.
- ఆత్మార్పణకు, స్వచ్ఛతకు నిలయం కానప్పుడు స్త్రీకి విలువలేదు.
- ఎవరైతే చిరునవ్వుల్ని ధరించరో వారు పూర్తిగా దుస్తులు ధరించినట్లు కాదు.

- చెడును నిర్మూలించేందుకు ఆయుధాలు పడితే జరిగేది రెండు దుష్టశక్తుల మధ్య యుద్ధమే.
- మనం మనకోసం చేసేది మనతోనే అంతరించిపోతుంది.. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచిపోతుంది.
- అహింస ఎదుట హింసవలె, సత్యము ఎదుట అసత్యం శాంతించాలి.
- శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీకు బానిస అవుతుంది.

♦ ♦




## డా॥ బి.ఆర్. అంబేద్కర్

- లక్ష్యాన్ని నిర్ణయించుకోని వారు చరిత్రపై ఎటువంటి ప్రభావాన్ని చూపించలేరు.
- ప్రతిపౌరుని నైతికాభివృద్దే దేశాభివృద్ధి.
- నీ కోసం జీవిస్తే.. నీలోనే నిలిచిపోతావు.. జనం కోసం జీవిస్తే.. జనంలో నిలిచి పోతావు.
- ఓటు హక్కు ద్వారా పోరాడి రాజులు అవుతారో, అమ్ముడు పోయి బానిసలు అవుతారో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది.
- కులం పునాదుల మీద ఒక జాతిని గాని, నీతినిగాని నిర్మూలించలేము.
- వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే హీనుడు.
- ఆశయాలను ఆచరణలో పెడితే మహనీయులవుతారు.
- నీ బానిసత్వాన్ని నీవే పోగొట్టుకోవాలి. దేవుడి మీదకాని, మహానుభావుల మీద కానీ ఆధారపడకు.
- ఏ కారణము లేకుండా ఇతరులు నిన్ను విమర్శిస్తున్నారంటే నీవు చేసే పనిలో విజయం సాధిస్తావని అర్థం.
- రాజ్యాంగాన్ని నమ్ముకుంటే చప్రాసీ నుండి రాష్ట్రపతిని చేస్తుంది.మతాన్ని నమ్ముకుంటే.. మళ్ళీ నిన్ను బానిసగా తయారు చేస్తుంది.
- నేను హిందుమతంలో పుట్టాను కానీ, నేను హిందువుగా చావను. ఎందుకంటే కులవ్యవస్థ లేని, అంటరాని తనంలేని సమాజాన్ని నేను స్వాగతిస్తాను.
- ఈ కుల వ్యవస్థ వల్ల నేను నా జాతి ఎన్ని అవమానాలు భరించామో భారతీయులకే కాదు ప్రపంచానికి కూడా తెలుసు.కాబట్టి కులవ్యవస్థను రూపుమాపాలి, సమ సమాజ నిర్మాణానికి తోడ్పడాలి.
- గట్టి ఇటుకలు భవనాన్ని నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి.
- కేవలం పుస్తకాలు చదివి వదిలేస్తే ప్రయోజనం ఏముంది? చెదపురుగులు కూడా పుస్తకాలను నమిలేస్తాయి..అంతమాత్రాన జ్ఞానం వచ్చేసినట్టా?

- శాంతిభద్రతలనేవి రాజకీయమనే శరీరానికి ఔషధం లాంటివి. రాజకీయ శరీరం అనారోగ్యానికి గురైనప్పుడు ఆ ఔషధం తప్పకుండా ఇవ్వాలి.
- మహిళలు సాధించిన పురోగతి స్థాయినిబట్టి నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
- స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీ.. బానిస భావాలు కలిగిన వ్యక్తికన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యి రెట్లు మేలు.
- రాజ్యాంగం దుర్వినియోగం చేయబడిందని కనుగొంటే, దాన్ని కాల్చే మొదటి వ్యక్తి నేను.
- నేను కోరేది ధర్మం మీద ఆధారితమైన శాంతినే గాని, శ్మశాన వాటికలో తాండవించే శాంతి కాదు.
- ధర్మాన్ని మన్నించనంతకాలం ఈ ప్రపంచంలో శాంతి లేదు.
- స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం నేర్పించే మతాన్ని నేను ఇష్టపడుతున్నాను.
- దేశం అభివృద్ధి చెందడమంటే, అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు.. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.
- మీరు సామాజిక స్వేచ్ఛను సాధించనంత కాలం, చట్టం ద్వారా ఏ స్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదు.
- ఎంత ఎక్కువకాలం బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం.
- మేకల్ని బలి ఇస్తారు.. కానీ, పులుల్ని బలి ఇవ్వరు.
- నా దేశ సమస్యలకూ, నా జాతి సమస్యలకూ మధ్య సంఘర్షణ వస్తే.. ముందు నా జాతికి ప్రాముఖ్యం ఇస్తాను
- నేనూ, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది.
- హిందూ సమాజ పున:సంఘటన అనేది స్వతంత్రత, సమరసత, బంధు భావనలతో కూడి ఉండాలి.
- కులం పునాదుల మీద మీరు ఏమీ సాధించలేరు ఒక జాతిని నిర్మించలేరు ఒక నీతిని నిర్మించలేరు.
- జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి.
- ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు
- సకాలంలో సరైన చర్య తీసుకుంటే, దాని ఫలితం పదికాలాలపాటు నిలుస్తుంది.

- మితిమీరిన స్వేచ్ఛ సమానత్వాన్ని హరించివేస్తుంది
- మనం ఎంచుకున్న మార్గం వెంట జంకులేకుండా ముందుకు సాగిపోవాలి
- ఒక వర్గాన్ని ఇంకొక వర్గం పైకి ఉసిగొల్పే ధోరణి చాలా ప్రమాదకరం.
- సామాజిక చింతనకు ధర్మమే ఆధారం.
- జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య
- మాట్లాడాల్సిన చోట మౌనంగా ఉండటం, మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం రెండూ తప్పే..

♦ ♦




## స్వామి వివేకానంద

- మానవుడు ఎంత కఠినమైన పరీక్షలు దాటితే అంత గొప్పవాడు అవుతాడు.
- ధనం శక్తి కాదు. మంచితనమే శక్తి.
- దేశానికి ఉపయోగపడని శరీరం డబ్బులు ఎంత పెరిగినా వృథానే.
- దేశభక్తి అంటే కేవలం మాతృదేశాన్ని ప్రేమించడమే కాదు తోటి మానవులకు సాయం అందించడం.
- గొప్ప పనులెప్పుడూ గొప్ప త్యాగాలవల్లే సాధించబడతాయి.
- పరిస్థితులు మనిషి అదుపులో ఉండవు కానీ అతని ప్రవర్తన అతని అధీనంలోనే ఉంటుంది.
- ధీరులు సత్య మార్గాన్ని ఎప్పుడూ తప్పరు.
- ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నా ఆలోచనలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండితీరాలి.
- మనల్ని తీర్చిదిద్దేది మన ఆలోచనలే.
- నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే హృదయం కలవాడే మహాత్ముడు.
- ఓర్పుతో అసాధ్యమైన కార్యాన్ని సుసాధ్యం చెయ్యవచ్చు.
- ఏ గొప్ప కార్యాన్ని సాధించాలన్నా పవిత్రత, సహనం, పట్టుదల, ప్రేమ అవసరం.
- మంచిని పెంచడమే మత సారాంశం.
- భిన్నత్వంలో ఏకత్వాన్ని అన్వేషించడమే విజ్ఞానం.
- మొత్తం ప్రపంచ సంపద కంటే మానవులే విలువైన వారు.
- రోజుకు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడండి. లేదంటే ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని కోల్పోతారు.
- నీ వెనుక ఏముంది ముందేముంది అనేది అనవసరమైన ప్రశ్న. నీలో ఏముందనేదే నీకు ముఖ్యం.

- మిమ్మల్ని బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి. బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి.
- ఒక్క క్షణం సహనంగా ఉంటే చాలు.. కొండంత ప్రమాదాన్ని సైతం ఆపవచ్చు. కానీ ఒక్క క్షణం అసహనం మొత్తం జీవితాన్నే నాశనం చేస్తుంది.
- జీవితంలో ధనాన్ని కోల్పోయినా ఫరవాలేదు. కానీ వ్యక్తిత్వాన్ని కోల్పోతే మాత్రం సర్వస్వం కోల్పోయినట్టే.
- ఏ పరిస్థితులలో ఉన్నా.. నీ కర్తవ్యం నీకు గుర్తుండాలి. అప్పుడే జరగాల్సిన పనులు జరుగుతాయి.
- ఉత్సాహంతో శ్రమించడం, అలసటను ఆనందంగా స్వీకరించడం.. ఇవే విజయాన్ని కాంక్షించే వారి ప్రాథమిక లక్షణాలు.
- విజయం కలిగిందని విర్రవీగకు.. అపజయం కలిగిందని నిరాశపడకు. విజయమనేది అంతం కాదు.. అపజయమనేది తుది మెట్టు కాదు
- ఆత్మనూన్యతా భావంతో బతకడం అనేదే అతి పెద్ద బలహీనత. తనను తాను ద్వేషించుకోవడం మొదలుపెట్టిన వ్యక్తికి పతనం తప్పదు.
- లేవండి ! మేల్కొనండి ! గమ్యం చేరేవరకు విశ్రమించకండి.
- ప్రతి ఆనందం తరువాత దుఃఖం వస్తుంది. వాటి మధ్య అంతరం ఎక్కువ లేదంటే.. తక్కువ ఉండవచ్చు. వ్యక్తి ఎంత ఉన్నతుడైతే అంత వేగంగా సుఖదుఃఖాలు ఒకదాన్ని మరొకటి అనుసరిస్తాయి.
- సత్యాన్ని త్రికరణశుద్ధిగా నమ్మితే విజయం తథ్యం. నెమ్మదిగానైనా సరే, మనం జయించి తీరుతాం.
- కార్యశక్తి కంటే, కష్టాల్ని భరించే శక్తి గణించలేనంత గొప్పది. ద్వేషానికి ఉన్న శక్తి కంటే ప్రేమకు ఉన్న శక్తి ఎన్నో రెట్లు గొప్పది.
- లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని, లక్ష్య సాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంటే ఇదే.
- ఆత్మ విశ్వాసం కలిగి ఉండండి. గొప్ప విశ్వాసాల నుండే మహత్తర కార్యాలు సాధించబడతాయి.
- హృదయానికి, మెదడుకు సంఘర్షణ జరిగినప్పుడు, హృదయాన్నే అనుసరించు.

- వికాసమే జీవితం, సంకుచితత్వమే మరణం. అలాగే ప్రేమే జీవితం, ద్వేషమే మరణం.
- ఈ జీవితం క్షణికం! ఈ ప్రపంచంలో మన గొప్పలన్నీ మూనాళ్ళ ముచ్చట్లే! ఎవరైతే పరుల కోసం జీవిస్తారో.. వాళ్ళే నిజంగా సజీవులు. మిగిలినవాళ్ళు బ్రతికున్నా చచ్చినట్టే లెక్క!
- విధేయతను అలవరుచుకోవడమే మన ప్రథమ ధర్మం.
- నిజాన్ని వెయ్యి మార్గాల్లో చెప్పవచ్చు. ప్రతీ ఒక్కటీ నిజమై ఉండాలి
- ప్రపంచం గొప్ప వ్యాయామశాల. మనల్ని మనం దృఢపరచుకోవడానికి ఇక్కడికి వస్తుంటాం.
- మానవ శరీరం అనే దేవాలయంలో.. దేవుడు ఉన్నాడని నేను గ్రహించాను. అందుకే ప్రతీ వ్యక్తి ముందు భక్తితో నిలబడతాను.
- నాయకుడిగా ఉన్నప్పుడు సేవకుడిలా మారండి. అనంతమైన సహనాన్ని పెంపొందించుకొండి. విజయం మీదే.
- మహిళా అభ్యున్నతి, ప్రజల్లో మేల్కొలుపు ప్రథమంగా ఉండాలి. అప్పుడే దేశానికి, భారతదేశానికి ఏదైనా మంచి జరుగుతుంది.

♦ ♦



## జ్యోతిరావ్ పూలే

- వ్యక్తులంతా సామాజిక, సాంకేతిక పరిజ్ఞానం కలవారిగా తయారు కావాలి.
- దేశ స్వాతంత్ర్యం కంటే.. వ్యక్తి స్వాతంత్ర్యమే ప్రధానం.
- స్వేచ్ఛాప్రభుత్వం ఒక్కటే చాలదు.. స్వేచ్ఛాసమాజం కూడా కావాలి.
- జాతి పురోగతికి అడ్డంకిగా ఉన్న అసత్యం, అధర్మం, రాజకీయ దాస్యం, సాంఘిక దాస్యంపై పోరాడాలి.
- కులం అనేది సంఘజీవితానికి హానికరంగా, మానవ జీవిత వికాసానికి ఆటంకంగా, ఐక్యతకు అవరోధంగా ఉంటుంది.
- పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే స్త్రీకి విద్య అవసరం.
- జ్ఞాన సంపద వంశపారంపర్యంగా వచ్చేవికావు.. శూద్ర కులాల వారు తెలివి తక్కువ వారు కాదు.
- దళిత బహుజనులకు విద్యను ఒక జీవిత అవసరంగా ప్రభుత్వం గుర్తించాలి.
- పోగొట్టుకున్న హక్కులు పోరాడకుండా రావు.
- మద్యపానం జీవితానికి అనర్థం.. దానికి దూరంగా ఉండాలి.
- స్వార్థం వివిధ రూపాలను తీసుకుంటుంది.
- ఎవరైనా ఏవిధంగా సహకరిస్తే, అతనికి వెన్నుపోటు పొడవకండి.
- మంచి పని చేయడానికి తప్పుడు మార్గాలను ఉపయోగించవద్దు.


♦ ♦



## శ్రీమతి సావిత్రిబాయి పూలే

- రోజంతా అవిశ్రాంతంగా పనిచేయడమే మనిషికి నిజమైన మత.
- కష్టపడి పనిచేసేవాడు ఆనందాన్ని పెంచుతాడు. సోమరివాడు విచారంగా ఉంచడానికి ప్రయత్నిస్తాడు.
- బద్దకం పేదరికం లక్షణం. ఇది జ్ఞానం, సంపద, గౌరవానికి శత్రువు.
- విదేశీయులు మన దేశాన్ని పాలించడానికి అసలు కారణం అజ్ఞానం.
- వ్యసనం వల్ల శారీరక, ధన నష్టం జరుగుతుంది.
- వ్యసనం ప్రతిష్టకు హానికరం.. కాబట్టి దానిని వదులుకోవాలి.


♦ ♦



## నారాయణ గురు

- నీ కులం గురించి చెప్పకు, ఆలోచించకు, అడగకు.
- విద్యతోనే స్వేచ్ఛ సాధ్యం.
- సంస్థ ద్వారా శక్తి వస్తుంది.
- శ్రమతోనే సంపద సాధ్యం.
- మద్యం విషంతో సమానం తాగకు, అమ్మకు.

♦ ♦



## అబ్రహం లింకన్

- పరుల పట్ల సానుభూతి ఉండే మనిషికే, ఇతరులను విమర్శించే అధికారం ఉంటుంది.
- పని కోసం  ఎదురుచూడటం ఓ అరుదైన యోగ్యత. దానిని ప్రోత్సహించాలి.
- డబ్బు పోతే ఫర్వాలేదు, ఆరోగ్యం చెడితే ఇబ్బంది, కానీ నైతిక విలువలు కోల్పోతే  అన్నీ కోల్పోయినట్లే.
- నీ ముత్తాతలు ఏమి సాధించరనేది అప్రస్తుతం, ఎప్పటికైనా నీ ఎదుగుదల మాత్రమే నీది.
- వేచి వుంటే అవకాశాలు వస్తాయి. కానీ అవి దూసుకుపోయే వాళ్ళు వదిలేసినవి మాత్రమే.
- ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలు నిర్వహించే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం.
- ఒక వ్యక్తి నిజమైన గుణగణాలు అతనికి అధికారం ఉన్నప్పుడు బయటపడతాయి.
- విద్య లేని ప్రజాస్వామ్యం, మితం లేని వంచన.
- తన దేశాన్ని చూసి గర్వించే మనిషి అంటే ఎవరైనా ఇష్టపడతారు.
- శ్రమ యొక్క శక్తి ఈ ప్రపంచములో ఎంతో ఉన్నత మైనది.
- మీరు ప్రజలందరినీ కొంతకాలం మోసగించవచ్చు. అయితే ప్రజలందరినీ అన్ని కాలాలలోనూ మోసం చెయ్యలేరు.
- నేను బానిసగా ఉండేందుకు ఇష్టపడను. అలాగే యజమానిగా కూడా.
- సంపద రెక్కలు వచ్చి ఎగిరి పోవచ్చు. కలకాలం నిలిచేది సత్ప్రవర్తన మాత్రమే.
- పొదుపును ప్రోత్సహించనిదే ఐశ్వర్యం రాదు.

♦ ♦



## నెల్సన్ మండేలా

- కలలు కని వాటిని సాకారం చేసుకోవడానికి ఎక్కడా రాజీ పడని వాడే విజేత!
- ఏదైనా పని సాధ్యమయ్యేంత వరకు అసాధ్యంగానే కనపడుతుంది.
- నిజమైన నాయకులు తమ ప్రజల కోసం అన్నింటిని త్యాగం చేయడానికి సిద్ధంగా ఉంటారు.
- ఆగ్రహం అనేది విషం తాగడం లాంటిది.. అది మీ శత్రువులను కాదు మిమ్మల్నే చంపుతుంది.
- ధైర్యం అంటే భయం లేకపోవడం కాదు.. ఆ భయాన్ని జయించడం.
- చేసే పనుల పట్ల అంకితభావంతో, మక్కువతో ఉంటే విజయం సాధించగలం.
- విజయాలను బట్టి అంచనా వేయకండి, ఎన్నిసార్లు పడిపోయి మళ్లీ తిరిగి లేచారు అనేదానిబట్టి అంచనా వెయ్యండి.

♦ ♦



# టి. దేవేందర్ గౌడ్

- సాటి మనుషుల్ని ప్రేమించు.
- కుల మతాలకు అతీతంగా మనిషి మనిషిగా ఎదగాలి.
- మార్పును అడ్డుకోరాదు.. ఆహ్వానించాలి.
- స్త్రీ పురుషులనే వివక్ష ఏ రంగంలోనూ ఉండరాదు.
- సమాజ శ్రేయస్సుకు పనికిరాని జ్ఞానం, ద్రవ్యం వృథా!
- భయం నీ పతనానికి మొదటి మెట్టు.
- ఈర్ష్యతో మనిషి విచక్షణా శక్తిని కోల్పోతాడు.
- మనిషి సంఘజీవిగా ఉండటానికి మతం దోహదపడుతుంది.
- కుల మతాల ఆధారంగా మంచి, చెడులు ఉండవు. ఏ కులంలోనైనా, ఏ మతంలోనైనా అందరూ మంచివారు కాదు, చెడువారు కాదు.
- కాలం పరిసరాలు, పరిస్థితులకు అనుగుణంగా మతాలు, వాటి ఆచారాలు ఏర్పడ్డాయి.
- మతాలు, వాటి ఆచారాలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి, వికాసానికి అడ్డంకి కారాదు.
- న్యాయమైన సంకల్ప బలానికి తోడుగా కార్యాచరణ ఉంటే అనుకున్నది సాధించవచ్చు.
- రాజకీయం అవకాశాన్ని కల్పిస్తుంది, బాధ్యతల్ని ఇస్తుంది.
- ప్రజల జీవితాల్ని మెరుగుపర్చడానికే 'అధికారం'.
- ప్రజల మధ్య ఆర్థిక సామాజిక అంతరాలు తగ్గాలంటే మన విద్యా విధానంలో మార్పులు జరగాలి. కుల మత ప్రాంత వర్గ తారతమ్యాలు, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్యను ప్రభుత్వమే అందించాలి.
- మానవ వనరుల్ని, సహజ వనరుల్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యంగా అధికారాల్ని పైస్థాయి నుంచి క్రిందిస్థాయి వరకు బదలాయించి వికేంద్రీకరణ చేపట్టాలి.

స్థానిక ప్రభుత్వాల్ని బలోపేతం చేసినట్లయితే.. క్రిందిస్థాయి నుండి అభివృద్ధి జరుగుతుంది. సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుంది.

- నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు. అన్ని రంగాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.
- సాంకేతిక పరిజ్ఞానం పెరిగి సమాచార విప్లవం మొదలయ్యాక యువతకు అవకాశాలు పెరిగాయి. ఇది ఆహ్వానించదగిన పరిణామం. అన్ని విధాలా ప్రజలకు సాధికారత కల్పిస్తే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.
- ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న అనేక సవాళ్లల్లో ముఖ్యమైనది ఎన్నికలు. సామాన్యులు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి ఉండటం లేదు. ప్రస్థుత రాజకీయ వ్యవస్థలో కౌన్సిలర్ / కార్పొరేటర్‌గా గెలవడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలవడానికి అకాశమే హద్దుగా కొందరు చేస్తున్న విచ్చలవిడి వ్యయం శృతిమించుతున్నది.
- కొన్ని రాజకీయ పార్టీలు ఇపుడు.. ఎన్నికలలో గెలుపు కొరకు తమ సిద్ధాంతాలను, విధానాలను, ప్రజల విచక్షణను నమ్ముకోవడం లేదు. దండిగా డబ్బు ఖర్చు చేయగల వ్యక్తులను ఎంపిక చేసి వారిని అభ్యర్థులుగా బరిలో దింపుతున్నాయి. ఈ క్రమంలో, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయగలిగిన నిజాయితీ పరులు, మేధావులు, మధ్యతరగతి వర్గాల ప్రతినిధులు చట్టసభలకు వెళ్లగలిగే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన ప్రజలను ప్రభావితం చేయడం ఎలానూ ఉన్నదే. ఎన్నికలలో మద్యం, డబ్బు పంపిణీ అన్నది సర్వసాధారణ విషయంగా పరిగణిస్తున్నారు.
- ఓటర్లను ఎన్ని రకాలుగా మభ్యపెట్టాలో, ప్రలోభపెట్టాలో అన్ని విధాలుగా లోబర్చుకొనే విధానాలు అవలంభిస్తున్నారు. ఎవరైతే.. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చట్టసభలకు ఎన్నికవుతున్నారో.. వారు పదవి చేపట్టిన మరుక్షణం నుంచే.. తాము చేసిన ఖర్చుకు 10 రెట్లు రాబట్టుకొనే మార్గాలను అన్వేషిస్తున్నారు. అవినీతికి, దోపిడీకి పాల్పడుతున్నారు.
- ఒకప్పుడు కొన్ని రాజకీయ పార్టీలకు సిద్ధాంతకర్తలు వెన్నుదన్నుగా నిలిచే పరిస్థితి ఉంటే, నేడు పెద్దఎత్తున నిధులు సమకూర్చే వారే పెద్దదిక్కుగా తయారయ్యారు. కార్పోరేట్ శక్తులు రాజకీయ పార్టీలను, రాజకీయ వ్యవస్థలను తమ కనుసన్నల్లో నడిపిస్తూ, వాటిని శాసించే స్థాయికి ఎదిగాయి. ఈ విపరిణామాలు.. ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాల్నే దెబ్బతీస్తున్నాయి.
- అధికార ప్రతిపక్షాల మధ్య.. అసహనం తారా స్థాయికి చేరుకుంటోంది. ప్రజలపక్షాన నిలబడే బాధ్యతను ప్రతిపక్షం ఎక్కువగా స్వీకరించ గలగాలి. వివిధ వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చట్టాలు రూపొందించే

సందర్భంలో వాటిపై సమగ్ర చర్చ చేసి.. నిర్మాణాత్మక సూచనలు అందించే బాధ్యత ప్రతిపక్షానిది.

- ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసే సొమ్ము. అందువల్ల ప్రజాధనం ప్రతిపైసా సద్వినియోగం కావడానికి ప్రభుత్వం ధర్మకర్తగా వ్యవహరిస్తున్నదా.. లేదా? అనే అంశాన్ని ఎప్పటికప్పుడు సునిశితంగా పరిశీలించాలి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేందుకు ప్రతిపక్షం వారి గొంతుక (వాయిస్) గా మారాలి.
- పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలో.. అధికారంలో ఉండేది ప్రజా ప్రభుత్వమే అయినప్పటికీ.. ప్రతి నిర్ణయంలో ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం సాధ్యం కాదు గనుక.. ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులు.. ప్రజల తరుపున చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ వాస్తవాన్ని విస్మరించి.. వ్యక్తిగత ఇష్టానుసారం 'పార్టీ' ఫిరాయిస్తే అది ప్రజలను మోసగించడం, రాజ్యాంగాన్ని ధిక్కరించడం అవుతుంది.
- ప్రజాప్రతినిధుల ప్రవర్తన పోనుపోను రాచరిక పోకడలను మరిపిస్తోంది. హుందాగా, ఆదర్శప్రాయంగా ఉండాల్సిన వారు దర్జా వెలగబెడుతున్నారు. ఒకసారి ఎన్నికైతే.. 5 ఏళ్ల వరకే అధికారంలో ఉంటామన్న స్పృహ లేకుండా అధికారం శాశ్వతమనే భ్రమల్లో మునిగితేలుతున్నారు.
- పాలక పార్టీల వైఖరి అత్యంత ప్రమాదకరంగా మారుతున్నది. అధికారాన్ని ఓ మంత్రదండంలా భావిస్తున్నారు. ప్రాధాన్యతల్ని విస్మరించి తమకు తోచిన విధంగాను, తమ అధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి ఉపయోగపడే కార్యక్రమాలను తలకెత్తుకుంటున్నారు. ఆ క్రమంలో పన్నుల రూపేణ వసూలు చేసే ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా ఖర్చు పెట్టేస్తున్నారు.
- భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్ని లోపాలు ఉన్నా.. ప్రతిపక్షాలు రాజీలేని పోరాటం చేస్తే.. ఎంతటి నియంతృత్వమైనా తలవంచక తప్పదు. విపక్ష నేతగా ఉన్నప్పుడు నా స్వీయ అనుభవంలో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయి.
- ప్రపంచంలో అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయి, జరుగుతుంటాయి, జరగాలి కూడా! నియంతృత్వాన్ని ఎదుర్కొనే ఆయుధం ఉద్యమం. ఉద్యమం అంటే ప్రజా చైతన్యం. ఒక ఉద్యమ స్ఫూర్తి అనేక ప్రజా ఉద్యమాలకు నాంది పలుకుతుంది.
- పత్రికలలో అనేక విషయాలు వస్తాయి. ప్రభుత్వంలో ఉన్న వారు, ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు, ప్రజల జీవితాలకు సంబంధించి అనేక నిర్ణయాలు రాజ్యాంగపరంగా చేయవలసిన బాధ్యత కలిగి ఉంటారు. ప్రభుత్వానికి ఆ బాధ్యత ఉంది. ప్రభుత్వం తీసుకునే

ప్రతి నిర్ణయం కూడా మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయాలు ఇష్టానుసారంగా చేయడానికి వీలు లేదు. కనుక అక్కడ నిర్ణయాలు మంచివా, చెడ్డవా అన్నదానిని చూసుకోవాలి. తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఏమి జరుగుతున్నదో ఏమిటో, ఆ నిర్ణయాలను తెలియజేసే బాధ్యత పత్రికలపై ఉంది.

- తెలుగును సెకండ్ లాంగ్వేజ్‌గా అన్ని పాఠశాలల్లో కంపల్సరీగా తెలుగు నేర్పే విధంగా చర్య తీసుకున్నట్లయితే, మనయొక్క సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడబడతాయి. ఎందుకంటే, అవే ఒక జాతికి గుర్తింపునిచ్చేవి.
- ప్రస్తుతం ప్రపంచీకరణ పేరుతో ఆధునిక పరికరాలు, టి.వి.లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులోకి వచ్చిన తరువాత భాషే అంతరించిపోతున్నది. కాబట్టి ప్రస్తుత సమయంలో భాషను నిలబెట్టుకోవడమే చాలా కష్టంగా ఉంది. అటువంటి పరిస్థితులు భవిష్యత్తులో రాబోతున్నాయి. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వాలు కూడా గట్టి చర్యలు తీసుకుంటే తప్ప తెలుగు భాష నిలబడదు.
- భాష అనేది వ్యక్తి యొక్క అస్తిత్వాన్ని తెలియచేస్తుంది. ఇంత పెద్ద సువిశాలమైన ప్రపంచంలో మనిషి యొక్క పరిస్థితి ఏమిటి? నీవు ఎక్కడి వాడివి? నీ అడ్రస్ ఏమిటి అనేది తెలుసుకొనడానికి ఆతని భాష, అతను పాటించే సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, నడవడి, కట్టుబాట్లు వంటి వాటితోనే అతని యొక్క పరిస్థితి తెలుస్తుంది తప్ప ఈ భాషకు గుర్తింపే లేనప్పుడు, భాష అనేది ఎటువంటిదో తెలియనప్పుడు, నీ యొక్క ఆచారవ్యవహారాలే తెలియనప్పుడు ఇంత పెద్ద ప్రపంచంలో నీ యొక్క అస్తిత్వాన్నే కోల్పోతామనే విషయాన్ని మనందరం మరచిపోకూడదు.
- ప్లానింగ్ అన్నది In totality ఉండాలి.
- కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు పని చేయకపోయినట్లయితే they will be missing another revolution అనే విషయాన్ని గమనించాలి.
- ఈ పోటీ ప్రపంచంలో మనం బ్రతకాలంటే చేయవలసిన కార్యక్రమాలేమిటో ఆలోచన చేయాలి. మనకు తోచింది చేయడం, ప్రజలకు అర్థంగాకుండా కార్యక్రమాలు, పథకాలజు చేపడుతూ ఏ పేరు ఇష్టమైతే ఆ పేరు పెట్టడం సరైనది కాదు. ప్రజాసరళిని గమనించాలి. ప్రజలను మెప్పించే ప్రయత్నం చేసినట్లయితేనే మనం నాయకులమనిపించుకుంటాం.
- లీడర్‌కు ఎప్పుడూ కూడా దూరదృష్టి ఉండాలి. భవిష్యత్తు గురించి ఆలోచన చేయాలి. అవసరమైతే కఠినమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలను ఒప్పించే ధైర్యం, సాహసం

ఉండాలి. ఆ విధమైన లక్షణాలు ఉన్నవాడే లీడర్ అవుతాడే తప్ప ఏదో ప్రజల మెప్పు కోసమో, వచ్చే ఎన్నికలలో ఓట్ల కోసమో, వారి అవసరం కదా అని చాక్లెట్లు, పిప్పరమెంట్లు, పప్పు బెల్లాలు పంచితే సంతృప్తి పడతారని పంచుకుంటూ పోతే మనల్ని స్టేట్స్‌మెన్ అనరు. ఏదో నాలుగు కాలాలపాటు అధికారంలో కొనసాగడానికి ప్రయత్నం చేసే వ్యక్తులుగానే చరిత్రలో మిగిలిపోతారు.

- సమస్య పరిష్కారానికి రాజకీయ ఎత్తుగడలు పనికిరావు. ఎత్తుగడలు వేసి, వ్యక్తులను కిందా మీద పడేయవచ్చు. కాని ఎత్తుగడలు ఎల్లవేళలా పనికిరావు. ఎత్తుగడలు కన్నా చిత్తశుద్ధి అవసరం.
- నలుగురు మనుష్యుల మధ్య సమస్యలు సృష్టించినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. స్వార్థ పూరితమైన వ్యక్తులు చాలా మంది ఉంటారు. అలాంటి వారిని మనం వశపరచుకోవడమో, లేకపోతే ఇంకా ఏదో చేసేయడమో అది పెద్ద సమస్య కాదు. భారత రాజకీయాలలో మనం అనేక సంఘటనలు చూశాం. కాని సమస్యలను అదే విధంగా వదిలిపెట్టేసి, ప్రయత్నాలు చేసినట్లైతే భవిష్యత్తులో చరిత్ర ఎవర్నీ క్షమించదు.
- జనాభాలో అత్యధిక శాతం బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, వీరి సంఖ్య దాదాపు 80% గా ఉంటుంది. వీరిలో అధికశాతం నిరుపేదలు, దిగువ మధ్యతరగతి వారు. మన రాజ్యాంగంలో ప్రభుత్వాల లక్ష్యం సంక్షేమరాజ్యం నెలకొల్పడమని స్పష్టంగా ఉంది. అందువల్ల ఏ ప్రభుత్వ ప్రాధాన్యమైనా.. సంక్షేమరంగంలో అధిక కేటాయింపులు చేసి ఆయా వర్గాలకు విద్య, వైద్యం, గూడు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించడం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రయోజనాలను కాపాడాలి.
- దేశాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, బ్రిడ్జిలు, ఎయిర్‌పోర్టులు నిర్మించడమే కాదు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచగలిగేదే నిజమైన అభివృద్ధికి సూచిక.

♦ ♦



రంగారెడ్డి జడ్పీ ఛైర్మన్ అభ్యర్థిగా శ్రీ దేవేందర్ గౌడ్ గెలుపునకు తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు, నాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీఆర్ చైతన్య రథం నుంచి ప్రచారం



1994 అసెంబ్లీ ఎన్నికల ముందు శ్రీ ఎన్టీఆర్‌తో..




రంగారెడ్డి జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పడు శ్రీ చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలో..



నాడు తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం తెలుగు యువత నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ..




1994లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం..




కోఆపరేటివ్ అధికారుల అసోసియేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో
ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్న సందర్భం..



నేత్ర పరీక్షల శిబిరంలో సహచర నేత, మిత్రుడు కె. ఎర్రం నాయుడుతో
కలిసి పాల్గొన్న దృశ్యం...



1996లో శ్రీ చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం..




1999లో హెూంమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ శ్రీ రంగరాజన్..




ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉన్నతాధికారులతో..



హైటెక్‌సిటీ నమూనాను పరిశీలిస్తున్న శ్రీ చంద్రబాబునాయుడు,
శ్రీ దేవేందర్ గౌడ్..



ప్రతిష్ఠాత్మక సైబర్ టవర్ ప్రాంగణంలో..




2001లో హెూంమంత్రిగా పోలీస్ సెల్యూటింగ్ బేస్‌ను ప్రారంభిస్తూ..



రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రసంగిస్తూ..



జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన శ్రమదానం...



జూబ్లీహాల్‌లో ఉన్నతాధికారులతో జరిపిన సమీక్షా సమావేశం



మంత్రిగా జంట నగరాల కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకం...




దళారులను అరికట్టి రైతులు, వినియోగ దారులు ఇరువురుకు లబ్ధి అందించిన 'రైతు బజార్' పథకం ప్రారంభోత్సవంలో..




పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన డ్రాయింగ్స్‌ను పరిశీలిస్తూ..



రాజకీయ కురువృద్ధుడు శ్రీ ధర్మభిక్షం గౌడ్‌కు
అనుకూలంగా ఎన్నికల ప్రచారం...



తన నియోజకవర్గం మేడ్చల్‌లో నిర్వహించిన పోలియో చుక్కల శిబిరంలో పాల్గొని చంటి బిడ్డకు చుక్కల మందు వేస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్..



మహిళా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్..



మంత్రిగా రంగారెడ్డి జిల్లా కాప్రా మున్సిపాలిటీలో చెత్త తరలింపు వాహనాలకు ప్రవేశపెట్టిన సందర్భంగా..



పోలీసు వందన స్వీకరణ..



హోంమంత్రిగా ఉన్నతాధికారులతో ముచ్చటిస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్..



పోలీస్ వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా మొబైల్ వాహనాలకు ప్రవేశపెట్టిన సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి..









నాటి భారత రాష్ట్రపతి డా॥ ఎపిజె అబ్దుల్ కలాంతో...



చైనాలో జరిపిన అధికార పర్యటనలో.. జ్ఞాపిక అందజేత..



పార్టీ సహచరులతో కలిసి ప్రధానమంత్రి ఐ.కె.గుజ్రాల్‌తో సమావేశం..



నాటి కేంద్ర హోంమంత్రి ఎల్.కె. అద్వానీతో..



నాటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయనణ్, శ్రీ చంద్రబాబులతో..



నాటి భారత ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారితో..



డా॥ వైఎస్ రాజశేఖర రెడ్డి, శ్రీ చంద్రబాబునాయుడులతో...



నాటి అమెరికా ఉపాధ్యక్షుడు జాన్‌కెర్రీతో.. సహచర నేతలు, సీఎం చంద్రబాబుతో

వియాత్నం దేశ పర్యటన సందర్భంలో నాటి భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ దంపతులతో..





నాటి భారత రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌తో..



నాటి నేపాల్ దేశ పర్యావరణ, అటవీశాఖామంత్రి శ్రీమతి కమలా దేవి శర్మతో..



నాటి రాష్ట్ర గవర్నర్
శ్రీ రంగరాజన్‌తో..



ఈనాడు దినపత్రిక అధినేత
రామోజీరావుతో..



హిందూ దినపత్రిక ఎడిటర్
ఎన్. రామ్‌తో..



జాతీయ తృతీయ కూటమి నేతలు: ములాయంసింగ్ యాదవ్, డా॥ ఫరూక్ అబ్దుల్లా, చౌతాల, అమర్‌సింగ్, గోస్వామి తదితరులతో చంద్రబాబు, ఎర్రం నాయుడు, దేవేందర్ గౌడ్



అగ్రనేతలైన శ్రీ ములాయింగ్ సింగ్ యాదవ్, శ్రీమతి జయలలిత, శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ చౌతాలా, శ్రీ వైకో తదితరులతో శ్రీ దేవేందర్ గౌడ్..





మహానాడు వేదికపై మాట్లాడుతూ..



శ్రీ చంద్రబాబునాయుడుతో సమాలోచన..



గోదావరి జల సాధన యాత్రకు
సమాయత్తం



గోదావరి తల్లికి పూజలు చేసి పవిత్ర జలాలను శిరస్సులపై జల్లుకుంటున్న దేవేంద్రన్న, ఇతర నేతలు



గోదావరి సాక్షిగా చేయిచేయి కలుపుదాం.. ఆశయాలను సాధిద్దామంటూ చేతులు కలిపిన తెలంగాణ ప్రాంత నేతలు



దేవేందర్ గౌడ్ చేతుల్లో చేయ్యివేసి అప్యాయంగా దీవిస్తున్న అవ్వ



ప్రజలతో పథం కలిపి ముందుకు సాగుతూ..



పాదయాత్ర పొడవునా.. ప్రజల్ని చైతన్యపరచడానికి అలుపెరగని అనర్గళ ప్రసంగాలు

ప్రజల హక్కులకై నినదించిన గళాలు.. చంద్రబాబునాయుడుతో నేతలు






హైదరాబాద్ సెక్రటరియేట్‌లో సీనియర్ నేతలతో....



గోదావరి జలసాధన పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభ సందర్భంగా..



బాబ్లీ ప్రాజెక్టుపై మహారాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ..
కేంద్రం స్పందించాలని డిమాండ్ చేస్తున్న దేవేందర్ గౌడ్



బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లిన దేవేందర్ గౌడ్
నినేతృత్వంలో తేదెపా బృందాన్ని అడ్డుకున్న మహారాష్ట్ర పోలీసులు..



లాఠీలతో విరుచుకుపడిన మహారాష్ట్ర పోలీసులు.. పలువురికి తీవ్ర గాయాలు



మహారాష్ట్ర పోలీసుల క్రౌర్యాన్ని నిరసిస్తూ దీక్షకు దిగిన
దేవేందర్ గౌడ్, ఇతర నేతలు



బాబ్లీతో సహా 14 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణపు పనుల ఫోటోలను వీక్షిస్తున్న అఖిలపక్ష నేతలు



జాతీయ తృతీయ కూటమి నేతలు: ములాయంసింగ్ యాదవ్, డా॥ ఫరూక్ అబ్దుల్లా, చౌతాల, అమర్‌సింగ్, గోస్వామి తదితరులతో చంద్రబాబు, ఎర్రం నాయుడు, దేవేందర్ గౌడ్

పాదయాత్ర పొడవున దేవేంద్రన్నకు అర్జీలు సమర్పించిన పేదలు..





పేదల హక్కుల పరిరక్షణలో రాజీలేని పోరాటం చేస్తామని
బహిరంగ సభ సాక్షిగా స్పష్టం చేసిన దేవేందర్ గౌడ్..



బడుగు వర్గాలకు రాజకీయ సాధికారతకు కృషి చేసిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళి..



బడాబాబులకు వందల ఎకరాల భూములను అప్పజెప్పతూ పేదలను నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్ తీరును ఎండగడుతూ పేదలకు ఇళ్ల పట్టాలు కోసం ఉద్యమించిన దేవేందర్ గౌడ్



పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూముల వేలం తక్షణమే నిలిపివేయాలని,
ప్రాణాలైనా అర్పించి పేదలను కాపాడుతామని ప్రభుత్వానికి అల్టిమేటం



బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజలకు అభివాదం తెలుపుతున్న దేవేందర్ గౌడ్



సంక్షేమ హాస్టళ్ల సందర్శన సందర్భంగా.. విద్యార్థులతో కలిసి భోజనం..



సంక్షేమ హాస్టల్ విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకుంటూ..



వసతి గృహంలో విద్యార్థులకు పెడుతున్న
ఉడికీఉడకని అన్నాన్ని పరీక్షిస్తున్న దేవేందర్ గౌడ్

కాళ్లు చాపుకోవడానికి కూడా స్థలం లేని ఇరుకు గదిలో పదుల
సంఖ్యలో నిద్రిస్తున్న విద్యార్థులు





వసతి గృహ విద్యార్థులకు స్వయంగా భోజనం పెడుతూ..



సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. వారి కళ్లు
తెరిపించడానికి అక్కడే నిద్రించిన దేవేందర్ గౌడ్



అసెంబ్లీలో నేతల బైఠాయింపు



నిరసనగా అసెంబ్లీ లాబీలో నేతల నిద్ర



అర్ధరాత్రి వేళ అసెంబ్లీ నుంచి నేతల్ని బలవంతంగా తరలింపు..




నవ తెలంగాణ ప్రజా పార్టీ లోగో ఆవిష్కరణ..



నవ తెలంగాణ పార్టీ ఏర్పాటు తర్వాత ప్రజల్లోకి..



గ్రామీణ ప్రాంత ప్రజల
సమస్యలను
తెలుసుకోవడానికి
మారుమూల
ప్రాంతాలలో పర్యటన..



సింగరేణి గనులలో కార్మికులతో కలిసి..



చేనేత కార్మికులకు మద్ధతుగా చరఖా పట్టి..



తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద నివాళి..




కార్యకర్తలతో కలిసి ఢిల్లీకి రైలు ప్రయాణం..




పంచాయితీరాజ్ ఉద్యోగుల సమ్మెకు మద్ధతు..




దేవేందర్ గౌడ్ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపిన నేతలు..
కొండా లక్ష్మణ్ బాపూజీ, డా॥ లక్ష్మణ్, పెద్దిరెడ్డి, ప్రొ. హరగోపాల్ తదితరులు..



సిపిఐ నేతలు ఏబి బర్ధన్, డి. రాజా, సురవరం సుధాకర్ రెడ్డి తదితరులతో..



ప్రత్యేక రాష్ట్రంగా 'తెలంగాణ' ఏర్పాటు కొరకు ప్రత్యేక రాష్ట్ర బిల్లును పార్లమెంట్‌లో ప్రశేవపెట్టడానికి తాత్సారం జరుగుతున్న సమయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు నాటి నవ తెలంగాణ పార్టీ అధినేత దేవేందర్ గౌడ్ నేతృత్వంలోని బృందం 10-జన్‌పథ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీతో భేటీ అయిన సందర్భంగా..





ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటునకు మద్ధతు ఇవ్వాలని ప్రత్యేక రైల్‌లో ఢిల్లీ వెళ్లి బీజేపీ అగ్రనేత శ్రీ ఎల్.కె. అద్వానీని కలిసిన దేవేందర్ గౌడ్, సంఘీభావం తెలిపిన అద్వానీ..



తెలంగాణ వాదానికి జాతీయ పార్టీల మద్ధతు కూడగట్టేందుకు ఢిల్లీలో శ్రీ శదర్ యాదవ్‌ను కలిసిన దేవేందర్ గౌడ్..



ప్రొఫెసర్
జయశంకర్,
విద్యాసాగర్
రావులతో..



టిఆర్ఎస్
అధినేత
కేసిఆర్‌తో,
దత్తాత్రేయ
తదితరులు..



జనసేన
అధినేత
పవన్
కళ్యాణ్‌తో..



డిల్లీ నివాసంలో.. సహచర టీడీపీ పార్లమెంట్ సభ్యులతో..



తెలంగాణ సమస్యలపై వినతి పత్రం స్వీకరిస్తున్న దేవేందర్ గౌడ్



తెలంగాణ సమస్యలపై వినతి పత్రం అందిస్తున్న దేవేందర్ గౌడ్,
పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్, సారయ్య, తదితరులు..




మంఖాల్ గ్రామంలో తన ఎంపీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్..






మంఖాల్ గ్రామంలో తన ఎంపీ నిధులతో నిర్మించిన గ్రంధాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీ దేవేందర్ గౌడ్..








దేవేంద్ర విద్యాలయ వార్షికోత్సవం : వివిధ కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం, విద్యార్థుల వందన స్వీకరణ




బిసిసిఇ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సులో పాల్గొన్న
వి. హనుమంతరావు, పిఎంకె అధినేత రాందాస్ తదితరులు..






బిసిసిఇ తొలి వార్షికోత్సవ సభలో ప్రముఖ హేతువాది డా॥ వీరమణికి సన్మానం : పాల్గొన్న జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీలు పొన్నం ప్రభాకర్, విహెచ్, మధుయాష్కీ తదితరులు..




ఢిల్లీలో నిర్వహించిన 'కాన్‌స్టిట్యూషనల్ గోల్స్' సదస్సులో నాటి సుప్రీంకోర్టు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, కేంద్రమంత్రి ఎం.జె. అక్బర్, జస్టిస్ ఈశ్వరయ్య, కేంద్ర సమాచార హక్కు కమిషనర్ శ్రీధర్ తదితరులు..




ఢిల్లీలో తన జన్మదిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యులతో,
మిత్రులతో శ్రీ దేవేందర్ గౌడ్..




శ్రీ దేవేందర్ గౌడ్ చేపట్టిన ఉద్యమాలకు అక్షర రూపమైన 'ఉద్యమబాట' పుస్తకాన్ని
ఆవిష్కరించిన శ్రీ వెంకయ్యనాయుడు..




ప్రతిపక్ష నేతగా దేవేందర్ గౌడ్ అసెంబ్లీలో చేసిన ప్రసంగాల సంకలనం రెండు భాగాలను ఆవిష్కరించిన నాటి తమిళనాడు గవర్నర్ శ్రీ రోశయ్య, నాటి తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్, నాటి స్పీకర్ మధుసూధనాచారి, నాటి ఏపీ కౌన్సిల్ చైర్మన్ చక్రపాణి, మాజీ స్పీకర్ సురేష్ రెడ్డి తదితరులు..





'మై జర్నీ' పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ప్రసంగిస్తూ....




'మై జర్నీ' పుస్తకాన్ని ఆవిష్కరించిన నాటి భారత ఉపరాష్ట్రపతి
శ్రీ వెంకయ్యనాయుడు, తెలంగాణ హోంమంత్రి శ్రీ మహమ్మద్
అలీ, జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు..

కుమారులు, కోడళ్లు, మనవడు, మనవరాళ్లతో
శ్రీ దేవేందర్ గౌడ్ దంపతులు..




## రచనలు









మార్చి 18, 1953న రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో శ్రీ సాయన్న గౌడ్, శ్రీమతి సత్తెమ్మ దంపతులకు జన్మించిన టి. దేవేందర్‌గౌడ్ ధర్మవంత్ కాలేజీ ప్రెసిడెంట్‌గా విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని 'బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్' నుంచి పట్టా పుచ్చుకున్నారు. సామాజిక సమస్యలపై లోతైన అధ్యయనం, సమకాలీన రాజకీయాలపై సమగ్ర అవగాహన కలిగిన దేవేందర్‌గౌడ్ మంచి వ్యక్తిగా, వక్తగా, మేధావిగా పేరుతెచ్చుకున్నారు.


బడుగుబలహీన వర్గాలు, పేదల అభ్యున్నతి కోసం కృషి సల్పారు. 1988–1993 మధ్యకాలంలో రంగారెడ్డిజిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్రంలోని జిల్లా పరిషత్ చైర్మన్‌ల కన్వీనర్‌గా స్థానిక సంస్థల బలోపేతానికి, రాష్ట్ర అభివృద్ధికి తన














వంతు కృషి చేశారు. తదుపరి 1994,1999, 2004లలో వరుసగా 3 సార్లు శాసనసభ్యునిగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రాష్ట్ర క్యాబినెట్‌లలో వెనుకబడిన కులాల సంక్షేమం, ప్రొహిబిషన్ - ఎక్సైజ్, కోఆపరేటివ్; రెవెన్యూ మరియు పునరావాసం; హోం మరియు సినిమాటోగ్రఫీ శాఖలను 10 సంవత్సరాల పాటు సమర్థవంతంగా నిర్వహించారు. ఆ సమయంలో పలు క్యాబినెట్ సబ్ కమిటీలకు ఛైర్మన్‌గా, సభ్యునిగా ఉన్నారు. ముఖ్యంగా పరిపాలన సంస్కరణల కమిటీకి అధ్యక్షునిగా ఉండి, పరిపాలనలో అనేక సంస్కరణలకు మార్పులకు నాంది పలికారు. 2004-2009 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తెలుగుదేశంపార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ లీడర్‌గా వ్యవహరించి... ప్రజా సమస్యలను సూటిగా, స్పష్టంగా లేవనెత్తి అందరి ప్రశంసలు అందుకొన్నారు. 2012 మే నుండి 2018 ఏప్రిల్ వరకు శ్రీ దేవేందర్ గౌడ్ గారు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు.